ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

#

*Væü$Ææÿ$ÐéÆæÿ…, Ðèþ*Ça 15, 2001*

వాల్యూం -- **III** నంబరు -- **6**

శకసంవత్సరము - **1922,** ఫాల్గుణ -**24**

***THURSDAY, THE 15th MARCH, 2001***

VOL-- III No. 6

**24 - PHALGUN , 1922 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము : పద్దెనిమిదవ రోజు )

## గురువారము, మార్చి 15, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తుగల – ప్రశ్నలు వాగ్రూప సమాధానములు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. సభా సమక్షంలో ఉంచిన పత్రము
6. సభా కార్యక్రమము
7. ప్రభుత్వ బిల్లులు

1. 2001, ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్
2. 2001, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, వృక్షాల బిల్లు

8. 2001 – 2002 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక
గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . LI -- శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
అభ్యర్థన నెం . XLVIII -- చిన్న తరహా నీటి పారుదల
అభ్యర్థన నెం . XLIX -- విద్యుత్చ్ఛక్తి, అభివృద్ధి
అభ్యర్థన నెం . XLVI -- పెద్దతరహా నీటిపారుదల, డ్రైనేజి మరియు వరద నియంత్రణ
అభ్యర్థన నెం . XLVII -- మద్యతరహా నీటిపారుదల

(ప్రతిపాదించబడినవి)

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు
1. ఆంధ్ర ప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. సరఫరాదారులకు చేసిన అధిక చెల్లింపుల గురించి
2. రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతా సాధనకు అక్షర సంక్రాంతి కార్యక్రమములమలు చేయుటకు తీసుకొంటున్న చర్యలు గురించి

10. సభా కార్యక్రమము

11. ప్రభుత్వ బిల్లులు
3. 2001 ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 5/2001)
4. 2001, ఆంధ్ర ప్రదనేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 6/2001)

(ఆమోదించబడినవి)

12. 2001 – 2002 సం. నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం.XXXVIII – వ్యవసాయం
అభ్యర్థన నెం.XXXIX – ఉద్యానవనములు
అభ్యర్థన నెం.XLIV – అడవులు
అభ్యర్థన నెం.LIV – పౌరసరఫరాలు
అభ్యర్థన నెం.XLIII – సహకారం
అభ్యర్థన నెం.XL – పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి
అభ్యర్థన నెం.XLI – మత్స్యాగారములు

(ఆమోదించబడినవి)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతిగురించి

( ప్రతిపక్షాల వారు సభలో  అవినీతి ఎన్‌డిఎ ప్రభుత్వానికి టిడిపి మద్దతు ఉపసంహరించాలి, దేశ రక్షణ రంగాన్ని కుదువపెడుతున్న ఎన్‌డిఎ ప్రభుత్వానికి టిడిపి  మద్దతు ఉపసంహరించాలి, చంద్రబాబుపై తెహల్కా డాట్ కామ్ వెల్లడించిన వివరాలపై విచారణ జరపాలి  Richest politician Babu - Honest Babu - Ha Ha Ha  అనే ప్లేకార్డ్స్ ప్రదర్శించారు.)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి  (రాపూర్) :  భారతదేశాన్ని రక్షించండి, మేడమ్.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :  గడ్డితినే వాళ్లు, వీళ్లు ఈ రోజు......   వీళ్లకు హక్కు లేదు.

(అంతరాయం)

అవినీతి మహారాజులు వీరు.  వీరా చెప్పేది. శిక్ష పడింది అయినా సిగ్గు లేదు.

శ్రీ డి.నాగేందర్  (ఆసిఫ్‌నగర్) : మేడమ్, భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాలరాస్తున్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వానికి టిడిపి మద్దతు ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాము.   భారతదేశాన్ని కాపాడండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః కోట్ల రూపాయల కుంబకోణం జరిగింది. న్యాయ విచారణ జరిపించండి. భారతదేశాన్ని రక్షించండి. భారతదేశాన్ని కాపాడండి.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః జలాంతర్గాములను తిన్నారు. గడ్డి, షుగరు, యూరియా తిన్నారు. జెఎమ్ఎమ్ కేసులో పనిష్మెంట్ అయింది.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః భారత దేశాన్ని రక్షించండి, మేడమ్.

శ్రీ డి.నాగేందర్ః అవినీతి వల్ల ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః హవాల కేసులో తేలిపోయింది, అయినా సిగ్గు రాలేదు. షేమ్, షేమ్.

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః భారతదేశాన్ని రక్షించండి. కుంబకోణాలను బయటపెట్టండి. కంచె చేను మేసిన విధంగా అయింది. భారతదేశాన్ని కాపాడండి.

MR. ASADUDDIN OWAISI (Charminar) : Madam, it is a threat to National Security. TDP should withdraw support to NDA Government.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః ఖత్రోచిని కాపాడమని చెబుతున్నారు.

(కాంగ్రెసు సభ్యులు భారతదేశాన్ని రక్షించండి, భారతదేశాన్ని కాపాడండి అనే నినాదాలు చేశారు.)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః మేడమ్ ఇటువంటి కుంబకోణాల వల్ల భారతదేశం అల్లాడి పోతుంది. కాపాడాలి మేడమ్. భారతదేశాన్ని రక్షించండి.

(అంతరాయం)

డా. జి.కుతూహలమ్మ (వెంపజరి) ః మేడమ్ స్వతంత్ర భారతిని కాపాడాలి.

డా. పి .శంకర్‌రావు (షాద్‌నగర్) ః అమ్మా నీవు కూడా భరతమాతవే.

శ్రీ డి.నాగేందర్ః భరతమాత భారతదేశాన్ని రక్షించు. భారతమ్మ భారతిని కాపాడు.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః తప్పుడు కేసులలో ప్రూవ్ అయి జైలుకు వెళ్లారు.  వీరికి అలవాటు అయిపోయింది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః వీడియో టేప్స్ టివిలలో కూడా వచ్చాయి.  చర్చకు అలౌ చేయండి.

ఉ.8.40

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర) : స్వతంత్ర భారతదేశం ప్రతిభా భారతిగారి తీర్పు కోసం ఎదురుచూస్తున్నది.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: ఇది భారతదేశ అభివృద్ధికి సంబంధించిన విషయం .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: వీళ్లకు పనిష్మెంట్ ఇచ్చినా, జైలులో పెట్టినా వీరి మీద క్రిమినల్ కేసులు పెట్టినా వీరికి సిగ్గు లేదు. సెయింట్ కీట్స్ కుంభకోణంలో, హవాలా కేసులో ఏమయిందో అందరికీ తెలుసు......

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: భారతమాతను కాపాడండి.

శ్రీ ఎం.ధర్మారావు (హనుమకొండ) : మీరు ఛార్ సౌ బీస్...

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: టి.వి.లో వీడియో టేపులు వస్తున్నాయి.  లక్షల రూపాయాల కట్టలు కనిపిస్తున్నాయి. భారతదేశాన్ని కబళిస్తున్నారు.....

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్:  (ఈనాడు దినపత్రికను చూపిస్తూ) ముందు నుయ్యి వెనక గొయ్యి  తెలుగుదేశం పార్టీ వాళ్లు ఆలోచించుకోవాలి...

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు నుండి 'రక్షించండి, రక్షించండి భారతదేశాన్ని రక్షించండి ' అంటూ నినాదాలు)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : కాంగ్రెస్ నుండి భారతదేశాన్ని రక్షించండి...

(అంతరాయం)

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: భారతమాతను కాపాడండి....

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : జైలుకు పోయినా వీళ్లకు బుద్ధి రావడం లేదు....

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: వీడియో టేపులు చూడండి...

(అంతరాయం)

శ్రీ ఎం.ధర్మారావు : బోఫోర్స్ సంగతేమిటి?

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S.Rajasekhar Reddy and others regarding turmoil in the country due to alleged acceptance of bribes by Ruling Party Leaders, Bureaucrats and Defence Personnel leading to National security as exposed in Tehelka Com Tapes has been dis-allowed.

The second Adjournment Motion given notice of by Sri Asaduddin Owaisi and others regarding threat to National security and integrity as revealed by Tehelka . Com expose of sleeze and corruption in defence deals and nexus between Commission Agents, Bureaucrats, Defence Officials and Politicians has been dis-allowed.

The third and final Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding threat to National Security due to defence deal by accepting commission as exposed by Tehelka Com on 13-3-2001 thereby the people of the State getting agitated over the security of State and the Nation has been dis-allowed.

శ్రీ డి.నాగేందర్ : మీ (తెలుగుదేశం పార్టీనుద్దేశించి) మనుగడను మీరు కాపాడుకోండి. మిమ్మల్ని మీరు రక్షించుకోండి.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) : మీరు వాళ్లకు (తెలుగుదేశం పార్టీకి)మద్దతు ఇవ్వండి, మేము కూర్చొంటాం . చాల అందంగా, బాగుంటుంది. రా....

SRI K.R.SURESH REDDY (Balkonda) : What happened to our Adjournment Motion Madam?

MADAM SPEAKER: I have already stated. It has been dis-allowed. మీరు వినకపోతే నేనేమి చేయాలి? I will not read again and again.

డా.జి.కుతూహలమ్మ : స్వతంత్ర భారతదేశాన్ని రక్షించండి. చర్చకు అనుమతించండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : తేలు కుట్టిన దొంగలుగా కూర్చొన్నారు.

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్ : రక్షించండి, రక్షించండి భారతదేశాన్ని రక్షించండి. .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: కాంగ్రెస్ నుండి భారతదేశాన్ని రక్షించండి..

(అంతరాయం)

శ్రీ డి.నాగేందర్ : నెక్స్ట్ అద్వానియే ....

SRI Y. RAMAKRISHNUDU: Through you Madam, I would like to appeal to the Hon'ble Members. We being the Members are expected to behave decently. అధ్యక్షా, ఈ రోజున జరిగినటువంటి సంఘటన గురించి already Parliament has taken stock of the situation. Parliament is discussing. ఈ ఇష్యూతో హౌజ్‌కు ఎటువంటి సంబంధం లేదు. మనం డిస్‌కస్ చేసుకోవలసిన ఇష్యూ కాదు. పార్లమెంట్‌లో వాళ్ల పార్టీ వాళ్లు డిస్‌కస్ చేస్తున్నారు. బయట గొడవ చేస్తున్నారు.అంచేత మన హౌజ్ చర్చించవలసిన అజెండా మనకు ఉంది. మన రాష్ట్రంలోని ప్రజానీకం గురించి, రైతాంగం గురించి, రాష్ట్రంలో ఉన్న పలు విషయాల గురించి మనం డిస్‌కస్ చేసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి సమయాన్ని వృధా చేయవద్దని మనవి. కేంద్రప్రభుత్వానికి సంబంధించినటువంటి ఇష్యూ ఇది. This House has no jurisdiction to discuss the issue relating to the Parliament so that I appeal to the Members to co-operate with the Chair and ensure that our Agenda is taken up without any further loss of time.

ఉ 8 . 50

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి (పులివెందల) : అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన సమస్య కాదు, సభలో ఇక్కడ మాట్లాడవలసిన అవసరం లేదు, టెహలా డాట్ కాం చాలా రివీలింగ్ టేప్స్ ...

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మీరు చర్చకు అనుమతిస్తున్నారా మేడమ్ ? Their people are discussing in the Parliament.

( అంతరాయం )

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఇక్కడ మాట్లాడడానికి వీలులేదు అని గౌరవ లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మంత్రిగారు చెబుతున్నారు . ఇది ఆంధ్రప్రదేశకు సంబంధించిన సమస్య కాదని అంటున్నారు . Is Andhra Pradesh not a part of the Nation or not? మొత్తం దేశ రక్షణకు సంబంధించిన సమస్య అయినప్పుడు ఆంధ్రరాష్ట్రం దేశంలో భాగం అవునా, కాదా ?

( అంతరాయం )

SRI N. INDRASENA REDDY: Their Members are discussing in the Parliament Madam.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : డిస్కస్ చేయాల్సిన అవసరం ఉందా లేదా ? మొత్తం దేశానికి సంబంధించిన సమస్య . ఆంధ్రరాష్ట్రం తప్పనిసరిగా దేశంలో భాగం కాబట్టి తప్పనిసరిగా డిస్కస్ చేయాల్సిన అవసరం ఉంది .

( అంతరాయం )

శ్రీ డి నాగేందర్ : మా లీడర్ మాట్లాడుతుంటే మధ్యలో ఇంటరప్ట్ ఎందుకు చేస్తున్నారు ?

( అంతరాయం )

SRI Y. RAMAKRISHNUDU: I don't dispute with the view expressed by the Hon'ble Member Dr. Y.S. Rajasekhar Reddy that Andhra Pradesh is also part and parcel of India. కాని, మన రాజ్యాంగంలో మనకు కాంకరెంట్ లిస్ట్ స్టేట్ లిస్ట్, యూనియన్ల లిస్ట్ ఉన్నాయి . ఈ స్టేట్స్‌కు ఫైనాన్షియల్ పవర్స్, లెజిస్లేచర్ పవర్స్, ఎడ్మినిస్ట్రేటివ్ పవర్స్ ఉన్నాయి . ఈ హక్కులు చాలా సుస్పష్టంగా రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది . There are Parliament and Legislature.

( అంతరాయం )

డా . కె . లక్ష్మణ్ (ముషీరాబాద్) : బోఫోర్స్ ఇస్యూ ప్రారంభించండి .

MADAM SPEAKER: I will not allow.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : డిస్కషన్‌కు ఎలో చేయండి మేడమ్ .

( అంతరాయం )

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, National Security is in danger. ....

( అంతరాయం )

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అన్ని కుంభకోణాల మీద చర్చ చేయండి .

MADAM SPEAKER: I will not allow.

శ్రీ వై రామకృష్ణుడు : అందుచేత స్టేట్ లెజిస్లేచర్ పరిధిలో ఉండే సబ్జక్టు పరిధి, పార్లమెంట్‌లో సబ్జక్టు పరిధి మన రాజ్యాంగంలో చెప్పబడింది . Parliament has already taken stock of the situation. Parliament is likely to discuss the issue. This House has no jurisdiction to discuss. I, therefore, appeal to the Members to co-operate with the Chair and allow the Speaker to take up the Agenda.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : డిస్కస్ చేయడానికి ఏమీ లేదు . వారి దగ్గర వున్నట్లయితే తీసుకుని వచ్చి చేయమనండి .

శ్రీ వై రామకృష్ణుడు : అధ్యక్షా, I am on point of Order. I would like to quote rules 277 and 289□. The sub-rules 11 and 15 are relevant. గౌరవసభ్యులు డీసెంట్‌గా బిహేవ్ చేయాల్సిన ...

మేడమ్ స్పీకర్ : స్లోగన్స్ ఇవ్వకూడదు

SRI Y. RAMAKRISHNUDU: They don't have clear policy. పార్లమెంటులో వాళ్లు డిబేట్ చేయడానికి ప్రభుత్వం, కావాలంటే చేసుకోవచ్చు అన్నప్పుడు కాంగ్రెస్ పార్లమెంటులో డిబేట్ చేయము అనేవిధంగా మాట్లాడుతున్నారు . ఏ ఫాంలో డిబేట్ చేయాల్సిన అవసరం ఉందో, అక్కడ కాంగ్రెస్ నాయకులు మాకు డిబేట్ అవసరం లేదనే విధంగా చేస్తున్నారు . ఎక్కడయితే డిబో చేయడానికి అవకాశం లేదో అక్కడ డిబేట్ చేస్తున్నారు . ఇక్కడ జూరిస్‌డిక్షన్ లేదు . డిస్కస్ చేస్తామని అంటూ ఇక్కడి ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు .

అక్కడ డిస్కస్ చేయమని అంటే చేయకుండా అక్కడి హౌస్‌ను స్టాల్ చేస్తున్నారు . భారతదేశంలో ఉండే సత్సంప్రదాయాలను భగ్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారేమో కాంగ్రెస్‌పార్టీవారు ఆలోచించాలి . I appeal to the Members to co-operate with the Chair.

మేడమ్ స్పీకర్ ః స్లోగన్స్ ఇవ్వకూడదు

SRI Y. RAMAKRISHNUDU: They don't have clear policy. పార్లమెంటులో వాళ్లు డిబేట్ చేయడానికి ప్రభుత్వం, కావాలంటే చేసుకోవచ్చు అన్నప్పుడు కాంగ్రెస్ పార్లమెంటులో డిబేట్ చేయము అనేవిధంగా మాట్లాడుతున్నారు . ఏ ఫాంలో డిబేట్ చేయాల్సిన అవసరం ఉందో, అక్కడ కాంగ్రెస్ నాయకులు మాకు డిబేట్ అవసరం లేదనే విధంగా చేస్తున్నారు . ఎక్కడయితే డిబేట్ చేయడానికి అవకాశం లేదో అక్కడ డిబేట్ చేస్తున్నారు . ఇక్కడ జూరిస్‌డిక్షన్ లేదు . డిస్కస్ చేస్తామని అంటూ ఇక్కడి ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు . అక్కడ డిస్కస్ చేయమని అంటే చేయకుండా అక్కడి హౌస్‌ను స్టాల్ చేస్తున్నారు . భారతదేశంలో ఉండే సత్సంప్రదాయాలను భగ్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారేమో కాంగ్రెస్‌పార్టీవారు ఆలోచించాలి . I appeal to the Members to co-operate with the Chair.

SRI Y. RAMAKRISHNUDU: They don't have clear policy. పార్లమెంటులో వాళ్లు డిబేట్ చేయడానికి ప్రభుత్వం, కావాలంటే చేసుకోవచ్చు అన్నప్పుడు కాంగ్రెస్ పార్లమెంటులో డిబేట్ చేయము అనేవిధంగా మాట్లాడుతున్నారు . ఏ ఫాంలో డిబేట్ చేయాల్సిన అవసరం ఉందో, అక్కడ కాంగ్రెస్ నాయకులు మాకు డిబేట్ అవసరం లేదనే విధంగా చేస్తున్నారు . ఎక్కడయితే డిబేట్ చేయడానికి అవకాశం లేదో అక్కడ డిబేట్ చేస్తున్నారు . ఇక్కడ జూరిస్‌డిక్షన్ లేదు . డిస్కస్ చేస్తామని అంటూ ఇక్కడి ప్రొసీడింగ్స్ స్టాల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు . అక్కడ డిస్కస్ చేయమని అంటే చేయకుండా అక్కడి హౌస్‌ను స్టాల్ చేస్తున్నారు . భారతదేశంలో ఉండే సత్సంప్రదాయాలను భగ్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారేమో కాంగ్రెస్‌పార్టీవారు ఆలోచించాలి . I appeal to the Members to co-operate with the Chair.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, చాలా ఆర్గ్యుమెంట్ చేశారు మన రామకృష్ణ మంత్రిగారు . మేమేదో చర్చకు అడుగుతున్నామనీ, ఇది చర్చకు తగిన విషయం కాదనీ, ఢిల్లీలో కాంగ్రెస్‌పార్టీ చర్చకు ఎన్‌డిఏ సిద్ధంగా ఉందనేవిధంగా అన్నారు . నాకు తెలియక అడుగుతాను ? ఎన్‌డిఏ ప్రభుత్వం ఏవిధంగా సర్వైవ్ ఎవుతోందో ఒక్కక్షణం ఆలోచన చేయాలని అడుగుతున్నాను . కేవలం మీరు మద్దతు ఇవ్వడం వలన ఉంది . ఇక్కడ తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వడం వలన కేంద్రంలో ఎన్‌డిఏ ......

(INTERRUPTIONS)

ఉ.9.00

మేడమ్ స్పీకర్ ః ఐ విల్ నాట్ అలౌ. ఏమిటండీ ఇది, ఇదేమి పద్ధతి?

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః దీసీజ్ నాట్ ది వే.

(తిరిగి అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః మేము ఎడ్జర్నమెంట్ మోషన్‌లో కూడా చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. టోటల్‌గా నేకెడ్‌లీ ఎక్స్‌పోజ్డ్ కరప్ట్ ఎన్.డి.ఎ. గవర్నమెంట్‌కు మీరు మద్దతు ఇవ్వడం, కొనసాగించడం దేశ క్షేమం దృష్ట్యా తప్పు .

(మైక్ కనక్షన్ తొలగించబడింది)

మేడమ్ స్పీకర్ ః ఐ విల్ నాట్ అలౌ. సబ్జక్ట్‌లోకి వెళితే నేను ఎవరినీ అలౌ చేయను. ఇట్ ఈజ్ నాట్ కరెక్ట్. సబ్జక్ట్‌లోకి వెళ్లవద్దని నేను ముందే చెప్పాను కదా?

(తిరిగి అంతరాయం)

శ్రీ డి.నాగేందర్ ః అధ్యక్షా, మీరు ఇలా మధ్యలో మైకు కట్ చేయడం ధర్మమా? అక్కడ లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌కు మైకు ఇస్తున్నారు, ఇక్కడ మా లీడర్‌కు కట్ చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్ ః సబ్జక్ట్‌లోకి వెళితే ఎట్లా? లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ సబ్జక్ట్‌లోకి వెళ్లారా? ఇదేమి పద్ధతండీ?

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: Madam, it is a threat to the security and integrity of the Nation. Let the Government withdraw its support to the NDA Government at the Centre. TDP Government is committed to transparancy. ......

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) ః అధ్యక్షా, లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు మైకు ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ ః ఆయన సబ్జక్ట్‌లోకి వెళితే నేను మైకు ఇవ్వను. సబ్జక్ట్‌లోకి వెళ్లవద్దని నేను ముందే చెప్పాను కదా?

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి ః లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ ఎప్పుడు లేచినా మీరు మైకు ఎలా ఇస్తారు?

మేడమ్ స్పీకర్ ః ఆయన సబ్జక్ట్‌లోకి వెళ్లలేదు కదా, రాజశేఖర రెడ్డిగారికి నేను మైకు ఇస్తాను. కాని ఆయన సబ్జక్ట్‌లోకి వెళ్లకూడదు.

(అంతరాయం)

I am not hesitating to give mike. But don't go into the subject. Minister for Legislative Affairs did not go into the subject.

(INTERRUPTIONS)

SRI Y. RAMAKRISHNUDU: I appeal to the Members. There is a live telecast and people are watching. I appeal to the Members not to insist since it is not related to this House. వారు ఏదైతే సబ్జక్ట్ రెయిజ్ చేయాలనుకుంటున్నారో ఆ సబ్జక్ట్ ఈ హౌజ్ జురిస్‌డిక్షన్‌లో లేదు. కాబట్టి జురిస్‌డిక్షన్ లేని సబ్జక్ట్‌ను ఇక్కడకు తీసుకొచ్చి

లేవనెత్తి, మన పరిధిలో వుండే ఇష్యూస్‌ను డిస్కస్ చేసుకోకుండా టైమ్ డ్రాగాన్ చేయడం మంచిది కాదు. మనకుండే ఇష్యూస్‌ను మనం డిస్కస్ చేసుకుందాము. We have no objection to answer to the relevant issues. ఇక్కడ మీరు ఏదైతే చర్చించాలని కోరుకుంటున్నారో, ఆ సబ్జక్ట్ మీద చెప్పడానికి సమాధానం కూడా లేదు. We are in no way concerned with that issue. I appeal to the Members to co-operate with the Chair.

(కాంగ్రెస్, బి.జె.పి., ఎం.ఐ.ఎం., సి.పి.ఐ.(ఎం) సభ్యులచే తీవ్ర అంతరాయం)

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, 'తెహల్ కా డాట్ కామ్' టేపులను దేశం మొత్తంమీద అందరూ స్టార్ టి.వి. ద్వారా చూసారు. ఇందులో కొత్తగా నిరూపణ చేయవలసిన అవసరం లేదు. అటువంటి నేకెడ్‌లీ ఎక్స్‌పోజ్డ్ కరప్ట్ సెంట్రల్ గవర్నమెంట్‌కు ఇక్కడ వున్న తెలుగుదేశం గవర్నమెంట్ ఊతం ఇస్తోంది. మీరు వారికిస్తున్న సపోర్ట్‌ను విత్‌డ్రా చేస్తే ......

(మైకు కట్ చేయబడింది)

మేడమ్ స్పీకర్ : ఐ డోన్ట్ అలౌ .

(బి.జె.పి. సభ్యులచే తీవ్ర అంతరాయం)

ఆయన సబ్జక్ట్‌లోకి వెళితే, .... ఐ డోన్ట్ అలౌ .......

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

రండి, మీకు అలవాటే కదా పోడియం వద్దకు రావడం. It has become a regular habit. మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్ సబ్జక్ట్‌లోకి పోలేదు.

ఉ. 9.10

(అంతరాయం)

( కాంగ్రేస్ పార్టీ సభ్యుల నుంచి '' అటల్ బిహారీ అటక్ గయా, కమల్ ఫూల్ లటక్‌గయా'' అని పదే పదే నినాదాలు )

(అంతరాయం)

( బి.జె.పి. సభ్యుల నుంచి '' దళిత వ్యతిరేక కాంగ్రేసు ప్రభుత్వం డౌన్, డౌన్ అని, దళిత వర్గాలపై కాంగ్రేస్ కుట్ర నశించాలని పదే పదే నినాదాలు )

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- అందరూ దయచేసి కూర్చోండి. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని నేను డిజ్ అలౌ చేశాను. డిజ్ అలౌ చేసిన తరువాత కూడా అదే సబ్జక్ట్ మాట్లాడితే ఎట్లా ?

(అంతరాయం)

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి ''భక్షించండి, భక్షించండి దేశాన్ని భక్షించండి'' అని, అవినీతి ఎన్.డి.ఏ. ప్రభుత్వానికి మద్దతు పలుకుతున్న తెలుగుదేశం ప్రభుత్వం డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు)

(అంతరాయం)

( బి.జె.పి. సభ్యుల నుంచి కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యం నిశించాలి అని, దళిత వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ నశించాలి అని నినాదాలు )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఒక్క నిమిషం మైక్ ఇవ్వమని అడగడానికి గాను 15 నిమిషాలు వృధా చేయాల్సి వస్తోంది.

మేడమ్ స్పీకర్ :- అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజ్ అలౌ చేయడం జరిగింది. సభ్యులు తిరిగి అదే సబ్జక్టులోకి వెళ్లరాదు. లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గార్కి అనుమతిచ్చామంటే ఆయన ఆ సబ్జక్టులోకి వెళ్ల లేదు కదా.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు ఎందకు ఇచ్చామో చెప్పే ఆనవాయితీ ఉంది. ఒకటి రెండు నిమిషాలు మాట్లాడతామంటే సబ్జెక్ట్ ఎట్లా అవుతుంది. అక్కడ ఉన్న మంత్రులకు, రామకృష్ణుడు గార్కి మైక్ ఎప్పుడూ కట్ కాదు. ఇదేమి పద్ధతి.

మేడమ్ స్పీకర్ :- నేను ఇతర మంత్రులెవ్వరికీ మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గార్కి అవకాశం ఇస్తే ఆయన సబ్జక్టులోకి వెళ్లలేదు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- వారు సబ్జక్టు లోకి వెళ్లలేదు. మేము వెళ్దామంటున్నారు. మంత్రి గారు, అవకాశం ఇస్తామంటే కాంగ్రెస్ పార్టీ అక్కడ మాట్లాడడం లేదని అంటున్నారు. దానికి ఎక్స్‌ప్లనేషన్ మేము ఇవ్వాలి కదా. Corruption is so naked అందుకనే మాట్లాడడం లేదు. ఇంత నేకెడ్‌గా ఎక్స్‌పోజైన కరప్షన్ గురించి మాట్లాడాల్సిన అవసరం లేదని ప్రధాన మంత్రిని రిజైన్ చేయమని అక్కడ అంటున్నారు. ప్రధాన మంత్రి గారు రాజీనామా చేయకపోతే, మోరల్ రెస్పాన్సిబిలిటీ ఫీల్ కాకపోతే It is the responsibility of the President of India to oust the Prime Minister అంటున్నాము.

ఉ.9.20

ఎక్కువగా మాట్లాడవలసిన పని లేదు. కానీ యిక్కడ ఈ రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన ఊతం వల్లనే ఎన్.డి.ఎ. ప్రభుత్వం సర్వైవ్ అవుతున్నది. తెహల్కా డాట్ కామ్....

(అంతరాయం )

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః- అధ్యక్షా, నిన్నగాక మొన్న, నేను 304 ను గూర్చి ఒక సందర్భంలో

మాట్లాడు తున్నప్పుడు , డిస్కషన్ చేస్తున్నప్పుడు ఒక్క సెంటెన్స్ కూడా పూర్తిగా మాట్లాడక ముందే, దేశ ద్రోహులనే పదం వాడితే నాకు మైకు కట్ చేశారు. ఈ రోజు వాళ్లు సబ్జెక్టులోకి వెళ్లి మిగతా విషయాలు మాట్లాడుతున్నారు. అంటే మేము కూడా బోఫోర్స్ గురించి మాట్లాడతాము. నేను అనేది , వాళ్లకు అక్కడ మాట్లాడటానికి రాక, ఏమీ చేయలేని పరిస్థితిలో చేతకాక, యిక్కడికి వచ్చారు . ఈ విధంగా యిక్కడ మాట్లాడుతున్నారు. ఒకచోట ఒక రూలు, యింకోచోట యింకో రూలు అనడం కరెక్ట్ కాదు. మీరు అసలీ సబ్జెక్ట్ తీసుకోవాలా లేదా అన్నదానిని డిస్కస్ చేయండి.. డెసిషన్ తీసుకోండి. మీరు ఈ హౌస్‌కు సంబంధించని దానిని గురించి మాట్లాడవద్దని ఇంతకు ముందు అనేక సార్లు చెప్పారు. కాబట్టి అది అవుట్‌రేట్‌గా రిజెక్ట్ చేయబడినది, దీనికి సంబంధించనిది అని చెప్పిన తరువాత యిక చర్చ అవసరం లేదు. ఇక్కడ మాట్లాడనీయకండి. అయినా వారు అదే సబ్జెక్టులోకి వెళుతున్నారు.

(అంతరాయం )

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అమ్మా, ఇంద్రసేనా రెడ్డి గారు మాట్లాడుతూ బోఫోర్స్ గురించి కూడా మాట్లాడతాము అంటున్నారు. గడచిన 12 సంవత్సరాలలో , 7 సంవత్సరాలు ప్రతి పక్ష పార్టీలకు సంబంధించిన పార్టీలు అధికారంలో వున్నాయి బోఫోర్స్ ఏమిటి, దేశం అనండి, మేము ఎప్పుడూ వద్దనలేదు. We are not trying to shield any corrupt politician or party at all. చర్చ పెడతారా, పెట్టండి. మేమనేది ఏమంటే కేంద్రంలో విషయం డిస్కస్ చేయవలసిన అవసరం లేదు. ఇక్కడ ఓపెన్‌గా, నేకెడ్‌గా అయిపోయింది తెహల్కా డాట్ కామ్ ద్వారా వచ్చిన దానికి, మనకు కావలసింది, అక్కడ ప్రధాని రిజైన్ చేయాలి. మోరల్ రెస్పాన్స్‌బిలిటీని ఆయన హోల్డ్ చేయాలి. ఆ విధంగా ప్రధాని చేయకపోతే The President of India has to dismiss the Union Goverment.

(అంతరాయం )

MADAM SPEAKER: No, I will not allow. I have given ample time to him. I am not allowing him to speak. వారికి అవకాశం యిచ్చాను. ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను రిజెక్టు చేశాననీ సబ్జెక్ట్‌లోకి పోవద్దనిచెప్పాను. కనుక I don't allow. I don't allow anybody now. I have given ample time.

(అంతరాయం )

(కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు పలువురు నిలబడి అందరూ ఒక్కసారిగా మాట్లాడటానికి ప్రయత్నించారు. )

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, I am not supporting anyone. I am here to see that the House is run in a proper way. I am not supporting anyone. I want to make an appeal to the Hon'ble members who are agitating on the Floor of the house. It is my right to do so.
ఉ.9.30

I want to make an appeal to the Hon'ble Members who are standing in the well of the House. How to run the business in the House is very important. వేరే ఇష్యూలు ఇక్కడ శాసన సభలో తీసుకొని వస్తున్నారు. వారు నిన్న అగ్రికల్చర్ డిమాండ్ కన్‌క్లూడ్ చేశారు. ప్రభుత్వం వారు అగ్రికల్చర్ డిమాండ్ మీద ఏమి చెబుతారని అక్కడ రైతులు ఎదురు చూస్తున్నారు. రైతులకు వెళ్లేటటువంటివి వెళ్లకుండా అడ్డుపడడం అనేది సందర్భం కాదు. అనేక రకాల డిమాండ్సు ఉన్నాయి, రావలసిన బిల్సు ఉన్నాయి, 304లు ఉన్నాయి, ఇప్పటికే క్వొశ్చన్ అవర్ అయిపోయింది. ఈ విధంగా ప్రవర్తించడం మంచిది కాదు.

(Interruptions)

I am not supporting any one. I am very clear, I am supporting the agenda fixed by the Hon'ble Speaker.

(Interruptions)

I am once again appealing to the Hon'ble Members, particularly the Leader of the Opposition and Floor Leaders of various political parties to see that the agenda of the House is taken up without any further disturbance. I am appealing to Dr.Y.S.Rajasekhara Reddy to cooperate with the Chair so as to take up the agenda.

డా. వైఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, స్టేట్ లిస్టులు ఉన్నాయి, కంకరెన్సు లిస్టులు ఉన్నాయి, కానిస్ట్యూషన్ మాకు తెలియంది కాదు. పార్లమెంటులో ఏమి మాట్లాడాలో తెలుసు, అసెంబ్లీలో ఏమి మాట్లాడాలో తెలుసు, ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి సపోర్టు చేస్తూవుండడం వల్ల నేకేడ్ కరప్టు గవర్నమెంటును సపోర్టు చేస్తూ వుండడంవల్ల దేశం నాశనం అయిపోతుంది.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు మళ్లీ సబ్జెక్టులోకి వెళతారు ఏమిటండీ, దయచేసి కూర్చొండి.

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, తెహల్కా డాట్‌కామ్ క్రికెట్‌కు సంబంధించిన మ్యాచ్ ఫిక్సింగ్ ఎక్స్‌పోజ్ చేశారు.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు మళ్లీ సబ్జెక్టులోకి వెళతారు ఎందుకండీ? I will not allow it.

(At this juncture, the Hon'ble Members belonging to the Congress Party rushed to the podium demanding opportunity to their leader)

## నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: Now, it is 9.30 A.M. All the questions are deemed to have been answered.(Annexure - 1)

(Interruptions)

No, I will not allow.

( బిజెపి సభ్యులు కాంగ్రేస్ దౌర్జ న్యం నశించాలి అని నినాదాలు చేశారు)

The House is adjoured for ten minutes "Tea Break".

(Then the House adjourned at 9.33 A.M. for s "Tea Break")

( సభ ఉ.10.01 గం. తిరిగి సమావేశమైనది.)
(గౌరవ సభాపతి అధ్యక్ష్య స్థానంలో ఉన్నారు)

మేడమ్ స్పీకర్: జీరో అవర్

శ్రీ పి. లక్ష్మయ్య (జనగాం) : ప్రివిలేజ్ మోషన్ అధ్యక్షా.

MADAM SPEAKER: You have given notice of privilege motion, I will examine it and let you know.

SRI K.R. SURESH REDDY: Mr. Kiran Kumar Reddy has also given adjournment motion Madam.

MADAM SPEAKER: Yes. He has given it. I will examine it. Now let us go to Zero Hour.

## జీరో అవర్

శ్రీ కె.పి. కొండారెడ్డి (మార్కాపురం) : మేడమ్ స్పీకర్, ఇది హోంమంత్రిగారికి సంబంధించినది. ఎ.పి.ఎస్.పి. ఉద్యోగాలు 787 గతంలో ఎడ్వర్టైజ్ చేశారు. పోలీస్ వెరిఫికేషన్ కూడా అయిపోయింది. 121 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. 666 మందికి వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ ఉద్యోగాలు ఇవ్వలేదు. త్వరలో వీరందరకూ కూడా ఉద్యోగాలు ఇవ్వవలసినదిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మేడమ్ స్పీకర్, సభ్యులు తెలియచేసిన విషయం నేను నోట్ చేసుకున్నాను. We are going to take action on it.

శ్రీ కె. సత్యనారాయణ (సంగారెడ్డి) : అధ్యక్షా, మెదక్ జిల్లాలో రుద్రావరం అనే గ్రామంవద్ద ఆల్‌కబీర్ అనే పశువుల వధశాల ఏర్పాటుచేశారు. ఇక్కడ వేలాది పశువులను వధించటం జరుగుతోంది. భారతదేశం వ్యవసాయంపైన ఆధారపడిన దేశం. ఇది రైతుకు చాలా నష్టదాయకమైన చర్య. కనుక ఈ వధశాలను మూసివేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పటాన్‌చెరువు మండలం, సంగారెడ్డి మండలాల్లోని ప్రజలు అచ్చటినుండి వచ్చే దుర్వాసనను భరించలేకుండా ఉన్నారు. ఇందులో సంగారెడ్డి మెదక్ జిల్లా హెడ్‌క్వార్టర్. దుర్వాసన కారణంగా ఆ ప్రాంతాల్లోని ప్రజలకు వాంతులు అవుతున్నాయి. ఇది అచ్చటి పరిసరాల కాలుష్యానికి కారణభూతమౌతున్నది. కనుక దీనిని వెంటనే మూసివేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHIRAJU: Madam, I will have a look into it.

SRI ASADUDDIN OWAIS I: Madam Speaker, this problem pertains to Hon`ble Minister for School Education. In Hyderabad city there are nearly 246 Government schools. Many of these schools are in the most dilapidated condition. Especially in South Hyderabad city the Government schools are working in a very pathetic condition. There are no proper rooms, no chairs and no black-boards. Meetings were conducted by the Hon'ble Minister in which the city MLAs had highlighted the problems and also given a representation about the conditions of various schools. The Hon'ble Minister had promised to give Rs.1.5 crores to the Government schools. I would like to know from the Hon'ble Minister when he will release that amount. The Director of School Education was also present in that meeting. Thereafter, so many works have been taken up. But the school buildings are left in-complete. When will the money be released? When will these in-complete buildings be completed?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. వెంటనే చర్యలు తీసుకుంటాము.

శ్రీ నోముల నరసింహయ్య: నేత కార్మికుల పరిస్థితి ఈనాడు అతి దారుణంగా ఉన్నది. నేత కార్మికుడు నేతనేచి అందరకూ బట్టలు అందిస్తున్నాడు. కాని వారికి మాత్రం బట్టలేదు, కడుపునిండా తిండిలేదు. ఆప్కోకు బాకీ ఉన్న ఈ ప్రభుత్వం రూ.15 కోట్లు విడుదల చేశామని చెప్పటం జరిగింది. పత్రికల్లో ఆ వార్త రావటం, పేపర్లలో ఈ విషయం ఉండటం మాత్రమే జరిగింది. మాటలు మాత్రం కోటలు దాటతాయి కాని డబ్బులు మాత్రం వారి వద్దకు వెళ్లలేదు. వారు ఆకలిచావులు చచ్చే పరిస్థితి ఉంది. ఈనాడు ఉన్న పరిస్థితుల్లో నేత కార్మికుడు రంగులు, రసాయనాలు ధరలు పెరిగి ఏమీచేయలేక కడుపుకాలి చస్తున్నారు. మొన్న మునుగోడు వెళ్లటం జరిగింది. అక్కడ ఉన్న 700 మందిలో 300 మంది ఈ వృత్తిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. 85 సంవత్సరాల ముదుసలి కూడా పనిచేస్తున్నప్పటికీ కనీసం పూట గడవని పరిస్థితి ఉంది. చదువుకోవటానికి స్కూల్స్‌కు వెళ్లవలసిన చిన్నపిల్లలు పూటగడవటం కోసం పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు ఆదుకుంటున్నామని చెబుతుంది, కాని వారిని ఆదుకోవటంలేదు. ప్రక్క రాష్ట్రాలైన కేరళ, తమిళనాడులు ఈ వృత్తులవారిని ఆదుకుంటున్నాయి. ప్రభుత్వం తరపున

ఖరీదుచేస్తున్న బట్టలు మొత్తం తయారుచేయటానికి ఈనాడు నేత కార్మికులు సిద్ధంగా ఉన్నారు. ఈ బట్ట వారివద్దనుండి కొనుగోలు చేసినట్లయితే వారికి బ్రతుకుదెరువు దొరుకుతుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో నేత కార్మికులకు కొంత డబ్బు అదనంగా ఇచ్చి వారిని ఆదుకోవాలి. మేము రక్షిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఇవన్నీ ఒట్టి మాటలు మాత్రమే. లక్షలాదిమంది నేత కార్మికులు వారివారి వృత్తులను వదిలేసి వేరే వృత్తుల్లోకి వెళుతున్నారు. నేత వృత్తి స్వాతంత్ర్యానికి స్ఫూర్తినిచ్చిన వృత్తి. మన నేత కార్మికులు అగ్గిపెట్టెలో పట్టే బట్టను తయారుచేశారు. అంత మంచి కార్మికులు పొట్టగడవక రోదిస్తున్నారు. ఈ విషయం గమనించాలి. వారిని రక్షించాలని ధర్నాలు చేస్తున్నారు. తప్పకుండా వారిని కాపాడాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ పి. భూమన్న (ఆదిలాబాద్) : జీరో అవర్ కాబట్టి వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. దీనిపై ఏ చర్యలు చేపట్టామో గౌరవసభ్యులకు తెలియచేస్తాము.
ఉ.10-10

శ్రీమతి ఎ.శారదాంబ (కళ్యాణదుర్గం) : అధ్యక్షా, అనంతపురం జిల్లాలోని మా కళ్యాణదుర్గం నియోజకవర్గం అనంతపురం జిల్లాలోని ముఖ్య పట్టణాలతో పాటు ఇటుకర్నూలు, కడప జిల్లాలు, అటు కర్నాటక లోని బళ్లారి, బెంగుళూరు మొదలైన పట్టణాలకు వెళ్లే రోడ్లకు కూడలిగా ఉన్నందున అక్కడ బస్సులు ఎక్కువగా తిరుగుతుంటాయి. పైగా అక్కడ రోడ్డు వై ఆకారంలో ఉండి చాలా ఇరుకుగా ఉన్నందువల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. దానివల్ల అక్కడ నివసించే ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండటమే కాకుండా వాతావరణ కాలుష్యం కూడా హెచ్చుగా ఉండి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. కాబట్టి అక్కడ రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాన్ని చేపట్టి ప్రమాదాల బారి నుండి మరియు కాలుష్యం బారి నుండి ప్రజలను రక్షించవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.విజయ రామా రావు: మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఆ విషయాన్ని పరిశీలించి వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి పి.బాపనమ్మ (ప్రత్తిపాడు) : అధ్యక్షా, ఇది మేజర్ ఇరిగేషన్ శాఖామాత్యులకు సంబంధించిన విషయం . మా ప్రాంతానికి చెందిన ఏలేరు ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన భూములకు 1979 నుండి ఇంతవరకు నష్ట పరిహారంఇంకా చెల్లించలేదు. కోర్టునాశ్రయించిన వారికి, హైదరాబాదులో ప్రయత్నాలు చేసుకున్న వారికి మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తున్నారు. అందువల్ల జడ్జిమెంటు ఇచ్చిన రైతులకు కూడా న్యాయం జరగడం లేదు. అందుచేత రైతులందరికీ సమాన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన విషయం మా దృష్టికి కూడా వచ్చింది.దానిని పరిశీలించి సరియైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్: నో పిటిషన్స్........

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (వాయలపాడు) : మేడమ్ స్పీకర్, నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను. దానితోపాటు కలెక్టర్ రిపోర్ట్ కూడా సబ్మిట్ చేశాను.

మేడమ్ స్పీకర్: ఆ విషయం నన్ను ఎగ్జామిన్ చేయనివ్వండి. ఎగ్జామిన్ చేసిన తరువాత చెబుతాను. నౌ పిటిషన్స్.....

## అర్జీల సమర్పణ

శ్రీమతి వి.సునీత లక్ష్మా రెడ్డి **(నర్సాపూర్)** : అధ్యక్షా, పొలియ దాసరి కులస్తులకు సంబంధించిన పిటీషన్. వారికి ఎస్సీ సర్టిఫికెట్ ఇచ్చేవారు. కాని ఇప్పుడు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. వారు సమర్పించిన పటిషన్‌ను తమరికి పంపిస్తున్నాను.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు )

(గౌరవ సభాపతి సూచన మేరకు ఇంకా శ్రీమతి కె.సురేఖ, డా.ఎం .వి.మైసూరా రెడ్డి, శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి, శ్రీ ఎన్.నరసింహయ్య, శ్రీ డి.నాగేందర్, శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి, శ్రీ జె.రామమోహన రావు, శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి, శ్రీ సున్నం రాజయ్య తదితరులు తమ తమ అర్జీలను గౌరవ సభాపతికి సమర్పించారు)

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

MADAM SPEAKER: All papers are deemed to have been laid on the Table of the House.

A copy of the 28th Annual Report of the A.P. State Police Housing Corporation Limited, Hyderabad for the year 1998-99 together with the comments of the Comptroller and Auditor General of India, in compliance with Section 619 A (3) of the Companies Act.

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: మేడమ్ స్పీకర్, మీ డైరెక్షన్ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారుహౌస్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రశ్నా పత్రాల మీద సైకిల్ సింబల్ ముద్రించిన ప్రింటర్ మీద ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పమనండి. అసలు అవి క్వశ్చన్ పేపర్లా లేక బ్యాలెట్ పేపర్లా? విద్యార్థుల ప్రశ్నా పత్రాల మీద ఎలక్షన్ సింబల్స్ ముద్రించి విద్యార్థులకు ఇప్పటి నుండే రాజకీయాలు నేర్పించాలని చూస్తున్నారా? అసలు ఆ ప్రశ్న పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో అని తెలుసుకోడానికి వాటి ప్రూఫ్ కూడా చూడకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల యొక్క పనితీరును కూడా మీరు గమనించరా? అంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన వాళ్లెవరో గుర్తించి వాళ్ల మీద ఏమి చర్య తీసుకున్నారో చెప్పవలసిందిగా మీ దారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: మేడమ్ స్పీకర్, తమరి డైరెక్షన్ ప్రకారం నిన్న స్టేట్‌మెంట్‌ను హౌస్‌కు సమర్పించడం జరిగింది. ప్రధానంగా ఎస్సెస్సీ 2000 సంవత్సరం యాన్యువల్ ఎగ్జామినేషన్స్‌కు సంబంధించిన ప్రింటింగ్ చాలా కాన్ఫిడెన్షియల్‌గా జరిగింది. ప్రింటర్ ఎవరన్న విషయం మాకు కూడా తెలియనంత కాన్ఫిడెన్షియల్‌గా జరిగింది. కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఈ పని జరుగుతుంది. ఈవెన్ సెక్రటరీ, మినిస్టర్ ఎవరికి కూడా తెలిసే అవకాశం లేదు. అంత కాన్ఫిడెన్షియల్‌గా జరుగుతుంది. క్వశ్చన్ పేపర్స్‌ను ఆ ప్రింటర్స్ సెంటర్-వైజ్, సబ్జెక్ట్-వైజ్‌గా ప్యాక్ కోడ్ నంబర్లు వేసి చేస్తారు. ఆ విధంగా ప్రింట్ చేసినక్వశ్చన్ పేపర్లను సెట్ వన్, సెట్ టు లుగా డివైడ్ చేసుకుని కన్‌ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ప్రింటర్స్ వాళ్ల కన్వీనియన్స్ కోసం సెంటర్ల వారీగా, సబ్జెక్ట్ వారీగా ఉండడం కోసం ఒక్కొక్క ప్యాకెట్ మీద ఒక్కొక్క సింబల్‌ను యూజ్ చేస్తారు. ఆవిధంగా వాళ్లు మొత్తం15

సింబల్స్‌ను యూజ్ చేశారు. ఆ 15 సింబల్స్‌లో సైకిల్ సింబల్ ఒకటి ఉండవచ్చు. ఇదంతా వాళ్ల కన్వీనియన్స్ కోసం చేస్తారు తప్ప ఇందులో వేరే ఉద్దేశాలుండవు. మేము ఫస్ట్ సెట్ మాత్రం ఓపెన్ చేయడం జరిగింది. అందులో ఈ విధంగా జరిగింది. సెకండ్ సెట్ ఇంకా ఓపెన్ చేయలేదు. గౌ.సభ్యులు మొన్న ఈ విషయం సభ దృష్టికి తీసుకువచ్చినప్పుడు ప్రింటర్స్‌కు ఈ విషయమై ఖచ్చితమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఇకమీదట ఇటువంటి పొరపాట్లు జరగకుండాతగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా వాళ్లకు ఖచ్చితమైన ఆదేశాలివ్వడం జరిగింది. ఇది ఎటువంటి దురుద్దేశంతో నూ జరిగిన పొరపాటు కాదు కాబట్టి దీనికి ఎటువంటి రాజకీయ దురుద్దేశాలు అంటగట్టవద్దని గౌ.సభ్యులకు మనవి చేస్తూ 2001 లో జరగబోవు పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాల విషయంలో అటువంటి పొరపాట్లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ 10.20

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః మేడమ్, మంత్రిగారు చెప్పినదాన్ని బట్టి చూస్తుంటే, గవర్నమెంట్ కంట్రోల్‌లో వుంటే పేపర్స్ లీక్ అవుతాయని పరీక్షా పత్రాల ముద్రణ విషయాన్ని కమీషనర్ కంట్రోల్‌లో పెట్టారు, [•]★★ . ఆ విషయం కమీషనర్ కంట్రోల్‌లో వున్నా, చివరికి అది ప్రభుత్వ కంట్రోల్‌లోనే వుంటుంది. పదిహేను, ఇరభై సింబల్స్‌ను పేపర్స్ మీద ప్రింట్ చేయడం జరిగిందని అంటున్నారు, మాకు సైకిల్ గుర్తు మాత్రమే కనిపిస్తోంది, సింబల్స్ ప్రింట్ చేయడానికి వీలు లేదని చెప్పినా ఏవిధంగా ప్రింటర్స్ ఆ సింబల్స్‌ను ప్రింట్ చేస్తారు? వారి మీద ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పండి .

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, రఘువీరారెడ్డిగారు స్పెషల్ మెన్షన్ చేస్తే, దానికి మంత్రిగారు సమాధానం చెప్పడం జరిగింది. హౌస్‌లో మాట్లాడుతున్నపుడు, కొంచెం ఆలోచించి పదాలను ఉపయోగిస్తే బాగుంటుంది . ఇంతకుముందు రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ ' ★★' అని అన్నారు, ఆవిధంగా అనడం బాగాలేదు, కావున ఆయన దాన్ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డిః అధ్యక్షా, సభా వ్యవహారాల శాఖా మంత్రిగారు హౌస్‌లో మా పదాలను ఎప్పుడు పట్టుకుందామా అని చూస్తుంటారు, ఆవిధంగా చేస్తూ గంటల తరబడి హౌస్ సమయాన్ని వేస్ట్ చేస్తుంటారు ఆయన . ముందు ఆవిషయాన్ని ఆయన అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్, ఆవిధంగా వారు ఇంటరప్ట్ చేస్తూ సక్సెస్‌ఫుల్‌గా సబ్జెక్టును డైవర్ట్ చేస్తారు . Madam, I am coming to the subject.

మేడమ్ స్పీకర్ః రఘువీరారెడ్డిగారూ, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు, What is this? I am expunging your words from the records. పద్ధతిగా మాట్లాడితే అందరికీ బాగుంటుంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః మేడమ్, మంత్రిగారు స్టేట్‌మెంటులో చాలా కేటగారికల్‌గా చెప్పారు, సింబల్స్ ప్రింట్ చేయడానికి వీలు లేదు, కేవలం కోడ్స్ మాత్రమే ప్రింట్ చేయాలని. అయితే తద్భిన్నంగా సైకిల్ సింబల్స్‌ను పరీక్షా పత్రాల మీద ప్రింట్ చేశారు, కాబట్టి ఆవిధంగా చేసిన ప్రింటర్స్ మీద, ప్రూఫ్ చేసిన వారిమీద ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

---

• Expunged as ordered by the Chair.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ఈ క్వశ్చన్ పేపర్స్ మీద సిజర్స్, స్పెక్టాకిల్స్, ఫ్లవర్, సైకిల్, క్లాక్, లేడీస్ హ్యాండ్ బ్యాగ్, ఎరోప్లేన్, షిప్, లాంతర్, కారు, టెలిఫోన్ వంటి తదితర సింబల్స్‌ను సబ్జెక్ట్‌వైజ్ ప్యాకింగ్ కొరకు ప్రింటర్స్ యూజ్ చేశారు. అంతే తప్ప ఇందులో వేరే దురుద్దేశ్యం ఏమీ లేదు. రెండవదేమంటే, క్వశ్చన్ పేపర్స్ ప్రింటింగ్ విషయం కమీషనర్‌కు, ప్రింటర్స్‌కి తప్ప ప్రభుత్వానికి గాని, మంత్రికి గాని సంబంధం వుండదు. దీనికి సంబంధించి రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, ప్రభుత్వంయొక్క ఖర్మ అని అన్నారు, వారు కూడా మంత్రిగా పని చేశారు, వారికి ఈ విషయం తెలియకపోవడం వల్ల వారి అమాయకత్వానికి నాకు జాలి వేస్తోంది. మంత్రిగారికి, ఎగ్జామినేషన్ పేపర్స్ ప్రింటింగ్‌కి సంబంధం లేదు, కమీషనర్‌కు, ప్రింటర్స్‌కు మధ్య సంబంధం వుంటుందనే విషయాన్ని మంత్రిగా చేసిన ఆయన తెలుసుకుంటే బాగుంటుంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్ః మీకు ఏమీ అక్కర్లేదా? ఎజెండా అవసరం లేదా? మీరు ఇష్యూను రెయిజ్ చేశారు, మంత్రిగారు సమాధానం చెప్పారు, అంతటితో అది అయిపోయింది. దానిమీద డిస్కస్ చేయవలసిన అవసరం లేదు.

DR. Y.S. RAJASEKHAR REDDY: Madam Speaker, you must come to the rescue of the Members. ఇటువంటి పరిస్థితి జరుగుతోందని సభ్యులు ఈ హౌస్‌లో ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చినపుడు, మళ్లీ మళ్లీ ఆవిధంగా జరగదని చెప్పమనండి, తప్పు చేసిన వాళ్ల మీద యాక్షన్ తీసుకోమని చెప్పండి .

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు సూచన చేసిన విధంగా, ఇలాంటి పొరపాట్లు ఇకముందు జరగకుండా వుండాలని ప్రింటర్స్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇది unintentional గా జరిగిందే తప్ప intentional గా జరిగింది కాదు. రేపు 16 వ తేదీ నుంచి పరీక్షలు జరుగబోతున్నాయి, పిల్లలు సైకిళ్ల మీద వెళతారు, అది తెలుగుదేశం పార్టీ సింబల్ కాబట్టి వాటి మీద వెళ్లకూడదంటే ఎలా?

## ప్రభుత్వ బిల్లు
## (1) 2001 ఆంధ్ర ప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ బిల్లు

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Societies Registration Bill, 2001"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Societies Registration Bill, 2001"

(Pause)

The motion was adopted and the B ill was introduced.

## (2) 2001, ఆంధ్ర ప్రదేశ్ నీరు, భూమి, వృక్షాల బిల్లు

SRI CH. AYYANNA PATRUDU: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Water, Land and Trees Bill, 2001"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Water, Land and Trees Bill, 2001"

(Pause)

The motion was adopted and the Bill was introduced.

**2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక**
**గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

అభ్యర్థన నెం. **LI** -- శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
అభ్యర్థన నెం. **XLVIII** -- చిన్న తరహా నీటి పారుదల
అభ్యర్థన నెం. **XLIX** -- విద్యుత్‌చ్ఛక్తి, అభివృద్ధి
అభ్యర్థన నెం. **XLVI** -- పెద్దతరహా నీటిపారుదల, డ్రైనేజి మరియు వరద నియంత్రణ
అభ్యర్థన నెం. **XLVII** -- మధ్యతరహా నీటిపారుదల

SRI CH. AYYANNA PATRUDU: I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 4,61,22,000/- under Demand No. LI - Science, Technology and Environment"

SRI K.E. PRABHAKER: I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 261,47,51,000/- under Demand No. XLVIII - Minor Irrigation"

SRI P. ASHOKGAJAPATHI RAJU: (Deputising the Minister for Power : I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2850,06,01,000/- under Demand No. XLIX - Power Development"

SRI M. VENKATESHWARA RAO: I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2815,61,76,000/- under Demand No. XLVI - Major Irrigation, Drainage and Flood Control"

"That the Government be granted a sum not exceeding Rs. 287,72,84,000/- under Demand No. XLVII - Medium Irrigation"

MADAM SPEAKER: The Demands are moved. The Cut Motions from 340 to 458 are deemed to have been moved.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## ఆంధ్ర ప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. సరఫరాదారులకు చేసిన అధిక చెల్లింపుల గురించి

MADAM SPEAKER: Now the issue under Rule 304 to raise the matter regarding excess payments made by the Andhra Pradesh Beverages Corporation Limited to I.M.F.L. suppliers.

DR. Y.S. RAJASHEKHAR REDDY: Madam Speaker, in Andhra Pradesh the wholesale sale of liquor is the monopoly as Andhra Pradesh Beverages Corporation Limited. This Corporation procures various types of liquors and beers directly from the distilleries on a rate contract basis and supplies the same to the retailers for profit.

ఉ.10.30

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో wholesale liquor trading operations చేయడానికి Andhra Pradesh Beverages Corporation Ltd. ఉన్నది. ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పోరేషన్ ఇట్ ఈజ్ ఎ గవర్నమెంట్ కార్పోరేషన్. అధ్యక్షా, ఈ బేవరేజెస్ కార్పోరేషన్ సాధారణంగా టెండర్సు పిలుస్తుంది. ఆ టెండర్సులో చాలా స్పెసిఫిక్‌గా ఒక క్లాజు ఉంది. క్లాజ్-2-7 ప్రకారం ఏ డిస్టిలరీ వారైనా బేవరేజెస్‌కు సరఫరా చేసే లిక్కర్ ప్రక్క రాష్ట్రాల కంటే ఏ మాత్రం ఎక్కువగా ఉండకూడదని చాలా క్లియర్‌గా ఉంది. The tenderer shall ensure that the basic rates quoted by them for their products should not be higher than the rates quoted for supply of the same brands in other States. ప్రక్కనున్న తమిళనాడు, కేరళలలో సప్లై చేసే రాష్ట్రాల కంటే, ఏ మాత్రం ఎక్కువగా సప్లై చేయకూడదని ఖచ్చితంగా నిర్ధేశించబడింది. అధ్యక్షా, గడచిన కొన్ని సంవత్సరాలుగా కేవలం మూడు కంపెనీలు - మెక్‌డోవెల్, మోహన్ బేవరేజెస్, షావాలీస్ మాత్రం సప్లై చేస్తున్నాయి. తమిళనాడులో వారికి సంబంధించిన ప్రాడక్ట్స్ నెం .1 మెక్‌డోవెల్ విస్కీ ఇటుజీఛ్ఫి ఞట ఛ్ఫిటఫ జీటఋ352. అయితే ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పోరేషన్ వారికి చెల్లించే రేటు రు.826లు అంటే రు.473లు తేడా ఉంది. దీనిని పర్సెంటేజ్‌లలో చూసినట్లయితే 134 శాతం తేడా ఉంది. మెక్‌డోవెల్ బ్రాండ్ అనే మరొక ప్రాడక్టులో తమిళనాడులో రు.327లు ఉంటే మన రేటు రు.616 లు అంటే 89 శాతం తేడా ఉంది. బ్యాగ్‌పైపర్ తమిళనాడులో రేటు రు.229లు ఉంటే, మన దగ్గర రు.626లు ఉంది. అంటే 76 శాతం తేడా ఉంది. 1997-98, 1998-99, 1999-2000 సంవత్సరాల వరకు లెక్క వేసుకుంటే ఈ మూడు కంపెనీల మొత్తం సేల్స్ ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ కార్పోరేషన్ సేల్స్ రు.4,437కోట్లు. అయితే రు.1996కోట్లు ఈ మూడు కంపెనీలకు బై వే ఆఫ్ సేల్స్ ప్రొడ్యూస్ ఇవ్వడం జరిగింది. ఇంతకుముందు చెప్పినట్లుగా ఈ మూడు బ్రాండ్సుకు సంబంధించి 134 శాతం, 89 శాతం, 76 శాతం తేడా అయితే సగటు తేడా మనకు, తమిళనాడుకు వంద శాతం అనుకుంటే రు.1996కోట్లు వీరికి చెల్లించిన దానికి కనీసం సగమైనా ఎక్కువగా ఉందని అనుకోవలసి వస్తుంది. మూడు సంవత్సరాలలో వెయ్యి కోట్ల రూపాయలు అదనంగా మూడు కంపెనీలకు చెల్లించినట్లు అర్థమవుతుంది. ఆగస్టు 1999నుంచి ఇంతవరకు లెక్కవేస్తే 15-3-2001 సంవత్సరానికి లేదా ఈ నెలాఖరుకు లెక్కవేస్తే తేడా మరొక్క వెయ్యి కోట్ల రూపాయలు తేడా ఉందని దయచేసి గమనించాలని కోరుతున్నాను. ఏప్రిల్-1998వ సంవత్సరంలోనే ఈ విధంగా డిస్టిలరీస్‌కు చాలా ఎక్కువగా అబ్‌నార్మల్లీ హై రేట్సు ఇస్తున్నామనే విషయం బయటకు వచ్చి, ఏమి చేయాలని బేవరేజెస్ కార్పోరేషన్ ప్రభుత్వాన్ని అడిగింది. జూన్ నెలలో రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ రాంబాబు నుండి కార్పోరేషన్‌కు ఒక లెటర్ వెళ్లింది. ఏమి ఇబ్బంది లేదు, ఎక్సెస్ రేటు అయినా ఫర్వాలేదని లెటర్ సారాంశం . వందల వేల కోట్ల రూపాయల గురించి బోర్డు సభ్యుడు, బోర్డు దృష్టికి తెచ్చి ఏమి చేయాలని అంటే ప్రభుత్వం ఏమి ఫర్వాలేదని ప్రభుత్వం భరిస్తుందని రెండు నెలల తరువాత చెప్పడం జరిగింది. ఈ విధంగా ఇన్ని వందల వేల కోట్ల రూపాయలు ఎక్సెస్ పేమెంట్ చేస్తున్నారు. 1998వ సంవత్సరంలోనే ఇటువంటి న్యూసెన్సు మరల, మరల రాకుండా ఉండాలని, ప్రక్క రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో ఎక్కువగా పే చేయకూడదని ఉన్న క్లాజ్‌ను తీసివేసింది. అంతకుముందు సంవత్సరంలో ఏ రేట్లున్నాయో, ఆ

రేట్లకు ఇస్తే చాలాని అంటుంది. తమిళనాడుకంటే ఎక్కువగా పే చేస్తున్నామని ప్రభుత్వానికి కూడా తెలుసు. అటువంటి క్లాజ్‌ను తీసివేయడమంటే ఎంతెంత పెద్దవాళ్లకు సంబంధించిన విషయమనే దానిని గమనించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఈ క్లాజ్-2-.7లో ఏ విధంగా చేశారంటే, The offerer should quote for their products on the competitive basis keeping in view of the existing price. అంతకుముందు ప్రైస్ లెక్క తీసుకోండి. ఇంకొంత అడ్వాన్సు అయింది. బేవరేజెస్ కార్పోరేషన్‌వారు , మీరు ప్రక్క రాష్ట్రాల కంటే వంద శాతం ఎక్కువగా పేచేస్తూ ఉంటే ఎబ్బెట్టుగా ఉంది, మీ బ్రాండ్ కొంచెం మార్చుకోండి అని అన్నారు. ఆ విధంగా 1998వ సంవత్సరం నుండి బ్రాండులో మైనర్ మాడిఫికేషన్సు చేశారు. 1998 నుండి బ్రాండ్ నేమ్‌లో ఉన్న వింటేజ్ క్లాసిక్ విస్కీకి బదులుగా వింటేజ్ క్లాసిక్ క్లాసిక్‌గా మార్చారు. మెక్‌డోవెల్ విస్కీ అన్ని రాష్ట్రాలలో అమ్మబడుతోంది. కాని మన రాష్ట్రంలో మెక్‌డోవెల్ విస్కీ క్లాసిక్‌గా అమ్మబడుతుంది. ఇవన్నీ గమనించమని కోరుతున్నాను. ఆవిధంగా మనరాష్ట్రంలో మెక్‌డోవెల్ విస్కీ క్లాసిక్‌గా ఎందుకు అమ్మబడుతుంది? ఆ విధంగా పేర్లు ఎందుకు మారిపోతున్నాయని గమనించాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి 1998వ సంవత్సరంలో విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ వారికి ఎనానిమస్ పిటీషన్సు వస్తే, విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వారు ఎంక్వైరీ వేసి ఆ ఒక్క సంవత్సరంలోనే రు.400కోట్లు మూడు కంపెనీలకు ప్రక్క రాష్ట్రాల రేట్లతో పోలిస్తే ఎక్కువగా పే చేశారని ప్రాథమిక ఎంక్వైరీలో తెలిసినా, మరల విజిలెన్సు కమీషనర్ పైన కావలసిన విధంగా ఒత్తిళ్లు తెచ్చి ఆ ఎంక్వైరీని పూర్తిగా ఆపివేయడం జరిగిందని గమనించాలి. ఇవన్నీ గమనిస్తే క్లాజ్-2-.7లో ఉన్న ప్రకారంగా ప్రక్క రాష్ట్రాల కంటే ఎక్కువగా అమ్మకూడదని ఉన్నా, ఎక్కువగా అమ్మారు. మరల రెండు సంవత్సరాలలో ఆ క్లాజును తీసివేశారు. రు.400కోట్లు అదనంగా పేమెంట్ చేయడం జరిగిందని విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారికి తెలిసినా, వారు దానిని త్రొక్కి పెట్టారు. ఈ మధ్య కాలంలో 1996, 1998, 1999సంవత్సరాలలో మూడుసార్లు ఈ రాష్ట్రంలో పార్లమెంటుకు ఒకసారి, పార్లమెంటుకు-అసెంబ్లీకి కలిసి ఎన్నికలు జరిగాయి. ప్రతిసారి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పార్లమెంట్ సభ్యుడికి అయితే రు.2లేక 3 కోట్లు, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థికి అయితే రు.50 లేక 60 లక్షలు తక్కువ కాకుండా ఇస్తూ వచ్చారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి -He is absolutely good Chief Executive Officer of the State. He knows. ఒక రు.50లు ఇన్‌వెస్ట్ చేసి రు.100లు సంపాదించుకోవటం తప్పుకాదని సంపూర్ణమైన నమ్మకం, విశ్వాసం ఉన్న పెద్దమనిషి, అందుకే లిక్కర్ కంపెనీల దగ్గర వసూలు చేస్తున్నాడు, మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

ఉ.10 .40

తెహల్కా డాట్ కామ్ అని మధ్యలో వచ్చింది .

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డర్ ......

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డిః మినిష్టరుగారు రిప్లయి ఇవ్వడానికి టైమ్ వుంది . చెప్పవచ్చు . నొ పాయింటు ఆఫ్ ఆర్డర్ . దాదాపు 3 - 4 మాసాల క్రితం క్రికెట్ మ్యాచ్ ఫిక్సింగుకు సంబంధించి పూర్తిగా వారు బయటపెట్టారు . రెండు రోజు క్రితం ఇదే తెహల్కా డాట్ కామ్ నిన్న మొన్న కేంద్రప్రభుత్వానికి సంబంధించి న మొత్తం వ్యవహారాన్ని బయటపెట్టగలిగింది . అంతకు ముందు ......

(అంతరాయం )

(డా. ఎమ్.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ వై. రామకృష్ణుడు ః గౌరవసభ్యులు 304 అంశం మీద మాట్లాడుతున్నారా లేదా యని చూడాల్సిన అవసర వుంది. ఇచ్చిన 304 బివరేజెస్ కార్పొరేషన్‌కు సంబంధించింది అయితే దానిపై మాట్లాడుతూ, ఇంకో సబ్జెక్టులోకి పోతూ, నేషనల్ ఇష్యూస్‌కు పోవడం మంచి పద్ధతి కాదు. ఒక వ్యక్తి మీద మనం అలిగేషన్స్ ఏవిధమైన నోటీసు ఇవ్వకుండా పెట్టడం పార్లమెంటరి సంప్రదాయం కాదు. వారు అనుభం గల సభ్యులు ఈ విధంగా మాట్లాడడం చూస్తే బయట ప్రజానీకం ఏమనుకుంటారు? మనం అర్థం చేసుకోవాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః విషయాలు పూర్తిగా వినకుండానే మాట్లాడుతున్నారు. పూర్తిగా వినండి?

ఛైర్మన్ ః సి.ఎం. మీద ఎలిగిషన్స్ మాట్లాడకూడదు కాని, కన్‌ఫైన్ టుది సబ్జెక్టు .....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః తెహల్కా డాట్‌కామ్ మొన్న – రెండు వారాల క్రితం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మొత్తం భారతదేశంలోనే అతి పెద్ద ధనవంతులు – రు. 2000 కోట్లు ఆదాయం వుంటుంది అన్నారు. ఎక్కడ నుంచి ఆదాయం వస్తుంది అంటె, ఇలా కనిపిస్తుంది అధ్యక్షా.. ఇటువంటి ఆదాయం ......

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు ః అధ్యక్షా, 304 మీద మాట్లాడుతూ, ఇంకొకదాని గురించి మాట్లాడుతున్నా రు. వింటున్నాం. బాధ్యతగల ప్రతిపక్ష నాయకులు గతంలో కూడా దీనిని రేజ్ చేశారు. అనుమానం వుంటె, – మిస్‌ఎప్రాప్రియేషన్ జరిగింది అనే అభిప్రాయం వుంటె, You have every liberty to raise and nobody object it. వాస్తవాలు తెలుసుకోకుండా, దీని మీద ప్రిన్సిపాల్ సెక్రటరిగారికి లెటర్ వ్రాసి వివరాలు తెలుసుకుని మాట్లాడవచ్చు. What is the total contrary to the facts the Minister will also reply. ఏమి జరిగిందని వాస్తవాలు తెలుసుకోకుండా ఏదో మీడియా ద్వారా తప్పుదారి పట్టించడమే కాకుండా అవకాశం దొరికింది కదాయని ఎక్కడో తెహల్కాం డాట్‌కామ్ ను తీసుకువచ్చి, Without giving notice to you. Let the Hon'ble Member know the same doctor withdra the statement. They have also withdrawn in the Website. They will not come in the public. They owned up their mistake. ఈ విధంగా చేయడం బాగా లేదు. అది తెలుసుకోకుండా శ్రీ రాజశేఖరరెడ్డిగారు ఏదో మాట్లాడడం సమంజసం కాదు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి. సబ్జెక్టు మీద మాట్లాడాలి. సమాధానం చెప్పుతాము. ఈవిధంగా వ్యక్తుల మీద బురద చల్లడం బాగా లేదు. ప్రతిసారి దొంగ, దొంగ అంటె ఏదో ఒకసారి దొంగ అని అనుకుంటారని భావిస్తున్నారు. ఈ విధంగా చేయడం సరైంది కాదని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః పాపం విద్యాధరరావుగారు తెహల్కాం డాట్‌కామ్ – అది వెబ్‌సైట్ – 24 గంటలు 48 గంటలు పెడుతారు. తరువాత ఫీడ్ మార్చుతా వుంటారు. మీకు తెలియదా? తెలుసుకోండి? ఉదాహరణకు న్యూస్‌పేపరు పర్మనెంటుగా ఒకటే వుంటుందా? ఇవాళ వచ్చిన పేపరు, రేపు వేరుగా వుంటుంది. తెహల్కాం డాట్‌కామ్ లో వేరు వేరుగా వస్తుంది. అధ్యక్షా, బీవరెజెస్ కార్పొరేషన్ ఎం.డి. –– శ్రీ వీరభద్రయ్యగారు కోర్టు కేసులో ఇచ్చిన అఫిడవిట్‌లోని ఎక్సుట్రాక్టును చదువుతాను.

"The Board, in its meeting held on 27.4.98, have gone through the report of the Committee and noted that the manufacturers having given no reasons in writing, justified their inability to maintain the

rates on par with those of neighbouring States. The Board desired to refer the matter to the Government for further instructions. The Government, through letter dated 18.6.98 approved the rates negotiated by the Committee for the y ear 1998-99 even though - not my words - even though the rates are higher than the rates in Tamil Nadu." ఇవి తెలిసినా కూడా కంటిన్యూ చేయాలని అన్నారు . మీరు ఇచ్చిన – గవర్నమెంటు ఇచ్చిన రిప్లయిలో వుంది . ఇది ఏదో 1993 సంవత్సరం నుంచి వుంది అంటున్నారు . I am not trying to shield anyone whether it is Congress Government or Telugu Desam Government. Absolutely not. Government is a continuos process. అధ్యక్షా, 1993 సంవత్సరం నుంచి జరుగుతా వుంది అంటె, అంతకు ముందు కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నా ఇది జరుగుతా వున్నది – ఇప్పుడు కూడా జరుగుతా వున్నదని వారు సంజాయిషి ఇచ్చుకోవడం వారిని వారు సమర్థించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు . అధ్యక్షా, ఆ విషయాన్ని బట్టి, తెలిసి వుంటె, ఆ రోజే బీవరేజెస్ కార్పొంపేషన్ ఎందుకు దాని మీద చర్య తీసుకోలేది . రోజు అయినా చర్య ఎందుకు తీసుకోలేదు. దీనికి సంబంధించి మరొక చోట అంటారు . వీరు ఇచ్చిన అఫిడవిట్‌లో ఆంధ్రప్రదేశ్‌లో , తమిళనాడులో బేసిక్‌గా ఏమిటంటె, కొనుగోలు 866కు చేయడం జరుగుతున్నది . మెకడొల్ విస్కి కాకుండా మరొక కంపెని నుంచి 352కు కొంటున్నారు . అమ్మకం రేటు వచ్చేసరికి ఆంధ్ర ప్రదేశ్‌లో అదే విస్కిని పర్ కేసుకు 2554కు అమ్ముతున్నారు . తమిళనాడులో 2217కు అమ్ముతున్నారు . లెక్క తీసుకుంటె, 20 – 30 రూపాయలు తేడా వుంది . బాగ్ పైపర్ విస్కి రు . 620 ఆంధ్రప్రదేశ్‌లో బీవరేజెస్ కార్పొరేషన్ కంపెని నుంచి వుంది . తమిళనాడు కార్పొరేషన్ 351 కి కొంటుంది . దయచేసి గమనించండి? ఆంధ్రప్రదేశ్‌లో 2,033 కు అమ్ముతుంది . తమిళనాడులో 20 15కు అమ్ముతుంది . నంబరు వన్ మాక్‌డొవెల్ బ్రాండి ఆంధ్రప్రదేశ్ బివరేజెస్ కార్పొరేషన్ కంపెని దగ్గర రు . 616 వుంది . తమిళనాడులో 327 కు అందిస్తే, అంతకంటె డబుల్ రేటు ఇచ్చి కొంటున్నాము . అమ్మకం రేటు దాదాపు ఒకటే . 2,125కు ఆం .ప్ర . అమ్ముతున్నది . తమిళనాడు 2,220 కి అమ్ముతున్నారు . ఎం .డి . గారు కార్పొరేషన్ తరపున కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌ను క్వోట్ చేస్తున్నాను . దయచేసి గమనించాలి . ఈ విధంగా ఎన్ని వందల వేల కోట్ల రూపాయలు ఎక్కువగా పోతున్నాయి . లెక్కవేస్తే, కనీసం 5 సంవత్సరాలలో 2000 కోట్లు రూపాయలు అదనంగా ఈ రాష్ట్ర బీవరేజెస్ కార్పొరేషన్ ఈ మూడు కంపెనిలకు ఎక్సెస్ ఎమౌంటు పే చేసినట్లు కనిపిస్తున్నది . ఇది నిర్వివాదాంశం – కాదని చెప్పండి? ఎందుకు ఇంత పే చేయాలి వస్తుంది . ఇది పే చేరిడం లేదు . ఒకసారి ఏమో, గవర్నమెంటుకు తెలిసినా అదేవిధంగా పే చే యమంటుంది . ఆ విధంగా టెండర్లు క్లాజులో మారుతాయి . చాలా పెద్ద స్కామ్ వుంది . This is mother of all scams. తప్పనిసరిగా దీనికి సంబంధించి ప్రాపర్‌గా ఇన్‌వెస్టిగేషన్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది . విజిలెన్సు కమిషనర్‌గారితో ఎంక్వయిరి చేయడానికి ప్రయత్నం చేయండి? This is absolutely fit case for a CBI enquiry to be instituted if at all the Government wants to say that it is transparent Government. If at all the Government wants to say that they their hall-mark is transparency.They have to come out clean and they have to come out for ordering CBI enquiry in this entire scam. I am again saying that this is mother of all the scams. Let the Government come out clean.

ఉ.10.50

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఈ ఐ.ఎం.ఎఫ్.ఎల్ సరుకు అంతకు ముందు డీలర్స్, హోల్‌సేల్ డీలర్స్, రీటెయిలర్స్ ద్వారా అమ్మించబడేది. ఇప్పుడు ప్రభుత్వమే హోల్‌సేల్ డీలర్‌గా ఉండి తీసుకువస్తున్నది. కాబట్టి దీనిలో రెండు, మూడు విషయాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చినటువంటి రిప్లయ్‌లో It was noticed in 1993 itself for the prices of certain brands commonly available in Tamil Nadu are lower than those in Andhra Pradesh. However, it was decided to allow the market forces to operate freely అన్నారు. ఎందుకు అనేది మంత్రిగారు వివరించవలసిన అవసరం ఉంది. దాని తరువాత కొద్దికొద్దిగా ఇంక్రీజ్ చేసుకుంటూ పోతున్నామని క్రింద చెప్పారు. The prices were fixed marginally higher than the rates of 1993. దానిని ఆధారంగా చేసుకుని 3 శాతం నుండి 5 శాతం ఇంక్రీజ్ చేశారు. కానీ క్రిందకు వచ్చేసరికి 1998–99 డిసైడ్ చేసేటప్పుడు అంతకు ముందు గల దాని కంటే 3 శాతం తగ్గించామని అన్నారు. దేని బేస్‌గా

తగ్గించారు? 1993లోనే ప్రక్కన గల తమిళనాడు కంటే తక్కువగా ఉన్న విషయం మన దృష్టికి వచ్చిన తరువాత తిరిగి ప్రతి సంవత్సరము 3 నుంచి 5 శాతం పెంచవలసిన అవసరం ఏముంది? అది కాకుండా క్రింద చెప్పారు. '' మన ఫండ్స్ అక్కరలేదు, వారివే తెచ్చి, వారివే అమ్మి కడుతున్నాము తిరిగి'' అన్నారు. బాగానే ఉంది. కానీ ఎక్కువ ఎందుకు చెల్లించవలసి వచ్చిందనేది ప్రభుత్వం చెప్పాలి. కోర్టులో కేసులు ఉన్నాయి, పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్స్. ఎప్పటి నుంచి ఉన్నాయి? ఎందుకు ఇంత వరకూ దానిని పూర్తి చెయ్యలేదు? ఎవరు డ్రాగ్ చేస్తున్నారు? మనం చేస్తున్నామా? అది కూడా చెప్పాలి. ఇదే కాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జీరో మెటీరియల్ వస్తుంది, ఎక్కడా కూడా డబ్బు కానీ ట్యాక్స్‌లు కానీ చెల్లించకుండా అన్నారు. లారీలకు, లారీలు వస్తుంటే మనం అరికట్టలేకపోతున్నాము. దాని వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఇన్‌కం రావడం లేదు. ఎక్కువ చెల్లిస్తున్నారు. ఇదే సమయంలో పబ్లిక్‌కు కన్వీనియెంట్‌గా ఉందా అంటే వినియోగదారులకు కావలసిన బ్రాండ్స్ అవైలబుల్‌గా లేవు. లేకపోవడమే కాదు, ఈ కంపెనీల వారు ఎక్కడా కూడా అమ్ముడు పోని సరుకును ఇక్కడ డంప్ చేసి ఉంచారు. కామన్ అవైలబుల్ సరుకు మాత్రం గవర్నమెంట్ స్టోర్స్‌లో పెట్టడం లేదు. మేము ఇంతకు ముందు కూడా చెప్పాము. అవైలబుల్ లేదు, ఫ్యాక్టరీలు సప్లయ్ చెయ్యడం లేదు అంటే అదన్నా చెప్పండి. ఏ కంపెనీ సప్లయ్ చెయ్యడం లేదు, ఎందుకు సప్లయ్ చెయ్యడం లేదు అనేది ప్రజలకు తెలుస్తుంది, పబ్లిక్ స్క్రూటినీ ఉంటుంది అని చెప్పాము. టెక్నికల్‌గా అన్ని బ్రాండ్స్ ఉన్నాయని చెప్పి, కొన్ని డిపోలలో శాంపిల్స్‌గా పెడుతున్నారు కానీ అవసరం ఉన్నంత ఇవ్వడం లేదు. పబ్లిక్‌కు కావాలంటే, వాటిని ట్యాక్స్ ఎక్కువ చేయించి అయినా సప్లయ్ చేసి ఇన్‌కం పొంద వచ్చును. ఆ రకంగా చెయ్యండి. అన్ని బ్రాండ్స్‌ను ఎలవ్ చెయ్యాలి. కావాలంటే ఎక్కువ ట్యాక్స్‌లు వేసినా నష్టం లేదు. అన్ని బ్రాండ్స్‌ను అవైలబుల్‌గా పెట్టాలి. దానికి ఏం చర్యలు తీసుకుంటారు? కేసుల విషయంలో ఏం చర్యలు తీసుకుంటారు? పొరుగు రాష్ట్రాల కంటే మనం ఎక్కువ చెల్లించవలసిన అవసరం ఏమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ మద్యానికి సంబంధించి చెప్పాలంటే ఇది బాగా ప్రజలను దోపిడీ చేస్తోంది అని చెప్పి నిషేధించారు. తిరిగి మళ్లీ ఇంట్రడ్యూస్ చేశారు. ప్రజల నుంచి రెవెన్యూను దీని ద్వారా తీసుకుంటున్నారు. వచ్చిన డబ్బును సక్రమంగా మనకుండా, కొందరికి పోతోందని క్లియర్‌కట్‌గా సభ ద్వారా తెలుస్తోంది. ప్రత్యేకంగా నేను కోరేది, ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలోనే ఆంధ్రప్రదేశ్‌లోతమిళనాడు కంటే కొంత తక్కువ ఉంది అని డిఫెన్స్ చేసుకునే పరిస్థితి వచ్చింది. మెక్‌డొవెల్ బ్రాందీ తమిళనాడులో రు. 327 అయితే మన దగ్గర రు. 616.95 పైసలు ఉంది. మెక్‌డొవెల్ విస్కీ, బ్యాగ్‌పైపర్ ఇవన్నీ ఎక్కువ సేవించే వాటికి ఎక్కువ రేటు ఇచ్చి, తక్కువ సేవించే వాటికి తమిళనాడు కంటే తక్కువ ఉందని అనడం చెప్పడానికి మాత్రం పనికి వస్తుంది. ప్రజల నుంచి రాబడుతున్న డబ్బు సక్రమంగా ప్రజల కోసం ఉపయోగించకుండా కొందరి జేబులు నింపుతున్నారు అనేది కాదనగలమా? ఆవేశాలకు పోయే అవసరం లేదు. వాస్తవాలను పరిశీలించాలి. వచ్చే రెవెన్యూను సక్రమంగా వాడే ప్రయత్నం చెయ్యాలి. అది ఆలోచించకుండా ఉంటే ఎట్లా? రోజు రోజుకు ప్రభుత్వానికి డబ్బు విషయంలో చాలా ఇబ్బందులు వస్తున్నాయి. అందుకే మద్యాన్ని ప్రవేశపెట్టడం, తిరిగి బార్స్‌కు పర్మిషన్ ఇవ్వడం జరుగుతోంది. మద్యం కొనుగోలులో లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో ఈ డిస్టిలరీస్ ఉన్నాయని అన్నారు. బెవెరేజ్ కార్పొరేషన్ ఆ విధంగా ఉందని చెప్పి, తరువాత యజమానుల ఇష్టానుసారంగా, వారికి బద్ధులవుతున్నారు. ఏప్రెల్ వరకే టెండర్స్ ముగిసాయి, రేటు కాంట్రాక్ట్‌కు సంబంధించి. అయినా క్రొత్తగా టెండర్స్ పిలవకుండా ఉండడం అనేది వాస్తవమా? టెండర్స్‌కు సంబంధించిన విధానంలో రెండవ క్లాజ్‌లో (7) ను మార్చామా? మారిస్తే ఎందుకు మార్చినట్లు? ఇది కూడా చెప్పాలి. ఎక్కడా ఏమీ ముట్టుకోవడం లేదు, అంతా పారదర్శకంగా ఉంది అని ప్రభుత్వం అనడం '' అన్నం పెట్టే అమ్మకు బుద్ధి ఉంటే, కడబంతిలో కూర్చునా పెడతారు'' అన్నట్లుగా ఉంది. ఏం చేస్తున్నారనేది గమనించాలి. ప్రభుత్వం ఇచ్చిన ఆన్సర్ కానీ, అట్లాగే పత్రికలలో వచ్చిన వివరాలు కానీ, వాటికి సంబంధించి, మెక్‌డొవెల్ మద్యం ధరల విషయంలో వేరియేషన్ ఉందా, లేదా? మద్యం కొనుగోలులో రు. 450 కోట్లు గోల్‌మాల్ ఉందా, లేదా? పరిశుద్ధ ఆత్మతో పరిశీలించాలి. అది ఉందా, లేదా అనేది చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఒకటి మాత్రం నిజం. పైకి మాత్రం అంతా మంచిగా ఉంటుంది, ఏమీ తీసుకోలేదు, జంటిల్‌మెన్‌గా ఉన్నామని వస్తోంది. నిజంగా చూస్తే ఇందులో జంటిల్‌మెన్‌గా ఏమీ వ్యవహరించలేదు. పూర్తిగా వేరుశెనగ కాయపైకి బాగానే ఉంటుంది, లోపల గింజ మకిలి పట్టి ఏమీ ఉండదు. అదే విధంగా ఎవరికీ కనిపించదు. దీనిలో నష్టం మాత్రం జరిగింది. ప్రైమాఫేసీ ఉంది. దీని మీద చెయ్యవలసింది ఆలోచించాలి. ఎట్లా కర్బ్ చెయ్యాలనేది

ఆలోచించాలి. ఆవేశాలు అవసరం లేదు. మన పబ్లిక్ మనీ బయటకు పోతున్నది. ఎక్సైజ్ శాఖ మంత్రిగారు దయామయులు. లక్షలాది రూపాయల విలువ గల మద్యం గ్రామాలలో ఏరులైపోయింది. 30 లక్షల మంది గీత కార్మికుల కుటుంబాలు కల్లు అమ్మేడు పోక, కుడితిలో పారబోసుకుని, వేరే వృత్తి చేసుకోవలసిన పరిస్థితి వస్తోంది. ఈ విషయంలో ఆలోచించాలి. సబ్జెక్ట్‌కు సంబంధమా, కాదా అని కాకుండా విషయాలు ఆలోచిస్తే, ఔన్నత్యం తగ్గదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ మద్యానికి సంబంధించి చెప్పాలంటే ఇది బాగా ప్రజలను దోపిడీ చేస్తోంది అని చెప్పి నిషేధించారు. తిరిగి మళ్లీ ఇంట్రడ్యూస్ చేశారు. ప్రజల నుంచి రెవెన్యూను దీని ద్వారా తీసుకుంటున్నారు. వచ్చిన డబ్బును సక్రమంగా మనకుండా, కొందరికి పోతోందని క్లియర్‌కట్‌గా సభ ద్వారా తెలుస్తోంది. ప్రత్యేకంగా నేను కోరేది, ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలోనే ఆంధ్రప్రదేశ్‌లోతమిళనాడు కంటే కొంత తక్కువ ఉంది అని డిఫెన్స్ చేసుకునే పరిస్థితి వచ్చింది. మెక్‌డొవెల్ బ్రాందీ తమిళనాడులో రు. 327 అయితే మన దగ్గర రు. 616.95 పైసలు ఉంది. మెక్‌డొవెల్ విస్కీ, బ్యాగ్‌పైపర్ ఇవన్నీ ఎక్కువ సేవించే వాటికి ఎక్కువ రేటు ఇచ్చి, తక్కువ సేవించే వాటికి తమిళనాడు కంటే తక్కువ ఉందని అనడం చెప్పడానికి మాత్రం పనికి వస్తుంది. ప్రజల నుంచి రాబడుతున్న డబ్బు సక్రమంగా ప్రజల కోసం ఉపయోగించకుండా కొందరి జేబులు నింపుతున్నారు అనేది కాదనగలమా? ఆవేశాలకు పోయే అవసరం లేదు. వాస్తవాలను పరిశీలించాలి. వచ్చే రెవెన్యూను సక్రమంగా వాడే ప్రయత్నం చెయ్యాలి. అది ఆలోచించకుండా ఉంటే ఎట్లా? రోజు రోజుకు ప్రభుత్వానికి డబ్బు విషయంలో చాలా ఇబ్బందులు వస్తున్నాయి. అందుకే మద్యాన్ని ప్రవేశపెట్టడం, తిరిగి బార్స్‌కు పర్మిషన్ ఇవ్వడం జరుగుతోంది. మద్యం కొనుగోలులో లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో ఈ డిస్టిలరీస్ ఉన్నాయని అన్నారు. బెవెరేజ్ కార్పొరేషన్ ఆ విధంగా ఉందని చెప్పి, తరువాత యజమానుల ఇష్టానుసారంగా, వారికి బద్ధులవుతున్నారు. ఏప్రిల్ వరకే టెండర్స్ ముగిసాయి, రేటు కాంట్రాక్ట్‌కు సంబంధించి. అయినా క్రొత్తగా టెండర్స్ పిలవకుండా ఉండడం అనేది వాస్తవమా? టెండర్స్‌కు సంబంధించిన విధానంలో రెండవ క్లాజ్‌లో (7) ను మార్చామా? మారిస్తే ఎందుకు మార్చినట్లు? ఇది కూడా చెప్పాలి. ఎక్కడా ఏమీ ముట్టుకోవడం లేదు, అంతా పారదర్శకంగా ఉంది అని ప్రభుత్వం అనడం '' అన్నం పెట్టే అమ్మకు బుద్ధి ఉంటే, కడబంతిలో కూర్చునా పెడతారు'' అన్నట్లుగా ఉంది. ఏం చేస్తున్నారనేది గమనించాలి. ప్రభుత్వం ఇచ్చిన ఆన్సర్ కానీ, అట్లాగే పత్రికలలో వచ్చిన వివరాలు కానీ, వాటికి సంబంధించి, మెక్‌డొవెల్ మద్యం ధరల విషయంలో వేరియేషన్ ఉందా, లేదా? మద్యం కొనుగోలులో రు. 450 కోట్లు గోల్‌మాల్ ఉందా, లేదా? పరిశుద్ధ ఆత్మతో పరిశీలించాలి. అది ఉందా, లేదా అనేది చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఒకటి మాత్రం నిజం. పైకి మాత్రం అంతా మంచిగా ఉంటుంది, ఏమీ తీసుకోలేదు, జంటిల్‌మెన్‌గా ఉన్నామని వస్తోంది. నిజంగా చూస్తే ఇందులో జంటిల్‌మెన్‌గా ఏమీ వ్యవహరించలేదు. పూర్తిగా వేరుశెనగ కాయపైకి బాగానే ఉంటుంది, లోపల గింజ మకిలి పట్టి ఏమీ ఉండదు. అదే విధంగా ఎవరికీ కనిపించదు. దీనిలో నష్టం మాత్రం జరిగింది. ప్రైమాఫేసీ ఉంది. దీని మీద చెయ్యవలసింది ఆలోచించాలి. ఎట్లా కర్బ్ చెయ్యాలనేది ఆలోచించాలి. ఆవేశాలు అవసరం లేదు. మన పబ్లిక్ మనీ బయటకు పోతున్నది. ఎక్సైజ్ శాఖ మంత్రిగారు దయామయులు. లక్షలాది రూపాయల విలువ గల మద్యం గ్రామాలలో ఏరులైపోయింది. 30 లక్షల మంది గీత కార్మికుల కుటుంబాలు కల్లు అమ్మేడు పోక, కుడితిలో పారబోసుకుని, వేరే వృత్తి చేసుకోవలసిన పరిస్థితి వస్తోంది. ఈ విషయంలో ఆలోచించాలి. సబ్జెక్ట్‌కు సంబంధమా, కాదా అని కాకుండా విషయాలు ఆలోచిస్తే, ఔన్నత్యం తగ్గదు.

ఉ. 11.00

ఎప్పుడూ తగ్గదు. ఇదేదీ ఆలోచించకుండా చెట్టుమీద దొంగ వున్నాడంటే, కాదు చెట్టు క్రింద వున్నాడు అన్నట్లుగా అయితే అయ్యేది కాదు. వాస్తవాలను పరిశీలించండి. వాస్తవాలను పరిశీలించి, లోపాలు ఏవయినా వుంటే సరిచేయండి. వాస్తవాలను మరుగుపర్చకుండా చూడవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, మద్యం కొనుగోలు విషయంలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం, అదే విధంగా వివిధ రాష్ట్రాల్లో ఆయా బ్రాండ్స్ విలువల ప్రకారం , వాటిని సేవించే వారి యిష్టాయిష్టాల ప్రకారం ధరలు కొనసాగుతూ వస్తున్నాయి. ఎవరయినా సేవించే వారుంటే వారికి రేట్లు తెలుస్తాయి, నాకు తెలియవు. రాజశేఖరరెడ్డిగారు సేవిస్తారేమో నాకు తెలీదు. ఆయన ఎక్సయిజ్ మినిస్టర్‌గా కూడా చేశారు. గతంలో ఆయా బ్రాండ్స్ రేట్లను బట్టి వ్యాపారం చేసుకునే పరిస్థితులు వుండేవి. అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ అజమాయిషీ లేకుండా నేరుగా ఈ బ్రాండ్స్ మార్కెట్‌లోకి రావడం, వాటి విలువల ప్రకారం వ్యాపారం చేయడం, మనకు వచ్చే ట్యాక్స్‌ను మనం వసూలు చేసే పద్ధతి కొనసాగుతూ వస్తోంది. ఆ రకంగా ట్రెడిషనల్‌గా సాగుతున్న పరిస్థితిలో 1993 - 94 సంవత్సరంలో కాంగ్రెస్ అధికారంలో వుండగా పార్షియల్ ప్రొహిబిషన్ పెట్టినప్పుడు దీన్ని ఎపిబిసియల్ కంట్రోల్ లోకి తీసుకురావడం జరిగింది. గతంలో వున్న పరిస్థితిని, ఈ బ్రాండ్స్‌కు వున్న వేల్యూస్‌ను , ఆయా బ్రాండ్స్ ఈ రాష్ట్రంలో అమ్ముతున్న మొత్తాన్ని, దాని మీద ప్రభుత్వానికి వచ్చే ట్యాక్స్‌ను దృష్టిలో పెట్టుకొని, అప్పుడు ఛీఫ్ సెక్రటరీగా వున్న జైభారత్‌రెడ్డి గారి చైర్మన్‌షిప్‌లో 1993లో రేట్స్ ఫిక్స్ చేయడం జరిగింది.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. కాంట్రవర్సీలోకి పోను. మంత్రిగారు ప్రొహిబిషన్‌కు ముందు విషయాలు చెబుతున్నారు. తరువాత ఈ రాష్ట్రంలో పూర్తి ప్రొహిబిషన్ కొరకు నిర్ణయం తీసుకున్నాము. మంత్రిగారు మాట్లాడుతూ సేవించే వారికే రేట్స్ తెలుస్తాయని అన్నారు. బాధ్యతగల మంత్రిగా వారు ఈరకంగా చెప్పకూడదు. హి షుడ్ బి ఎవేర్ ఆఫ్ యిట్. డిపార్ట్‌మెంట్‌లో ఏమి జరిగినా బాధ్యతగల మంత్రిగా వ్యవహరించవలసి వుంటుంది. కొనుగోళ్లు, రేట్స్, ఆర్థిక భారం, వీటన్నింటికి సంబంధించి రాష్ట్ర ఎక్స్‌ఛెకర్ మీద భారం పడకుండా వుండడం కోసం ప్రొహిబిషన్ ఎత్తివేయడం జరిగిందని చెప్పారు. కొన్ని సందర్భాల్లో మేము కూడా ఊరుకున్నాము. నేను కాంట్రవర్సీలోకి పోవడం లేదు. రేట్స్ వేరియేషన్స్‌కు సంబంధించి ప్రొహిబిషన్‌కంటే ముందున్న పరిస్థితి ఏమిటి? ప్రొహిబిషన్ ఎత్తివేసిన తరువాత పరిస్థితి ఏమిటి? జైభారత్ రెడ్డిగారు పెట్టిన రేట్స్, మీరు అధికారంలోకి వచ్చిన తరువాత డిఫరెంట్ క్వాలిటీస్‌కు సంబంధించి , డిఫరెంట్ బ్రాండ్స్‌కు సంబంధించి వేరియేషన్స్ వున్నాయి. అవి తెలుసుకోవలసిన బాధ్యత మీ మీద వుంది. ఎక్సయిజ్‌శాఖలో చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి వరకు అధికార దుర్వినియోగం చేస్తున్నవారి సంగతి తమకు తెలుసు. మేము మీకు వ్యతిరేకం కాదు. అధికార దుర్వినియోగం గురించి ఆలోచించండి. వారిని ప్రొటెక్ట్ చేయడానికి ప్రయత్నించవద్దు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: నాగేందర్ గారు చెప్పినట్లుగా ఐదుగురు సీనియర్ సెక్రటరీస్‌తో జరిగే నెగోషియేషన్స్ కమిటీ వున్నది. నేను ఏమందు ఎవరు ఎందుకు త్రాగుతారో, త్రాగే వారికే తెలుసునని చెప్పాను. నేను రేటు గురించి చెప్పలేదు. ఏ బ్రాండ్స్ ఏ రాష్ట్రంలో ఎందుకు ఎక్కువ సేల్స్ అవుతాయనేది వారి వారి యిష్టాయిష్టాల మీద ఆధారపడి వుంటుందని చెప్పాను. నేను రేట్స్ విషయంలో చెప్పలేదు. తమిళనాడులో తప్ప అన్ని రాష్ట్రాల్లో రేట్స్ ఎక్కువే వున్నాయి. మెక్‌డొవెల్ విస్కీకిసంబంధించి రేట్సు తెలియజేస్తాను. ఆంధ్రప్రదేశ్‌లో రు . 826, కేరళలో రు. 810, కర్నాటకలో రు. 833, మహరాష్ట్రలో రు. 788, వెస్ట్‌బెంగాల్‌లో రు. 928, ఢిల్లీలో రు. 721, ఉత్తరప్రదేశ్‌లో రు. 920, రాజస్థాన్‌లో రు. 976, మధ్యప్రదేశ్‌లో రు. 1221, ఒరిస్సాలో రు. 1351, హర్యానాలో రు. 944 కాగా తమిళనాడులో రు. 352 వుంది. ఈ బ్రాండ్ రేట్ పక్క రాష్ట్రాల్లో ఈ రకంగా వుంది. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ప్రొహిబిషన్‌ను యింట్రడ్యూస్ చేసింది.పార్షియల్ ప్రొహిబిషన్‌ను లిఫ్ట్ చేసిన తరువాత ఎపిబిసియల్ ద్వారా ఈ రేట్స్ విధానాన్ని పరిశీలించవలసిందిగా కోరుతూ కమిటీకి అప్పచెప్పడం జరిగింది. దాన్ని నెగోషియేట్ చేసి ఈయొక్క రేట్స్‌కు అనుగుణంగా , రాష్ట్ర ఎక్స్‌ఛెకర్‌కు ఏ రకంగా కూడా యిబ్బంది లేకుండా , రాష్ట్రంలో లభ్యం అయ్యే బ్రాండ్స్‌కు అనుగుణంగా రేట్స్ ఫిక్స్ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో అమ్మే రేట్స్, పొరుగు రాష్ట్రాల్లో అమ్మే రేట్స్‌ను దృష్టిలో వుంచుకొని అన్ని బ్రాండ్స్‌కు ఫిక్స్ చేసే విధానంలోనే ఈ బ్రాండ్‌కు కూడా ఫిక్స్ చేశాము. ఆ రకంగా ప్రతి సంవత్సరం నెగోషియేట్ చేసుకుంటూ వున్నాము. 1993-94 రేట్స్ ఏవయితే వున్నాయో వాటిని దృ ష్టిలో పెట్టుకొని, తదుపరి రెండు, మూడు సంవత్సరాల ప్రొహిబిషన్ గ్యాప్‌ను దృష్టిలో పెట్టుకొని 5 శాతం ఎక్సెస్‌కు ఆనాడు రేట్స్ ఫిక్స్ చేయడం జరిగింది. తరువాత రెండు

సంవత్సరాలకు ఈ రేట్స్ రెవ్యూ చేయలేదు. గత సంవత్సరం రెవ్యూ చేశాము. రేట్స్‌లో వుండే తేడాను వారు తగ్గించుకోవాలని, లేకపోతే వారి బ్రాండ్స్‌ను వారు ఎడ వెనక్కు తీసుకునే పరిస్థితి వస్తుందని చెప్పాము. గతసంవత్సరం, కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత రెవ్యూ చేశాము. రెవ్యూ చేసిన తరువాత వారు అంగీకరించలేదు. అంగీకరించకపోతే, నేషన్‌వైడ్‌గా టెండర్స్ పిలుస్తామని చెప్పాము. దేశంలోని అన్ని కంపెనీలకు, రాష్ట్రంలో వున్న డిస్టిలరీస్‌కు గతంలో అవకాశం యిచ్చే వారం . పక్క రాష్ట్రాల నుండి యన్‌డిపి వచ్చి మన ఆదాయానికి గండి కొడుతుందనే వుద్దేశంతో తమిళనాడు లోని రేట్స్‌కు అనుగుణంగా మనకు కూడా యివ్వాలని ప్రెజర్ చేశాము. అయితే ఆ కంపెనీ అందుకు అంగీకరించలేదు. అంగీకరించకుండా ప్రభుత్వం మీద కోర్టుకు పోయింది. కోర్టు ఆ కంపెనీకి ఆర్డర్స్ యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. కానీ దాన్ని కూడా ఖాతరు చేయకుండా ఈ బ్రాండ్స్ మీద రు. 150 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వచ్చే పరిస్థితి వున్నా యాక్సెప్ట్ చేయలేదు. రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లుగా ఎపిబిసియల్ గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని దీనిలో పెట్టుబడి పెట్టడం, పేమెంట్ చేయడం, కొనడం, అమ్మడం అనే ప్రశ్నే రాదు.
ఉ. 11.10

ఎపిబిసిఎల్ కేవలం ఛానలైజింగ్ ఏజెన్సీగా అక్కడ కూర్చోని ఆయా కంపెనీల యొక్క బ్రాండ్లను మార్కెట్‌లో పెట్టి రిటేల్ షాప్ ఓనర్స్‌కు అమ్మడం జరుగుతుంది. ఏ రేటు అయితే మనం ఫిక్స్ చేశామో ఆ రేటుకే వాళ్లు కొనుక్కొని వెళ్లిన తరువాత మన ట్యాక్స్ మనం తీసుకొని ప్రభుత్వం యొక్క ఖజానాలో జమ చేసి, మిగతా డబ్బును ఆ కంపెనీలకు ఇస్తున్నాం . ఇందాక రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా రెండు, మూడు, ఆరు వేల కోట్ల రూపాయాల బిజినెస్ జరిగిందని చెపుతున్నారు 'సి' క్యాటగిరిలో. 1997-98, 98-99 సంవత్సరాల్లో మెక్‌డోవిల్ ...

డా.ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం) : మినిస్టర్‌గారు ఒక నిమిషం, గత సంవత్సరం రెవ్యూ చేశామన్నారు. రెవ్యూ చేసినపుడు కోర్టుకు వెళ్లిందన్నారు. ఆ కేసు ఏమైంది? తరువాత ఆ కేసు మీద మీరేమి చేశారు? ఇప్పుడు ఆ బ్రాండ్సు తీసుకొంటున్నారా, లేదా అనే విషయం వివరంగా చెప్పాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ఇప్పుడు ఆ బ్రాండ్ తీసుకోలేదు. హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు మీద డివిజన్ బెంచ్‌కు ప్రభుత్వం అప్పీల్ చేసింది. గవర్నమెంట్ యొక్క వాదనకు భిన్నంగా మేము ఎక్కడా ప్రవర్తించలేదు. బ్రాండ్స్‌లో వేరియేషన్స్ వస్తే తీసుకున్నాం అయితే తమిళనాడులో ఉన్న సేమ్ బ్రాండ్‌ను మేము ఇక్కడ తీసుకోవడం లేదు. ఎన్నికల కంటె ముందు సంవత్సరాల్లో మొత్తం ఈ క్యాటగిరి క్రింద 1246 కోట్ల రూ.లు విలువ గల బిజినెస్ చేయడం జరిగింది. అందులో ఎక్సైజ్ మరియు సేల్స్ ట్యాక్స్ రూపేణా 879 కోట్ల రూ.లను రాష్ట్ర ఖజానాలో జమ చేశాం . మెక్‌డోవెల్డ్, మిగిలిన కంపెనీలకు ఆ క్యాటగిరిలో ప్రభుత్వం పే చేసినటువంటిది 367 కోట్ల రూ.లు. వాస్తవాలు ఇలా ఉంటే, అమ్మకాలు మొత్తం ఎక్కడకో వెళ్లిపోయాయంటున్నారు. వెళ్లిన వాళ్లు ఎవరో, వచ్చిన వాళ్లు ఎవరో మహానాయకులకే తెలియాలి తప్ప, ప్రభుత్వానికి అంచనా లేదని చెప్పి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ రకంగా ఈ యొక్క వ్యాపారంలో గాని, రేట్సు విషయంలో గాని, ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాల్లో కాని ఏ మాత్రం దాపరికం లేదు. మేము నేషన్ వైడ్‌గా టెండర్సు పిలిచి, ఎపిబిసిఎల్ బోర్డు ద్వారానే నిర్ణయాలు తీసుకున్నాం . ఇది కేవలం ఒక వ్యక్తి పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్ కేసు వేసి, ఇతర రాష్ట్రాల్లో అమ్మిన రేటుకే ఇక్కడ కూడ అమ్మాలని చెప్పడం వల్లనే , గత సంవత్సరం ఆ బ్రాండ్లు ఈ రాష్ట్రానికి రాకపోవడం వల్లనే సుమారు 170 కోట్ల రూపాయాలు రాష్ట్ర ఖజానాకు నష్టం వచ్చింది. ఇందులో 100 రూ.ల బిజినెస్ జరిగితే, 70 రూ.లు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది, 30 రూ.లు ఆ యా కంపెనీలకు వెళ్లే అవకాశం ఉంది. ఆ రకంగా 1993-94 నుండి ట్రెడిషనల్‌గా వస్తున్న బ్రాండ్లను దృష్టిలో పెట్టుకొని,1997-98,98-99 సంవత్సరాల్లో కూడ ఫిక్స్ చేసిన రేట్లను మొన్న వచ్చిన ప్రభుత్వం రెవ్యూ చేయడం, దానిని మేము రిజక్టు చేయడం, దాని మీద కోర్టుకు పోవడం, కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, దానిని ఖాతరు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లడం, రాష్ట్ర ప్రభుత్వానికి 170 కోట్ల రూ.లు ఆదాయం ఈ సంవత్సరం తగ్గినా కూడ, కేవలం ట్రాన్స్‌పరెన్సీ కోసం , ఈ ప్రభుత్వం

చేసేటటువంటి విధానాల్లో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చేశామని చెప్పుకోవడానికి , ఈ ఎపిబిసిఎల్ కంపెనీని కంట్రోల్‌లో నడిపామని చెప్పుకోవడానికి, ఎక్సైజ్ ఆదాయానికి ఏ మాత్రం గండి పడకుండా చేశాం . ప్రక్క రాష్ట్రాల్లో ఉన్న మిగతా కంపెనీలకు కూడ అవకాశాలిచ్చాం .ఆ రకంగా కొన్ని కంపెనీలు వచ్చి లోటును భర్తీ చేశాయి. ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ కూడ అవకతవకలకు పాల్పడకుండా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఎక్కడా దాపరికం లేదు. కాని దీనిని రాజకీయ సమస్యగా సృష్టించి, ఎప్పటి నుండో ట్రెడిషనల్‌గా వస్తున్న ఇష్యూని రాజకీయం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేసిన విధానాన్ని వక్రీకరించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం అని ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను. ప్రతి రోజు కూడ కంపెనీలతో నెగోషియేట్ చేసి, పబ్లిసిటీ చేసే ఈ యొక్క రేటు కంట్రాక్టు ఫిక్స్ చేస్తున్నాం . రేపు మీ ఆధీనంలో ఉన్న ఇంకొక కంపెనీ ఏదైన ఇంతకంటె తక్కువ రేటుకు ప్రమోట్ చేయడానికి ముందుకు వస్తే, ఈ నెలలో కూడ తీసుకొంటాం . తప్పకుండా సేవించే కంజ్యూమర్స్‌కు ఇంకా సహాయం చేయగల ఉదార స్వభావం గల కంపెనీలు ముందుకు వస్తే, వారితో కూడ నెగోషియేట్ చేసి, తక్కువ ధరలకే ఇప్పిస్తాం . ఆంధ్ర ప్రజలు కూడ సంతోషిస్తారు అని ఈ సందర్భంగా మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి: సర్,అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, త్రాగే వాళ్లకు ప్రోత్సాహకరంగా మాట్లాడేది ఉంటే మాట్లాడమన్నారు. ఈ త్రాగే వాళ్ల పాపం సుమారు 1500 కోట్ల రు.లు ఎక్సైజ్ డ్యూటీ కట్టి ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాపాడుతున్నారు. కాబట్టి వారికి సహాయం చేసేందుకు గాను మీరు ఇంకొంచెం దండుకోండి అని చెప్పడానికి నేను చెపుతున్నాను. మీరు దండుకోలేకపోతే, త్రాగేవాళ్లకు కాస్తో, కూస్తో ఊరట కల్పించే దానికి మ్యానుఫ్యాక్చరర్స్ నుండి కొంచెం అయినా రేటు తగ్గించుకోండి, మధ్యలో జేబులు దండుకోవద్దనే చెపుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: మైసూరారెడ్డిగారు చెప్పిన సలహా ప్రకారమే గత మూడు సంవత్సరాల నుండి కూడ మేము ప్రయత్నం చేస్తున్నాం . 1993-94 అంటే ఏడు సంవత్సరాల క్రిందట 5,10 రూ.ల ఉన్న రేటుకే ఇప్పటికీ అమ్మిస్తున్నాం . ఏడు సంవత్సరాలైనా, రేటు పెంచకుండా, ఆర్గనైజ్ చేసుకుంటూ వస్తున్నటువంటి సంస్థ ఎపిబిసిఎల్ అని కూడ గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, ఈ విషయం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌ప్లేయిన్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే రాష్ట్ర ప్రజానీకం మీద భారం పడే విషయంలో అయితేనేమి, కొంత మంది వ్యక్తులకు లాభం చేకూర్చే విషయంగా అయితేనేమి, మ్యానుఫ్యాక్చరర్స్ అయితేనేమి, వారి వల్ల ఈ రాష్ట్రానికి నష్టం కల్గించే తీవ్రమైన సమస్య ఇది. 1993-94 సంవత్సరం అనే సాకును తీసుకొని ఈ సమస్యను ప్రక్కదారి పట్టించాలంటే కుదరదు. మీరు 1994 డిసెంబరులో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చాక మీరు గుర్తించారని మీ ఆన్సర్‌లోనే చెప్పారు. గుర్తించిన తరువాత మీరు ఎందుకు ఇంతవరకు ఎంక్వయిరీ చేయించలేదు? మీరు టెండర్సు పిలిచేటప్పుడు షెడ్యూల్ పెట్టారు. అందులో 2.7 క్లాజ్‌ను ఒకదానిని పెట్టారు. కావాలంటే దానిని చదివి మీకు వినిపిస్తాను. ఇందాకే చదవడం జరిగింది. మళ్లీ చదవమంటే చదువుతాను. అయితే 2000-01 సంవత్సరం వచ్చేటప్పటికీ ఆ క్లాజ్‌ను ఎందుకు మార్చారు? సరే మార్చారు, బాగానే ఉంది, ఎందుకంటే దొంగతనం చేస్తే పట్టుబడకుండా ఉండటానికి. మీరు ఆ క్లాజ్‌ను పెట్టేటప్పుడు మీరు ఎందుకు ప్రక్క రాష్ట్రాలతో కంపేర్ చేసి ఇవ్వలేకపోయారు? తమిళనాడులో మాదిరిగా ఇచ్చి ఉండవచ్చు కదా! ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకొనలేకపోయింది? ఎందుకు తీసుకొనలేకపోయామో అనే సమస్యను ఎపిబిసిఎల్ ఛైర్మన్ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ, ప్రభుత్వం మళ్లీ అదే రేటుకు కొనమని చెప్పి ఒక లేఖ వ్రాయడం జరిగింది. ఆ లేఖ గురించి అందరికీ తెలిసిందే. మళ్లీ ఆ లేఖ చదవమంటే చదువుతాను....అవసరం లేదు కదా! ఆ లేఖ పంపించిన ఆ కమిటీ సీనియర్ అధికారులన్నారు. ఆ అధికారుల మీద ఈరోజున మీరు కేసు పెడతారా? కరప్షన్ యాక్ట్ క్రింద కేసు పెడతారా? లేదూ, ప్రభుత్వం నుండి లేఖ వచ్చిందన్నారు కాబట్టి ప్రభుత్వం అంటే మీ మీద ఆ బాధ్యత పెట్టుకొంటారా? ఎక్సైజ్ శాఖామాత్యులు పెట్టుకొంటారా? ముఖ్యమంత్రిగారు బాధ్యత

తీసుకొంటారా? లేక నెగోషియేట్ చేసిన కమిటీ బాధ్యత పెట్టుకుంటుందా? రాష్ట్ర ప్రభుత్వానికి వేలాది కోట్ల రూపాయాల నష్టం కల్గించే ఆ లేఖ వ్రాసిన ముగ్గురు సీనియర్ అధికారుల మీద కరప్షన్ యాక్ట్ క్రింద కేసు బుక్ చేస్తారా?
ఉ 11 . 20

లేక బాధ్యత మీరు మీమీద పెట్టుకుంటారా ? ఈ రెండు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి . ఇది చాలా పెద్ద సబ్జక్టు వందలాది కోట్ల రూపాయల కుంభకోణం ఉంది . అదే చిన్నదయితే నేను కూడా ఒక నిముషం మాట్లాడి వదిలిపెడదామనుకున్నాను . నేను ఎప్పుడోగానీ మాట్లాడను . 2 . 7 క్లాజును 2000 –2001 లో తొలగించిన తరువాత మద్యం వ్యాపారులకు ప్రభుత్వానికి గానీ , బ్రెవరేజ్ కార్పొరేషన్‌కు గానీ సంబంధం లేకపోతే ఈ పాంప్లెట్ ఎవరు వేశారు ? ప్రభుత్వానికి, కార్పొరేషన్‌కు బ్రహ్మాండంగా వత్తాసు పలుకుతూ ఈ పాంప్లెట్ వేయాల్సిన అవసరం ఏమిటి ? మంత్రిగారు ఆలిండియాలో జమ్ము కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రేట్లు చదివారు . ఆ రేట్ల గురించి బ్రివరేజ్ కార్పొరేషన్‌కు వత్తాసు పలుకుతూ, ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ ఐఎంఎఫ్ఎల్ ఓనర్లు ఈ పాంప్లెట్ వేయాల్సిన అవసరం ఏమిటి ? వారు వేశారు అంటే ప్రయోజనం ఉన్నట్లే కదా ? నేను అంటున్నాను రేట్లు తగ్గించారు అంటే పాత మద్యం, కొత్త లేబుల్ . మద్యం పాతదే , లేబుల్ మాత్రం కొత్తది . ఇప్పుడు మీద్వారా మంత్రిగారి దృష్టిని ఆకర్షించి వారిని కొన్ని వివరాలు అడగడం జరిగింది . పబ్లిక్ నుండి లిటిగేషన్ వేశారు . మరి ఒక మెక్‌డొవెల్ కంపెని, ఇంకొక కంపెని కొన్ని కొన్ని మద్యం బ్రాండ్లను మేము తీసుకోకపోతే కోర్టుకు వెళ్లారు అన్నారు . అది కేవలం లాలూచీ, మీరు వెళ్లండయ్యా, కోర్టు నుండి ఆర్డరు తెచ్చుకోండని అంటే కోర్టు మద్యం వ్యాపారస్థులకు అనుకూలంగా తీర్పు చెప్పింది . జస్టిస్ రఘువీర్ కోర్టు . కోర్టు నుంచి వచ్చిన తరువాత పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ అడ్డం వస్తుందని డివిజన్ బెంచికి రిట్ పిటీషన్ అపీల్ చేసుకోండని ప్రభుత్వం కూడా అపీల్ చేసుకున్నారు . చేసుకుని ఏమి చేశారు ? మేము తీసుకోలేదు నిలుపుదల చేశామని అందరు శాసనసభ్యుల ముందు ఒప్పుకున్నారు . వింటేజ్ క్లాసిక్ ను వింటేజ్ క్లాసిక్ క్లాసిక్‌గా మార్చారు . తరువాత మెక్‌డొవెల్ విస్కీ క్లాసిక్ ఇందాక నేను చెప్పాను పాత సారాయి కొత్త లేబుల్ అంటే స్పష్టంగా తప్పుదోవ పట్టిండమే కదా ? అందుకే నేను మంత్రిగారిని మీద్వారా క్లారిఫికేషన్ అడిగాను.. పేరుమార్పులో పాతసారాయిని ప్రజల మీద రుద్దుతున్నారు . దీనికి పాత రేటు వస్తుందా ?

ఛైర్మన్ ః రిపిటీషన్ చేయకుండా త్వరగా ముగించండి .

డా . ఎం వి మైసూరా రెడ్డి ః నేను చాలా ఎక్స్‌పీరియన్స్‌డ్ . క్లారిఫికేషన్ ఎలా అడగాలో తెలుసు అధ్యక్షా . నేను రిపిటీషన్ చేయడంలేదు . నా దగ్గర ఎక్కడా రిపిటీషన్ ఉండదు . నా ప్రశ్న 2000 –2001 సంవత్సరం 98, 97, 99 సంవత్సరాలలో వందలకోట్లు ఎక్కువగా కన్‌జూమర్స్ పే చేసేవారు . రాష్ట్ర ఆదాయానికి గండిపడుతున్నది . రు 400 కోట్ల రూపాయలు వచ్చి ఉండేది . గత సంవత్సరం రేట్లు కూడా ఒకసారి చదివి వినిపిస్తాను . రేట్లు తగ్గించారా అంటే లేదు . ఇంకా పెంచారు . 99 వ సంవత్సరానికి ఎక్కువ రేటు పెంచారు . The prices of Vintage Classic supplied to A.P.B.C.L. in 1999-2000.. 99 లో వింటేజ్ క్లాసిక్ ఫుల్ బాటిల్ కేసు రు 1840 ఉంటే అదే కాలంలో తమిళనాడులో రు 9163 ఎక్స్‌ట్రా మ్యాన్యుఫ్యాక్చర్స్ డబ్బు ఇచ్చి కొనుక్కున్నారు . దీనివలన ప్రభుత్వాదాయానికి నష్టం లేదని అన్నారు . 2000 సంవత్సరానికి రు 1800 తమిళనాడులో ఎక్కువ ఉంటే వింటేజ్ క్లాసిక్ క్లాసిక్ అని పేరుపెట్టి కోర్టు డైరెక్షన్ నుండి దొంగదారిన వచ్చి రు 2500 కేసుకు పే చేస్తున్నారు .

ఛైర్మన్ ఓ త్వరగా కన్‌క్లూడ్ చేయండి . 5 నిముషాల నుండి మాట్లాడుతున్నారు .

డా . ఎం వి మైసూరా రెడ్డి : అధ్యక్షా, ఇంపార్టెంట్ క్రూషియల్ పాయింట్ నేను మాట్లాడుతున్నాను . 15 వందల కోట్ల రూపాయలు మద్యానికి పే చేస్తున్నారు . మనం 5 నిముషాలు మాట్లాడడంలో తప్పు లేదు . హాఫ్ బాటిల్ రు 1819 కేసు 1999 లో ఉంటే తమిళనాడులో 1028 ఎక్కువ ఉందని అంటే ఈ సంవత్సరం వింటేజి క్లాసిక్ క్లాసిక్ రు 2033 కేసుకు ఇస్తున్నారు . 1999 లో తమిళనాడులో 1028 కి కేసు వస్తే మీరు 1980 దీనిని 2000 –2001 కి ఇంకా పెంచుతూ పోతున్నారు . అక్కడ కూర్చుని తినవద్దు అంటే అద్దుకుని మరీ తింటాను అని అన్నట్లుగా వుంది ఈ వ్యవహారం చూస్తుంటే చాలా అన్యాయంగా, అధ్వాన్నంగా ఉంది . ఇంతవరకు 1999 – 2000 సంవత్సరం వరకు జరిగిన దాంట్లో 400 నుండి 500 కోట్లు అదనంగా డబ్బు ఇచ్చి కొనుక్కున్నారు అంటే 2000 –2001 కి తగ్గించాల్సింది పోయి ఇంకా పెంచారు . మద్యం వ్యాపారస్థులకు అదనంగా వస్తున్న వందలాది కోట్ల రూపాయలకు బ్రివరేజ్ కార్పొరేషన్‌కు సంబంధం ఉందా ? ప్రభుత్వానికి సంబంధం ఉందా తమిళనాడుకంటే ఇంత అదనంగా ఎందుకు పే చేస్తున్నారు ? దీనిని క్లారిఫై చేయమనండి . ఈ విషయాలన్ని ఎఫిడవిట్‌లోనే ఒప్పుకున్నారు . బ్రివరేజ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గారు ప్రతి ఎఫిడవిట్‌లోనూ ఒప్పుకున్నారు . ప్రీమియం బ్రాండుకు పే చేసింది ఎక్కువ అని ఒప్పుకున్నారు . కావాలంటే ఈ రికార్డులన్నీ తమకు పంపుతాను..

సూటిగా మంత్రిగారిని అడుగుతున్నాను . ఈ ప్రభుత్వం క్రింద పనిచేస్తున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ విచారణ చేశారనీ 97-98, 98-99 వరకు విచారణ చేసి దాదాపు రు 400 కోట్ల కుంభకోణం సరైనదే అని రిపోర్టు ఇచ్చారని పత్రికల ద్వారా తెలిసింది . నేను చూడలేదు . కాబట్టి నేను మంత్రిగారిని సూటిగా ప్రశ్నించేది సెక్షన్ 13 –1 (డి ) యాంటి కరప్షన్ యాక్ట్ క్రింద , ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ క్రింద ఆ రిపోర్టు మీద యాక్షన్ తీసుకున్నారా ? తీసుకోలేదా ? విజిలెన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్టు పంపారా లేదా ? పంపితే ఎటువంటి చర్య తీసుకున్నారు ? పైన తెలిపిన యాక్టు ప్రకారం అధికారులది తప్పయితే వారిమీద, ఎక్సయిజ్ శాఖ మంత్రిగారిది తప్పయితే వారిమీద, ముఖ్యమంత్రిగారిది తప్పయితే ముఖ్యమంత్రిగారి మీద లేక ఏపిబిసి ఛైర్మన్ గారిది తప్పయతే వారిమీద ఈ సెక్షన్ల క్రింద కేసు బుక్‌చేస్తారా లేదా ? ఆ రిపోర్టు వచ్చింది వాస్తవమా కాదా చెప్పమనండి అధ్యక్షా .
ఉ.11.30

ఛైర్మన్ : నో, నో, నాగేందర్ గారూ మీరు క్లారిఫికేషన్‌ను అడగండి.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : సర్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. మంత్రిగారిని ముందర సమాధానం చెప్పమనండి.

CHAIRMAN: You get all the points clarified.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : అధ్యక్షా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ రిపోర్ట్ వారి దగ్గర వుందా లేదా అనేది స్పష్టంగా చెప్పమనండి, తరువాత ఎన్ని క్లారిఫికేషన్స్ అయినా ఇవ్వండి.

శ్రీ తుమ్మల .నాగేశ్వర రావు : అధ్యక్షా, విజిలెన్స్ రిపోర్ట్‌ను, నేను ఈ పోర్టిఫోలియోకు వచ్చిన తరువాత నేనైతే చూడలేదు. అది వుండి వుండవచ్చు. There is no doubt about it. ఒకవేళ వుండి వున్నట్లయితే, అందులో అవకతవకలు ఏమైనా జరిగినట్లుగా వున్నట్లయితే, చర్యలకు మేము ఎప్పుడూ సిద్ధమే. ఇందులో దాపరికమూ, దాచుకునేదీ ఏమీ లేదు ఈ ప్రభుత్వానికి. విజిలెన్స్ రిపోర్ట్‌లో వుంటే కనుక, we will take any action. No problem.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : సర్, మంత్రిగారు ఒక శాఖకు అధిపతి. ఆయన శాఖలో ఏమి జరుగుతోందో ఆయనకే తెలియదు. ఏ అవినీతి అధికారుల మీద యాక్షన్ తీసుకోవాలో, ఆ రిపోర్ట్ వుందో లేదో అంటున్నారు. మంత్రిగారికి ఒక గంట సమయం ఇస్తున్నాను. మంత్రిగారిని ఆ రిపోర్ట్‌ను సభలో పెట్టమనండి. లేకపోతే నేనే నా దగ్గర వున్న రిపోర్ట్‌ను పెట్టవలసి వస్తుంది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వారు ఖచ్చితంగా అవినీతి జరిగిందని రిపోర్ట్ తయారు చేసారు. దాని మీద యాక్షన్ తీసుకోకుండా ప్రభుత్వం ఎందుకు వెనుకకు పోతోందంటే, వారి అవినీతి బట్టబయలు అవుతుందని. ఆ రిపోర్ట్‌ను గంట లోపల సభలో పెట్టమనండి, లేకపోతే, మా దగ్గర వున్న ఈ రిపోర్ట్‌ను జిరాక్స్ తీసి సభలో పెడతాను, అందరూ చదువుకుంటారు. ప్రభుత్వం అవినీతి వుందా లేదా అనేది తేలిపోతుంది.

SRI D. NAGENDER: Sir, I think, this is enough to the Hon'ble Minister. ఎందుకంటే, ఇంతకంటె ఆథెంటిక్ ప్రూఫ్ మంత్రిగారి దగ్గర లేకపోవచ్చు. In spite of that I want to seek only two clarifications.

(ట్రెజరీ బెంచెస్‌నుంచి అంతరాయం)

ఎందుకయ్యా మీరు గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నారు? అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో 2వ పేరా చూసినట్లయితే, 'The Negotiation Committee for the year 1998-99 succeeded in obtaining the minimum reduction of 3 per cent over the prices prevailing.' కమిటీని ఎంత ప్రెయిజ్ చేస్తున్నారంటే మంత్రిగారు, they have succeeded 3 per cent అట. 3% తగ్గించడంలో వారు 'సక్సీడ్' అయ్యారట. ఎంత పర్సెంట్ తిన్నారో అది కూడా చెప్పాలి. 100%లో 97% వారు మింగేసారు. They have succeeded to reduce 3 per cent. మంత్రిగారు డిఫరెంట్ స్టేట్స్‌తో కంపేర్ చేసి వేరియేషన్స్ చెప్పారు, నేను ఆ వివరాలలోకి పోవడం లేదు. మంత్రిగారిని నేను ఒకటే కోరుతున్నాను. మీరు ఎక్కువగా మన రాష్ట్రాన్ని పక్క రాష్ట్రాలతో కంపేర్ చేస్తున్నారు. In what way we are concerned with other States. He should concern with our State. నేను ఎందుకు చెబుతున్నానంటే, మీరు ప్రొహిబిషన్‌కు ముందు ఏమి చెప్పారు?

(అంతరాయం)

సర్, నేను వేగ్‌గా ఏమీ మాట్లాడడం లేదు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్పీచ్ ఇందులో వుంది. ఇఫ్ యు పర్మిట్ మి, ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాలను చెబుతాను.

CHAIRMAN: You ask only clarifications.

శ్రీ డి.నాగేందర్ : సర్, నేను రిలవెంట్‌గా మాట్లాడుతున్నాను, సబ్జక్ట్ ఏమీ డీవియేట్ కావడంలేదు. నేను ఎందుకు చెబుతున్నానంటే, మైసూరా రెడ్డిగారు చెప్పినట్లుగా సుమారు రు.400.00 కోట్లు మిస్-యూజ్ అయింది. మన ప్రభుత్వానికి రావలసిన ఆదాయం ఇది. గౌరవ ఎన్.టి.రామారావుగారు వున్నపుడు, ఇటువంటి ఆదాయాల మీద మన ప్రభుత్వం డిపెండ్ కావడం, it is a shame on our part అని ఇదే సభలో చెప్పడం జరిగింది.

ఛైర్మన్ : ఆయన ఒక పావుగంట, మీరొక పావుగంట మాట్లాడితే ఎట్లా? క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ డి.నాగేందర్ : మీరు ప్రొహిబిషన్ లిఫ్ట్ చేసారు. ఎనీహౌ, పార్షియల్‌గా లిఫ్ట్ చేయడం జరిగింది. నిన్న, మొన్న, పేపర్లలో చూసాము, బార్స్‌కు లైసెన్సులు ఇస్తామని అంటున్నారు. Because your Government depends on this. There is no other alternative for the Government. Every one is aware of it. నేను కోరేది ఒక్కటే. రాష్ట్రానికి రావలసిన ఆదాయం విషయంలో మీ అధికారులు కొంతమంది అధికార దుర్వినియోగం చేస్తున్నారు. ఇందులో కొంతమంది అధికారుల పేర్లతో సహా మా దగ్గర ఒక పేపర్ వుంది. ఇందులో ఇన్‌వాల్వ్ అయిన ఆఫీసర్స్ పూర్తి సమాచారం నా దగ్గర వుంది. మీకు ఇది పంపిస్తాను, మీరు చదవండి, ఏ అధికారులు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనేది తెలుస్తుంది.

సర్, ఎక్సైజ్ మంత్రిగారు చాలా మంచి మంత్రి. ఆయన చర్య తీసుకోకుండా ఊరుకోడు. ఎందుకంటే ఆయన గ్రాస్‌రూట్ లెవెల్ నుంచి వచ్చిన కార్యకర్త. అధికార దుర్వినియోగం చేసే అధికారులను ఆయన ఎప్పుడూ ప్రోత్సహించడు. టోటల్ సమాచారాన్ని మీకు ఇస్తాను. దయచేసి ఒకటి ఆలోచించండి. మన రాష్ట్రం మీద పడుతున్న ఆర్థిక భారం గురించి ఆలోచించండి. మన ఆర్థిక భారాన్ని దృష్టిలో వుంచుకుని, మన క్రైసిస్‌ను ఓవర్‌కమ్ కావడానికి ప్రొహిబిషన్‌ను లిఫ్ట్ చేయడం జరిగింది.

శ్రీ ఇ.దయాకర రావు (వర్ధన్నపేట) : నాగేందర్, ఆ పేపర్స్‌ను పంపించు.

శ్రీ డి.నాగేందర్ : రిపోర్ట్‌తోపాటు పెడతాను. మినిస్టర్‌గారిని రిపోర్ట్ సభలో పెట్టమని మైసూరా రెడ్డిగారు అడిగారు కదా, ఆయనకు వన్ అవర్ టైమ్ ఇచ్చాము. ఆయన రిపోర్ట్‌ను సభలో పెట్టకపోతే, మంత్రిగారు సభ ముందు క్షమాపణ చెప్పాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : ఆ పేపర్స్ ఇలా ఇవ్వండి.

SRI D. NAGENDER: I will give you.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

ఇక్కడ ఒక ఆనవాయితీ నేర్చుకున్నారు. మాట్లాడేవాళ్లను డిస్టర్బ్ చేయమని ఇక్కడ కొంతమంది అల్లరి చిల్లరి కుర్రాళ్లను పెడుతున్నారు.

శ్రీ కె.విద్యాధర రావు : సర్, తనకు తగిన విధంగా మాట్లాడాలి కాని, తనను తాను అగౌరవపరుచుకునేలా, తన సహచర శాసన సభ్యులను అగౌరవ పరిచేలా 'అల్లరి చిల్లర కుర్రాళ్ల'ను పెట్టారని చెప్పడం సరియైంది కాదు. I request through you the Hon'ble Member to withdraw his words. ఆ వర్డ్స్ అతను విత్‌డ్రా చేసుకుంటే, అది అతని గౌరవం పెంచుతుంది. ఈ విధంగా ఇష్టం వచ్చినట్లుగా మాటలు జారడం మంచిది కాదు. దయచేసి, I request the Hon'ble Member to withdraw his words.

CHAIRMAN: What he has said about the Hon'ble Members is expunged.

SRI K. VIDHYADHARA RAO: No. No. He himself has to withdraw.

ఛైర్మన్ : నాగేందర్ గారూ, మీరు విత్‌డ్రా చేసుకోండి. ఆవేశంలో, తొందరపడి అనేస్తే కష్టం.

శ్రీ డి.నాగేందర్ ః సర్, వారంతా నాకు బాగా కావలసిన వారు. వారిని బాధ పెట్టాలని కాని, వ్యక్తిగతంగా విమర్శించాలని కాని కాదు. నేను అన్న మాటలను నేను విత్‌డ్రా చేస్తున్నాను. వారు బయటకు వచ్చి నన్ను రిక్వస్ట్ చేస్తారు సర్, నన్ను అనండయ్యా, తిట్టండయ్యా అని అంటారు.
ఉ.11.40

శ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరం) :- మనమందరం శాసనసభలో ఉన్నాము. అవహేళనగా, అపహాస్యంగా మాట్లాడుకోవడం మంచిది కాదు. నాగేందర్ గారు అప్పటికే ఎక్కువగా మాట్లాడుతున్నారు. బయట మాట్లాడుకొన్నవి, అనుకొన్నవి, ఈ సభ ద్వారా మాట్లాడడం సబబు కాదు.

శ్రీ డి.నాగేందర్ :- అధ్యక్ష, చీఫ్ విప్ గారి ఆవేదనను అర్థం చేసుకొన్నాను. ఇప్పటి నుండి బయట విషయాలు సభలో మాట్లాడను.

(అంతరాయం )

శ్రీ కాగిత వెంకటరావు :- నాగేందర్ గారు బయట విషయాలు చెప్పారు. ఈ శాసనసభలో మాట్లాడేప్పుడు కన్‌స్ట్రక్టీవ్‌గా పద్ధతిగా వుండాలి. వేలాది మంది మనల్ని గమనిస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా ఆయన మాట్లాడిన మాటలను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ :- శాసనసభ సమావేశాలు మొదలు పెట్టినప్పటి నుండి మేము నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తామని చెప్పాము. అలానే చేస్తున్నాము. అధ్యక్షా, పర్చేజస్‌లో వేరియేషన్స్ ఉన్నాయి. బ్రూవరేజస్ కార్పోరేషన్ వారు లోకల్‌గా, డీలర్లకు, రీటేలర్స్‌కి సప్లయి చేస్తున్నారు. కానీ మార్కెటులో సేమ్ రేట్లు లేవు. ఈ విషయంలో మీరు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పెట్టి చర్యలు తీసుకోవాలి. మంత్రి గారు మాట్లాడుతూ త్రాగేవారికి అనుకూలముగా ఉండడానికి రేట్లు పెట్టామని అన్నారు. బ్రూవరేజస్ కార్పోరేషన్ వారు అనుకూలముగా పర్చేజ్ చేస్తున్నారనే అనుకొందాము. మార్కెటులో అబ్‌నార్మల్‌గా రేటు వెళుతోంది. ఈ విషయాన్ని కూడా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తమిళనాడు రేటుని, మన రేటు ని పరిశీలించి, నెగోషియేట్ చేసి, మూడు శాతం చేసిన అధికారుల కమిటీని మీరు అప్రీషియేట్ చేశారు. మీరు ఫరదర్‌గా నెగోసియేషన్స్‌కి పిలవండి. ఇంకా ఎంత తగ్గించగలరో తగ్గించండి. That credit goes to him only. మంత్రి గారు మాట్లాడుతూ రూ. 870 కోట్లని ప్రభుత్వ ఖజానాలో డిపాజిట్ చేశారని చెప్పారు. మీరు నెగోషియేట్ చేస్తే ఇంకా ఎక్కువ వస్తుందని తెలియజేస్తున్నాను. డెక్కన్ క్రానికల్ పేపర్‌లో ఒక ఆర్టికల్ వచ్చింది. సంపూర్ణ మద్య నిషేదం పెట్టినప్పుడు వావిలాల గోపాల కృష్ణయ్య, మల్లాది సుబ్బమ్మ తదితరులతో ప్రభుత్వం చర్చించింది. డెక్కన్ క్రానికల్‌లో వచ్చిన ఆర్టికల్ చదవమంటే నేను చదువుతాను. చాలా అసహ్యంగా ఉంది. ఆమె ప్రభుత్వాన్ని ఏ రకంగా విమర్శించిందో ఆ పేపర్‌లో వుంది.

ఛైర్మన్ :- ఇప్పుడది చదవక్కరలెదు. కంక్లూడ్ చేయండి.

శ్రీ డి.నాగేందర్ :- కిలో బియ్యం రెండు రూపాయలకిచ్చినప్పుడు, సంపూర్ణ మద్య నిషేధం అమల్లో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పిన విషయాలు చెపుతాను. ఈ రాష్ట్రములో కిలో బియ్యం రెండు రూపాయలకు ఇవ్వడానికి, సంపూర్ణ మద్య నిషేధం రాష్ట్రములో అమలు చేయడానికి ఈ ప్రభుత్వం ధృడ సంకల్పముతో ఉందని, దీనిని కాపాడడానికి ప్రభుత్వం ఏ త్యాగానికైనా సిద్ధముగా ఉందని ఈ సభలో చెప్పారు. కాబట్టి మీరు దీనిని యింప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. లేకపోతే సభకి క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, తమిళనాడుకి, ఆంధ్ర రాష్ట్రానికి ఉన్న తేడా చెప్పాను. తమిళనాడులో డిస్టిలరీలది మొనోపోలీ. ఆ రాష్ట్రములో అక్కడి ప్రభుత్వం కొనుగోలు చేసి అమ్ముతుంది. మనం నేషన్ వైడ్‌గా టెండర్లను పిలుస్తున్నాము. దీంటో వచ్చిన దానిని పట్టుకొని మన రాష్ట్రాములో ఉన్న అమ్మకాలను, పాపులారిటీ ఉన్న బ్రాండ్లను తీసుకొని చేస్తున్నాము. అధ్యక్షా, ఆ కమిటీ విషయంలో కానీ, ప్రభుత్వ విధానములో కానీ, రేట్ల విషయంలో కానీ ఎవరికో దోచిపెట్టే అవసరం లేదు. గత మూడు సంవత్సరాలలో రూ. 1246 కోట్ల రూపాయల వ్యాపారం జరిగితే అందులో రూ. 870 కోట్లు ప్రభుత్వానికి రాగా, మిగిలిన మూడు వందల కోట్ల రూపాయలు ఆ కంపెనీలకు ఇచ్చామని చెపుతున్నాను. ఆ మూడు, నాలుగు కంపెనీలకు ఇచ్చిన మొత్తం సొమ్ము రూ. 367 కోట్లు అయితే, వేలాది కోట్లాది రూపాయల కుంభకోణం జరిగినట్లు ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ఏదైతే బాటిల్స్ వచ్చాయో వాటిని ఎ.పి.బి.సి.ఎల్. లో పెట్టుకొన్నారు. కొనుగోలుదార్లు కానీ, రేటేల్ షాప్స్ వారుకానీ వారి ఇష్టం వచ్చిన బ్రాండ్స్‌ని లిఫ్ట్ చేస్తే వారిచ్చిన అమౌంటుని 70 శాతం ప్రభుత్వం తీసుకొని 30 శాతం ఏదైతే ఉందో దానిని ఆ కంపెనీలకు ఇచ్చే ఆనవాయితీ మీకు తెలియంది కాదు. ఆ రకంగా ప్రతి సంవత్సరం నెలల తరబడి అధికారులతో కూర్చొని ధరలు చేస్తున్నాము. ఆంధ్ర రాష్ట్రం కంటే భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో కంటే అధికంగా ఉన్నాయి. ఈ రాష్ట్రములో 1993-94వసంవత్సరపు రేట్లనే కొనసాగిస్తున్నాము. ఇంకా పెంచడానికి ఏమాత్రం అవకాశం లేదని చెపుతున్నాను. ఇక్కడ ఉన్న వినియోగదారునికి మేలు జరగాలనే ఉద్ధేశ్యం ఉంది. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి ఏమాత్రం ఒక్క పైసా కూడా నష్టం రాకుండా ఉండడానికి సింగల్ పాయింట్ ట్యాక్స్ తీసుకొని తమిళనాడు మాదిరిగా కాకుండా, సేల్స్‌ట్యాక్స్‌ని కానీ, ఎక్సైజ్ డ్యూటీ కానీ వసూలు చేసి, ప్రభుత్వాదాయం కుంటుపడకుండా చూస్తున్నాము. ఆ విధంగా ఎన్.డి.పి. రాకుండా రేట్లు నెగోషియేట్ చేసి ప్రక్క రాష్ట్రాల కంటే ఏమాత్రం ఎక్కువ పెట్టకుండా నాన్ డ్యూటీ పెయిడ్ వచ్చి మన ఆదాయం గండి పడుతుందనే ఉద్ధేశ్యముతో ఇది చేశాము. రీజనబుల్‌గా ప్రాక్టికల్‌గా రేటు పెట్టి పార్షియల్ ప్రొహిబిషన్‌తో, భారతదేశములో ఇప్పటికీ the excise policy adopted by Andhra Pradesh is very excellent. ప్రక్క రాష్ట్రాల వారు వచ్చి మన రాష్ట్రాన్ని చూసి వారు యింప్లిమెంట్ చెసుకొంటున్నారు. అధికారులపై గానీ, రేట్ల విషయంలో కానీ ఇంకా ఈ ధరలు పెంచకుండా తక్కువ రేట్లు ఇచ్చే కంపెనీలను ప్రమోట్ చేస్తే భారతదేశంలోనే కాదు, ఈ సంవత్సరం ప్రపంచ దేశాలకు వదిలిపెట్టమంటే వదిలిపెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. మాక్కావాల్సింది ప్రభుత్వం యొక్క ఎక్సైజ్ డ్యూటీ, సేల్స్ ట్యాక్స్ దుర్వినయోగం కాకుండా వసూలు చేయాలని, వచ్చిన పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాల్సి ఉంది. ఏ కంపెనీలకో ధారాదత్తం చేయాల్సిన అగత్యం కానీ, కక్కుర్తి కానీ అవసరాలు కానీ ఈ ప్రభుత్వానికి లేవని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆ కంపెనీల వారు ఎవరు మాట్లాడారో వారికే తెలియాలి. చెప్పే వారికే తెలియాలి. వారు ఎవర్ని కలుస్తారా పప్పుడు కలుస్తారో ఏ ఎలక్షన్స్‌లో కలుస్తారో గౌరవ పార్టీల పెద్దలకే తెలుసే తప్ప మాకు తెలియదని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. వారు గత మూడు సంవత్సరారాలుగా ఎవర్ని కలవడానికి తాపత్రయపడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని తెలియజేస్తున్నాను. దీంట్లో దాపరికము లేదు. నెగోసియేషన్స్ ఇప్పటికీ చేస్తున్నాము. నాగేందర్ గారు ఆ నెగోసియేషన్స్‌లో కూర్చొని ఇంకా తక్కువకి చేస్తే ఆయన్ని కూడా అప్పాయింట్ చేస్తాము. దానికి కూడా సిద్ధంకండి. ఎక్కడా కూడా దీంట్లో దాయాల్సిన పని లేదు. ఆ రకంగా ప్రభుత్వం ముందుకు పోతోంది మీరు కొండని త్రవ్వి ఎలుకను పట్టాల్సిన అవసరం లేదు. ఎక్కడైనా, దేనికైనా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :- రిపోర్టు గురించి చెప్పలేదు. అధ్యక్షా, మేము చెప్పింది 13 శాతం క్యాలుక్లేట్ చేస్తే 1997-98 లో ఎంతౌతుంది. మంత్రిగారు కూడా రూ. 300 కోట్లు అని అన్నారు. ఎక్స్‌ట్రా పే చేసింది సరిపోయింది కదా. అదే కదా మేమూ చెపుతోంది.

ఉ.11.50

మంత్రి గారు ఒప్పుకున్నారు. సరే. మాతో మీరు సేల్స్ టాక్సును పెంచడానికి, ఎక్సైజ్ డ్యూటీని పెంచడానికి అన్నారు. మరి మీవద్ద వాటిని చూడడానికి అధికార యంత్రాంగం వుంది. అది వున్నప్పుడు బ్రివరేజ్ కార్పొరేషన్ ద్వారా ఎన్‌లైట్ చేయవలసిన అవసరం లేదు. అక్కడ కంపెనీల దగ్గర వసూలు చేసుకునే విధానం వుంది. ఎన్నో ప్రొడక్ట్స్ వసూలు చేసుకుంటున్నప్పుడు ఒక బ్రాందీ, విస్కీ, లిక్కర్స్ మీదనే మీరు ఒక కార్పొరేషన్‌ను పెట్టి , అవి కొని వారికి పంపించవలసిన అవసరం ఏమిటి? ప్రభుత్వం వాణిజ్య, వ్యాపార సంస్థ ఏమీ కాదు. మీరు కంపెనీల దగ్గర వసూలు చేసుకోవచ్చు. మరి కార్పొరేషన్‌ను క్యాన్సిల్ చేస్తారా? అలా చేస్తామంటే ఎవరు వద్దన్నారు? మీకు ఆదాయం లేకపోతే కార్పొరేషన్‌ను క్యాన్సిల్ చేయవచ్చు. ఈ విషయాన్ని నేను పర్టినెంట్‌గా అడుగుతున్నాను. మీ ప్రభుత్వ అధీనంలో వున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సంస్థ వాళ్లు రిపోర్ట్ యిచ్చారా? మీరు చేసిందంతా తప్పుడు విధానమనీ, అంతా కుంభకోణం జరిగిందనీ వాళ్లు కూడా ఒప్పుకున్నారు.

(అంతరాయం )

They are liable to be prosecuted under Section 13 (i) d of Prevention of Corruption Act, 1988 on Criminal mis-conduct. దీని క్రింద అధికారులుంటే వాళ్ల తలలన్నా పోవాలి, ప్రభుత్వంలో వుండే వాళ్లుంటే వాళ్ల తలలు అయినా పోవాలి. ఆ రిపోర్ట్‌ను పెట్టమనండి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, మైసురా రెడ్డి గారు రిపోర్ట్ గురించి అడుగుతున్నారు. రిపోర్టును మీ దగ్గర పెడతాను, వచ్చి చూడమనండి. అందులో యిప్పుడు తప్పినట్లే తప్పుతారు. అక్కడ కూడా ఏమీ దొరకదని తెలియజేస్తున్నాను.విజిలెన్స్ రిపోర్టు మీ సమక్షంలో పెడతాను. వచ్చి చూసుకోమనండి.

(అంతరాయం )

CHAIRMAN: Why do you ask?

(అంతరాయం )

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- ఇప్పుడు రిపోర్ట్ పెడతామన్నారు. పెట్టండి, హౌస్‌ను అడ్జర్న్ చేయండి . లోపలికి పోదాము, దానిని చూద్దాము. అందులో ఏమైనా వుంటే హౌస్‌లో మాట్లాడతాము. లేకపోతే ఊరుకుందాము. మంత్రి గారే స్వయంగా ఈ 3 కంపెనీలకు రూ.350 కోట్లు ఎక్సెస్ పే చేశాము అంటున్నారు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, మొత్తం వ్యాపారం జరిగిన దానిలో వాళ్ల సరుకుకు మేము యిచ్చామని అంటున్నాము. ఎక్సెస్ యిచ్చామని అనలేదు. అలా యిచ్చే అగత్యం మాకు లేదు. ఏదైనా వుంటే మీరు మాట్లాడుకోండని చెబుతున్నాను.

డా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, మూడు కంపెనీలకు రూ.350 కోట్లని మంత్రి గారు ఒప్పుకుంటున్నారు. మీరు ఒప్పుకుంటున్నారా? వారికి యిచ్చిన మొత్తం డబ్బు రూ.350 కోట్లని మీరు ఒప్పుకుంటున్నారా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- రూ. 369 కోట్లు ప్రొడక్షన్ వాల్యూగా మేము పే చేశాము.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, రూ. 350 కాదు, 370 కోట్లు. సగటున కనీసం 100 శాతం ఎక్సెస్ వుంది. అంటే 370 లో సగం 185 ఈ మూడు సంస్థలకు పెరిగినట్లే , మీరు ప్రక్కన వున్న తమిళనాడు రాష్ట్రం కంటే ఎక్కువగా అంటే ఎక్సెస్ పే చేశారని మీ అంతట మీరే ఒప్పుకుంటున్నారు. రూ. 300 కోట్లు అంటే మీకు చాలా తక్కువని జబ్బలు చరుచుకుంటున్నారు. వేలాది కోట్ల రూపాయలకంటే అది తక్కువ కదా మరి . మీరు చాలా గొప్ప వారు. అంటే రూ. 100 కోట్లు మీకు లెక్కలేదు. మీ సి.ఇ.ఓ కు లెక్కలేదు. ఆయన వేల కోట్ల రూపాయల్లో వున్నారు కనుక అది లెక్కకాదని మీరు గమనించాలి . రూ. 185 కోట్లు ఎక్కువ పే చేశామని మీ గవర్నమెంట్ ఒప్పుకుంది . కనీసం రూ. 200 కోట్లు ఈ రెండు సంవత్సరాలలో స్క్వాడ్ జరిపి స్కామ్ జరిగిందని, విజిలెన్స్ జరిగిందని ఆ కమీషనర్ రిపోర్ట్ యిచ్చారు. దానిమీద మీరు యాక్షన్ ఎందుకు తీసుకోరు? యాక్షన్ తీసుకుంటారా? రెండు సంవత్సరాలనుంచి ఆ రిపోర్ట్‌ను త్రొక్కిపెట్టవలసిన అవసరం మీకు ఎందుకు కలిగింది? అసలు ఈ బ్రివరేజెస్ కార్పొరేషన్ ఎందుకు కావలసి వచ్చింది? Free economy and free market అంటున్నారు ముఖ్యమంత్రి గారు .

Why not totally take away this Beverages Corporation? ముఖ్య మంత్రి గారు ప్రతి చోటా కార్పొరేషన్స్ వద్దని, ప్రభుత్వ సంస్థలు వుండ కూడదని అంటారు. ప్రభుత్వం వ్యాపార సంస్థలా కాకూడదని అంటారు. Why is he continuing with this Corporation? ముఖ్యమంత్రి గారికి ప్రతి నెలా రూ. 18 కోట్లు అందుతున్నాయి.

(అంతరాయం )

ప్రతి నెలా రూ. 18 కోట్లు కిక్ బ్యాక్ తీసుకుంటున్నారు. జ్యుడిషియరీ ఎంక్వయిరీ వేయండి . మొత్తం ఎఫేర్‌ను కూలంకషంగా కడిగి వేయడానికిగాను ఒక సి.బి.ఐ. ఎంక్వయిరీని వేయిస్తారా లేదా? [*]★★

(అంతరాయం )

CHAIRMAN: No, no, it is not correct. Your remarks are expunged from the records.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి :- ప్రొటెస్ట్ చేస్తే యిది క్లోజ్ అయ్యే ఇష్యూ కాదు. ఆ విషయం మీకు కూడా తెలుసు. మంత్రి గారు స్పష్టంగా ఒప్పుకున్నారు. తమిళనాడులో...

(అంతరాయం )

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- గౌరవ సభ్యులకు తెలిపేది, పర్టిక్యులర్‌గా తమిళనాడులో వున్న పరిస్థితులు గానీ అక్కడున్న మొనోపలీ, అక్కడ వున్నటువంటి కంపెనీలను కంట్రోల్ చేసే ప్రభుత్వం ఆ విధంగా చేసిన దానిని బట్టి, మిగతా రాష్ట్రాలలో యిప్పుడున్న పరిస్థితిని బట్టి, ఆల్ ఇండియా లెవల్‌లో మొనోపలీ ఉండకూడదని, ఎక్కడా టాక్స్ వేరియేషన్ ఉండకూడదని, ప్రభుత్వం సొమ్ము ఎక్కడా దుర్వినియోగం కాకూడదని మేము తీసుకున్న చర్యల్లో ఎటువంటి పొరపాటు లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇదే కంపెనీలకు మళ్లీ మోనోపలీ వస్తే వాళ్లు ఎక్కువ దండుకోవచ్చు. టాక్స్ ఎవేజన్ చేయవచ్చు. నాన్ డ్యూటీ పేడ్ పంపించవచ్చని ఆ విధంగా చేయకూడదు అంటున్నారు. వారు వచ్చిన తరువాత ఏమి చేస్తారు? వాళ్లున్నప్పుడు గతంలో ఏమిచేశారో ఎవరికి తెలియదు. ఇప్పుడు తమిళనాడులో ఏమి జరిగిందో ప్రజలందరకూ తెలుసు. కాబట్టి ఈయన రోజూ ఏదో ఒక ఇష్యూ తీసుకు వచ్చి దానిని ముఖ్యమంత్రి గారికి సంబంధం పెట్టి ఏదో విధంగా బురద చల్లాలనుకుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. అది వాస్తవం కాదు. విజిలెన్స్ రిపోర్ట్‌ను మీ దగ్గర పెడతాను, మీ వద్దకు వచ్చి చూసుకోమనండి.

[*] Expunged as ordered by the Chair

దేనికయినా ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది . నెగోషియేషన్స్ మీరు డిక్లేర్ చేసుకోమని చెపుతున్నాను. ఎట్టి పరిస్థితులలోనూ ఈ ప్రభుత్వం వెనుకడుగు వేయదు. ఇందులో జరిగిందేమీ లేదు. కాబట్టి మేము ఎటువంటి డెసిషన్కైనా రెడీ అని చెప్పాను. కనుక వారు ఆ ఫైలు చూసుకోండని చెపుతున్నాను. ఏది వచ్చినా మేము రెడీ అని చెబుతున్నాను.

SRI D.NAGENDER: Sir, we want to protest.

CHAIRMAN: What is your protest? Your protest should be simple and you should not go into the issue.

(INTERRUPTIONS)

మ.12.00

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, నెలకు 18 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రిగారికి పోలేదని అంటున్నారు. ఎవరకి పోయింది చెప్పమనండి. ఎవరు తింటున్నారో చెప్పమనండి. రాష్ట్రంలో ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా సొమ్ము డైల్యూట్ అవుతుంది.

చైర్మన్: మీరు ప్రొటస్టు చేస్తున్నారా? ఇంకా ఏమైనా చేబుతారా చెప్పండి.

(అంతరాయం)

శ్రీ పి.వేణుగోపాలరెడ్డి (రాయదుర్గ్) : అధ్యక్షా, రిటైల్ ప్రయిసెస్‌ల్లో ప్రభుత్వానికి ఏ విధమైన కంట్రోల్ లేదు. రాష్ట్రంలో ఎక్కడ కూడ ప్రభుత్వం విధించిన రికమెండెడ్ ప్రయిస్ దానికి 30 శాతం ప్రాఫిట్ కలుపుకొని ఎక్కడ కూడా అమ్మడం లేదు . పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ మెంబర్‌గా చాలా జిల్లాలో తిరిగాము. ఎక్సైజ్ డిపార్టుమెంటు వారు చర్యలు తీసుకొడానికి ప్రభుత్వం దగ్గర నుంచి ఆదేశాలు లేవని చెబుతున్నారు. ఆ చర్య తీసుకొనే దానికి ప్రభుత్వం యాక్టు తీసుకొని రావలసిన అవసరం ఉన్నది. ముఖ్యంగా కేరళ మాల్ట్ విస్కీ, ఓల్డు మాల్ట్ విస్కీని మార్కెట్టులో 30 రూపాయలకు అమ్మడంలేదు, 50,60 రూపాయలకు రాష్ట్రం మొత్తంలో అమ్ముతున్నారు. దీని మీద ఏమి యాక్షన్ తీసుకుంటారు. అమ్మవలసిన బ్రాండ్సు కాకుండా వేరే బ్రాండ్సు అమ్ముతున్నారు. సెక్షన్ ఎ క్రింద మసీదులు, చర్చ్‌లు, గుళ్ల దగ్గర ఇటువంటి షాప్పు పెట్టకూడదు. ఈ రోజు అనంతపురం జిల్లాలో కలయకల్ మండల్ హెడ్ క్వార్టర్సులో ఈ షాప్పు రన్ అవుతున్నాయి ఏ విధంగా రన్ అవుతున్నాయే ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి. దీని పైన ప్రభుత్వం సక్రమమైన ఆదేశాలు ఇవ్వా లని చెప్పి మీద్వారా తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

చైర్మన్: చర్చ్‌లు, గుళ్లు అంటారు, ఇది అంతా ఏమిటండి. Please close the issue.

(అంతరాయం)

డా. పి. శంకర్‌రావు: అధ్యక్షా, రిపోర్టు ఎప్పుడు పెడతారు, ఏమి యాక్షన్ తీసుకుంటారు?

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ఎటువంటి ఎంక్వైరీకి అయినా సిద్ధం అని అన్నారు. మేము సిబిఐ ఎంక్వైరి వేయంచమని అడుగుతున్నాము.

చెర్మన్: యు పెరూస్ ది రికార్డ్స్, ప్రతి దానికి ఎంక్వైరి ఏమిటండీ?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, సిబిఐ ఎంక్వైరీకి ఒప్పుకోమని చెప్పండి, మంత్రిగారు ఎటువంటి ఎంక్వైరీకి అయినా సిద్ధం అని చెప్పారు. మేము సిబిఐ ఎంక్వైరీ అడుగుతున్నాము. సిబిఐ ఎంక్వైరీ అంటే ఎందుకు భయపడుతున్నారు. If your hands are clean మీరు రాత్రి అంతా గుమ్మడి కాయలు మోసి భుజాలు తడుముకోకపోతే.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు విజిలెన్సు కమిటీ రిపోర్టు ఉందా లేదా అని మైసూరారెడ్డిగారు మంత్రిగారిని అడిగారు. తరువాత మంత్రిగారు కన్‌ఫర్మ్ చేసుకొని he has come forward to place the vigilance report with the Hon'ble Speaker. దానితో తృప్తి చెందకుండా why do they require CBI inquiry? This pertains to State subject. దేనికి సిబిఐ ఎంక్వైరీ అడగాలో లేదో కూడా ప్రతిపక్ష సభ్యులు ఆలోచన చేయాలి. వాళ్ల పార్టీకి సంబంధించిన సభ్యులు అడిగారు. ఇది 3 సంవత్సరాల క్రితం జరిగిన సంఘటన. విజిలెన్సు రిపోర్టు ఉంధని మైసూరారెడ్డిగారు అన్నారు. 3 సంవత్సరాల క్రితం విషయం ఈ రోజు తీసుకొనివచ్చారు. ఆ రిపోర్టు మీ దగ్గర పెట్టడానికి ప్రభుత్వం ఒప్పుకొంది. వుయి ఆర్ నాట్ యాడ్ , సభ్యులు పదే పదే చెబుతున్నారు. 385 కోట్ల రూపాయలకు అదనంగా 175 కోట్ల రూపాయలు అదనంగా చెల్లించారని అంటున్నారు. We are not hiding anything in it. నేను త్రాగేవాడిని కాదు . ఎవరైతే సేవిస్తారో వారికి ఏ బ్రాండ్ కావాలంటే ఆ బ్రాండ్ డీలర్ దగ్గర కొనుగోలు చేసుకుంటారు. కొనుగోలు అయిన తరువాత ఆయొక్క బ్రాండ్ మీద ప్రభుత్వం 385 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగింది. ఈ యొక్క మెక్‌డోల్ కొనాలని మేము చెప్పడం లేదు. He should understand one thing. It will be the discretion of the consumers. త్రాగే వాళ్లకి ఏ బ్రాండ్ కావాలో ఆ బ్రాండ్ కొనుక్కొని it is totally left to the consumer. మార్కెట్టులో ఉన్న ధరను బట్టి వారు దానిని కొనుగోలు చేస్తారు.తమిళనాడులోని ఉన్న బ్రాండ్ గురించి వారికి తెలుసు అందుకే నొక్కి, నొక్కి చెబుతున్నారు. ఆ డీలరకి ఏ పార్టీతో సంబంధాలు ఉన్నాయి? ఏ పార్టీకి కోట్లకొద్ది రూపాయలు ఈ నాడు ఫండ్సు ఇస్తున్నారు వారికి తెలుసు. తమిళనాడులో ఒకేఒక బ్రాండ్ మొనాపలిగా అక్కడ విక్రయించడం జరుగుతోంది. కాని ఇక్కడ అలా చేయలేదు. బారతదేశంలో ఉన్న అన్ని బ్రాండ్సుకు కన్‌జూమర్‌కు అవకాశలు ఇచ్చాము. ఓపెన్ మార్కెట్‌లో వాళ్ల ఇష్టం వచ్చిన బ్రాండ్ కొనుగోలు చేయవచ్చు ట్రాన్సిపరెంట్‌గా జరుగుతావుంటే దాని మీద లేనిపోని అనుమానాలు లేవనెత్తి సిబిఐ ఎంక్వైరీ అంటారు, సిట్టింగ్ జడ్జి ఎంక్వైరీ అంటారు ఏదో, ఏదో మాట్లాడుతారు సమంజసం కాదు. ఇంకో విషయం మిత్రులు మర్చిపోయారు. ఈ బ్రివరేజ్ కార్పొరేషన్‌ను ఎస్టాబ్లిష్ చేసింది ఎవరు అని నేను అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ కదా అని నేను అడుగుతున్నాను. దానిని స్ట్రీమ్‌లైన్ చేశాము. అవకతవకలకు స్కోప్ లేకుండా చేసింది ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని ఆ విషయం గమనించాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. విజిలెన్సు కమీషన్ రిపోర్టు మీ దగ్గర పెడతాము దానిని పరిశీలించమనండి. It is depending upon the market forces. ఇప్పటకి ఒక డిమాండ్ మీద మాట్లాడడం జరిగింది . అగ్రికల్చర్ డిమాండ్ మీద రైతులు గురించి మాట్లాడారు.
మ.12.10

అగ్రికల్చర్ డిమాండ్‌లో రైతులగురించి మాట్లాడారా? మొసలి కన్నీరు మాత్రం కార్చారు. వ్యవసాయపద్దుపైన చర్చపై ఎంతమంది మాట్లాడారు? ఈరోజు ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ మిత్రులు వ్యవసాయపద్దుపై ఎంతమంది మాట్లాడారు? వారికి నిజంగా

రైతులపట్ల విశ్వాసం, నమ్మకం ఉండ ఉంటే ఈనాడు రైతులగురించి మాట్లాడి ఉండేవారు. అది మానేసి ఏదో ఒక కార్యక్రమం పెట్టుకోవటం సమంజసం కాదు.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, మా విన్నపం కూడా వినండి.

ఛైర్మన్: మినిస్టర్‌గారు రిపోర్ట్ స్పీకర్‌గారివద్ద ఉంచుతారు, తమరు చూడండి. చూసిన తరువాత we will take necessary action.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: నేను సబ్జక్ట్‌లోకి పోను.

ఛైర్మన్: మరలా సబ్జక్ట్‌లోకి వెళ్లకుండా చెప్పండి.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌వారు రెండు సంవత్సరాలకు సంబంధించిన ఎంక్వయిరీ మాత్రమే చేయటం జరిగింది. మిగిలిన సంవత్సరాలు కూడా ఉన్నాయి. అవి కూడా ఎంక్వయిరి చేయబడాలి కదా? మేము మిగిలిన సంవత్సరాలను కూడా కలిపి టోటల్ ఎంక్వయిరి సి.బి.ఐ.చేత చేపించమని అడిగాము. ఎన్ని సం వత్సరాలో చూడకుండా విద్యాధరరావుగారు ఆవేశపడితే ఎట్లా? మార్కెట్ ఫోర్సెస్ ఆధారంగా చేసుకుని అందరికీ డోర్స్ ఓపెన్ చేశామని అంటున్నారు. అక్కడే కిటుకు అంతా ఉంది. ఎవరైనా ఎక్కువగా అమ్ముడుపోయే దానివద్ద కమిషన్ తీసుకుంటారు. తక్కువ అమ్మకం జరిగేదానికి కమిషన్ ఉండదు. మొత్తం 3 బ్రాండ్స్‌కు కలిపి రూ.1996 పర్చేజస్ చేశారు. వీటిని తమిళనాడు రేట్లతో పోల్చిచూస్తే ఇప్పటివరకు దాదాపు రూ.450 కోట్లు వచ్చాయని చెప్పాను. ఇందులో తప్పేమిటి? విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరి 1997-98, 1998-99కు సంబంధించినది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌గురించి ఉదాహరణకు చెప్పాము. క్లాజ్ 27 గురించి కూడా చెప్పాము. ఇంత పర్సటేంజ్‌అని, ఇంత పిలిఫరేజ్ జరుగుతుందని చెప్పాము. యాక్షన్ తీసుకోవలసినది ప్రభుత్వం. ప్రభుత్వం యాక్షన్ తీసుకోకుండా కళ్లుమూసుకుని మమ్మల్ని ఉద్దేశించి మీరు రండి, మీరు పట్టుకురండి, మీరు తీసుకురండి అని అంటే ఎట్లా? ఇదేమైనా వంకాయల బేరమా? ప్రభుత్వం అనుకున్నారా, ఏమనుకున్నారు? గతంలో సీరియస్ ఎలిగేషన్స్ చేస్తే ఒక మంత్రిపైన హైకోర్ట్ జడ్జిచేత విచారణ జరిపించటం జరిగింది. కాని ఇప్పుడు ఇంతమంది ఎలిగేషన్స్ చేస్తు న్నప్పటికీ, లెక్కల ఆధారంగా 27వ క్లాజ్ గురించి చెబుతున్నప్పటికీ మీరు విచారణకు ఎందుకు ఒప్పుకోవటంలేదు? ఏముంది విచారణకు ప్రజలు చూస్తున్నారని అంటున్నారు. నిజంగానే ప్రజలు చూస్తున్నారు, తప్పకుండా బుద్ధిచెప్పితీరుతారు. మేము సి.బి.ఐ. ఎంక్వయిరి అడిగాము. గతంలో ఒక కేబినెట్ మంత్రిపైన ఎలగేషన్స్ చేస్తే హైకోర్ట్ జడ్జిచేత విచారణ జరిపించటం జరిగింది. వీరికి ఆ ధైర్యం ఉందా? సత్తా ఉందా? సీతామహాలక్ష్మి తల్లి నిప్పుల్లో దూకి శీలాన్ని నిరూపించుకున్నట్లు మీరు సి.బి.ఐ. ఎంక్వయిరీ వేసి నిజాయితీ నిరూపించుకోండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: రెండు, మూడుసార్లు నేను చెప్పాను. తమిళనాడులో ఉన్న మోనోపలి మార్కెట్‌గురించి, మన రాష్ట్రంలో ఉన్నటువంటి ఓపెన్ మార్కెట్‌గురించి విద్యాధరరావుగారు చెప్పినట్లు కన్‌జ్యూమర్ తనకు నచ్చిన ఛాయిస్ తీసుకోవచ్చు. ఇందులో బలవంతం ఏమీలేదు. వారు దేనినైనా అడిగి తీసుకోవచ్చు. మేము వ్యాపారం చేయటంలేదు. భారతదేశంలో ఎవైలబిలిటీలో ఉన్న అన్ని బ్రాండ్స్ తీసుకువచ్చి అక్కడ పెడుతున్నాము. రిటైల్‌షాప్స్ వారు వచ్చి ఎవరికి ఏది కావాలో తీసుకుంటారు. దానిపై మేము టాక్స్ తీసుకుంటాము. ప్రభుత్వానికి, ఎ.పి.బి.సి.ఎల్.కు సంబంధం లేదు. వారికి రాష్ట్ర ప్రజల మీద మక్కువ ఉంటే, ఇంకేదైనా కంపెనీ తక్కువకు ఇస్తుంటే, వారికి తక్కువకు వస్తే, మీ పలుకుబడిని ఉపయోగించి త క్కువ రేటుకు ఇప్పించగలిగితే, మీకు సంబంధం ఉండి ఉంటే తక్కువ రేటుకు ఇప్పించండి, we are ready to take it.

Dr. M.V. MYSOORA REDDY: Irresponsible answer.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అందుకనే ఓపెనలో టెండర్స్ పెట్టాము. నేషనల్ వైడ్‌గా నెగోషియేట్ చేస్తున్నాము. we are not exceeding anything. విజిలెన్స్ రిపోర్ట్ అడిగారు. స్పీకర్‌గారి సమక్షంలో పెడతాము, చూసుకోండి. దానిని కూడా పరిశీలించండి. దానిపై మేము దేనికైనా సిద్ధంగా ఉన్నాము. అధ్యక్షా, ఇంతకంటే ఇంకేమి చెప్పాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ...

CHAIRMAN: Minister has made the Government`s point very clear.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, పరిస్థితి మరీ అన్యాయంగా ఉంది. ఇదేమి న్యాయం? ఒకవైపు మేము అసలు వ్యాపరమే చేయలేదని అంటున్నారు. ఎవరైనా రావచ్చని, ఎవరైనా అమ్ముకోవచ్చని అంటున్నారు. మరి అటువంటప్పుడు టెండర్స్ ఎందుకు పిలుస్తున్నారు? 27వ క్లాజ్ ఎందుకు మార్చాల్సి వచ్చింది? ప్రక్క రాష్ట్రాలకంటే ఎక్కువకు అమ్మకూడదన్న క్లాజ్‌ను మొత్తంగా తీసేశారు. ఎవరూ పట్టుకోగూడదని ఈ పని చేశారు. ఇది నిజమా, కాదా? విజిలెన్స్ కమిషన్ రిపోర్ట్ రెండు సంవత్సరాలకు మాత్రమే సంబంధించినది. రూ.200 కోట్లు భోంచేశారని రిపోర్ట్ ఇచ్చారు. ఎవరు భోంచేశారు? ఆఫీసర్లా, మంత్రినా లేక ముఖ్యమంత్రి భోంచేశారా అనే విషయానికి తరువాత వద్దాం. ఇటువంటి పని దురదృష్టవశాత్తు ఒకటి జరిగిందని వెలుగులోకి వచ్చింది. రెండు సంవత్సరాలకే రూ.200 కోట్లు మిస్‌అప్రాప్రియేషన్ జరిగితే అంతకు ముందు మరియు తరువాతి సంవత్సరాల్లో నాలుగైదు వందల కోట్లు అయినా మిస్‌అప్రాప్రియేషన్ జరిగి ఉంటుంది. అటువంటి వాటిపై ఎందుకు ప్రభుత్వం ఎంక్వయిరీకి ముందుకురావటంలేదు? 1989 నుండి 1994 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బాపిరాజుగారిపైన ఎలిగేషన్స్ వస్తే వారు మంత్రిపదవికే కాదు శాసనసభ్యత్వానికే రాజీనామా చేశారు. కోనేరు రంగారావుపైన మరొక ఎలిగేషన్ వస్తే మంత్రిపదవికి రాజీనామా చేశారు. జడ్జితో విచారణ జరిపించారు. ఆవిధమైన ట్రాన్స్‌పరెన్సీని మీరు కూడా ఋజువు చేసుకోండి, ఎంక్వయిరీకి ముందుకురండి. ప్రజా జీవితంలో ఎలిగేషన్స్ వచ్చినప్పుడు ఎంక్వయిరీ చేపించుకోము, మా ఇష్టం వచ్చింది మేము చేస్తాము, మేము 5 సంవత్సరాలకు ఎన్నికయ్యాము, మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు అనేవిధంగా మీరు బిహేవ్ చేస్తే మీరు డెమొక్రసీకి సరైన నిర్వచనం చెప్పనట్లే. ఒక తప్పుడు నిర్వచనం మీరు చెబుతున్నారు. In democracy, transperancy is the most important criteria. ట్రాన్స్‌పరెంట్‌గా ఉండకపోతే డెమొక్రసీకి విలువ ఉండదు. నూటికి నూరుపాళ్లు వీరభద్రరావో, రాంబాబో, మంత్రిగారో చేస్తున్నారని మేము అనటంలేదు. వీరి పేర్లు చెప్పి, వీరి ద్వారా తప్పులు చేపిస్తున్నది ముఖ్యమంత్రిగారేనేమో?

CHAIRMAN: Government has given its reply. అంతకంటే మనం చేయగలిగింది ఏమీలేదు. We are now going to other 304.

డా. పి. శంకరరావు: ఆవిధంగా అయితే ఎట్లా సర్?

( ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వచ్చారు)

(అంతరాయం)

ఛైర్మన్: మంత్రిగారు చెప్పింది ఏమంటే రికార్డ్స్ ఇస్తాము, మిమ్మల్ని రికార్డ్స్ చూడమని చెప్పారు. రికార్డ్స్ చూసిన తరువాత మాట్లాడమని చెప్పారు.

డా. పి. శంకరరావు: హౌస్ ఎడ్‌జర్న్ చేయండి.

CHAIRMAN: You have presented your case. We have to go to the next business. The House cannot be adjourned. If you want you can peruse the records. That is a different matter. Kindly resume your seats. Now, let us to go the next item of the business. You see the report. The report is placed before the Hon'ble Speaker. You can go and peruse it and come back. It is not proper to adjourn the House for each and every thing.

(INTERRUPTIONS)

మ.12-20

(పోడియం దగ్గర ఉన్న కాంగ్రెస్ సభ్యుల నుండి సీబీఐ ఎంక్వయిరీ చేయించాలని పదే పదే నినాదాలు )

ఛైర్మెన్ః విజిలెన్స్ రిపోర్టును సభముందుంచుతామని మంత్రి గారు చెబుతున్నారు కదా. ఆ రిపోర్టు చూసిన తరువాత అప్పుడుమాట్లాడండి. If y ou are not satisfied and if you want to raise the issue again you can raise it. Please resume your seats.

(కాంగ్రెస్ సభ్యులు we want CBI enquiry.... we want CBI enquiry అని నినాదాలు చేస్తూనేపోడియం వద్ద బైటాయింపు జరిపారు. )

( గౌ.సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

SRI K.R. SURESH REDDY: Madam, you please adjourn the House.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్..... కూర్చోండి. రెజ్యూమ్ యువర్ సీట్స్ If anybody wants to see the records they can come to my Chambers and see. But, I would not adjourn the House. I will not allow. Still, if you want to discuss anything you can discuss in the Excise Demand. అంతగా కావాలనుకుంటే మీరు ఎక్సైజ్ డిమాండ్లపై చర్చ జరిగినప్పుడు మట్లాడండి. దయచేసి మీ సీట్లలో కూర్చోండి....ప్లీజ్...

(కాంగ్రెస్ గవర్నమెంటులో అప్పటి ఎక్సైజ్ మంత్రి బాపిరాజు గారు రాజీనామా చేశారు.వుయ్ వాంట్ సీబీఐ ఎంక్వయిరీ అంటూ పోడియం వద్ద కూర్చున్న కాంగ్రెస్ సభ్యుల నుండి పదే పదే నినాదాలు . మరోవైపు అధికార సభ్యులు కూడా తమ తమ సీట్ల నుండి లేచి నిలబడి అభ్యంతరాలు వ్యక్తం .)

MADAM SPEAKER: You do as you like. I will not alow anybody. For more than one and half an hours you have discussed the issue.

(185 కోట్లు బయటికి రావాలి. వుయ్ వాంట్ సీబీఐ ఎంక్వయిరీ ...185 కోట్లు బయటికి రావాలంటే సీబీఐ ఎంక్వయిరీ వేయాలి. పారదర్శకత్వం అని పదే పదే చెప్పే ప్రభుత్వం సీబీఐ ఎంక్వయిరీకి ఆదేశించాలి అంటూ పోడియం వద్ద కూర్చున్న కాంగ్రెస్ సభ్యుల నుండి పదే పదే నినాదాలు )

శ్రీ కె.విద్యాధర రావుఃమంత్రి గారు విజిలెన్స్ రిపోర్టును సభముందు పెడతామన్నారు. దానిని బట్టి అవసరమైన చర్య తీసుకోవచ్చు. ఇలా సభా సమయాన్ని అనవసర విషయాలపై వృధా చేయడం సమంజసం కాదు. ఎప్పుడూ రైతుల గురించి మాట్లాడే కాంగ్రెస్ వారుఆ రైతుల గురించి, మిగతా ముఖ్యమైన విషయాల గురించి మాట్లాడేందుకు సభ సక్రమంగా నడిచేందుకు సహకరించాలని వారి నాయకుణ్ణి కోరుతున్నాను.

(పోడియం వద్ద బైటాయించిన కాంగ్రెస్ సభ్యుల నుండి సీబీఐ ఎంక్వయిరీ జరిపించాలి అని పదేపదే నినాదాలు)

SRI G. BUTCHAIAH CHOWDARY (Rajahmundry) : Madam Speaker, I am on a point of order.

MADAM SPEAKER: What is your point of order?

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః మేడమ్ వాళ్లకు ఇక వేరే పని లేదు. ఎప్పుడు అంత తిన్నారు, ఇంత తిన్నారు అంటూ ఏదో ఒకటి లేవనెత్తడమే వాళ్లకు కావలసింది. స్వర్గీయ ఎన్.టీ.రామారావు గారిపై కూడా లేనిపోని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి గారిపై కూడా ఆరోపణలు చేస్తూ కోర్టులో వేశారు వాళ్ల నాయకుడు. మళ్లీ దానిని ఉపసంహరించుకున్నారు.ఇలా ఎప్పుడూ ఏదో కుంభకోణాలు జరిగినట్లు ఆరోపించడం మళ్లీ దాని గురించి ఏదోవిధంగా రాద్ధంతాలు సృష్టించడం వాళ్లకూ, వాళ్ల నాయకునికీ అలవాటే హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టి సమావేశాన్ని కొనసాగించవలసిందిగా కోరుతున్నాను.

( Members belonging to Congress-I continued to sit in the Well of the House raising the slogan of 'We want CBI Enquiry')

SRI K. VIDYADHARA RAO: I once again appeal to the Hon'ble Members to resume their seats. What report the Hon'ble Members wanted that report is placed before you, Madam. Let them peruse it.

(The Hon'ble Members belonging to Congress-I continued to raise the slogan of 'We want CBI Enquiry by sitting in the Well of the House)
మ 12.30

(పోడియం ముందున్న కాంగ్రెస్ సభ్యులు '' ప్రభుత్వ పారదర్శకతను నిరూపించుకోవాలంటే సిబిఐ ఎంక్వైరీ వేయాలి, We want CBI enquiry, రూ.185కోట్లు బయటకు రావాలంటే సిబిఐ ఎంక్వైరీ వేయాలి, ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే సిబిఐ ఎంక్వైరీ వేయండి'' అని అంటూ పదేపదే నినాదాలు చేశారు.)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(పోడియం వద్ద నుండి) (డోర్నకల్) ః ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే సిబిఐ ఎంక్వైరీ వేసి నిరూపించుకోండి, ఎందుకు భయపడుతున్నారు, సిబిఐ ఎంక్వైరీ వేస్తే మీ విషయం ఏంటో రాష్ట్ర ప్రజానీకానికి తెలుస్తుంది. ఎందుకు సిబిఐ ఎంక్వైరీ వేయడానికి మీరు వెనక్కుపోతున్నారు? నిజానిజాలు బయటకు వస్తాయి, ఎంక్వైరీకి ఆర్డర్ వేయండి, అధికారంలో వుండి ఈవిధమైన పనులు చేస్తారా?

(పోడియం ముందున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు మళ్లీ '' పాలకులకు ముడుపులు, తాగేవాడికి బరువు – పాలకులకు ముడుపులు, ప్రజలకు బరువు'' అంటూ నినాదాలు చేశారు.)

శ్రీ ఎస్ .చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి) ః అధ్యక్షా, నేను రెండు నిమిషాలు మాట్లాడతాను, దయచేసి కాంగ్రెస్ పార్టీ సభ్యులను సైలెంట్‌గా వుండమని చెప్పండి . మెయిన్ అపోజిషన్ లీడర్ అయి వుండి ప్రతిరోజూ శాసనసభలో నోటీసు ఇవ్వకుండా సర్వరోగ నివారిణిగా ఏ సబ్జెక్ట్ వచ్చినా ముఖ్యమంత్రిగారి మీద బురద చల్లడం అన్యాయం . మీరు ఈరోజు రికార్డులు చూడండి, ఇప్పటికే రెండు మూడు సార్లు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేశారు. వాటిని దయచేసి రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేయండి. ఇప్పటి నుంచి అటువంటి పద్ధతిని మానుకోమని చెప్పండి. 1992లో వారి ప్రభుత్వం వున్నపుడు లిక్కర్ కార్టన్స్ మీద రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇచ్చి అంటే జరిగిపోయిన సంవత్సరాలను కలిపి రూ.170 కోట్లను లిక్కర్ మర్చెంట్లకు పంచిపెట్టిన వీళ్లు ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు లేదు. ఇది ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ . రూ.370 కోట్లు సరుకు కొనేందుకు పే చేశామని ఎక్సైజ్ మినిస్టర్‌గారు చెప్పారు. సరుకు పర్చేజ్ చేయడానికి రూ.370 కోట్లు అయితే దాని గురించి ఫస్ట్ రూ. 450 కోట్ల కుంభకోణం జరిగిందని అన్నారు. ఆవిధంగా వారు ఆరోపణలు చేయడం అన్యాయం, కావున వారు చేసిన ఆరోపణలను రికార్డులనుంచి ఎక్స్‌పంజ్ చేయాలని కోరుతున్నాను.

(ఈ దశలో పోడియం ముందున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు ‘‘ పాలకులకు ముడుపులు, ప్రజలకు భారం , We want CBI enquiry " అంటూ పదేపదే నినాదాలు చేశారు .)

మేడమ్ స్పీకర్ః మీకు ఏమీ అక్కర్లేదు, ఎజెండా అవసరం లేదు, ఏదో ఒకటి పట్టుకుని ఈవిధంగా చేస్తున్నారు, సీనియర్ మెంబర్స్ రూల్స్ చెబుతారు మళ్లీ ఈవిధంగా చేస్తారు . మీకు రూల్ 74, 304 వద్దు, డిమాండ్స్ మీద మాట్లాడవద్దు, మీకసలు ఏమీ వద్దు, ఈవిధంగా చేస్తే ఎలా?

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి(పోడియం వద్ద నుండి)ః ప్రజల సొమ్ము వారు దోపిడీ చేస్తున్నారు . స్యుమోటో గా మీరే ఏదైనా చెప్పండి మేడమ్. మీరు న్యాయ నిర్ణేతగా వున్నారు, సిబిఐ ఎంక్వైరీ వేయమని చెప్పండి. దయచేసి ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ః మీరంతా సీనియర్ మెంబర్స్ . మీరే రూల్స్ చెబుతారు, ప్లకార్డ్స్ పట్టుకుంటారు, ప్రజాస్వామ్యం కావాలని అంటారు, స్పీకర్‌కు వీపు చేసి మాట్లాడతారు. ఏమిటండీ ఇదంతా? ఈ విధంగా చేస్తే హౌస్ ఎలా రన్ అవుతుంది? మీకేమీ అక్కర్లేదు, ఎజెండా అవసరం లేదు. ప్రభుత్వం తరపున చెప్పవలసింది చెప్పారు, ఇంకేమి చెప్పాలండీ?

(ఈదశలో పోడియం ముందున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు ""We want CBI enquiry, We want CBI enquiry " అంటూ పదేపదే నినాదాలు చేశారు.)

మ.12.40

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః మంత్రిగారు ఏ ఎంక్వైరీకి అయినా ఫస్టు రెడీ అన్నారు.

(కాంగ్రెసు సభ్యుల నుండి వి వాంట్ సిబిఐ ఎంక్వైరీ అని నినాదాలు .)

శ్రీ జి.ఎస్.రావు (కొవ్వూరు) ః మీరు ట్రాన్స్‌పరెంట్ మంత్రి కదండీ. ఒప్పుకోండి.

మేడమ్ స్పీకర్‌ః ఇది పద్ధతి కాదు. మెట్ల మీద కూర్చుంటారు. స్పీకరును వెనుక పెట్టి మాట్లాడుతారు, సీనియర్ సభ్యులు. డు యు వాంట్ దస సే ఎనీతింగ్ మినిస్టర్ ఫర్ ఎక్సైజ్? మీరు వెళ్లి కూర్చోండి. శంకర్‌రావుగారు అక్కడే నిల్చుకుంటారా? ఏమి పద్ధతండీ?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, ఇది గత అనేక సంవత్సరాలుగా జరిగిన దానిని సభ ముందు ఉంచాము. ప్రొహిబిషన్‌కంటే ముందున్న పరిస్థితిని, తరువాత పరిస్థితిని వివరించాను. ఇది ప్రస్తుతానికి కోర్టులో ఉందని చెప్పాను. మైసూరా రెడ్డిగారు అడిగిన దానికి, విజిలెన్సు రిపోర్టు కూడా తమ ముందు ఉంచుతామని చెప్పాను. అది చూసిన తరువాత కోర్టులో వచ్చిన డెసెషన్ కూడా ఇదే రిపోర్టు ప్రకారం కంపెనీలకు కొనాలా అంటే మేము కొనడం లేదని చెప్పాము. గత సంవత్సరం నుండి ఈ బ్రాండ్సు తీసుకోవడం లేదు. అయినా ఇక్కడున్న ఓపెన్ మార్కెట్‌లో ఉన్నటువంటి కన్స్యూమర్ ఛాయెసెస్ ఎపిబిసిఎల్‌ని ఛానెలైజింగ్ ఏజెంటుగా పెట్టామని చెప్పాము. తమిళనాడులో మోనోపలీ ఉంది. ప్రక్క రాష్ట్రాలలో ఉన్న రేట్లు కూడా వివరించాము. దయచేసి ఈ యొక్క రాష్ట్ర సమస్యల కోసం గత రెండు, మూడు సంవత్సరాల క్రితం జరిగిన ఇష్యూని ఈ సంవత్సరం తీసుకోలేదని చెప్పాము. కోర్టు అఫిడవిట్‌లో అప్పీల్ చేశామని చెప్పాము. విజిలెన్సు రిపోర్టులో చూసిన తరువాత మీరు ఏది భావిస్తే, గౌరవ శాసనసభాపతి ఏది చెబితే అది చేస్తామని చెప్పాము. దానికి ఇష్ట పడకుండా కేవలం సభను నిరోధించడం కొరకు సభ జరగనివ్వకుండా ఉండడం కోసం ఎన్నో సంవత్సరాల క్రితం జరిగిన దానిని తీసుకురావడం సమంజసం కాదు. దీనిలో జరగని దానిని జరిగినట్లుగా ఊహించుకోవడం , ప్రభుత్వం ఏదో వ్యాపారం చేసి మిగుల్చుకున్నట్లు భావించామని చెప్పడం తప్పని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. మీరు ఏ రకంగా ఆదేశిస్తే ఆ రకంగా చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియచేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ఈ మూడు కంపెనీలకు రు.1996.55కోట్లు 1997 నుంచి 2000 సంవత్సరం పార్ట్ వరకు ట్రాన్సాక్షన్ జరిగింది. దీనికి సంబంధించిన వాళ్లు ఇచ్చిన అడిషనల్ క్లాజు వారి లెక్కల ప్రకారం లెక్కవేసినా రు.450 కోట్లు మంత్రిగారు ఒక సంవత్సరం ఒప్పుకున్నారు. ఆ విధంగా లెక్క చేసినా రు.185కోట్లు ఎక్సెస్ పేమెంట్ ఉందని ఒప్పుకున్నారు. విజిలెన్సు కమీషనరు రిపోర్టు 1997-98 వరకు రు. 200కోట్లు ఎక్సెస్ పేమెంట్ జరిగిందని క్లియర్‌గా ఉంది. అది క్లియర్‌గా ఉందా, లేదా? అనే విషయం చాలా ఇంపార్టెంట్. ఇది చాలా గంభీరమైన సమస్య. హౌస్ అడ్జర్న్ చేసి, మనం లోపల కూర్చుని డిస్కస్ చేద్దాము. వందల కోట్ల రూపాయలు ఎవరు తిన్నదీ తెలుద్దాము. ఆ అధికారుల తప్పా? మంత్రులది తప్పా? గవర్నమెంటుది తప్పా? ఇంకా పెద్ద వాళ్లది తప్పా? అనేది తేల్చాలి. ఇంత పెద్ద కలోజల్ మిస్ అప్రాప్రియేషన్ ఆఫ్ ఫండ్సు జరుగుతుంటే, దీని పట్టించుకోవలసిన అవసరం ఉంది ప్రజాస్వామ్యంలో. ప్రజాస్వామ్యంలో పారదర్శకత అనేది ముఖ్యమైన విషయం . ప్రతి రోజు పారదర్శకత గురించి మాట్లాడుతున్నారు. రు.185కోట్లు ఎక్సెస్ పేమెంట్ చేశామంటున్నారు. ఇప్పుడు ఈ రెండు సంవత్సరాల నుండి ఏమి చేస్తున్నారంటే కేవలం క్లాసిక్ అనే పేరు మార్చి చేశారు. మెక్‌డోవెల్ క్లాసిక్ విస్కీ అని, వింటేజ్ క్లాసిక్ క్లాసిక్ అని అమ్ముతున్నారు. మిగిలిన అన్ని రాష్ట్రాలలో వింటేజ్ క్లాసిక్, మెక్‌డోవెల్ విస్కీ అని అమ్ముతున్నారు. సేమ్ సారా, సేమ్ సీసా, ఒక్క బ్రాండ్ మాత్రమే తేడా. లేబుల్ మాత్రమే తేడా. ఒక్క లేబుల్ తేడాతో ఇన్ని వందల కోట్ల రూపాయలు భోజనం చేస్తూ ఉంటే ఎలా? ఎవరు భోజనం చేస్తున్నారు? ఎందుకు భోజనం చేస్తున్నారు? ప్రభుత్వానికి సంబంధించిన డబ్బు. రాష్ట్ర ప్రజలకు సంబంధించిన డబ్బు. రాష్ట్రానికి సంబంధించిన డబ్బు వందల కోట్ల రూపాయలు దోచుకుతింటున్నారు. మనం ప్రతి సంవత్సరం ఎలక్ట్రిసిటీ బోర్డు నష్టం అంటాము. వేల కోట్ల రూపాయలు పన్నులు వేస్తున్నాము. సామాన్య మానవుడిని ఇన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతున్నాము. వారిని ఇన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాము. వారిని ఇబ్బందులకు గురి కాకుండా చూడవలసిన బాధ్యత మీది, మాది. మనం జాయింట్‌గా బాధ్యత వహించవలసి ఉంటుంది. ఇంత నష్టం వస్తుంటే తప్పులేదనుకుందామా? ఫర్ ఎ మినిట్. విజిలెన్సు రిపోర్టులో రు.200కోట్లు తిన్నారని ప్రైమా ఫసీ కేస్తు ఉందన్న తరువాతనే జ్యుడీషియల్ ఎంక్వైరీ సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జి చేత ఎంక్వైరీ పెట్టండి. సిబిఐ అంటే చాలా భయమున్నట్టుంది. సిట్టింగ్

సుప్రీంకోర్టు జడ్జి చేత ఎంక్వైరీ పెట్టిద్దాము. ఇంత కలోజల్‌గా ఉంది. This is a scam of all scams; the mother of all scams. ఇంత పెద్ద స్కామ్‌ను పట్టించుకోకపోతే ప్రజాస్వామ్యంలో పనిచేయడానికే అనర్హులము.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఇంచుమించు గం .11.00లకు 304 మొదలు పెట్టారు. Every issue is important for you except farmers' issue. బిఏసి జరిగేటప్పుడు 304 ను వీలైనంత త్వరగా ముగించుకోవాలని రాజశేఖర్ రెడ్డిగారు చెబుతారు. ఆ విధంగా చేసి ఎజెండాలోకి వెళ్లాలని చెబుతారు ఆయన. బయటకు వచ్చి రెండు మూడు గంటలు ఒక ఇష్యూ మీద మాట్లాడుతారు. గవర్నమెంట్ క్యాటగారికల్‌గా చెప్పినాసరే. అవసరమైతే వారు డిమాండ్ చేసేది చేయవచ్చు. You have got every right to demand whatever you want to demand. The Government has also got equal right to say whatever it wants to say. రెండు, మూడు గంటలు 304 తీసుకుంటే మిగతా ఇష్యూస్ ప్రక్కకు పెడితే ఎలా? రోజు ఏదో ఒక ఇష్యూ మీద డిస్కస్ చేయాలి. రోజూ ఏదో ఒక ఇష్యూ తీసుకురావడం, ఇలా చేయడం మంచిది కాదు. మినిస్టరుగారు క్యాటగారికల్‌గా చెప్పారు. విజిలెన్సు డిపార్ట్‌మెంట్ రిపోర్టును స్పీకర్ దగ్గర పెడతామని, వచ్చి చూడండని చెప్పారు. మీరు చూసిన తరువాత అభిప్రాయాలుంటే చెప్పండి. ఈ విధంగా అయితేనే రన్ చేయిస్తాము లేకపోతే చేయనివ్వమనేది మంచచిది కాదు. విజిలెన్సు రిపోర్టు స్పీకర్‌గారి దగ్గర పెడతాము. ఫ్లోర్ లీడర్సు అందరూ చూడండి. మీకేదైనా అభ్యంతరం ఉంటే తరువాత రెయిజ్ చేయవచ్చు. You should allow the House to continue the debate on differfent subjects. There are so many subjects which are to be discussed. Every member has got right to speak with regard to his Constitution or with regard to the people or with regard to the problems of the State. మీ ఒక్క ఇష్యూనే కాదు. అనేక మంది సభ్యులున్నారు, వారంతా సభలో మాట్లాడాలి. ప్రతి రోజూ ఒకటే ఇష్యూ తీసుకుని రెయిజ్ చేసి అదే మాట్లాడాలి అంటే ఎలా? ఫార్మర్స్ గురించి అగ్రికల్చర్ మినిస్టర్ రిప్లై ఇవ్వాలి. 10, 15 రోజులు మాత్రమే సభ జరుగుతుంది. మినిస్టర్లు మాట్లాడాలి. అదే విధంగా జరిగితే డిమాండ్సు అన్నీ గిలెటన్ అయ్యే పరిస్థితి ఉంది. డిమాండ్సు తీసుకోలేదు. బిజినెస్ చేసే స్కోప్ లేదు. ఇండివిడ్యువల్‌గా వ్యక్తిగతమైన అలిగేషణలు, దూషణలతో హౌస్ కాలక్షేపం చేస్తుంటే మంచిది కాదు. దీనిని ఎండ్ చేయాలి. మీరు డిమాండ్ చేశారు, వారు చెప్పదలచుకున్నది చెప్పారము. ప్రభుత్వం చెప్పేది చెప్పింది. దీనికి ఒక కంక్లూజన్ ఉండాలి. I request the Hon'ble Speaker to permit me to move closure motion under rule 289.

మ. 12.50

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు, 304 క్రింద ఈ సమస్యను రెండు గంటలు తీసుకుంటున్నారని, రోజూ ఏదో కాలయాపన చేస్తున్నారని, మా మీద ఆరోపణ చేశారు.మేము సాయంకాలం ప్రభుత్వానికి సంబంధించిన బిల్లులు, డిమాండ్లు రాత్రి గం .8.00ల వరకు చర్చిస్తూనే ఉన్నాము. మాది ఏమి తప్పు లేదు. కాలం వృధా అవుతుందంటే ప్రభుత్వం నుంచి ఖచ్చితమైన సమాధానం రావాలి. దీనికి సంబంధించి ఖచ్చితమైన సమాధానం రావాలి. ఇది చాలామంది ప్రజానీకానికి సంబంధించినది. కన్స్యూమర్ కాని, వ్యక్తిగతంగా, ప్రభుత్వం యొక్క రెవిన్యూ తగ్గిపోతుంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గిపోతుంది. ప్రజల మీద భారం పడుతుంది. ప్రభుత్వానికి నష్టం లేక పోయినా వచ్చే ఆదాయం తగ్గిపోతుందని, కన్స్యూమర్‌కు నెత్తిమీద బరువు పడుతుంది అని తెలియచేస్తున్నాము. ఈ మూడు కంపెనీల బ్రాండ్సుకు సంబంధించి రు.1996కోట్లు వ్యాపారం జరిగింది. దాదాపు రు.450 కోట్లు ఎక్సెస్ చేశారని అంటున్నాము. విజిలెన్సు రిపోర్టు మీ ముందర పెడతామన్నారు. నేను సూటిగా అడుగుతున్నాను. ఆ విజిలెన్సు రిపోర్టు రెండు సంవత్సరాలు 1997-98, 1998-99కు సంబంధించింది. క్లాజ్ 2-7 ప్రకారం టెండర్సు పిలిచారు. అదర్‌వైజ్ పిలవనవసరం లేదు. వాళ్లు ఏజెన్సీలుగా పని చేస్తున్నారు. ఏజెన్సీ ప్రకారం చేస్తూంటే టెండర్సు పిలవ వలసిన అవసరం లేదు. టెండర్సు పిలవడం వల్ల మోనోపలైజ్ చేసి , మాన్యూఫాక్చరర్స్‌కు డబ్బు ఎక్కువ రావడానికి అవకాశం కల్పించారు. ఆ ఎక్కువ డబ్బు మాన్యుఫ్యాక్చరర్‌కు పోతుందో, ఎవరికి పోతుందో అది తరువాత సమస్య.

ఖచ్చితంగా మాన్యుఫ్యాక్చరర్‌కు ఎక్కువ డబ్బు పోతుంది. 2-7 క్లాజ్ ప్రకారం తమిళనాడు, కర్నాటక, కేరళ రేట్లను పిలిచామన్నారు.

(అంతరాయం)

నేను ఎప్పుడూ అసందర్భంగా, అనవసరమైనది మాట్లాడను. స్పీకర్‌గారు నిర్ణయం తీసుకోవాలి. మీరు టెండర్స్ పిలిచారు. షెడ్యూల్‌లో తమిళనాడు, కర్నాటక, కేరళ రేట్లు కంపారిజన్ ఇవ్వాలని అన్నారు. వారితో కంపేర్ చేసి రేట్లు తగ్గించడానికి. ఆ డిఫరెన్సు ఆఫ్ పేమెంట్ రు.400కోట్లు ఎక్కువైంది కాబట్టి కన్స్యూమర్‌కు అన్యాయం జరుగుతుంది. మాన్యుఫాక్చరర్‌కు డబ్బు పోతుందని, ఎవరో పంచుకుంటున్నారని మా ఆరోపణ, అభియోగం . విజిలెన్సు వారు రెండు సంవత్సరాలలో ఉన్నదానిని కన్‌ఫార్మ్ చేసినట్లుగా ఉంటే సుప్రీంకోర్టు జడ్జితో ఎంక్వైరీ చేయించడానికి ఒప్పుకుంటారా? విజిలెన్సు వారు కన్‌ఫార్మ్ చేస్తే ఖచ్చితంగా ఎంక్వైరీ చేయించడానికి ఒప్పుకుంటారా?

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ పొద్దున్నుమూనం గొడవ చేస్తూ ఉంటాము, సాయంత్రం గవర్నమెంట్ బిజినెస్ చేసుకోండి అన్నట్టు మాట్లాడుతున్నారు. దిసీజ్ ది పొజిషన్. అందుచేత సాయంత్రం చేసుకోండి. మధ్యాహ్నం 1.30 వరకు గొడవ చేస్తాము, అందుచేత నేను అడిగేది this is opposite to the spirit of democracy. 304 సాయంత్రం పెట్టండి. మార్నింగ్ గవర్నమెంట్ బిజినెస్ చేసుకుందాము. అందుచేత బిల్స్ మీద, డిమాండ్సు మీద, పబ్లిక్ ఇష్యూస్ డిస్కషన్ ఉండదు, ఇంక వాటి మీద డిస్కషన్ వద్దా? 74, 304 ఇష్యూలు పెట్టు మార్నింగ్ అంతా గొడవ చేస్తాము, సాయంత్రం వీలైతే చేసుకోండి, లేకపోతే లేదనే పద్ధతి మంచిది కాదు. అటువంటి పరిస్థితిలో 304, 74లు సాయంత్రం పెట్టండి. మన డిమాండ్సు బిల్సు మార్నింగ్ పెట్టండి. The Government's business is equally important more than any other issue.

శ్రీతుమ్మల నాగేశ్వరరావుః గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మిగతా రాష్ట్రాలవి కూడా చెప్తాను. అది రాష్ట్ర ప్రజలకు తెలియచేయాలని , గౌరవ సభ్యులు కూడా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మెక్‌డోవెల్ విస్కీ నెం .1 రేటు కర్నాటకలో రు.833, మన దగ్గర 826, తమిళనాడులో 362, మహారాష్ట్ర, వెస్ట్‌బెంగాల్‌లో రు.926, ఢిల్లీలో రు.721, యుపిలో రు. 920, రాజస్థాన్ రు.976, మధ్యప్రదేశ్‌లో రు.1221, హర్యానాలో రు.944, ఒరిస్సాలో రు. 1351లు ఉంది. ఆ విధంగా చూస్తే ఆ మార్జిన్ మొత్తం ఆ ముఖ్యమంత్రి తిన్నాడంటే బాగుంటుందా? భారతదేశంలో ఇరవై రాష్ట్రాల కంటే తక్కువ అమ్ముతున్నామని, మద్యప్రదేశ్‌లో ప్రత్యేక పరిస్థితులలో గవర్నమెంట్ పాలసీ, మోనోపలీ ప్రకారం అక్కడ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తమిళనాడులో ఆ రకంగా అమ్ముతున్నారని తెలియచేస్తున్నాను. అన్ని రాష్ట్రాల కంటే తక్కువ ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాము. గత పది సంవత్సరాల నుంచి కనుస్యూమర్స్‌ను దృష్టిలో పెట్టుకొని, వాటి మీద టాక్సును, మూడు కంపెనీలు అరవై శాతం, డెబ్బై శాతం మార్కెట్‌ను షేర్‌ల చేస్తుంది. ఆ 70 శాతం మార్కెట్ లేకపోతే ఎక్సైజ్ మీద వచ్చే ఆదాయం రాదనే ఉద్దేశ్యంతో ప్రాక్టికల్‌గా, రీజనబుల్‌గా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకుంటూ, వినియోగదారుడికి ఇబ్బంది కలుగకుండా ప్రతి సంవత్సరం నెగోషియేట్ చేసి, సీనియర్ ఆఫీసర్సుతో నెగోషియేట్ చేసి, పబ్లిక్‌గా పది మంది తెలిసేటట్టు పెట్టి నేషనల్ వైడ్‌గా చూసి చేస్తున్నాము. అనేక కంపెనీలను తక్కువ ఉంటే చేయండని పిలుస్తున్నాము. గత సంవత్సరం వారు ఒప్పుకోకపోతే, ఆ బ్రాండ్సును రిజెక్టు చేసి, కోర్టు చెప్పినా వినకుండా మరల అప్పీల్ చేసి, మీ ముందు పెడితే దీనిని కూడా తప్పు పట్టడానికి ప్రయత్నం చేస్తే ఎలా? ఈ ఫిగర్సును మర్చిపోయి ప్రత్యేక పరిస్థితులలో ఉన్న తమిళనాడును తీసుకొని, ఇక్కడ అడ్డం పెట్టి చూస్తే రాష్ట్ర ప్రజలు క్షమించరని తెలియచేస్తున్నాను. దీనిని దృష్టిలో పెట్టుకొని, ప్రక్క రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎన్ని వందల కోట్ల రూపాయలు తిన్నారంటే బాగలేదు. ఫిగర్సును బట్టి చెబితే బాగోదు. ఇందులో వాస్తవం ఒలేదు. మార్కెట్ ఫోర్సు ఉన్న ఇక్కడున్న ప్రత్యేక పరిస్థితి. కొన్ని

వందల సంవత్సరాలుగా వస్తున్న బ్రాండ్ వాల్యూస్ దృష్టిలో పెట్టుకొని వ్యాపారం జరుగుతుంది. ఆ విధంగా త్రాగేవాడు, రిటెయిలర్ షాప్ ఇష్టానుసారంగా కొనుగోలు జరుగుతుంది. విజిలెన్సు రిపోర్టు చూడండి. మీరు ఏది నిర్ణయిస్తే అది చేయడానికి రెడీగా ఉన్నాను.

MADAM SPEAKER: You can see the report of the Vigilence Commissioner in my chamber. వారు చెప్పవలసిన రిప్లై వారు చెప్పడం జరిగింది.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మంత్రిగారు లాటరీ టికెట్లు అమ్ముకునే మాదిరి యూపి, గుజరాత్, రాజస్థాన్ అంటే కుదరదు. టెండర్ షెడ్యూల్ లో చాలా క్లియర్‌గా ఉంది . మన రాష్ట్రంలో అమ్మే రేటు, క్లాజ్ 2-7 ప్రకారం ప్రక్కనున్న తమిళనాడు, కర్నాటక, కేరళ కంటే తక్కువ ఖరీదు ఉండాలి . తమిళనాడుకంటే తక్కువ లేదు. విజిలెన్సు కమిషనరు గారు చెప్పిన ప్రకారం కూడా కనీసం రెండు సంవత్సరాలలోనే వందల కోట్ల రూపాయలు తేడాలున్నాయి. విజిలెన్సు కమీష నరు ఈ చెప్పిన ప్రకారం తేడాలున్నాయంటే సుప్రీంకోర్టు జడ్జి చేత ఎంక్వైరీ చేయించడానికి మీరు ఒప్పుకుంటున్నారా? ఈ ఒక్క క్లారిఫికేషన్ చెప్పమనండి.

MADAM SPEAKER: You can see the report in my chamber, now we will go ahead with the rest of the business.

మ. 1.00

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః మేడమ్, విజిలెన్స్ రిపోర్ట్ మీ సమక్షంలో పెడతాము. కోర్టులో కేసు పెండింగ్ ఉంది అన్నాను. కంపెనీలకు ఒక్క పైసా ఎక్కువ ఇవ్వలేదు అన్నాము. మేము అప్పీల్‌కు వెళ్లాము. కోర్టు డైరెక్షన్ ఇచ్చి, ఇదే రేటుకు 8 సంవత్సరాల నుంచీ కొంటున్నారు కనుక కొనండి అన్నా ఇష్టపడక అప్పీలుకు వెళ్లాము. కోర్టు చెప్పేది చెప్పనివ్వండి. మీ సమక్షంలో రిపోర్టు పెడతాము. మీరు చెప్పే దానికి కట్టుబడి ఉంటాము.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః నేను చెప్పేది ఏమంటే వారు ఎన్నయినా చెప్పనివ్వండి, మీకే వదిలిపెడుతున్నాను. మేము వాస్తవాలు చెబుతున్నాము. క్లాజ్ 2(7) ప్రకారం టెండర్స్ పిలిచి, ఎక్కువ రేటుకు మద్యం ఇచ్చారు అనేది మా ఆరోపణ. మేము ఈ రోజున ఈ అభియోగాలు చేశాము. అవన్నీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారి రిపోర్టులో ఉంటే, సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీకి అంగీకరిస్తారా, చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ః ఫ్లోర్ లీడర్స్ అందరినీ నేను పిలుస్తాను. రిపోర్టు చూడండి.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః మేము చెప్పింది వాస్తవం అయితే, ఎంక్వయిరీకి ఒప్పుకోమనండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి) ః మేడమ్, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ః రికార్డ్ చూసిన తరువాత మాట్లాడదాము. కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః మేడమ్ , మేము చెప్పేది వినకపోతే ఎట్లా? ఇంత గొప్ప స్కామ్ జరిగితే ఈ రకంగా మాట్లాడితే ఎట్లా?

మేడమ్ స్పీకర్: ఏం మాట్లాడాను? కూర్చోండి. నేను ఎలవ్ చెయ్యను. I will go to second 304.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

Din't you want to see the records.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: వినండమ్మా.

MADAM SPEAKER : No. I will not allow.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: ఈ రకంగా మాట్లాడితే ఏం చెబుతాము? చేతులు కట్టుకుని నిలబడాలి.

మేడమ్ స్పీకర్: నిలబడడం ఎందుకు? కూర్చోండి సరిపోతుంది. యాంపుల్ టైం ఇచ్చాను. 2 గంటలు చర్చించారు? ఎవరికి అవకాశం ఇవ్వలేదండీ? రాజశేఖర రెడ్డిగారికి ఇచ్చాను. మైసూరా రెడ్డిగారికి ఇచ్చాను. వారు మాట్లాడారు. వారు చెప్పింది మీకు నచ్చదా? ఆ మాట చెబితే మీకే అవకాశం ఇద్దును. ఏమిటిది? ముందు విజిలెన్స్ కమీషనర్ రిపోర్ట్ చూడండి. చూసిన తరువాత మాట్లాడుదురు గాని. కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: వన్ సెకెండ్ వినండి. ఒకే సెంటెన్స్. చాలా సింపుల్‌గా ఒకటే అడుగుతున్నాము. మైసూరా రెడ్డిగారు, రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లు, సభలో జరిగిన వాటికి సంబంధించి రిపోర్టులో వాస్తవాలు అని ఉంటే, అన్యాయం జరిగింది అనే మాట ఉంటే, సుప్రీం కోర్టు జడ్జితో తమరు విచారణ చేయిస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాము.

మేడమ్ స్పీకర్: చూసిన తరువాత అడగవచ్చు కదా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: ఇప్పుడు సమాధానం రావాలి కదా? వాస్తవం అయితే ఒప్పుకుంటాము, కాకపోతే ఒప్పుకోము అనవచ్చు కదా?

డా. పి. శంకర్ రావు: ఉంటేనే ఒప్పుకోమనండి.

మేడమ్ స్పీకర్: విజిలెన్స్ కమిటీ రిపోర్టయితే చూడండి ముందు. ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలుస్తాను. చూడరా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: మీ మీద మాకు నమ్మకం ఉంది. మేము చెప్పినవి వాస్తవాలయితే, విజిలెన్స్ కమిటీ రిపోర్టులో ఉంటే, ఎంక్వయిరీకి ఒప్పుకుంటామని చెప్పండి, లేకపోతే లేదు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: ఇప్పుడు మళ్లీ చెబుతున్నాము. ప్రక్క రాష్ట్రాల రేట్లు చెప్పాము.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: మీరు వినరా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: ప్రొహిబిషన్ కంటే ముందున్న పరిస్థితి చెప్పాను. గత అనేక సంవత్సరాలుగా రెండు రాష్ట్రాలలోని ప్రాక్టీస్ గురించి చెప్పాను. అక్కడ గల డిస్టిలరీస్, ప్రైస్‌కు గల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని చెప్పాను. తమిళనాడులో ప్రత్యేక పరిస్థితులను గురించి చెప్పాను. మేము కూడా నెగోషియేట్ చేస్తూ, చేస్తూ అప్పటి ధరలతో మొత్తం కూడా రిజెక్ట్ చేశాము. విజిలెన్స్ కమిటీ రిపోర్టులో ఆ సంవత్సరాలలో మేము తీసుకున్న వాటిపై వ్యతిరేకత ఉంటే, రిపోర్టును మీ వద్ద పరిశీలించడం జరిగితే, మీరు ఏం చెబితే దానికి కట్టుబడి ఉంటాము అని  చెబితే కూడా పదే పదే అడిగితే ఏమనాలి?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: రాజశేఖర రెడ్డిగారూ ఇంకేం కావాలి? విజిలెన్స్ రిపోర్టు చూసిన తరువాత చెప్పవచ్చు? ఇదేం పద్ధతి?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:  మేడమ్, ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ అవసరం లేదు. మేము అడిగేది, ఈ రోజున మేము సభలో చేసిన ఆరోపణలు విజిలెన్స్ కమిటీ రిపోర్టులో ధృవీకరించి ఉంటే, సుప్రీంకోర్టు జడ్జితో ఎంక్వయిరీకి ఒప్పుకుంటారా? ప్రక్క రాష్ట్రాల పరిస్థితులు, గుజరాత్ గురించి చెప్పాను, మధ్య ప్రదేశ్ గురించి చెప్పాను, మరొకటి చెప్పాను అంటే వాటినేం కాదనడం లేదు. నిజమే అనుకుంటాము. అభ్యంతరం లేదు. మేము అడిగేది మా అలిగేషన్స్ విజిలెన్స్ రిపోర్టులో ధృవీకరించినట్లయితే, సుప్రీంకోర్టు జడ్జితో ఎంక్వయిరీకి ఒప్పుకుంటారా అని. దీని గురించి స్పెసిఫిక్‌గా చెప్పమనండి.

మేడమ్ స్పీకర్: మీరు రిపోర్టు చూడాలి కదా?

శ్రీ వై. రామకృష్ణుడు మేడమ్, ప్రభుత్వం చెప్పదలుచుకున్నది చాలా సుస్పష్టంగా సభలో చెప్పడం జరిగింది. రిపోర్టును మీ సమక్షంలో పెడతాము అన్నారు. ఇంకా ఈ ఇష్యూని ప్రొలాంగ్ చేసే అవసరం లేదు. మీరు పర్మిషన్ ఇస్తే, రూల్ 289 క్రింద మోషన్ మూవ్ చేస్తాను. మిగతా బిజినెస్ ఉంది.  ఏ ఇష్యూ మీదయినా చర్చకు ముగింపు ఉండాలి. ఒకే సబ్జెక్ట్ మీద అదేపనిగా చర్చించలేము.

మేడమ్ స్పీకర్: ఆల్‌రెడీ రెండు గంటలు డిస్కషన్ జరిగింది. కమిషన్ రిపోర్టు పెడతామన్నారు.  చూసిన తరువాత మాట్లాడవచ్చు. ఫ్లోర్ లీడర్స్‌ను నేను పిలుస్తాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: ఎప్పుడు పిలుస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: రేపే మీ సమక్షంలో పెడతాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: ఒ.కె. నో ప్రాబ్లమ్.

మేడమ్ స్పీకర్: 304 (1) అయిపోయింది. సెకెండ్ 304 తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: చూసిన తరువాత చర్చకు ఎలవ్ చెయ్యాలి.

## 2. రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతా సాధనకు అక్షర సంక్రాంతి కార్యక్రమములమలు చేయుటకు తీసుకొంటున్న చర్యలు గురించి

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి: అధ్యక్షా, ఈరోజు ఈ సబ్జెక్ట్ గురించి మాట్లాడే అవకాశం రాదేమో అనుకుంటున్న సమయంలో మాకు ఈ అవకాశం యిచ్చినందుకు ముందుగా తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రతి రోజు ఎన్నో ప్రజా సమస్యలను శాసనసభ దృష్టికి తీసుకురావాలని అనుకుంటూ వుంటాము. కానీ మాకు అవకాశం లేకుండా చేస్తున్నారు, కనుక ముఖ్యంగా మా హక్కులను కాపాడవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.

ఈ రోజు రాష్ట్రంలో నిరక్షరాస్యులను అక్షరాశ్యులుగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం '' అక్షర సంక్రాంతి '' అనే పవిత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 15 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్య వయసుగల నిరక్షరాస్యుల సంఖ్య దాదాపుగా ఒక కోటీ 80 లక్షల వరకు వుంది. వీరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ఈ ప్రభుత్వం రు. 11 కోట్ల 50 లక్షలు కేటాయించి, ప్రతి జిల్లాకు రు. 50 లక్షలు కేటాయించి దాదాపు 44 లక్షలమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దినందుకు ముందుగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అంతేకాదు, 2005 సంవత్సరం నాటికి దశల వారీగా దాదాపు 95 శాతం అక్షరాశ్యత సాధించాలనే సత్సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా అక్షర కేంద్రాలను ఏర్పాటుచేసి 58,26,175 మందిని అభ్యాసకులుగా అపాయింట్ చేయడం జరిగింది. 1991 నాటికి మన రాష్ట్రం అక్షరాస్యత విషయంలో చాలా వెనుకబడి వుంది. కేవలం 44.9 శాతం మాత్రమే అక్షరాస్యత అప్పుడు నమోదు కావడం జరిగింది. ఇది చాలా బాధాకరమైన విషయం . అందులోను పురుషుల శాతం 55.13 కాగా, స్త్రీల శాతం కేవలం 37.72 శాతం మాత్రమే. ఇది చాలా బాధాకరమైన విషయం అనేది సభ దృష్టికి తెస్తున్నాను. అన్ని రంగాల్లో మన రాష్ట్రం ముందంజ వేస్తున్నప్పటికి, అక్షరాస్యత విషయంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించలేని విషయాన్ని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. సంపూర్ణ అక్షరాస్యతను సాధించినప్పుడే రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించగలుగుతాయి. ఈనాడు దేశం మొత్తం మీద కేరళ అక్షరాస్యత విషయంలో ప్రథమస్థానంలో వుంది. కేరళ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడమే కాకుండా, కుటుంబనియంత్రణ విషయంలో నూటికి నూరు పాళ్లు విజయాన్ని సాధించింది. దానికి కారణం వారు అక్షరాస్యత విషయంలో ప్రథమ స్థానంలో వుండడమే. గతంలో అక్షరాస్యత విషయంలో బాగా వెనుకబడి వున్న బీహార్ యిప్పుడు అక్షరాస్యత విషయంలో అభివృద్ధి సాధించగలిగింది. రాజస్థాన్ కూడా అక్షరాస్యత విషయంలో మనకంటే వెనుకబడి వుంది. అక్కడ 38 శాతం అక్షరాస్యతను మాత్రమే సాధించగలిగారు. మనరాష్ట్రంలో హైదరాబాదు సిటీని మినహాయిస్తే, గుంటూరు, కృష్ణా, వెస్ట్ గోదావరి జిల్లాలు అక్షరాస్యత విషయంలో 53 శాతం అక్షరాస్యతను సాధించాయి. మిగతా అన్ని జిల్లాలు చాలా వెనుకబడి వున్నాయన్న సంగతి తమ ద్వారా తెలియజేస్తున్నాను. అతి తక్కువ అక్షరాస్యత వున్న జిల్లా మహబూబ్‌నగర్. మనకు స్వాతంత్ర్యం వచ్చి 54 సంవత్సరాలు గడచినా యింకా అక్షరాస్యత విషయంలో వెనుకబడి వుండడానికి కారణం అప్పటి సామాజిక పరిస్థితులు. స్వాతంత్ర్యానంతరం ఎన్నో ప్రభుత్వాలు వచ్చినప్పటికీ వాటికి సరియగు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల అక్షరాస్యత విషయంలో వెనుకబడి వున్నామని మనవి చేస్తున్నాను. నేటి బాలలే రేపటి పౌరులు అని మనం గొప్పగా చెప్పుకుంటూ వుంటాము. కానీ వారి పరిస్థితి గమనించినట్లయితే, మన రాష్ట్రంలో సుమారు 16 లక్షల మంది బాల కార్మికులు వున్నారు. ఇది మనందరం సిగ్గుపడవలసిన విషయం . ఇది మనందరం ఆందోళనచెందవలసిన విషయం . బాల కార్మికులను అక్షరాస్యలుగా తీర్చి దిద్దడం కోసం ఈ ప్రభుత్వం'' చదువుకుందాం రా '' అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా డ్రాప్ అవుట్స్‌ను స్కూల్స్‌లో చేర్పించడం జరుగుతోంది. అయితే వారిలో ఎంత మంది కంటిన్యుయస్‌గా స్కూల్స్‌కు వస్తున్నారు? ఎంతమంది మానుకుంటున్నారు? ఇవన్నీ పరిశీలించవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు స్వయంగా

బడిపంతులుగా మారి ఎన్నో పాఠశాలలు విజిట్ చేయడమే కాకుండా , రాష్ట్ర యంత్రాంగాన్ని , ప్రజా ప్రతినిధులను కూడా ఈ పథకం క్రింద చైతన్యవంతులను చేయడం జరిగింది.

అక్షరాశ్యత అనేది ముఖ్యంగా మహిళలకు చాలా అవసరం . ఒక కుటుంబంలో మహిళ అక్షరాశ్యతను సాధిస్తే , కుటుంబం మొత్తం విద్యాపరంగా, ఆరోగ్య పరంగా , అన్ని విధాలుగా పైకి రావడం జరుగుతుంది. ముఖ్యంగా మహిళలను విద్యావంతులను చేయాలి. ఇల్లాలికి చదువు ఇంటికి వెలుగు అని చెబుతున్నాము. మన రాష్ట్రంలో మహిళల అక్షరాశ్యతా శాతం కేవలం 32.72 శాతం మాత్రమే. అదే కేరళలో ఈ శాతం 82.2 వుంది. కేరళలో వివాహ వయస్సును గమనించినట్లయితే 22, 23 సంవత్సరాల వయసులో వారు వివాహం చేసుకోవడం వల్ల 20 శాతం వరకు జనాభాను కంట్రోల్ చేయగలుగుతున్నారనే విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. విద్య విషయంలో ముస్లిం వనితలు చాలా వెనుకబడి వున్నారు. వారిని ముందుకు తీసుకురావలసిన అవసరం వుంది. గిరిజన మహిళల్లో కేవలం 8 శాతం మాత్రమే విద్యావంతులు వుండడమనేది చాలా బాధాకరమైన విషయం . మహిళల్లో అక్షరాశ్యత లేనట్లయితే కుటుంబ నియంత్రణ పాటించరు. తద్వారా అధిక సంతానం పొందడం, వారు బాల కార్మికులుగా మారడం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ' అక్షర మహిళ' కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి 4 లక్షల మంది డ్వాక్రా మహిళలకు చదువు నేర్చుకునే అవకాశం కల్పించడం వల్ల , వారు అక్షరాలు నేర్చుకోవడమే కాకుండా , వారిలో ఆత్మవిశ్వాసం పెరిగింది. బ్యాంక్ ఎకౌంట్స్ ఓపెన్ చేసుకోవడం , పొదుపు సంఘాల ఎకౌంట్స్ చూసుకోవడం, బయటకు వెళ్లి వ్యాపారం చేసుకోవడం మొదలైనవి ధైర్యంగా చేయగలుగుతున్నారు. విద్యలో ముందంజ వేయడం వల్లనే వారిలో ఆ ధైర్యం వచ్చిందని నేను భావిస్తున్నాను.

అక్షరాశ్యత పెరగడం వల్ల మూఢ నమ్మకాలు తగ్గుతాయి. తెలంగాణా ప్రాంతంలో బాణామతిగా, యితర ప్రాంతాలలో చేతబడిగా భావిస్తున్న మూఢనమ్మకాన్ని అక్షరాశ్యత వల్ల అరికట్టవచ్చు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు పోవడానికి విద్య అనేది చాలా అవసరం . ఈనాడు గ్రామాల్లో అక్షర సంక్రాంతి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. దీన్ని చిత్తశుద్ధితో అధికారులు, ప్రజాప్రతినిధులు, మనమందరం చేయగలిగిన నాడు సంపూర్ణ అక్షరాశ్యతను సాధించగలుగుతామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

మ.1.20

మనం ఈ కార్యక్రమాన్ని ఎక్కువుగా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఈ రోజున ఏ గ్రామాలైతే అక్షరాస్యతా శాతాన్ని అధికంగా సాధిస్తాయో, ఆ గ్రామ సర్పంచ్‌లకు, ఆ గ్రామ కమిటీలకు అవార్డులిచ్చి, వారిని ప్రోత్సహించే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలియచేసుకుంటున్నాను.

అదే విధంగా వయోజన విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. వయోజన విద్య అనగానే ఈ రోజున గ్రామాల్లో చాల మంది ఈ వయస్సులో మాకు చదువు ఏమిటని చెప్పి చాల మంది సిగ్గుపడుతుంటారు. చదువుకోవడానికి వయస్సుతో నిమిత్తం లేదు. కాబట్టి అటువంటి వారిని కూడ చైతన్యవంతులుగా చేసి, వయోజన విద్య మీద కూడ ప్రభుత్వం తగినంత దృష్టిని పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా మహిళలను ఈ వయోజన విద్య పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వయోజన విద్యను నేర్చుకొనే ప్రతి పది మందిలో ఏడు మంది పురుషులే ఉంటున్నారు. కాబట్టి మహిళలు వయోజన విద్య పట్ల ఆకర్షితులయ్యే విధంగా ప్రభుత్వం అధిక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది.

అదే విధంగా విద్యా విధానంలో కూడ కొన్ని మార్పులు తీసుకొని రావలసిన అవసరం ఉంది. మనం చదువుకొనే చదువు మన జీవన విధానానికి ఉపయోగపడే విధంగా వృత్తి విద్యను ప్రోత్సహించాలని కూడ ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఎందుకంటే

రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాల్లో అక్షరాస్యులు చాల తక్కువుగా ఉండటం వల్ల , ఉపాధి లేక ముఠా కక్షలయితేనేమి, వర్గ పోరాటాలయితేనేమి వాటి పట్ల ఆకర్షితులై, వందల కుటుంబాలు ఈ రోజున బలైపోతున్నాయి. కాబట్టి వారి పైన కూడ ప్రభుత్వం దృష్టిసారించి, వారిని చైతన్యవంతుల్ని చేయవలసిన అవసరం, బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. అంతేకాదు, జన్మభూమి కార్యక్రమంలో ఒక భాగంగా అక్షర సంక్రాతి కార్యక్రమాన్ని కూడ చేర్చి, అక్షరాస్యతా శాతాన్ని పెంచాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. డబ్బు పెడితేనే ఏ పథకం అయినా విజయవంతం అవుతుంది అనే భావం కాకుండా, ఎటువంటి డబ్బు అవసరం లేకుండానే చిత్తశుద్ధితో ఏ పథకాన్ని అయినా మనం విజయవంతం చేయవచ్చు అనే దానికి నిదర్శనం ఈ అక్షర సంక్రాంతి పథకమే. ఈ రోజున అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అనేకమంది వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యను అందిస్తున్నారు. అటువంటి వారికి తగిన గుర్తింపు ఇచ్చి, వాళ్లకు తగిన ప్రోత్సాహకం ఇస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అదే విధంగా స్వర్ణాంధ్రాప్రదేశ్ సాధన ఒక్క ప్రభుత్వానికి సంబంధించినది అని భావించకుండా ప్రతి ఒక్క పౌరుడు తన బాధ్యతగా భావించి, రాజకీయాలకతీతంగా, చిత్తశుద్ధితో రాష్ట్రం నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధిస్తే, స్వర్ణాంధ్రాప్రదేశ్‌ను సాధించడానికి వీలవుతుందని, అందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని చెపుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేసుకొంటున్నాను.

శ్రీమతి జి.అరుణకుమారి (చంద్రగిరి) : అధ్యక్షా, ఏ దేశంలో అయినా సమాజ పురోభివృద్ధి సాధించాలంటే అది రెండు విషయాలపైన ఆధారపడి ఉంటుంది. ఒకటి, అక్షరాస్యత, రెండవది జనాభా నియంత్రణ. కాని ఈ రెండు విషయాల్లోనూ మనం ఆశించినంతగా ఫలితాలు మనకు అందడం లేదు. అక్షరాస్యతా క్రమంలో మన రాష్ట్రం వెనుకబడి ఉండటం శోచనీయం . రెండు వేల సంవత్సరం నాటికి ఈ దేశ ప్రజలందరూ అక్షరాస్యులు కావాలని రాజీవ్‌గాంధీగారు చర్యలు తీసుకొన్నప్పటికీ, దురదృష్టవశాత్తు ఆ ఆశయం నెరవేరలేదు. ఆ తరువాత ఈ ప్రభుత్వం అక్షర సంక్రాంతి అనే కార్యక్రమాన్ని రూపొందించడం సంతోషించే విషయమే. మొదటి విడతలోనే 60 లక్షల మంది నిరక్షరాస్యుల్ని అక్షరాస్యులుగా చేయాలని సంకల్పంగా పెట్టుకున్నారు. కాని ఈ పథకాలన్నీ కేవలం ప్రచారాలకే పరిమితమవుతున్నాయి కాని ఆచరణలో ఏదీ కూడ సక్రమంగా జరగడం లేదు. ఈ అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని సఫలీకృతం చేయడం కోసం నోడల్ ఆఫీసర్స్ చాల మంది చదువు వచ్చిన వారితోనే ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ, వాచకాలు చదివేశారని చెపుతున్నారు. అది మా మండలంలో జరిగింది. ఇది ఆత్మద్రోహం తప్ప మరొకటి కాదని చెపుతున్నాను.

వయోజనులకు విద్యనందించాలని చెప్పి, మహిళలకు ప్రత్యేకంగా గ్రామాల్లో కేంద్రాల్ని పెట్టారు. కాని ఆ గ్రామాల్లో ఏ ఒక్క కేంద్రం కూడ పనిచేయడం లేదు. ఎందుకంటే వారికి తగిన ప్రోత్సాహకాలివ్వడం లేదు అటు టీచర్లకు కాని ఇటు చదువుకొంటున్నవారికి కాని. ఈ అక్షరాస్యతా కార్యక్రమాన్ని ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో కాని స్కూల్స్‌ల్లో కాని పెడితే బాగానే జరుగుతుంది కాని చాల గ్రామాల్లో ఎవరి ఇళ్లల్లోనో పెట్టడం వల్ల, బలపం ఉంటే పలక ఉండదు, పలక ఉంటే బలపం ఉండదు, రాత్రిపూట చదువుకొందామంటే బల్బులుండక, అన్నీ ఉంటే లైట్స్ ఉండక కేంద్రాలు సక్రమంగా పనిచేయడం లేదు. ఒక రోజు మా మండలంలో ఒక రెవ్యూ మీటింగ్ పెట్టుకొన్నాం . మీటింగ్ ప్లేస్ దగ్గరకు వెళ్లి మాట్లాడం మొదలుపెట్టిన తరువాత మా వెనక అక్షర సంక్రాంతి బ్యానర్స్ కట్టి, వీడియో, ఫోటోలు తీసుకోవడం మొదలుపెట్టారు.ఏమిటయ్యా ఇప్పుడు కడుతున్నారంటే, మీటింగ్ అందరూ వచ్చారని చెప్పుకోవడానికి మేడమ అని చెప్పారు. ఈ విధంగా అక్షర సంక్రాంతి కేవలం వీడియోలకు, ఫోటోలకే పరిమితమై అయిపోయింది తప్ప సక్రమంగా జరగడం లేదన్నది అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మహిళల్లో చదువు లేనందు వల్ల నిలువు దోపిడీకి గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ బ్యాంకులు పెట్టిన తరువాత మహిళలు పాడి పంటలు చేసుకొని డబ్బులు సంపాదించుకొని బ్యాంకుల్లో దాచుకోవడం జరుగుతున్నది. 'ఈనాడు' వంటి దినపత్రికల్లో అక్షర సంక్రాంతి కార్యక్రమం ఫెయిల్యూర్ అయిందని చెప్పి. పెద్ద పెద్ద హెడ్డింగులతో ఈనాడు పేపర్‌లో వచ్చింది. అక్షర సంక్రాంతి ఎలా ఉందంటే, కథ కంచికి అక్షరాలు సంక్రాంతికి అన్నట్లుగా ఉందని వ్రాయడం జరిగింది. ముఖ్యంగా విద్య పట్ల మహిళలకు ఆసక్తి కల్గించాలంటే మద్యపాన

నిషేధాన్ని అమలు చేయాలి. ఈరోజున రాత్రిపూట విద్య నేర్చుకొందామంటే కరెంట్ సరఫరా సక్రమంగా ఉండదు. మగవాళ్లయితే త్రాగేసి మత్తులో మునిగిపోయి, ఆడవాళ్లంతా మగవాళ్ల దుర్నీతికి బలైపోతున్నారు. ఆ విధంగా మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసినందువల్ల ఈ ప్రోగ్రామ్ సక్సెస్ కావడం లేదు. కాబట్టి నేను మంత్రిగారికి సూచన చేసేదేమిటంటే, తప్పకుండా మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి. విద్యుత్ సక్రమంగా సరఫరా అయ్యేటట్లు చూడాలి. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలి. ఇప్పుడు మనం పొదుపు లక్ష్మి, డ్వాక్రా స్కీమ్స్ పెట్టడం జరిగింది. అయితే ఈ పథకాల యొక్క ఫలితాలు అందరికీ అందడం లేదు. ఈ డ్వాక్రా గ్రూపుల్లో డబ్బులు కట్టిన వాళ్లు రివాల్వింగ్ ఫండ్ కోసం ఎదురుచూస్తున్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు మనం ఇంతవరకు సరైన ఉపాధికల్పన చూపించలేకపోతున్నాం . కాబట్టి వారందరూ సాయంత్రం పూట వచ్చి చదువు కోవడం చాల కష్టం . అక్షర సంక్రాంతి కార్యక్రమం ఎట్లా జరుగుతున్నదని నేను మా ఎం .డి.ఓ. ను అడిగాను. కాని ఆయన సమాధానం వింటే నాకు చాల ఆశ్చర్యం వేసింది. అధికార్లు గ్రామాలకు స్వయంగా వెళ్లి పిలిచినా విద్య నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదని, రెండు అక్షరాలు నేర్చుకొంటే మాకేమి వస్తుంది, కూలీ నాలీ చేసుకొని సంపాదించుకొని ఇంటికి వచ్చి కాస్త అన్నం వండుకొని,మా పిల్లలకు పెట్టుకోవాలి, మీ దగ్గర నేర్చుకోవలసింది ఏమీ లేదంటూ చాల గ్రామాల్లో అధికార్లను తరిమేస్తున్నారు అంటూ ఆ ఎం .డి.ఓ. చాల బాధపడ్డారు. కాబట్టి మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే, అక్షర సంక్రాంతి కార్యక్రమం విజయవంతంగా నడవాలంటే, ముందుగా మద్యపాన నిషేధాన్ని అమలుచేయాలి.

మ 1 . 30

సక్రమంగా విద్యుత్తు గ్రామాలకు అందజేయాలి . ఈ సమస్య వలన అక్షర సంక్రాంతి చాలా వెనుకబడి పోతున్నది . టీచర్లు గానీ, ఎండివోలు గానీ పై అధికారులకు కాకిలెక్కలు చూపుతున్నారు తప్ప వాస్తవంగా వారు చెప్పినవిధంగా ఎవరూ చదువుకోవడంలేదు . నేను ఈ మధ్యకాలంలో మదనపల్లెలో బాల కార్మికులకు సంబంధించిన స్కూలును చూడడం జరిగింది . వారంతా 30 మంది వుంటే వారిని ఒక వంటగదిలో వుంచారు . అక్కడ ఒక గ్రైండర్‌ను కూడా పెట్టారు . ఇండ్లలో పెట్టుకుని టీచర్లు డబ్బులు తీసుకోవడం తప్ప పని ఏమీ జరగడంలేదు . బాల కార్మికులను బయటకు పిలిచి అడిగితే వారికి పెట్టే భోజనం కూడా చాలడంలేదనీ, వారు బయటకు వెళ్లి స్వయం ఉపాధి కల్పించుకున్న జీవితమే బాగుంది తప్ప చదువు చెబుతామని చెప్పి అన్నం పెట్టడంలేదని బాధతో అన్నారు వీటన్నింటిని సక్రమంగా గమనించి బాల కార్మికులకు ప్రత్యేకంగా ఒక స్కూలును ఏర్పాటు చేసి వారికి సక్రమమైన భోజనం ఇస్తేగాని వారు చదువుకునే పరిస్థితిలో లేరు .

ముఖ్యంగా నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చేది మద్యపాన నిషేధం సక్రమంగా అమలు చేయాలి . గ్రామాలలో రాత్రి కరంటు నిరంతరాయంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి . వారికి స్వయం ఉపాధిలో ప్రోత్సాహకాలు కల్పించితే గాని అక్షరాస్యత కార్యక్రమం విజయవంతం చేయలేము . ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడి టీచర్లు, గ్రామపెద్దలతో కమిటీ వేయడం వలన దీని ప్రయోజనం నెరవేరుతుందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని అక్టోబరు 2 వ తేదీన గాంధీగారి జయంతి రోజున శ్రీకారం చుట్టడం జరిగింది . అక్షరాస్యతలో ప్రపంచం మొత్తం మీద చూచినపుడు మన రాష్ట్రం 59వ స్థానంలో ఉంది . మన దేశంలో అక్షరాస్యత శాతం 60 శాతం కాగా ఆంధ్రదేశంలో 54 శాతం ఉంది . ఇంకా 46 శాతం మందిని అక్షరాస్యులను చేయవలసి ఉంది . ప్రభుత్వం అక్టోబరు 2న దీనిని అక్షర సంక్రాంతిగా శ్రీకారం చుట్టినప్పటికీ లక్ష్యం నెరవేరని కారణంగా మళ్లీ అక్షర ఉగాదిగా చేశారు . రాష్ట్రవ్యాప్తంగా చూచినపుడు 5 సంవత్సరాల

నుండి 50 సంవత్సరాల వరకు 1 కోటి, 85 లక్షల మంది నిరక్షరాస్యులు వున్నారు. మన ప్రభుత్వం నిరక్షరాస్యత నిర్మూలను తీసుకున్న చర్యలు ఏమిటి ? అదేవిధంగా అక్షర సంక్రాంతికి దూరంగా అక్షరాలు, ఈ మాట విద్యా శాఖమంత్రిగారు తమ జిల్లాలో పర్యటిస్తూ చెప్పినమాట. అక్షరాస్యతలో కేరళ నూటికి నూరు శాతం సాధించి భారతదేశంలో నే అగ్రగామిగా ఉంది. మన రాష్ట్రంలో ఉన్న నిరక్ష రాస్యుల నందరిని అక్షరాస్యులుగా చేయాలంటే స్వచ్ఛందసంస్థలు, ప్రభుత్వం, ఉపాధ్యాయులు దీనిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కనీసం వారికి కేరళ, వెస్ట్‌బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా నిరుద్యోగ భృతి కల్పించి ఇతర కార్యక్రమాల్లో ఏవిధంగా భాగస్వాములను చేస్తున్నారో అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా నిరుద్యోగులకు నెలకు కనీసం రు 100 ఇచ్చి వారిని ప్రోత్సహించి అక్షరాస్యులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆవిధంగా చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఇప్పటివరకు ఈ కార్యక్రమానికి ఖర్చుచేసిన నిధులు ఎంత ? ప్రభుత్వం ఇప్పుడు మార్చి 26 నుండి అక్షర ఉగాది ప్రారంభించి 2005 సంవత్సరం నాటికి నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలయనా 40 శాతం నిరక్షరాస్యులుగా వున్న పరిస్థితిలో 4 సంవత్సరాలలో లక్ష్యం నెరవేరుతుందా ? ఇందులో నిరుద్యోగ యువకులకు ప్రోత్సాహం ఇచ్చి ఇప్పటికి కూడా అనేక మారు మూల ప్రాంతాలలో, గిరిజన గ్రామాలలో కరంటు లేని పరిస్థితి ఉంది. అందరికంటే బాగా వెనుకబడిన వర్గం గిరిజనులు, వారిని అక్షరాస్యులుగా చేయాల్సిన అవసరం ఉంది. అందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో ప్రకటించాలని కోరుతున్నాను. మండలాల్లో ఎస్ ఆర్ పిలు, ఎండివోలు అలంకారప్రాయంగా ఉన్నారు. వారిని ఇందులో ఇన్‌వాల్వ్ చేసి టీచర్లను కొన్ని స్కూల్స్ కేటాయించి, వీరందరినీ ఇందులో భాగస్వాములు చేస్తే తప్ప అక్షరాస్యులను చేయలేము. ఇది కేవలం రాజకీయపార్టీలకు కాకుండా ఒక ఉద్యమంగా ఈ 46 శాతం మందిని అక్షరాస్యులుగా చేసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది, అందరిమీద ఉంది. వీటన్నింటిపై ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, అక్షరాస్యతకు సంబంధించిన విషయంలో మన రాష్ట్రంలో ఇంకా దాదాపు 46 శాతం నిరక్షారాస్యులుగా చలామణి అవుతున్న విషయం చాలా బాధాకరమైనది. ఆంధ్రరాష్ట్రం అక్షరక్రమంలో మొదటిస్థానంలో వున్నా అక్షరాస్యత విషయానికి వస్తే 26వ స్థానంలో కొనసాగడాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమం అయి తే ఇవ్వడం జరిగింది. అక్షర సంక్రాంతి పేరుమీద ఆశించినమేరకు ఫలితాలు రాబట్టలేకపోయాము. వాస్తవంగా దీనికి ప్రధాన కారణం స్పష్టంగా చెప్పదలచుకున్నాము. ఈరోజు రు 11. 5 కోట్లతో జిల్లాకు 50 లక్షల చొప్పున 60 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వం యోచన చేస్తున్నది. అయితే, వాస్తవంగా ఈ సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలు ఎక్కువగా నిరక్షరాస్యులుగా కొనసాగడం, ఈరోజు ప్రాథమిక స్థాయిలో ప్రాథమిక విద్యలో మొదటినుండి 7వ తరగతి లోపల ఎస్‌సిలలో అక్షరాస్యత 32 శాతం మాత్రమే కొనసాగడం, మహిళలలో అయితే 20 శాతం మంది అక్షరాస్యులుగా ఉన్న విషయం ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉంది.
ను.1.40

అదే విధంగా షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో 18% మాత్రమే ఈ రోజు ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్నారు. మహిళలలో 8 శాతం మంది మాత్రమే విద్యనభ్యసిస్తున్నారు. ఈ రోజు ఎస్.సి. మహిళలలో 80% మంది ప్రాథమిక విద్యకు దూరంగా వుంటున్నారు, ఎస్.టి.మహిళలలో 92% మంది ప్రాథమిక విద్యకు దూరంగా వుంటున్న విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. అలాగే ప్రాథమిక విద్యలో, షెడ్యూల్డు కులాలలో 67% డ్రాప్ అవుట్స్ వుంటే, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో 82% డ్రాప్ అవుట్స్ కొనసాగుతున్నాయి. దానిని అరికట్టడానికి ప్రభుత్వం 'చదువుకుందాం', 'మళ్లీ బడికి' అనే కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది. అప్పటికీ 'మళ్లీ బడికి' కార్యక్రమంలో 4 లక్షల మందికి పైగా బడిలో చేర్పించే కార్యక్రమం తీసుకున్నప్పటికీ, దాదాపు 48 శాతం మంది మళ్లీ మానివేసిన విషయాలు కూడా మనకు స్పష్టంగా కనపడుతున్నాయి.

అందుకని, ప్రభుత్వం ఈ రోజు 60 లక్షల మందిని టార్గెట్‌గా పెట్టుకుని, మొదటి ఫేజ్ అయిన అక్షర సంక్రాంతిని అక్టోబరు 2వ తేదీన ప్రారంభించి, సంక్రాంతి లోపల అంటే 100 రోజులలో కంప్లీట్ చేయాలని సంకల్పించింది. కాని వాస్తవంగా ఆచరణలోకి వచ్చేసరికి ఈ రోజు 40 లక్షల మంది లెర్నర్స్ మాత్రమే సెంటర్లకు అటెండ్ అవుతున్నారు. మొదటి వాచకం కంప్లీట్ చేసిన వారు 24 లక్షల పైచిలుకు వుంటే, 2వ వాచకానికి వచ్చేసరికి 4 లక్షల మందికే పరిమితమయ్యారని మంత్రిగారు ఇచ్చిన అంకెలే చెబుతున్నాయి.

అధ్యక్షా, మంత్రిగారు దీనిని సీరియస్‌గా తీసుకోవడంలేదు. ఇది ఇంపార్టెంట్ సబ్జెక్ట్. రాజకీయాలకు అతీతంగా అందరమూ కలిసి, పాజిటివ్‌గా దీనిమీద డిస్కస్ చేయవలసిన అవసరం వుంది. మొదటి వాచకానికి వచ్చేసరికి 44,34,527 మంది లెర్నర్స్ వుంటే, అందులో 24,09,279 మంది మాత్రమే దానిని కంప్లీట్ చేయగలిగారు. అలాగే రెండవ వాచకానికి వస్తే, 4,11,115 మంది మాత్రమే కంప్లీట్ చేసారని చెప్పడం జరిగింది. మొదటి, రెండవ ప్రైమియర్ల మధ్య గ్యాప్ చూస్తే సుమారుగా 20 లక్షల మంది రెండవ ప్రైమియర్‌కు రాకుండా పోయారు, తర్డ్ ప్రైమియర్‌కు లెర్నర్స్ ఎవరూ వచ్చిన దాఖలాలు కనపడలేదు. నేను మంత్రిగారు ఇచ్చిన లెక్కల ఆధారంగానే చెబుతున్నాను. దీనిని పొడిగించి, 'అక్షర ఉగాది' అనే పేరుతో మార్చి వరకు కంటిన్యూ చేయాలని ప్రభుత్వం చెబుతున్నది.

కాని వాస్తవంగా ప్రభుత్వం ఈ విషయంలో వెచ్చిస్తున్న మొత్తం ప్రింటింగ్ మెటీరియల్ కే సరిపోవడంలేదు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, సి.ఎం.ఇ.వై. గ్రూపులలో వుండే నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని మీరు ప్రయత్నం చేసారు. రాష్ట్రంలో మొత్తం 3.15 లక్షల మహిళా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వుంటే, దాదాపు 40.64 లక్షల మంది అందులో సభ్యులుగా కొనసాగుతున్నారు. అందులో 16.15 లక్షల మంది మాత్రమే అక్షరాస్యులుగా వుండి, 26.49 లక్షల మంది నిరక్షరాస్యులుగా వున్నారు. మొదటి దశలో వారిని అక్షరాస్యులుగా చేయడానికి మీరు కార్యక్రమాలు తీసుకున్నారు. అందుకు మీరు ఒక సిస్టమ్‌ను కూడా ఎడాప్ట్ చేసారు. జిల్లాలో ఒక మండల్ క్రింద 5, 6 క్లస్టర్స్‌ను ఏర్పాటు చేసి, ఒక్కొక్క క్లస్టర్‌కు 100 కేంద్రాలను ఏర్పాటు చేసి దానిని బైఫర్‌కేట్ చేసారు. పట్టణాలలో అసెంబ్లీని ఒక సెంటర్‌గా తీసుకుని, ప్రతి అసెంబ్లీకి ఇద్దరు కో–ఆర్డినేటర్స్‌ను, 8 మంది మాస్టర్ ట్రైనీలను ఏర్పాటు చేసి, ఒక్కొక్క మాస్టర్ ట్రైనీను 20 సెంటర్లకు ఇన్‌ఛార్జ్‌గా, ఒక్కొక్క మాస్టర్ ట్రైనీ క్రింద 20 మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి, ప్రతి వాలంటీర్‌కు ఈచ్ వన్, ఈచ్ 10 అనే పద్ధతిలో కార్యక్రమాన్ని చేపట్టారు.

మీరు కేవలం కో–ఆర్డినేటర్స్‌కు మాత్రం నామమాత్రంగా ఆనరోరియమ్ ఇస్తున్నారు. వాలంటీర్లు ప్రతి ఒక్కరూ 10 మందికి చెప్పాలి. ఈచ్ వన్ ఈచ్ టెన్ కార్యక్రమం క్రింద యావరేజ్‌న 16,000 మందిని గుర్తించి, వారిని ఉచితంగా ఎటువంటి పారితోషికం ఆశించకుండా అక్షరాస్యులుగా చేయాలని చెప్పారు. అది వాస్తవంలోకి వచ్చేసరికి సాధ్యం కావడం లేదు. మంత్రిగారు హైదరాబాదు జిల్లా సమీక్షా సుమావేశానికి రావడం జరిగింది ఆ రోజు కూడా వారికి స్పష్టంగా చెప్పడం జరిగింది. వాలంటీర్లకు కనీసం పారితోషికం ఇవ్వకుండా, ఉపాధ్యాయులను, విద్యార్థులను అందులో భాగస్వాములను చేయకుండా ఈ కార్యక్రమం చేయడం సాధ్యం కాదు. వాలంటీర్లకు కూడా పారితోషికం ఇవ్వాలి. ట్రైనింగ్ పేరుమీద డెప్యూటీ కో–ఆర్డినేటర్లను మీరు 3 సార్లు పిలిపించి వారికి పారితోషికం మీరు ప్రామిస్ చేసినట్లుగా ఇవ్వడంలేదు, అలాగే మాస్టర్ ట్రైనీస్‌కు కూడా ఇవ్వకపోవడంవల్ల ఎవరూ ముందుకు స్వచ్ఛందంగా వచ్చి భాగస్వాములు కావడం లేదు కాబట్టి ప్రభుత్వం దీనిని పరిగణనలోకి తీసుకుని, ఆ విధంగా పారితోషికాన్ని వారికి అందజేయాలి.

అలాగే వాలంటీర్లకు శిక్షణనివ్వాలి. మీరు ఈ కార్యక్రమాన్ని అక్టోబరు 2 నుంచి మొదలు పెట్టడానికి బదులుగా నవంబరు 2 నుంచి మొదలు పెట్టారు. అది పొలం పనులకు హాజరయ్యే సీజన్ కాబట్టి ఎవరికీ అటెండ్ కావడం సాధ్యం కాలేదు.

ఆ కారణంగా చాలా మంది అందులో భాగస్వాములు కాలేకపోయారు. అందుకని ఈ కార్యక్రమం విజయ వంతం చేయడానికి ప్రభుత్వమే కాదు, రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలూ, ముందుకు రావలసిన అవసరం వుంది. దీనిని సామాజిక బాధ్యతగా తీసుకోవలసిన అవసరం వుంది.

అలాగే, డి.ఇ.ఒ., డెప్యూటీ డైరక్టర్, అడల్ట్ ఎడ్యుకేషన్ ల మధ్య సరియైన సమన్వయం లేక కార్యక్రమం ఆచరణలో చాలా ఇబ్బందికరంగా వుంటున్నది. పారితోషికం ఇవ్వకపోవడంవల్ల కాని, పర్యవేక్షణ లోపం వల్ల కాని, వాలంటీర్లకు శిక్షణను ఇవ్వకపోవడం వల్ల కాని,కార్యక్రమం విజయవంతం కావడంలేదు. ఈ రోజు సెంటర్ పేరుతో నలుగురైదుగురు కూడా రావడంలేదు. వాలంటీర్లే స్వయంగా ఇంటికి వెళ్లి పాఠాలు చెబుతున్నారు. వారికి ప్రోత్సాహకాలను ప్రకటించాలి. మీరు 3 వాచకాలను ప్రింట్ చేసారు. అందులో మీరు అక్షరాలతో మొదలు పెట్టకుండా, పదాలతో ప్రారంభించడం కూడా ఇబ్బంది అవుతున్నది. అలాగే, 15 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గల వారికి ఉద్దేశించిన వయోజన విద్యలో కూడా, వాచకాలలో అక్షరాలతో మొదలు పెట్టకుండా, పదాలతో ప్రారంభించడం కూడా ఇబ్బంది అవుతున్నది. వారి విద్య కేవలం సంతకం పెట్టడం, పేరు వ్రాయడం వరకే పరిమితం అవుతున్నది. కాని మన ఉద్దేశ్యం, వారిని పూర్తిగా అక్షరాస్యులను చేయాలని.

5 – 15 సంవత్సరాల మధ్య వయసు గల బాలబాలికల మీద దృష్టి సారించడానికి ఈ రోజు కేంద్ర ప్రభుత్వం, మన ప్రియతమ ప్రధాని అతల్ బిహారీ వాజ్‌పాయ్‌గారు కూడా ప్రాథమిక విద్యను నిర్బంధ విద్యగా ప్రవేశపెట్టడానికి యోచన చేస్తున్నారు. అది ఆచరణలోకి వస్తేనే కాని అక్షరాస్యత అనేది సాధ్యం కాదు. అక్షరాస్యతను పెంపొందించడంతోపాటు భారత దేశంలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని నేను సూచిస్తున్నాను.

అలాగే ఆనరోరియం ఇచ్చేందుకు ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని, అందుకు కావలసిన నిధులను కూడా కేటాయించాలి. లేకపోతే, రు.11.00 కోట్లతో, జిల్లాకు రు.50.00 లక్షలతో అక్షరాస్యత ఆచరణలో సాధ్యమయ్యే పని కాదు. అలాగే నియోజక వర్గాలలో పర్యవేక్షణ కాని, రెవ్యూ కాని, అనుకున్న స్థాయిలో జరగడం లేదు. ఆ బాధ్యత జిల్లా కలెక్టర్లకు ఇవ్వడం వల్ల, వారు తమకు వున్న పనుల వత్తిళ్ల వల్ల, ఇతర కార్యక్రమాల వల్ల దీనిని సరిగా పర్యవేక్షించలేకపోతున్నారు. కాబట్టి దీనికి ప్రత్యేకంగా ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను నియమించాలి. ఎందుకంటే, ఇది 3 మాసాలకో, 1 సంవత్సరానికో పరిమితమైన కార్యక్రమం కాదు. ఈ 60 లక్షల మంది తరువాత రెండవ ఫేజ్ తీసుకోవలసిన అవసరం కూడా వుంది. నా వరకు వచ్చేసరికి, నా నియోజక వర్గంలో కనీసం 200 మంది ఎస్.సి. విద్యార్థులను ఆ విధంగా తీసుకెళ్లి ప్రైవేటు పాఠశాలలో ఉచితంగా విద్య నేర్పే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందుకు అవసరమైన ర్యాలీలు కాని, సమావేశాలు కాని చేపట్టడం జరిగింది.

ప్రభుత్వం కూడా దీనికి అధిక ప్రాధాన్యతనిచ్చి, రాజకీయాలకు అతీతంగా, ఒక సామాజిక ఉద్యమంగా తీసుకుని, ప్రాపగేట్ చేస్తేనే కాని ఇది సాధ్యం కాదనే సత్యాన్ని పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్ల వలసిన అవసరం వుంది. చివరిగా నేను ఒక సజెషన్ ఇవ్వదలచుకున్నాను. కంటిన్యువస్ ఎడ్యుకేషనల్ సెంటర్స్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తుండగా, అక్కడ ప్లే మెటీరియల్స్‌కు కాని, బుక్స్‌కు కాని, ఆ నిధులను అడల్ట్ ఎడ్యుకేషన్–డెప్యూటీ డైరక్టర్లు యుటిలైజ్ చేయకుండా దుర్వినియోగం చేస్తున్నారు. కాబట్టి, దానిని కూడా మంత్రిగారు పరిగణనలోకి తీసుకుని, అక్షరాస్యతను ఒక ఉద్యమంగా భావించి పూర్తి చేయాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 1.50

SRI ASADUDDIN OWAISI: Sir, I thank you for giving me this opportunity. Basically, this 304 deals with two issues. One is about the steps taken by the Government to achieve total literacy and the second is about the successful implementation of Akshara Sankranthi Programme. Sir, somebody said: "Give me first a five years' child and take the rest of the life of the child". The Government announced that they wanted to achieve 95% literacy rate by the year 2005 A.D. and we have also welcomed it. Cutting across party lines all political parties have extended their whole-hearted co-operation for achieving this particular target.

Sir, I would like to tell in this connection that the School Education Budget accounts for 5.16% under Plan Outlay and 9.31% under Non-Plan Outlay. The budgetary allocation for School Education is Rs. 466.01 Crores under Plan Outlay and Rs. 2,741 Crores under Non-Plan Outlay. These are last year's figures. Even in the Zero-Based Budget an amount of Rs.500 Crores was given for School Education. What I want to know from the Hon'ble Minister for School Education is that he is bothered to visit Government Schools - leave aside Hyderabad - in Warangal, which is his home town? Sir, has he seen the pathetic conditions in which the Government schools are functioning and it is wrong on the part of the Government to blame the people and the society for the high drop-out rate, which we have in our State? It is the responsibility of the Government to ensure that the vacant teacher posts in the Government Schools are filled up immediately.

Sir, I want to know from the Hon'ble Minister for School Education that why there is difference that VII Class results are nearly 100% and when th same students sit for X Class the results are pathetic. The Hon'ble Chief Minister has gone on record that in 52 Government schools the percentage of pass in respect of X Class is less than 10.

I would like to tell that a meeting was called by the Hon'ble Minister for School Education last year and all the sitting MLAs were invited for that meeting. In that meeting the Director of School Education and the Collector, Hyderabad were there. In that meeting the Hon'ble Minister for School Education said and I quote his words. 'Nearly, an amount of Rs.4 crores is required to complete the buildings which were started. The Minister gave assurance - this could be corroborated from my friend - that Rs.5.1 crores would be given but not even single Pie is allocated. The Government claims that Rs.50 lakhs has been given to each district for Akshara Sankranthi. I want to bring to your notice some thing from the Note which has been given to us. In Page 2 of the Note it is stated like this: 'As against the original target of Rs.60.00 lakhs, 53,11,845 illiterates were enrolled. The current position is that 44,34,527 learners are attending the centres. Of these 24,09,279 have completed the first primer and 4,11,115 the second primer'. It is simple mathematics. Where the 18 lakh and odd enrolled illiterates have gone? Your figures do not justify. Out of 53 lakh illiterates 44 lakh illiterates are attending the centres. Where are the other 18 lakh illiterates? These are all incorrect figures.

Sir, one more thing is that the Government has started various schemes and given various names. Target was given especially for Telangana districts viz., Ranga Reddy, Hyderabad, Medak, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam and Nalgonda. 2.50 lakh target under adult education programme is given. Mahabubnagar is given three lakh target. Are you able to achieve the targets? I know what is happening to adult education programme in my constituency, not because of my interest but because of the people it is running successfully. But, what about other constituencies of the Old City? In Kharvan, Malakpet, Chandrayanagutta and Yakutpura it is zero. Not single work is done. Let the Minister clarify. Where you have achieved your own targets?

Sir, out of 453 Government Schools in Hyderabad City out of 104 schools two schools are working in one building. What is the reason? You are not interested in solving the basic problems. You change the nomenclature. Your intentions are good but they should be backed by finances. Otherwise, you cannot achieve your targets.

With regard to VIII Class I would like to make a suggestion. The Government claims that opposition criticises. My suggestion is that from VIII Class you give the student the option of taking Composite Mathematics or Elementary Mathematics. When he wants to take Sanskrit or Arabic or Persian language you give him the option. You cannot force Mathematics on each and every student.

Sir, I am weak in Maths and I can vouch safe for it. Students are interested in other fields. The option should be given to them.

Sir, another thing is that you kindly monitor your own school results. A lot of teacher posts are vacant in Government schools. The Minister has gone on record that for achieving 95% literacy rate under different components Rs.230 crores are given for opening 351 primary schools. Did you open them? Under upgradation of primary schools how many primary schools are upgraded? Inclusion of 1600 schools under grant-in-aid is also mentioned. Where are these? What an inconclusive answer has been given? You are talking about history and I am talking about the present. You have given only incorrect figures. In the case of Adilabad district a news item has come. In the Press it has come that when adult education programme teachers went to a particular village - this village has border with Bangalore and when the villagers speak in Kannada the teachers teach in Telugu. What is the fate of those villagers? Dialogue of death?

When the Old City comes up for discussion you talk so much of minority welfare. There are more than 250 vacant Urdu Teacher Posts. Why do not you fill up them? You are giving budgetary allotment but you are not able to fill the vacancies of teacher posts. What happened to adult education programme in the Old City? The Teachers are not able to teach. These are important things and I would request the Minister to look into them.

Another thing is that National Sample Survey (53rd round) was done in 1997. According to the it is stated that the literacy rate in Andhra Pradesh is 54%. But, we are the lowest in the Southern States in terms of literacy. This has to be looked into. Your own strategic paper or white paper talks about imposing of user charges. Please clarify in what form you are gong to impose user charges. You know well about drop-outs and pass percentage. Inspite of all this you want to impose user charges. Your own white paper says you require Rs.900 crores. How are you going to get? No NRI is going to invest. Some society or trust may have to come forward. You clarify on all these issues. Why the opposition criticises the Government? We raise specific issues and no answer is given. He starts praising the Chief Minister. But, realities are different because we want the people know. You talk about Government Schools. Out of 295 MLAs how many of their off-springs are studying in Government Schools? God has given us enough wealth and we are well off. But,each MLA should try to send his or her off-spring to Government School so that the standards will improve there. That should be ambition of the Minister. 'Yes. All our children should study in Government Schools'. If this is done the standards in Government Schools will go up.
మ. 2.00

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు గల్లా అరుణ గారు, డాక్టర్ లక్ష్మణ్ గారు, శోభా నాగిరెడ్డి గారు , అసదుద్దీన్ ఒవైసీ గారు 304 పైన మాట్లాడటం జరిగింది. కొంతమంది 304 కు సంబంధించి మాట్లాడారు. సోదరులు ఒవైసీ గారు డిమాండ్స్ గూర్చి మాట్లాడారు. స్కూల్ ఎడ్యుకేషనుకు సంబంధించిన అన్ని విషయాలు వారు చెప్పారు. ప్రధానంగా అక్షర సంక్రాంతికి సంబంధించిన విషయాలు మాట్లాడటానికి ముందుగా ఈ రాష్ట్రంలో అక్షరాస్యతకు సంబంధించిన పరిస్థితి ఎలా వుందో, స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఏ రకంగా వుందో మనం విపులంగా తెలుసుకోవలసిన అవసరం వుంది. వారు మాట్లాడారు కాబట్టి ఎంతో కొంత ఇంట్రడక్షన్ చెప్పాలి. అక్షరాస్యత టేకప్ చేయవలసిన అవసరం గూర్చి కూడా వుంది. 1991లో సెన్సెస్ ప్రకారం మన రాష్ట్రంలో సగటు అక్షరాస్యత 44 శాతం వుంది. దేశం యొక్క సగటు అక్షరాస్యత 52 శాతం వుంది. ప్రధానంగా మన రాష్ట్రంలో 54 శాతం మేల్ లిట్రసీ రేట్ వుంటే, ఫిమేల్ లిట్రసీ 32 శాతం మాత్రమే వుంది. 1997 నేషనల్ శాంపిల్ సర్వే వాళ్లు యిచ్చిన రిపోర్ట్ ప్రకారం 54 శాతం లిట్రసీకి ఆంధ్రప్రదేశ్ వచ్చింది. దేశం మొత్తంలో 62 శాతం లిట్రసీ వచ్చింది.

మన రాష్ట్రంలో వున్న 23 జిల్లాలలో చూస్తే, దేశంలోని సగటు అక్షరాస్యతను హైదరాబాద్, వెస్ట్ గోదావరి , కృష్ణా జిల్లాలు మాత్రమే క్రాస్ చేసాయి. ప్రధానంగా మన రాష్ట్రంలోని 23 జిల్లాలలో అత్యంత తక్కువ అక్షరాస్యత కలిగిన జిల్లా మహబూబ్‌నగర్. అలాగే తెలంగాణా జిల్లాలలో షెడ్యూల్డ్ కులాలు, జాతుల వారిలో సగటు మహిళల అక్షరాస్యత 10 శాతం కంటే తక్కువగా వుంది.

అక్షరాస్యతా క్రమంలో వారి పరంగా ఆలోచిస్తే మన రాష్ట్రం చాలా వెనుకబడి వుందనడానికి ఎలాంటి సందేహం లేదు. అందువల్ల రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాల సహకారంతో గతంలో కొన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.అందులో నేషనల్ అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను మనం 1980 లో ప్రారంభించాము. రాష్ట్రవ్యాప్తంగా 52 ప్రాజెక్టులను మొదలు పెట్టాము. కాబట్టి నేషనల్ లిట్రసీ మిషన్ తరువాత వచ్చింది. దాని ద్వారా 1990-91 నుంచి, 1995-96 వరకు దాదాపుగా రూ. 77 కోట్లు వచ్చింది. ఈ రాష్ట్రంలోని 80 లక్షల మందిని అక్షరాస్యులుగా చేయడానికి మనం ప్రయత్నం చేశాము. అయితే మన అనుభవం ప్రకారం ,అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రోగామ్స్ గానీ, నేషనల్ లిట్రసీ మిషన్ కాంపైన్ అప్రోచ్‌లో గానీ మనం సరి అయిన ఫలితాలు సాధించలేక పోయాము. దీనిని దృష్టిలో పెట్టుకుని 2005 సంవత్సరానికి మన రాష్ట్రంలో సగటు అక్షరాస్యతను పెంచాలని, సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలను కుంటున్నామని సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

ప్రధానంగా ఈ రా ష్ట్రంలో 3 ప్రాంతాలలో 3 రకాలైన అక్షరాస్యతలు వున్నాయి. సర్కారు జిల్లాలలో అక్షరాస్యతా శాతం ఎక్కువగా వుంది. రాయలసీమలో మధ్యస్తంగా వుంది, తెలంగాణా లో అక్షరాస్యత చాలా తక్కువగా వుందని తెలియజేసుకుంటున్నాను. కనుక రాష్ట్ర ప్రభుత్వం 2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించడానికి గాను రెండు రకాల అప్రోచ్‌లను తీసుకోవడం జరిగింది. దానిని స్ట్రాటజీ పేపర్లో పొందుపరచడం జరిగింది.

ఒకటి యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్. ఇది 5 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలబాలిక లందరూ బడిలో వుండే విధంగా చేయడం . ఇలా మొదటి అప్రోచ్ లోని అంశం చాలా ప్రధానమైనది

రెండవది యూనివర్సలైజేషన్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, ఇది నేషనల్ లిట్రసీ మిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం 15 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు వయోజనులైన విద్యార్థులను అక్షరాస్యులుగా చేయాలన్నది ఈ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన . ఈ రాష్ట్రంలో వయోజనులైన నిరక్షరాస్యులు ఒక కోటీ 9 లక్షల మంది వున్నారని అంచనా వేయడం జరిగింది . అలాగే 15 నుంచి 50 సంవత్సరాల మధ్య వున్న వయోజనులను లెక్కించినపుడు కోటీ 85 లక్షలని తేలింది. అయితే ముందుగా నేషనల్ లిట్రసీ మిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం ఒక కోటీ 9 లక్షల మంది నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

అక్షరాస్యతా కార్యక్రమాన్ని 2000 సంవత్సరం, అక్టోబరు 2 వతేదీ, గాంధీ జయంతి నాటి నుండి ప్రారంభించడం జరిగింది . గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రతి జిల్లాలో టార్గెట్ ఫిక్స్ చేయడం జరిగింది. దానిలో మొదటి దశలో 60 లక్షల మంది నిరక్షరాస్యులను ఎంపిక చేసుకుని 100 రోజులలో వారినందరినీ అక్షరాస్యులుగా చేయాలన్న ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నదని తెలియచేసుకుంటున్నాను. అయితే వ్యవసాయం పనులు ఎక్కువగా వుండటం వల్ల, సీజన్ అనుకూలంగా లేకపోవడం వల్ల ఆశించిన మేరకు జనవరి 14, 2000 నాటికి మేము ఆ కార్యక్రమాన్ని ముగించలేక పోయాము. దీనిని దృష్టిలో పెట్టుకుని వివిధ జిల్లాలకు సంబంధించిన కలెక్టర్ల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని 31 మార్చి 2000 వరకు పొడిగించడం జరిగిందని తెలియజేస్తున్నాను. 60 లక్షల మంది నిరక్షరాస్యులని లెక్క పెట్టినప్పటికీ, 53 లక్షల మందిని మేము ఎన్‌రోల్ చేయడం జరిగింది. అందులో ఈరోజు రెగ్యులర్‌గా 44 లక్షల మంది సెంటర్స్‌కు వస్తున్నారు. అంటే దాదాపు 9 లక్షల మంది డ్రాపౌట్ అయ్యారని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

ఇప్పటి వరకు 24 లక్షల మంది ఫస్ట్ ప్రైమరీ కంప్లీట్ చేశారు. 4 లక్షల మంది సెకండ్ ప్రైమరి కంప్లీట్ చేశారు. దాదాపు మొన్నీ మధ్య జిల్లా కలెక్టర్స్ అందరితో వీడియో కాన్ఫరెన్స్ పెట్టి, మార్చి, 31, 2001 లోపు ఫస్ట్ ఫేజ్‌కు సంబంధించిన ఫస్ట్ ప్రైమరీ, సెకండ్ ప్రైమరీ కంప్లీట్ చేయాలని ఆదేశాలు యివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ

యంత్రాంగాన్ని కూడా ఇన్వాల్వ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని, అందరికీ విద్యను అందుబాటులోకి తీసుకు రావాలన్న వుద్దేశ్యంతో వయోజనులను, మహిళలను అక్షరాస్యులుగా చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వ యంత్రాంగం నిధులు విడుదల చేయడం జరిగింది. జన్మభూమి తరహాలో ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని కూడా తెలియ జేసుకుంటున్నాను. ఉద్యమ స్ఫూర్తితో ఈనాడు అక్షర సంక్రాంతి కార్యక్రమాలు చాలా జిల్లాలలో జరుగుతున్నాయి. చాలా జిల్లాలలో సక్సెస్ కూడా అవుతున్నాయని సవినయంగా మనని జేసుకుంటున్నాను.

పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించిన ఒక ఉదాహరణ తెలియజేస్తాను. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మునిసిపాలిటీని 100 శాతం అక్షరాస్యతను సాధించిన మునిసిపాలిటీగా 31 మార్చ్, 2001 నాటికి ప్రకటించడానికి గాను, అక్కడ స్థానిక ఎమ్.ఎల్.ఏ, స్థానిక మునిసిపల్ ఛైర్‌పర్సన్ దృఢ సంకల్పంతో పని చేస్తున్నారు. రేపు 31 మార్చి నాటికి ఆ మునిసిపాలిటీని 100 శాతం అక్షరాస్యత సాధించిన మునిసిపాలిటీగా డిక్లేర్ చేయబోతున్నారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

అలాగే రాష్ట్రం లోని 23 జిల్లాలలో వెస్ట్ గోదావరి జిల్లా మొట్టమొదటగా సంపూర్ణ అక్షరాస్యతను సాధించిన జిల్లాగా ప్రకటించాలని , ఆ జిల్లాకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు అందరూ కూడా ఆలోచిస్తున్నారు. ఎక్కడయితే ప్రజా ప్రతినిధులు చురుకుగా పాల్గొంటారో, ఎక్కడయితే జిల్లా కలెక్టర్ లీడర్ షిప్‌ను ప్రొవైడ్ చేయ గలుగుతున్నారో , ఆయా ప్రాంతాలలో ఈ కార్యక్రమాలు చాలా బాగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

అలాగే ఈ కార్యక్రమానికి ఎక్కడా కూడా నిధులు ఆటంకం కాలేదు . నిధులు లేకపోవడం వల్ల కార్యక్రమాలు జరగడంలేదు అనడం వాస్తవం కాదు. ఈ కార్యక్రమాన్ని వాలంటరీ బేసిస్‌లో చేస్తున్నాము. ప్రెమియస్‌ను ప్రింట్ చేయడానికి, ఎన్విరాన్‌మెంట్‌ను క్రియేట్ చేయడానికి కొంత కన్వేయన్స్ కొరకు మాత్రమే నిధులు విడుదల చేస్తున్నాము తప్ప, నిధులను ఇతరత్రా యివ్వడం లేదని మనవి చేసుకుంటున్నాను. ఈ కార్యక్రమాన్ని నిర్వహించే మొదటి దశలో జిల్లాకు నిధులు యివ్వడం జరిగింది. జిల్లాకు రూ. 50 లక్షల చొప్పున మొదటి దశలో రూ . పదకొండున్నర లక్షలు విడుదల చేయడం జరిగింది . ఇంకొక రెండున్నర లక్షల రూపాయలను జిల్లా అవసరాలను బట్టి విడుదల చేశాము. ఇందులో రూ. 10 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. ఇంకా జిల్లా కలెక్టరు వద్ద బ్యాలెన్స్ వుంది.

అయితే మీ అందరికీ నా విజ్ఞప్తి ఒకటే , మీరు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. మీ మీ నియోజక వర్గాలలో అక్షరాస్యతకు సంబంధించిన విషయాలలో ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఎమ్.ఎల్.ఏ.లను ఛైర్మన్‌గా పెట్టి, ఈ కార్యక్రమాన్ని సూపర్‌వైజ్ చేయడానికి అవకాశం కల్పించడం జరిగిందని తెలియజేస్తున్నాను. అలా చేసినట్లయితే సమావేశాలు ఏర్పాటు చేసుకుని, సమీక్షించేందుకు గాను రాత్రి పూట సెంటర్స్‌కు వెళ్లి అక్షరాలను నేర్చుకుంటున్న మహిళలను ప్రోత్సహించాలనీ, దీనిని సామాజిక బాధ్యతగా తీసుకుని ముందుకు వెళ్లినట్లయితే తప్పకుండా మనం ఆశించిన ఫలితాలను సాధించగలమని సవినయంగా తమందరికీ తెలియజేసుకుంటున్నాను.

మ.2.10

ఈ యొక్క ఫస్టు ఫేజ్ ఆఫ్ ప్రోగ్రామ్‌ను ఎట్టి పరిస్థితిలలోను మార్చి 31,2001, నాటికి పూర్తి చేయాలని అనుకుంటున్నాము. అప్పటివరకు అంతకుముందు ఫస్టు ప్రమరీ, సెకండ్ ప్రమరీ పూర్తి చేస్తారో వాళ్ల అందరికి ఏప్రియల్ మొదటి వారంలో ఎవాల్యుయేషన్ టెస్టు కండక్టు చేసి పాస్ అయిన వాళ్లందరిని లిట్రసిగా డెవలప్ చేస్తాము. ఆ టెస్టు పాస్ కాని వాళ్ల అందరిని సెకండ్ ఫేజ్‌లో క్యారీ ఫార్వర్డ్ చేసి ఏప్రియల్ 14 నుంచి అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించాలని అనుకుంటున్నాము. 2వ

తేదీ అక్టోబర్ గాంధీజయంతి నుంచి మొదట దశ కార్యక్రమాన్ని ప్రారంబించాము. రెండవ దశ కార్యక్రమాన్ని ఏప్రియల్ 14, డాక్టర్ అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభించాలని అనుకుంటున్నాము. రెండవ దశలో కావలసినటువంటి ఐడింటిటీ ఆఫ్ లెర్నర్సు , వాలంటరీస్, ప్రింటింగ్ ఆఫ్ ప్రయిమరీస్‌కి కావలసిన నిధులు సమకూర్చడానికి అన్నీ చర్యలు తీసుకుంటామని మీ అందరికి సవినయంగా తెలియచేసుకుంటున్నాను.

2005 సంవత్సరం నాటికి ఏ విధంగా సాధించగల్గుతారని చాలా మంది మిత్రులు అడిగారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తయారు చేయడానికి వీలుగా సంవత్సరాల వారిగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకున్నాము. దానికి అవసరం అయ్యే నిధులు సమకూర్చుకొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మీకు తెలియచేస్తున్నాను. 2004 నాటికే వయోజనులైన నిరక్షరాస్యులందరిని అక్షరాస్యులుగాచేసి 2005 సంవత్సరంలో మ్యాపింగ్ ఆఫ్ ప్రోగ్రామ్‌ను టేకప్ చేయాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని మీ అందరికి సవినయంగా తెలియచేసుకుంటున్నాను. విద్యాశాఖకు సంబంధించి అనేక సూచనలు చేశారు. ఈ సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమాన్ని ఒక సామాజిక ఉద్యమంగా తీసుకొని అన్నీ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు అందరూ ,ఉపాద్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలు, ఇండస్ట్రీయల్ గ్రూప్సు , ప్రజలందరూ దాంట్లో భాగస్వాములు అయితేనే సంపూర్ణ అక్షరాస్యతను సాధించడానికి వీలౌతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్ని ఆర్థికపరమైన ఇబ్బందులు వచ్చినా సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలని అక్షర క్రమంలోనే కాక అక్షరాస్యతలో కూడా ఆంధ్రప్రదేశ్‌ను అగ్రభాగంలో నిలబెట్టాలనేది తెలుగుదేశం ప్రభుత్వంయొక్క ఆలోచనగా ఉన్నదని మీద్వారా తెలియచేస్తున్నాను. గల్లా అరుణకుమారి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఈ కార్యక్రమం జరగడం లేదని చెప్పారు. నేను మొన్ననే చిత్తూరు జిల్లాలో అక్షరాస్యత కార్యక్రమాలను సమీక్షచేసి రావడం జరిగింది. లక్షా 72 వేల మందిని ఎన్‌రోల్ చేస్తే లక్షా 51 వేల మంది సెంటర్సుకు వస్తున్నారు. అందులో లక్షా 47 వేల మంది ఆ జిల్లాలో మొదటి దశ పూర్తి చేశారు. వారు ఒకసారి ఆ జిల్లా కలెక్టరుతో మాట్లాడి వారి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ఏరకంగా జరుగుతుంది ఒకసారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ అక్షరాలకు బదులుగా పదాలతోనే పాఠాలు చెబుతున్నారని అన్నారు. అడల్టు ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయం కాబట్టి ఫార్మల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ కాకుండా నాన్‌ఫార్మల్ సిస్టమ్‌లో దీనిని తీసుకొని వెళుతున్నామని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. వాలంటరీస్‌కి ట్రైనింగ్ ఇవ్వాలని , ఇన్‌సెంటీవీస్ ట్రైనింగ్ ఇవ్వాలని చెప్పారు. వాలంటరీస్‌కు ట్రైనింగ్ ఇస్తున్నాము, ఏరకమైన ఇన్‌సెంటీవీస్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని ఈ సందర్భంగా తెలియచేస్తు న్నాను. హైద్రాబాద్ జిల్లాకు సంబంధించి ఫండ్సు రిలిజి చేయలేదని అన్నారు. మొన్ననే ఫండ్సు రిలిజ్ అయినాయి. శాసన సభ్యులు సమావేశంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోడానికి ప్రయత్నం చేస్తామని మీద్వారా తెలియచేస్తున్నాను. గడచిన 4 సంవత్సరాలలో దాదాపు లక్షా 5వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పి ఈ సందర్భంగా మీ ద్వారా తెలియచేస్తున్నాను. గత శాసన సభ సమావేశాల్లో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు అ మేరకు ఇంప్లిమెంటు చేస్తున్నారా అని అడిగారు. స్కూల్సు లేని హ్యాబిటేషన్సులో పాఠశాలలు ఏర్పాటు చేయడం, ప్రయిమరీ స్కూల్సును అప్పర్ ప్రయిమరీ స్కూల్సుగా అప్‌గ్రేడ్ చేయడం, అప్పర్ ప్రయిమరీ స్కూల్సును హైస్కూల్సుగా అప్‌గ్రేడ్ చేయడం, హైస్కూల్సును గ్రాంట్ ఇన్‌గా చేయడం ఈ యొక్క పనులు అన్నీ ఎంత లోపల పూర్తి చేస్తారని అడిగారు. వీటి అన్నిటికి కూడా ప్రత్యేకంగా 30 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగింది. వచ్చే సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాలు చేయబోతున్నామని చెప్పి మీద్వారా తెలియచేస్తున్నాను. అనంతపూర్, శ్రీకాకుళం, హైద్రాబాద్‌లో ఉన్న మైనారిటిస్ గురించి వాచికాలు కన్నడంలో, ఒరియాలో, ఉర్దూలో కూడా ప్రచురించి వాళ్లకి అందచేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. సంపుర్ణా అక్షరాస్యతను సాధించడానికి 4500 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా వేయడం జరిగింది. సంవత్సరానికి అదనంగా 900 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా వేయడం జరిగింది. ఏ రకంగా సంవత్సరానికి 900 కోట్లరూపాయలు సమకూర్చు కోవాలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది. నిధులు కొరత లేకుండా నిధులను సమకూర్చొని 2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించడానికి ముందుకు తీసుకొని వెళతామని ఈ ఉద్యమంలో

మనందరం భాగస్వాములు కావాలని, ఒక సామాజిక బాధ్యతగా దీనిని పరిగణించి ఈ ప్రభుత్వానికి సహకరించాలని చెప్పి మీ దగ్గర నుంచి సెలవు తీసుకొంటున్నాను.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, మంత్రిగారు నియోజకవర్గాల వారిగా కమిటి సమావేశాలు అన్నారు. నేను స్వయంగా నా నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు వాలంటరిస్ మొక్కుబడిగా పని చేయడానికి వస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఏమైనా ఆనరోరియం ప్రకటిస్తే కాని వాలంటరీస్ ముందుకు వచ్చే పరిస్థితి లో ప్రభుత్వం దాని మీద ఆలోచన చేస్తుందా? కనీసం రెండవ దశలో మనం అనుకొన్న టార్గెట్ రీచ్ కావాలంటే ఆనరోరియం ఇచ్చేటటువంటి ఆలోచన చేస్తే మనకు ఫలితాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. హైద్రాబాదు వచ్చే సరికి ఉపాధ్యాయులను ఇన్‌వాల్వ్ చేయలేదని స్పష్టంగా సమీక్షా సమావేశాల్లో చెప్పడం జరిగింది. ఉపాధ్యాయ సంఘాలకు, ఉపాధ్యాయులకు నేరుగా వాళ్లకి ఇన్‌వాల్వుమెంటు లేకపోవడంవల్ల మేము రాలేదని చెప్పారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులను ఇన్‌వాల్వు చేయడానికి మంత్రిగారు చొరవ ఏమైనా తీసుకుంటారా? బిల్డింగ్స్ పూర్తి అయి చివరిదశలో ఉన్నటువంటివాటికి లక్షా 50 వేల రూపాయలు ఇస్తామని ప్రామిస్ చేశారు. ఎప్పటి లోపల దానిని రిలీజ్ చేస్తారు? మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల) : అధ్యక్షా, రాజ్యాంగంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 10 సంవత్సరాలలోనే నిర్బంధ ప్రాధమిక విద్య ప్రవేశపెట్టాలని అనుకున్నాము కాని ఇంతవరకు కూడా చేయలేకపోయాము. కనీసం ఎస్.సి., ఎస్.టి.లకు నిర్బంధ ప్రాధమిక విద్యా కార్యక్రమం తీసుకుంటారా? ఉపాధ్యాయులకు గ్రామాలలో ఇల్లు కూడా అద్దెకు దొరకవు కాబట్టి గ్రామాలలో క్వార్టర్సు కట్టించే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉన్నదా? ఉపాధ్యాయులు చనిపోయినప్పుడు, రిటైర్ అయినప్పుడు పాఠశాలలో ఉపాధ్యాయులు లేకుండా పోతున్నారు. ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్ అప్పుడే వెయిటింగ్ లిస్టు పెట్టినట్లయితే మధ్యలో ఉపాధ్యాయలు లేరనే పరిస్థితి ఉండదు.

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్) : అధ్యక్షా, గత అక్టోబరులో ముఖ్యమంత్రిగారు 2005 నాటికి నూరు శాతం అక్షరాస్యత అని చెప్పారు. దీని మీద సరైన అవగాహన లేకపోతే సూపర్‌విజన్ లేకపోతే ఇంప్లిమెంటేషన్‌లో జీరో అని చెప్పి ఆరోజునే చెప్పాను. ఎంఎల్ఏలను అధ్యక్షులుగా పెట్టామని మంత్రిగారు చెప్పారు. ఇంతవరకు ఆఫీసరు వచ్చి ఒక్క మీటింగ్ కూడా పెట్టలేదు. ఎక్కడ కూడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు మహబూబ్‌నగర్ జిల్లా తరువాత మెదక్ జిల్లా వెనుకబడ్డది. అన్ని జిల్లాలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రవైడ్ చేసి , వాలంటరిస్‌కు ఆనరోరియం ఇప్పించి ప్రజాప్రతినిదులను ఇన్‌క్లూడింగ్ సర్పంచ్‌లను ఇన్‌వాల్వ్‌మెంటు చేసేందుకు ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా?

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి (నల్లమడ) : అధ్యక్షా, ఈ అక్షరజ్యోతి ఉద్యమంలో రిటైర్ అయిన టిచర్సు కాని స్వచ్ఛంద సంస్థలకు సంబంధించిన వారి సేవలను ఏమైనా ఉపయోగించుకుంటారా? వారికి భాగస్వామ్యం కల్పిస్తున్నారా? ఈ అక్షర సంక్రాంతి ఉద్యమంలో ఎంఎల్ఏలు , ప్రభుత్వ అధికారులకు కొన్ని గ్రామాలను దత్తత ఇచ్చి 100 శాతం అక్షరాస్యత సాధించే అవకాశాలు ప్రభుత్వం పరిశిలిస్తుందా? కంటిన్యూష న్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ క్రింద కేంద్ర ప్రభుత్వం జిల్లాలో అనుమతి ఇచ్చిందా?
మ.2.20

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, అక్షరాస్యత పూర్తిగా సాధించాలంటే, ఈ రోజు గ్రామసీమల్లో ఉన్న నిరుద్యోగ యువకులకు పని కల్పించాలంటే వారికి కొద్దోగొప్పో ప్రోత్సాహకం ఇవ్వటం అవసరం. ఆవిధంగా చేస్తారా, లేదా? మండల వ్యవస్థలోని ఎమ్.ఆర్.ఓ.లు, ఎమ్.డి.ఓ.లు, నోడల్ ఆఫీసర్స్‌ను ఇందులో భాగస్వాములను చేయబోతున్నారా, లేదా? ఇది

అలంకారప్రాయంగా పెట్టినట్లయితే ఫెయిల్ అయిపోతుంది. కనుక నిరుద్యోగ యువకులకు ప్రోత్సాహం ఇస్తారా, లేదా అనేది ముందు ప్రకటించాలి. అదేవిధంగా నోడల్ ఆఫీసర్స్‌ను కూడా ప్రభుత్వం ఇందులో ఉపయోగించుకోవాలి.

డా. జి. కుతూహలమ్మ: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ అక్షర సంక్రాంతికి జిల్లా స్థాయిలోఒక కమిటి వేశామని, దానకి చైర్మన్‌గా స్థానిక ఎమ్.ఎల్.ఎ. ఉంటారని, జిల్లా కలెక్టర్, ఎడ్యుకేషన్‌కు సంబంధించినవారు మరియు జిల్లా సాక్షరతా సమితి వారు సభ్యులుగా ఉంటారని చెప్పారు. కమిటి వేశారనే మాట మేము పేపర్లలో మాత్రమే చదివాము.

చైర్మన్: నా కాన్‌స్టిట్యుయెన్సీలో కూడా ఆ కమిటి ఉన్నది.

డా. జి. కుతూహలమ్మ: వేసిన కమిటీలో లోకల్ ఎమ్.ఎల్.ఎ.ల పేర్లు ఉన్నాయని, ఇది అక్టోబర్ రెండవ తేదీన మొదలుపెడుతున్నామని, ఇందులో వచ్చి పాల్గొనాలని మాకెటువంటి కమ్యూనికేషన్ లేదు. ఇది వాస్తవం. చిత్తూరు జిల్లా విషయమై సోదరీమణి అరుణగారు మాట్లాడుతూ ఎకడా పాఠశాలలు లేవంటే తాను చిత్తూరు జిల్లాలో పర్యటించానని, సర్వే రిపోర్ట్ చూశానని మంత్రిగారు చెప్పారు. మంత్రిగారు పర్యటించిన మాట వాస్తవం. దీనిని రెవ్యూ చేసిన మాట వాస్తవం. వారు మాట్లాడుతూ 1,70,000 మంది ఈ కార్యక్రమం క్రింద నమోదయ్యారని అందులో సుమారు 1,50,000 మంది బాగా చదివుకున్నారని చెప్పటం జరిగింది. అంతమంది అక్షరాస్యులుగా తేలారని చెబుతున్నారు. ఆ సెంటర్స్ ఏవి? అవి ఏయే నియోజకవర్గాల్లో, ఏయే ప్రాంతాల్లో ఉన్నాయి? ఒకవేళ అధికారులు మీకు చెప్పినా అది అంకెలగారడీ తప్ప మరొకటి కాదు. ఇంతమంది అక్షరాస్యులయ్యారని చెప్పి పై అధికారులు మంత్రిగారిని బురిడీ కొట్టించి ఉండవచ్చు. అవి కాకి లెక్కలు. 30 రోజుల్లో హిందీ , 30 రోజుల్లో సంస్కృతం, 30 రోజుల్లో కన్నడ, 30 రోజుల్లో ఇంగ్లీష్ నేర్చుకోవచ్చని చెప్పినట్లుగానే ఉందిది. అక్షర సంక్రాంతి కార్యక్రమం నిర్వహించినప్పుడు సెక్రటరి నాగార్జునగారు, ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ చిత్తూరు జిల్లాలో ఒక ప్రకటన చేశారు. దీనిగురించి వారిని అడిగినప్పుడు వారు ఒక సమాధానం చెప్పారు. నెల రోజుల్లో విద్యావంతులు అవుతారని కాదని, ఒక ఆలోచనను మరియు లక్ష్యాన్ని నిర్దేశించటమే తమ ఉద్దేశ్యమని వారు చెప్పారు.

శ్రీ కడియం శ్రీహరి: కుతూహలమ్మగారు మాట్లాడుతూ అక్షర సంక్రాంతి కార్యక్రమంను పర్యవేక్షించుటకు నియోజకవర్గాలవారీగా కమిటీలు వేయలేదని అన్నారు. నియోజకవర్గాలవారీగా కమిటీలు వేశాము. గౌరవ శాసనసభ్యులను వాటికి చైర్మన్‌లుగా నియమించాము. సాయంత్రం 4.30 గంటలకు సమావేశానికి వచ్చేప్పుడు కుతూహలమ్మగారికి ఆర్డర్ కాపీ తెచ్చి ఇస్తాను. అదేవిధంగా చిత్తూరు జిల్లా కలెక్టర్‌గారు, ఇతర యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఈ అక్షరాస్యతా కార్యక్రమం.............

(అంతరాయం)

డా. జి. కుతూహలమ్మ: అధ్యక్షా, కమిటీలు వేయలేదని నేను అనలేదు. నేను చెప్పదలచుకున్నది పూర్తిగా చెప్పలేదు, అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

చైర్మన్: అవకాశం ఇచ్చాను. మీరు కూర్చోండి. మినిష్టర్‌గారు మీరు మాట్లాడండి.

శ్రీ కడియం శ్రీహరి: చిత్తూరు జిల్లాలో 1,40,000 మంది ఫస్ట్ ప్రైమరి పాస్ అయ్యారు. మండలాలవారీగా సమాచారం నావద్ద ఉన్నది. నాకు మొన్ననే ఆ సమాచారం ఇచ్చారు. దీనిని మీకూ ఇస్తాను, సమాచారం తప్పయితే చూడండి. మీరెప్పుడూ సాయంకాలం సెంటర్స్‌కు వెళ్లి ఉండరు. సమాచారం లేకుండా మాట్లాడలేదు. దయచేసి మీరు మీ నియోజకవర్గానికి తిరిగి వెళ్లినప్పుడు మీ నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలంటే గ్రామాల్లో సాయంకాలం సెంటర్స్‌ను చూడాలని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో ఎక్కువగా జరుగుతోంది. అన్ని గ్రామాల్లో లేకపోవచ్చుగాని కొన్ని గ్రామాల్లోని సెంటర్స్ చాలా చక్కగా పనిచేస్తున్నాయి. మీ నియోజకవర్గంలోనే కాగడాల ప్రదర్శన జరిగింది. దానికి సంబంధించిన పేపర్ కటింగ్ నావద్ద ఉన్నది. ఇన్‌సెంటివ్స్‌గురించి మాట్లాడారు. గతంలో మనం నిర్వహించిన టోటల్ లిటరసీ ప్రోగ్రామ్‌లో కొన్ని అవకతవకలు జరిగాయి. దానివల్ల సరైన ఫలితాలు సాధించలేకపోయాము. సంపూర్ణ అక్షరాస్యతా కార్యక్రమం అనేది ఒక సామాజిక బాధ్యతగా గుర్తెరిగి, ఒక కమిట్‌మెంట్‌తో దీనిని టోటల్ వాలెంటరీ ప్రోగ్రామ్‌గా తీసుకువస్తున్నాము. ఇందులో పనిచేసే వాలంటీర్స్‌కు సర్టిఫికెట్స్, రివార్డ్స్ ఇవ్వటానికి వీలుందేమో తప్పకుండా పరిశీలన చేస్తాము. అందరు ఉపాధ్యాయులను, విద్యార్థులను ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. చాలా జిల్లాల్లో స్వచ్ఛంద సంస్థలు వారు ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వారు కొన్ని గ్రామాలను, మండలాలను ఎడాప్ట్ చేసుకుని అక్షరాస్యతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గౌరవ శాసనసభ్యులు శాసనసభా సమావేశాలు పూర్తయిన తరువాత వారివారి నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం జరుగుతున్న తీరును సమీక్ష చేయవలసినదిగా కోరుతున్నాను. జిల్లా కలెక్టర్లు అందరకూ కూడా మేము తెలియచేస్తాము. దయచేసి శాసనసభ్యులు తిరిగి వెళ్లిన తరువాత తమతమ నియోజకవర్గాల్లో ఈ సమీక్షా సమావేశాలు జరిపి ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావటానికి తోడ్పడాలని కోరుతున్నాను.

CHAIRMAN: Calling Attention Motions are postponed. The House is adjourned to meet again at 4.30 p.m., this evening.

(Then the House adjourned at 2.27 p.m. to meet again at 4.30 p.m. )

---

**(THE HOUSE REASSEMBLED AT 4.30 P.M.)**
**(HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)**

## సభా కార్యక్రమము

SRI K.R.SURESH REDDY: Sir, India had a remarkable victory in today's cricket match. I take this opportunity of congratulating Indian cricket team for a spectacular victory. India once again proved that it will not give up till the last. One of the major contributors for the victory comes from Hyderabad, the State of Andhra Pradesh viz., Mr.V.V.S.Lakshman who had scored a double century, thereby ensuring India's victory. He is the son of eminent Doctor Santaram. On behalf of all the Opposition Parties and on behalf of the entire House, I would like to congratulate the Indian cricket team.

SRI P.ASHOK GAJAPATHI RAJU: We all share the sentiments. We are all together in congratulating Mr.V.V.S.Lakshman for his feet.

(Interruptions)

We have already given him the site.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, బహుశా ఈ అసెంబ్లీలో సభానాయకుడి ఆధ్వర్యంలో అందరం కలిసి ఏకగ్రీవంగా అభినందించవలసిన సమయం .వారు సభలో లేరు కాబట్టి కనీసం ఈవిధంగానైనా చేసినప్పటికీ సాంప్రదాయంగానే ఉంటుంది. మన తెలుగు తేజం శ్రీ వి.వి.ఎస్. లక్ష్మణ్ ప్రపంచవ్యాప్తంగా ఈనాడు పేరుప్రఖ్యాతులు తీసుకురావడం చాలా అభినందించదగ్గ గొప్ప విషయం . మొన్న కరణం మల్లీశ్వరి, నిన్న గోపీచంద్, ఈరోజు లక్ష్మణ్ వీరు సాధించిన ఘన విజయాలను మన శాసనసభ ద్వారా ఏకగ్రీవంగా అభినందిస్తూ తీర్మానించవలసిన అవసరం ఎంతైనా వుంది.70 సంవత్సరాల చరిత్రను తిరగ రాసిరికార్డు సృష్టించిన లక్ష్మణ్‌ను అభినందించడానికి తగిన కార్యక్రమాలను ప్రభుత్వం తరఫున తీసుకోవలసిన అవసరముందని మనవి చేస్తూ మరొకసారి లక్ష్మణ్‌కు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రభుత్వ బిల్లులు

**1. 2001 ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 5/2001)**
**2. 2001, ఆంధ్ర ప్రదసేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 6/2001)**

SRI B.V.MOHAN REDDY: (DEPUTISING THE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

" That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2001 be taken into consideration. "

" That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2001 be taken into consideration. "

MR.DEPUTY SPEAKER: Motion moved. The Minister will explain the salient features of the Bills.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డిః అధ్యక్షా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన ఈ రెండు బిల్లులు చాలా చిన్న బిల్లులు. వాటిని ఆమోదించవలసిందిగా గౌ.సభ్యులను కోరుతున్నాను.ఎల్.ఎ. బిల్ నెం .5/2001 మరియు ఎల్.ఎ.బిల్ నెం . 6/2001 ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం,1965 మరియు హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ చట్టం,1965ను సవరించడానికి ఈ బిల్లులను శాసన సభలో ప్రవేశపెట్టడం జరిగింది.ఇందులోని ప్రధానాంశాలేమిటంటే మునిసిపాలిటీలలోనూ, మునిసిపల్ కార్పోరేషన్లలోనూ జరిగే ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఉపయోగించడం కోసం చట్టాలను తగిన విధంగా సవరించవలసివున్నందున ఈ బిల్లులను ప్రవేశపెట్టడం జరిగింది.24-2-2000 నాడు రాష్ట్ర ఎన్నికల కమీషన్ అన్ని రాజకీయ పక్షాలను సమావేశపరచి మునిసిపల్ ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వాడకాన్ని గురించి వివరించి ప్రభుత్వానికి 9-2-2000 నాడు ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలనుపయోగించవలసిందిగా తెలిపారు. ఆ మేరకు ఈ బిల్లును తీసుకురావలసిన అవసరమేర్పడింది.ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టం,1965లో సెక్షన్ డి) తరువాత సెక్షన్ ఇ) ని ప్రవేశపెడుతున్నాము. అదేవిధంగా హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ చట్టం,1965లో సెక్షన్ 60 తరువాత సెక్షన్ 60-ఎను ప్రవేశపెడుతున్నాము. కాబట్టి ఈ రెండు బిల్లులను పాస్ చేయవలసిందిగా గౌ.సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు ఈ బిల్లులను యునానిమస్‌గా పాస్ చేయమని అన్నారు.వీటిని పాస్ చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. ఇంకా ఎలక్షన్లు జరగవలసివున్న కార్పోరేషన్లకు కాని, మునిసిపాలిటీలకు కాని ఎప్పుడు ఎలక్షన్లు జరుపుతారు, వాళ్లకు ఎప్పుడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు వేసే భాగ్యాన్ని కలిగిస్తారు?

ఇకపోతే వైస్ ఛైర్మెన్ ఎన్నికలో ఛైర్మెన్‌కు కూడా ఓటింగ్ అవకాశం కల్పించారు చాల సంతోషం . కానీ మునిసిపాలిటీలలో డబ్బు లేనందువల్ల ఏ పనీ జరగడం లేదు. వాటికి ఆదాయం వచ్చే మార్గాలు కల్పించండి. ముఖ్యమంత్రి గారేమో వారంలో ఒక మునిసిపాలిటీని తనిఖీ చేయడానికి ఆరు గంటలకే ప్రత్యక్షమౌతానన్నారు. ఏంప్రయోజనం? మునిసిపాలిటీలలో డబ్బు లేదు. కాబట్టి ముందుగా వాటిని స్ట్రెంగ్తెన్ చేయడానికి చర్యలు తీసుకోండి.అప్పుడు మేము చాలా సంతోషిస్తాము. అదేవిధంగా ఎన్నికలు జరగవలసిన మునిసిపాలిటీలలో కానీ, కార్పోరేషన్లలో కానీ ఎప్పుడు ఎలక్షన్లు జరుపుతారో ఆ డేట్స్ ఫిక్స్ చేయండి.we wil be very happy.అప్పుడు ఈ బిల్లులను పాస్ చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు గతంలో మునిసిపల్ శాఖామంత్రిగా పనిచేసిన అనుభవంతో ఈ బిల్లుల గురించి చాలా చక్కగా వివరిస్తూ యునానిమస్‌గా పాస్ చేయమని కోరారు.వైస్- ఛైర్మెన్‌కు వ్యతిరేకంగా మూవ్ చేసే నో -కాన్ఫిడెన్స్ మోషన్‌లో ఓటింగ్‌లో పాల్గొనడానికి ఛైర్మెన్‌కు అవకాశం కల్పించడంలో తప్పులేదు.
సా 4.40

అది అప్రజాస్వామికం కూడా కాదు. కాని సూటిగా మంత్రిగారిని ఒకటి అడుగుతున్నాను. ఈ రకమైన ఇబ్బంది ఎక్కడ వచ్చింది? ఎందుకంటే కొన్ని గణాంకాల కోసం బిల్లులు తేవడమన్నది న్యాయం కాదు. ఈ రకమైన ఇబ్బంది ఎక్కడ వచ్చింది? ఎక్కడైనా సిమిలారిటీస్ వున్నాయా? ఈ డిఫికల్టీస్‌ను మనం ఎక్కడైనా ఫేస్ చేశామా? ఎక్కడైనా కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్స్‌కు

సంబంధించిన  చిక్కులు వచ్చాయా?   వివరంగా చెప్పవలసిన అవసరం వుంది.   ప్రతి దానికి చిన్నచిన్న బిల్లు అని అంటున్నారు, తడిసి తడిసి మోపెడు అయినట్లుంది పరిస్థితి.   దీంట్లో ఏదో నిగూడార్థం వుంది.   దాచి పెట్టిన వారికే తెలుసు ఆ దైవం పెట్టిన ముల్లె అన్నట్లుగా  మీరు దీని గురించి చెప్పాలి.    ఈ రకమైన బిల్లును తీసుకొస్తున్నందుకు నాకు అనుమానంగా వుంది.   దీని వల్ల అనేక రకాలైన ఇబ్బందులు వస్తాయి.    బిల్లు ఉద్దేశ్యం మంచిదే కాదనను, అయితే  విషయాలు క్లియర్‌గా చెప్పండి.    ఫలానా దగ్గర, ఫలానా విషయంలో కాంట్రోవర్సీ వచ్చింది, అందుకోసమే ఈ బిల్లు అవసరం వచ్చిందని చెప్పలేదు, చెప్పలేకపోతున్నారు. ప్రత్యేకంగా ఒక విషయాన్ని కోరుతున్నాను.   మున్సిపల్ ఎన్నికల సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు మా జిల్లాలోని నల్గొండ, సూర్యాపేటకు వచ్చారు.  ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర చేయడమే గాకుండా నల్గొండ, సూర్యాపేటలను కూడా స్వర్ణ నల్గొండ, స్వర్ణ సూర్యాపేట చేస్తామని అన్నారు.   కాని ఈనాడు పరిస్థితి ఎలా వుందంటే, మున్సిపాలిటీల్లో డబ్బులు లేవు,  ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు, మున్సిపాలిటీస్‌కు  ఫండ్స్ ఇచ్చే విషయం గురించి కృషి చేయండి .

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః  అధ్యక్షా, నేను ఒక బెటర్ సజెషన్ ఇస్తున్నాను.    ఎన్నికల్లో ఓటింగ్ యంత్రాలను ప్రవేశ పెట్టడం చాలా మంచిది.   అయితే అదే సందర్భంలో గుర్తింపు కార్డులు కూడా కంపల్సరీగా వుంటే  ఈజీగా  రిగ్గుంగును, ధనం పంచడాన్ని అరికట్టవచ్చు .  రాబోయే కార్పోరేషన్ ఎన్నికల దృష్ట్యా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతోబాటు గుర్తింపు కార్డులను  ప్రవేశపట్టడం వల్ల  చాలా నిష్పక్షపాతమైన ఓటింగు జరిగే అవకాశం వుంది, కాబట్టి ఆ దిశలో ప్రయత్నం చేయాలి.  నర్సింహయ్య గారికి అన్నీ సందేహాలే, ఆయన పాజిటివ్‌గా ఆలోచించాలి .   నేను ఈ రెండు బిల్లులను పూర్తిగా సపోర్టు చేస్తున్నాను.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డిః   అధ్యక్షా, మొదటి బిల్లులో, వైస్ ఛైర్మన్‌కు సంబంధించి నో కాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేసినపుడు ఓటింగ్ చేయడానికి ఏవిధంగానైతే ఛైర్మన్‌కు ఓటింగు హక్కు వుందో, అదేవిధంగా కౌన్సిల్‌కు ఎన్నుకున్న కోఆప్షన్ మెంబర్స్‌కు కూడా ఈ విషయంలో ఓటింగు హక్కు కలిగించినట్లయితే  బాగుంటుంది.   మనం శాసనసభకు 295వ మెంబర్‌ను నామినేట్ చేసుకుంటున్నాం, ఇక్కడ  వున్న సభ్యులందరికీ ప్రాక్టికల్‌గా  ఏ హక్కులైతే వున్నాయో, అవే హక్కులు నామినేటెడ్ మెంబర్‌కు కూడా వున్నాయి.  నామినేటెడ్ మెంబర్‌కు హౌస్‌లో ఓటింగ్ రైట్ కూడా వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః  ఇంద్రసేనారెడ్డిగారూ, నామినేటెడ్ మెంబర్‌కు హౌస్‌లో ఓటింగ్ రైట్ లేదు .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః  ఇంద్రసేనారెడ్డిగారూ, నామినేటెడ్ మెంబర్‌కు హౌస్‌లో ఓటింగ్ రైట్ లేదు .

SRI P.ASHOK GAJAPATHI RAJU: A nominated legislator is a legislator within this hall. There is no difference as far as the discussion and voting in this House is concerned. But I do not think  that  the same practice is prevalent in Rajya Sabha and other places.

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డిః  అధ్యక్షా, ఈ విషయంలో జనాలకు రాంగ్ మెస్సేజ్ పోతుంది, ఏది కరెక్టో మీరు క్లియర్ చేయండి, అశోక్‌గజపతిరాజు గారు మాట్లాడుతూ, నామినేటెడ్ మెంబర్‌కు ఓటింగ్ రైట్ వుందని చెబుతున్నారు.

MR.DEPUTY SPEAKER: The nominated M.L.A. does not have voting power but they can participate in the debates.

MR.DEPUTY SPEAKER: The nominated M.L.A. does not have voting power but they can participate in the debates.

SRI N.INDRASENA REDDY: They will have right to vote.  బిల్స్ విషయంలో, మిగతా విషయాల్లో  ఓటింగు చేయవచ్చు .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌: నామినేటెడ్ మెంబర్స్‌కు ఓటింగు హక్కు లేదు, ఇట్ ఈజ్ క్లియర్ .

SRI N.INDRASENA REDDY: I will come again with correct information. నా రిక్వెస్ట్ ఏమంటే, ఈ కోఆప్టెడ్ మెంబర్స్‌కు కూడా ఓటింగ్ రైట్స్ కల్పిస్తే బాగుంటుంది. కోఆప్టెడ్ మెంబర్స్ ఎవరైతే వున్నారో వారికి ప్రాక్టికల్‌గా సెపరేట్ ఏరియా గాని, డెవలప్‌మెంట్ పాయింట్ ఆఫ్ వ్యూలో గాని ఏమీ పార్టిసిపేషన్ లేదు. మున్సిపల్ కౌన్సిల్ డెవలప్‌మెంటుకు సంబంధించి మాట్లాడడానికి, సజెషన్స్ ఇవ్వడానికి మాత్రమే వారు అర్హులు అవుతున్నారు. కాబట్టి ఓటింగ్ రైట్స్ ఇస్తే వారు అన్ని విషయాలను వర్కవుట్ చేయగలుగుతారని, వారికి రెస్పాన్సిబిలిటీ పెరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ ఎలక్ట్రానిక్ ఓటింగు విషయంలో వున్నట్లుండి ఇపుడు వాటిని పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందో తెలియదు. అయినా దాన్ని మేము ఆహ్వానిస్తున్నాం . హైదరాబాదు మరియు ఇతర కార్పోరేషన్లకు ఎలక్షన్స్ జరుగలేదు, వీటికి సంబంధించి ఖచ్చితమైన డేట్ ఇచ్చి ఎలక్షన్స్ పెడతామని అంటే బాగుంటుంది. ఎలక్షన్స్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ అంతా బాగానే వుంది . అయితే అదే సమయంలో హైదరాబాదు సిటీ, మిగతా ప్రాంతాల్లో ఫండ్స్ వేస్ట్ కాకుండా, వేసిన రోడ్లు మళ్లీ వేయకుండా, కట్టిన మురికి కాలువలు మళ్లీ కట్టకుండా, వీటన్నింటినీ కంప్యూటరైజ్ చేసి డబ్బులు వృధా కాకుండా చర్యలు తీసుకుంటారా? దానికి సంబంధించి మంత్రిగారు ఏదైనా హామీ ఇస్తారని ఆశిస్తున్నాను.

SMT. R.SHOBHA (Madanapalle) : Respected Deputy Speaker Sir, I take this opportunity to highlight the importance of Electronic Voting Machines. I fully support the Andhra Municipal Laws (Second Amendment) Bill, 2001 introduced by the Hon'ble Minister for Transport on behalf of the Hon'ble Minister for Municipal Administration and Urban Development. This is a very important Bill and it is also a very effective one.

This Bill pertains to introduction and use of Electronic Voting Machines in the elections of municipal bodies of our State. There will not be any problem in passing of the Bill since all the Hon'ble Members have extended their support for the introduction of Electronic Voting Machines. The leaders of various political parties have unanimously requested to use the Electronic Voting Machines in the meeting convened by the State Election Commission, who in turn passed on the matter to the State Government.

సా. 4.50

The use of electronic voting machine will avoid all the irregularities that may be committed in the normal ballot-paper voting system. Moreover there will be a free and fair voting. There will be more genuineness reflecting the verdict of the people. It will repose confidence in the people. It is a major reform in the conduct of elections in our State after Independence.

Further, I will support the contention of the Hon'ble Member Sri G.Butchaiah Chowdary who has enunciated the issue of photo identification cards. In the absence of the same, the certificates issued by the VAOs and MROs or the Ration Cards used for identification will lead to a lot of discrepancy and also result in less percentage of polling. Hence the issue of photo identify cards is very important to make this reform very effective. Further, the electronic voting machine will ease and simplify the voting system and also speed up the counting system for expeditious declaration of results. I feel every democrat will support this Bill.

I also support the second Bill moved by the Hon'ble Minister where the Chairperson is empowered to vote at all the meetings of the Council. Further, he is also empowered to vote even against the motion of no-confidence moved against the Vice-Chairperson.

I thank you once again.

శ్రీ బి.జనార్ధన్ (చిన్నూరు) : అధ్యక్షా, మోహన్ రెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సంపూర్ణంగా బలపరుస్తూ, ఒక చిన్న క్లారిఫికేషన్ మీ ద్వారా అడుగుతున్నాను. ప్రతి మున్సిపాలిటీలో ముగ్గురు లేక నలుగురిని నామినేట్ చేయడం జరుగుతుంది. కాని వారికి ఓటు హక్కు లేదు. వారికి ఓటు హక్కు కల్పించాలని మీద్వారా కోరుతున్నాను. మున్సిపాలిటీలు అంటేనే టౌన్ బేస్డ్ మున్సిపాలిటీలు ఉంటాయి. వీటికి సంవత్సరానికి ఇంత డబ్బు అని ఎక్కడా లేదు. వారే టాక్సు కలెక్టు చేసుకొని డెవలప్‌మెంట్ చేసుకోవలసిన అవసరం ఉంది. మా జిల్లాలో మందమర్రి, బెల్లంపల్లి, కరీంనగర్ జిల్లాలోని రామగుండం, ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపాలిటీలన్నీ కోల్ బెల్ట్ ప్రాంతాలు అవడం వల్ల టాక్సు కలెక్షన్ ఉండదు. సింగరేణి వల్ల టాక్సు పే చేయడం ఉండదు. అటువంటి వాటికి గవర్నమెంటు ఫండ్సు ఇవ్వడం లేదు. టాక్సు కలెక్షన్ లేదు కాబట్టి ఆ ప్రాంతాలుఏ విధంగా డెవలప్‌మెంట్ అవుతాయి? కాబట్టి ప్రతి మున్సిపాలిటీలో ఎంతో కొంత డబ్బు కేటాయించితే బాగుంటుంది. ఈ నాడు చిన్న గ్రామాలలో గ్రామ పంచాయితీలకు ఫండ్ క్రింద కేటాయించి వాటిని అభివృద్ధి చేస్తున్నాము. మున్సిపాలిటీలకు డబ్బు లేక మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, వైస్ ఛైర్మన్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి మున్సిపాలిటీలకు మీరు ఎంత డబ్బు కేటాయిస్తారు? ఏ విధంగా కేటాయిస్తారు? నామినేటు చేసుకున్న వారికి ఓటుహక్కు కల్పించాలి. ఇంజనీర్లను, గ్రాడ్యుయేట్సును నామినేటు చేసుకుంటాము. రాజ్యసభకు నామినేట్ చేసిన ఎమ్‌పిలకు ఓటుహక్కు కల్పిస్తున్నాము. కాని మున్సిపాలిటీలలో నామినేట్ చేసిన వారికి ఓటుహక్కు లేదు. కాబట్టి వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నాము.

శ్రీ బి.దుర్గా ప్రసాదరావు (గూడూరు) : అధ్యక్షా, సెక్షన్ 28-ఇ ఎపి మున్సిపల్ యాక్ట్సు 65 ఎలక్ట్రానిక్ మెషీన్‌ను ఇంట్రడ్యూస్ చేస్తూ మినిస్టరుగారు ప్రవేశపెట్టిన బిల్‌ను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ఆధునిక యుగంలో పట్టణ ప్రాంతాలలో ఉన్న ఓటింగ్ సంఖ్య తక్కువగా ఉంటుంది. కౌన్సిలర్స్ కార్పోరేటర్సు ఓటింగులో ఒకటి లేక రెండు ఓట్ల తేడాతో ఎంపికయ్యే పరిస్థితి ఉంది. ఎందుకంటే అక్కడ ఉన్న ఆ విధమైన గందరగోళాన్ని నివారించడానికి ఈ ఎలక్ట్రానిక్ ఓటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని, దీని వల్ల బూత్ క్యాప్చరింగ్ ఉండదు . ఓట్లు కౌంటింగులో యాక్యురసీ ఉంటుంది. ప్రతిసారీ లోకల్ బాడీస్, జనరల్ ఎలక్షన్ల సమయంలో బ్యాలెట్ బాక్సులను ఎమ్ఆర్ఓ ఆఫీసులోని స్టాక్ రూమ్‌లో పెట్టడం, వాటిని తరలించడానికి రవాణా ఖర్చు, స్టేషనరీ, ఇంకు వగైరా ఖర్చు తగ్గించుకునే వీలు కనపడుతుంది. ఈనాడు ఎలక్ట్రానిక్ ఓటింగ్ వచ్చిన తరువాత ఎలక్షన్ డిక్లరేషన్ టైమ్ ప్రకారం డిక్లేర్ చేయడానికి వీలు అవుతుంది. అందువల్ల ఈ బిల్లు సమర్థనీయమైనదని తెలియచేస్తున్నాను. పట్టణ ప్రాంతాలలో, మున్సిపాలిటీలలో తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ ఓటింగ్, ప్రతి కార్పోరేషన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ఉంటే డెవలప్‌మెంట్ ఉంటుందని తెలియచేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

సా. 5.00

SRI YOUNIS SULTAN (Khammam) : Sir, I welcome the introduction of Electronic Voting Machine. But I would like to remind that American system has its own drawbacks as was found in its recent elections. The entire world knows about it pretty well.

In the absence of elections at the municipal level, the Commissioners are acting as Special Officers. It is highly objectionable. For instance, in Khammam town we have a Commissioner by name Harikrishna. He has colluded with the contractors for lifting sand. He is left scot-free.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: శాండ్‌కు బిల్‌కు ఏమిటి సంబంధం? What is the relevancy here?

SRI YOUNIS SULTAN: I will come to that point. I must have the opportunity of speaking in any language. This kind of power - Municipal Commissioner acting as Special Officer - they are going un-checked. The Hon'ble Chief Minister was kind enough to announce that there should be vigilance in Municipalities. But it remained only on paper. The intention of the Government is something, but the role of the Commissioners acting as Special Officers is entirely different. They are causing irreparable loss to the Municipalities as they are going un-checked.

Now, we are talking about introduction of electronic voting machine. It has its own merits and de-merits. So, if that system is introduced, definitely it is a welcome step, but at the same time, the Commissioner's powers should be kept under vigil. The Chairperson is supposed to be supreme, but un-fortunately the Commissioners are going un-checked.

SRI K.R.SURESH REDDY: He has specifically pointed out certain remarks. The Minister has to react.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి: అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను. రఘువీరారెడ్డిగారు ఓటింగ్ యంత్రాలను గురించి చెప్పారు. ఎలక్షన్స్ ఎప్పుడు వస్తే అప్పుడు ఎలక్ట్రికల్ ఓటింగ్ విధానం మొదలుపెడతాము. ప్రభుత్వం ఆమేరకు డెసిషన్ తీసుకుంది. నర్సింహయ్య గారు మాట్లాడుతూ మునిసిపల్ ఛైర్మన్‌ను బిల్లులో ఎలా చేరుస్తారని, అందులో రాజకీయం వుందని అన్నారు. డైరెక్ట్‌గా ఛైర్మన్‌కు ఓటు హక్కు లేదంటే ఏమి చెప్పాలి? యాక్ట్‌లో గతంలో ప్రొవిజన్ లేదు. కౌన్సిలర్స్ గురించి మాత్రమే వుంది. ఛైర్ పర్సన్ గురించి స్పెసిఫిక్‌గా లేదు. యాక్ట్‌లో సరిగా లేనందున ఛైర్‌పర్సన్‌ను కూడా యిన్‌క్లూడ్ చేసి ఓటు హక్కు కలిగిస్తున్నాము. ఛైర్మన్‌కు ఓటు హక్కు లేకపోవడం అనేది ఆ వ్యవస్థకే అవమానం . ఇందులో రాజకీయ దురుద్దేశం ఏమీ లేదు. అన్ని పార్టీల వారు ఛైర్మెన్‌గా వుంటారు. రాజకీయ దురుద్దేశం లేదనే విషయం నర్సింహయ్య గారికి తెలియజేస్తున్నాను. ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ కోఆప్టెడ్ మెంబర్స్‌కు ఓటు హక్కు గురించి అడిగారు. సెక్షన్ 5 ప్రకారం యాక్ట్‌లో లేదు. ఎక్స్ అఫిషియో మెంబర్స్‌కుతప్ప కోఆప్టెడ్ మెంబర్స్‌కు ఓటు హక్కు లేదు. కోఆప్టెడ్ మెంబర్స్‌కు కూడా ఓటు హక్కు వుంటే ఎలా? శ్రీమతి ఆర్ . శోభ, బుచ్చయ్య చౌదరి గారు ఐడెంటిటీ కార్డులను గురించి అడిగారు. ఆ విషయం ఆలోచించాము. దుర్గాప్రసాద్, బి. జనార్దన్ గార్లు కోఆప్టెడ్ మెంబర్స్ గురించి అడిగారు. యూనస్ సుల్తాన్ గారు కొన్ని సలహాలు చెప్పారు. తప్పకుండా పరిశీలిస్తాము. రెండు సింపుల్ బిల్స్, ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

SRI K.R.SURESH REDDY: The remarks made by Sri Younis Sultan are very specific. There is no answer for them.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అది పర్టినెంట్ మ్యాటర్ కాదు. జవాబు ఎలా చెబుతారు?

శ్రీ కె . ఆర్ . సురేష్‌రెడ్డి: అమెరికాలో కూడా ఎలక్ట్రానిక్ ఓటింగ్ వల్ల ప్రాబ్లం అయింది.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి: తప్పకుండా పరిశీలిస్తామని చెప్పాను. ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులకు వినతి చేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2001 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MR. DEPUTY SPEAKER: Now, I shall put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4 and Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 4 and Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4 and Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill.

SRI B.V. MOHAN REDDY (DEPUTISING THE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2001 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved.

The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2001 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR. DEPUTY SPEAKER:The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2001 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MR. DEPUTY SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2 and Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

"The question is:

"That Clause 2 and Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2 and Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill.

SRI B.V.MOHAN REDDY (DEPUTISING THE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2001 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved.

The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2001 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## 2001 – 2002 సం. నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం.XXXVIII – వ్యవసాయం

అభ్యర్థన నెం.XXXIX – ఉద్యానవనములు

అభ్యర్థన నెం.XLIV – అడవులు

అభ్యర్థన నెం.LIV – పౌరసరఫరాలు

అభ్యర్థన నెం.XLIII – సహకారం

అభ్యర్థన నెం.XL – పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి

అభ్యర్థన నెం.XLI – మత్స్యగారములు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సురేష్ రెడ్డిగారూ, నిన్న ఎగ్రికల్చర్ డిమాండ్ మీద వైండప్ అయిపోయింది. ఆరుగురు మంత్రులు జవాబులు చెప్పవలసి వున్నది. అందరు మంత్రులు చెప్పిన తరువాత క్లారిఫికేషన్స్‌కు అవకాశం యిస్తాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు:అధ్యక్షా, చాలా ప్రాముఖ్యత కలిగిన డిమాండ్స్ పైన గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు, రామకృష్ణారెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు, బైరెడ్డి రాజశేఖరరెడ్డి గారు, శ్రీమతి గల్లా అరుణ గారు, ముత్యం రెడ్డి గారు, బాబూరావు గారు చాలా వివరంగా మాట్లాడారు. వారు అనేక నిర్మాణాత్మకమైన సూచనలు కూడా చేశారు. ఆ సూచనల్లో చాలా వాటిని ప్రభుత్వం అమలుచేస్తూనే వుంది. ఇంకా చేయవలసిన వాటికి సంబంధించి వారి సూచనలను దృష్టిలో పెట్టుకొని, వీలైనంతవరకు వాటికి కూడా రూపకల్పన చేయడానికి ప్రయత్నిస్తామని సవివరంగా మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు వ్యవసాయం గురించి, వ్యవసాయానికి అనుబంధంగా వున్న వ్యాపకాలను గురించి అనేక అంశాలను ప్రస్తావించారు. నా శాఖకు సంబంధించి వారు టచ్ చేసిన అంశాలను వీలైనంతవరకు దృష్టిలో వుంచుకొని సమాధానం చెబుతాను. దయచేసి మధ్యలో అంతరాయం కల్పించకుండా నేను సమాధానం చెప్పిన తరువాత, ఏవయినా సందేహాలుంటే అడగమనండి. నా శాయశక్తులా, నా దగ్గరున్న సమాచారం మేరకు తెలియజేయడానికి ప్రయత్నిస్తానని మనవి చేస్తున్నాను.

గౌరవసభ్యులందరూ ఈనాడు మన రాష్ట్రంలో, మన దేశంలో వ్యవసాయదారులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను గురించి వారి ప్రసంగాలలో ప్రస్తావించారు. అదేవిధంగా ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భవించిన దృష్ట్యా సమస్యలు యింకా ఎగ్రివేట్ అవుతున్న విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. భారతదేశంలో నూటికి 80 మందిగా వున్న సన్న, చిన్నకారు రైతులు తమ ఉత్పత్తులను దగ్గరలో వున్న మార్కెట్స్‌కు తీసుకువెళ్లి అమ్ముకోవడంలో ఎన్నో కష్టనష్టాలను , ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని సభ్యులు ప్రస్తావించారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో వున్నటువంటి బలమైన రైతాంగం, అక్కడున్న యిన్‌ఫ్రాస్ట్రక్చర్, టెక్నాలజీ, సైన్స్, క్యాపిటల్, ఇవన్నీ కూడా అక్కడ ఎంతో హెచ్చు స్థాయిలో వున్న పరిస్థితిలో వారితో మన రైతాంగం పోటీపడడం చాలా యిబ్బందికరమైన విషయం అనే భావాన్ని గౌరవసభ్యులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి వ్యక్తం చేశారు.

సా. 5.10

ఈ సందర్భంగా నేను గౌరవ సభ్యులకు అతి క్లుప్తంగా ప్రపంచ వాణిజ్య సంస్థకు సంబంధించి మనవి చెయ్యదలుచుకున్నాను. ఈ ప్రపంచ వాణిజ్య సంస్థ 1948లో ఆవిర్భవించింది. అందులో గల 28 దేశాలలో మన భారతదేశం ఒకటి. గతంలో 7 రౌండ్స్ చర్చలు జరిగాయి. వివిధ దేశాల మధ్య జరిగే వర్తక, వాణిజ్యాలలో సుంకాలను వీలయినంత తగ్గించి, వాణిజ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సంస్థ ఇది. 8వ రౌండ్ – ఉరుగ్వే రౌండ్ చాలా దీర్ఘకాలం చర్చించింది. 1986 నుంచి 94 వరకు 8 సంవత్సరాల పాటు చర్చలు జరిగాయి. తతిమా రౌండ్స్‌కు భిన్నంగా దీనిలో చాలా అంశాలు వచ్చాయి. అట్లాగే అనేక దేశాలు – వారి దేశాలలో ఉన్న ప్రజల స్థితిగతులను, వారి దేశాలలో గల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, వారి సార్వభౌమాధికారాన్ని ఉపయోగించి, వారి దేశాల ప్రజల అభివృద్ధికి, వారి హక్కుల పరిరక్షణకు నిర్ణయాలు తీసుకుని, విధానాలను చేస్తారు. 8వ రౌండ్‌లో వచ్చిన అంశంలో ఆ సార్వభౌమాధికారాన్ని కూడా కొద్దిగా ప్రశ్నించే విధంగా, అధికారాలను రెస్ట్రిక్ట్ చేసే విధంగా వచ్చింది. అభివృద్ధి చెందిన దేశాలలో కొందరు చాలా హెచ్చు స్థాయిలో సబ్సిడీలు ఇస్తే, ఒకరికి ఒకరు మరొక దేశంతో ఎట్లా యాక్సెస్ పొందాలి అనే దానిలో బేధాభిప్రాయాలు వచ్చి, చర్చల కాలం సుదీర్ఘంగా అయింది. ఆర్థర్ డంకెల్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. చర్చలు ఒక కొలిక్కి రాకపోయేసరికి వారు ఒక డ్రాఫ్ట్ తయారు చేశారు. దానిని సభ్యులకు చూపించి, ఒప్పుకుంటే ఒప్పుకోండి, లేకపోతే లేదు అని, take it or leave it అనే విధంగా చెప్పారు. దానిలో చాలా వరకూ అభివృద్ధి చెందుతూ ఉన్న దేశాలకు తక్కువ ప్రయోజనాలు, అభివృద్ధి చెందిన దేశాలకు ఎక్కువ ప్రయోజనాలు ఉండే విధంగా అంశాలు ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు తక్కువయినా,

వారికి గల ప్రాబల్యంతో, వారికి ఉపయోగించే విధంగా అందులో అంశాలను పొందుపరుచుకున్నారు. రాజ్యాంగం ప్రకారం వ్యవసాయ రాష్ట్రప్రభుత్వాల పరిధిలో కూడా చాలా సందర్భాలలో ఎసెన్షియల్ కమాడిటీస్, ఎగ్జిమ్ ఇంపోర్ట్ పాలసీ వంటి విషయాలలో కేంద్ర ప్రభుత్వమే నిర్ణయాలు చేస్తూ, రాష్ట్రాలలో ఉండే వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసే పరిస్థితి మీకు తెలియనిది కాదు. దురదృష్టం, డంకెల్ డ్రాఫ్ట్ వచ్చిన తరువాత వాణిజ్య సంస్థ అందులో అంశాలను అమలు చేసేటప్పుడు మన భారత దేశం లాంటి ఇతర దేశాలలో కూడా అనేకమైన పరిణామాలు సంభవించే విధంగా ఉన్నాయి. అటువంటి పరిస్థితులలో దేశంలో గల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు '' ఇందులో ఈ విధంగా ఉంది, దీని వల్ల ఈ విధంగా మెరుగు జరగవచ్చు, ఈ విధంగా కొంత నష్టం కూడా జరగవచ్చు, ఆ నష్టాన్ని ఫలానా విధంగా అధిగమించవచ్చు, ఫలానా విధంగా కావలసిన చర్యలు తీసుకుంటాము'' అని తెలియచెప్పే విధంగా ఆ నాడు అధికారంలో గల ప్రభుత్వం ప్రయత్నం చెయ్యలేదని మనవి చేస్తున్నాను. ఎవరినీ విమర్శించడానికి నేను చెప్పడం కాదు. ఫ్యాక్ట్స్ మాత్రమే మీ ముందు ఉంచదలుచుకున్నాను. విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడం కాదు. మనందరం సమిష్టిగా రైతాంగం యొక్క హక్కులను పరిరక్షించే విధంగా, వ్యవసాయం గౌరవప్రదమైన విధంగా కొనసాగడానికి చర్యలు తీసుకోవలసిన బాధ్యత మనకు ఉంది. ఆ కోణం నుంచే ఈ విషయాలను చూడాలని మనవి చేస్తున్నాను. అప్పట్లో కొందరు ముఖ్యమంత్రులు అడిగారు. డంకెల్ డ్రాఫ్ట్ మీద తుది నిర్ణయం తీసుకునే ముందు రాష్ట్ర ప్రభుత్వాలను పిలవండి అని వెస్ట్ బెంగాల్‌లో అప్పటి ముఖ్యమంత్రి జ్యోతిబసుగారు, ఒరిస్సా ముఖ్యమంత్రిగారు అడిగారు. గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు చెప్పారు. మన సభలో డంకెల్ డ్రాఫ్ట్ మీద చర్చ జరిగిందని అన్నారు. నేను అంటున్నాను. అప్పట్లో సంతకాలు చేశారు. అయితే ఇప్పుడు మళ్లీ నెగోషియేషన్స్ జరుగుతున్నాయి. దాని సందర్భంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రధాన మంత్రిగారితో చెప్పారు. కనీసం ఇప్పుడయినా ముఖ్యమంత్రులను పిలిచి మాట్లాడాలని అడిగారు. డబ్ల్యుటివో ప్రొవిజన్స్ వల్ల మనకు అపకారం కలుగుతోందని, వాటి వల్ల రైతాంగం దెబ్బతినకుండా ఏ రకంగా కాపాడుకోగలము అనే దానికి సమావేశం పెట్టాలని అడిగితే ప్రధాన మంత్రిగారు పాజిటివ్‌గా స్పందించి త్వరలోనే సమావేశానికి పిలుస్తామని చెప్పారు. సంతోషించవలసిన విషయం. దురదృష్టం ఏమంటే కొన్ని దేశాలను ప్రత్యేకమైన స్థాయి కల్పించారు. మన భారత దేశానికి సంబంధించి ఒక సెక్రెటరీ గారు అక్కడకు పోయి సంతకం చేస్తే, ఆ డబ్ల్యుటివొ ప్రొవిజన్స్ భారతదేశంలోని వంద కోట్ల మంది భారతీయులు పాటించవలసిన పరిస్థితి వచ్చింది. అందులో ప్రొవిజన్స్‌కు, మన నేషనల్ చట్టాలకు కాంట్రడిక్టరీ ఉంటే, మనం మార్చుకోవాలే తప్ప, ఆ ప్రొవిజన్స్ మన దేశంలో చెల్లకుండా పోయే పరిస్థితి లేదు. కానీ యునైటెడ్ నేషన్‌లో మాత్రం ఆ రకంగా కాన్ఫ్లిక్ట్ వస్తే, national laws will prevail అనేది ఉంది. చాలా సందర్భాలలో అమెరికా దేశము ఇతర దేశాలకు ట్విస్ట్ చెయ్యడం కోసం సూపర్ 304, స్పెషల్ 301 అమలు చేస్తూ ఉంటుంది. ఒక వైపు డబ్ల్యుటివొ వచ్చినప్పుడు ప్రపంచం మొత్తంలోను సభ్య దేశాన్నిటికీ ఈక్వల్ ట్రీట్‌మెంట్ ఉంటుందంటూనే Super 304, Special 301 will continue, they wil remain for long time అన్నారు. ఆ విధంగా డిస్క్రిమినేషన్ కూడా జరిగింది. అదే విధంగా డబ్యుటివొ ప్రొవిజన్స్ వల్ల రాబోయే కాలంలో దాదాపు 200 కోట్ల నుండి 300 కోట్ల బిలియన్ డాలర్స్ మేరకు అదనపు వాణిజ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఒక అంచనా వేశారు ఆ రోజులలో. వాటిలో యూరోపియన్ కమ్యూనిటీకి 80 బిలియన్ డాలర్స్ ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అందులో ఒక్క వ్యవసాయ రంగం నుంచే 30 బిలియన్ డాలర్స్ లబ్ది చేకూరుతుందని అంచనా వేశారు. ప్రపంచ దేశాలలో చైనా సభ్య దేశం కాకపోయినా, చైనా మాత్రమే 37 బిలియన్ డాలర్స్ వరకూ మ్యాగ్జిమం బెనిఫిట్ పొందగలిగే సింగిల్ కంట్రీ. అమెరికా 36 బిలియన్ డాలర్స్, జపాన్ 22 బిలియన్ డాలర్స్ లబ్ధి పొందుతాయని అంచనా వేశారు. వంద కోట్ల జనాభా కలిగిన మన భారత దేశం, 70 శాతానికి పైగా వ్యవసాయం మీద ఆధారపడే దానికి కేవలం 2 బిలియన్ డాలర్స్ మాత్రమే అదనంగా లబ్ది పొందుతుంది. అందులో కూడా 1.2 బిలియన్ డాలర్స్ by way of export of man power అని అంచనా వేశారు. ప్రధానంగా డబ్ల్యుటివొలో 4 అంశాలు ఉన్నాయి వ్యవసాయానికి సంబంధించి. అవి ఏవంటే, మార్కెట్ యాక్సెస్ అంటే మార్కెట్‌లో ప్రవేశం లభించడం క్రింద జరిగింది. మరొకటి, డొమెస్టిక్ సపోర్ట్, మూడవది, ఎక్స్‌పోర్ట్ సబ్సిడీలను తగ్గించడం, నాలుగవది శానిటరీ మెజర్స్. దీనిలో మార్కెట్ యాక్సెస్ గురించి వారన్నారు. ఒక దేశం నుంచి మరొక దేశంలోకి ఇప్పటి వరకూ వాడుతున్న ప్రవేశాలలో క్వాంటిటేటివ్ రెస్ట్రిక్షన్స్ ఉంటున్నాయి, అట్లాగే లైసెన్సులు, కోటాల రెస్ట్రిక్షన్స్ ఉంటున్నాయి, ఈ రెస్ట్రిక్షన్స్‌ను ఎత్తివెయ్యాలి, కావాలంటే వాటికి ట్యారిఫ్ విధించుకోవడం

ద్వారా ప్రొటెక్ట్ చేసుకోండి కానీ రెస్ట్రిక్షన్స్ ఎత్తివెయ్యాలని, యాక్సెస్ ఇవ్వాలని చెప్పారు. ఆ విధంగా ట్యారిఫ్ విధించుకోవడం ద్వారా ప్రొటెక్షన్ కల్పించి, ఆ ట్యారిఫ్ నుంచి 6 సంవత్సరాలలో 36 శాతం తగ్గించాలి అభివృద్ధి చెందిన దేశాలు, అట్లాగే అభివృద్ధి చెందుతున్న దేశాలయితే 10 సంవత్సరాలలో 24 శాతం తగ్గించాలని అందులో పెట్టారు.

సా. 5.20

మన భారతదేశం 1997లో బ్యాలెన్సు ఆఫ్ పేమెంట్సు క్లాజు కింద కొనసాగిస్తున్న 2700 వస్తువుల మీద తక్కువ ధరలు పాటించాలి . కాని అమెరికన్లు అంగీకరించలేదు . 1991 – 92లో ఫారెన్ ఎక్సుచేంజి రిజర్వ్సు చాలా తక్కువగా వున్నాయి కాబట్టి, 1995 వరకు సంతృప్తిగా వుంది . బాగా మీ రిజర్వ్సు వున్నాయి . కాబట్టి, మేము ఒప్పుకోలేమని అన్నారు . డిస్ప్యూట్ సెటిల్మెంటు పానెల్ దగ్గర ఆబ్జెక్షన్స్ రేజ్ చేశారు . విచారణ జరిగింది . India can no longer be suffering from the balance of payments problems. అని చెప్పారు . మన దేశం అప్పీలు కూడా చేసింది . అప్పీలును కూడా టరన్డౌన్ చేయడం జరిగింది . ఆ స్టేజీలో మన దేశం అమెరికాతో బైలెటరల్ గా చర్చించి మార్చి 31 , 2001 సంవత్సరానికి మిగిలిన 715 టారిఫ్ లైన్సు మీద కూడా రెస్ట్రిక్షన్స్ తీసివేస్తామని మనం కమిట్ కావడం జరిగింది . అంతకు ముందు దాదాపుగా 2000 టారిఫ్ ను 1996 నుంచి 2000 సంవత్సరంలో దఫ దఫాలుగా తీసెయ్యడం జరిగింది . 1986 – 88 సంవత్సరంలో బేస్ పీరియడ్లో ఏది అయితే ఇంపోర్టు చేసుకుంటున్నారో ఆ స్థాయికి తగ్గకుండా కరెంటు ఎక్సెస్ మని చేయాలని చెప్పారు . వ్యవసాయోత్పత్తుల కన్సంప్షన్లో 3 పర్సెంటుకు తగ్గింది . మినిమమ్ ఎక్సెస్ కూడా కల్పించాలని దాంట్లో స్పష్టంగా చెప్పారు . ఇంతవరకు 2005 సంవత్సరానికి 5 పర్సెంటుకు ఎన్హాన్సు చేయాలని చెప్పారు . ఇక్కడ జరిగిన విషయం – అభివృద్ధి చెందిన దేశాలలో చాలా హెచ్చు స్థాయిలో టారిఫ్ పెట్టారు . శ్రీ జి . చిన్నారెడ్డిగారు ప్రస్తావించారు . వీటి మీద 244 ,174 మిల్కు మీద, గోధుమ మీద 164 పర్సెంటు వుంది . యూరోపియన్ యూనియన్ దేశాలలో 213 వుంది . వీట్ మీద 168, లాండు మీద 144, బనానాస్మీద 180 పర్సెంటు, టారిఫ్ వుంది . జపాన్లో ఫుడ్ ప్రొడక్ట్సు మీద 388 పర్సెంటు వుంది . వీట్ మీద 352 పర్సెంట్, బార్లి మీద 361 పర్సెంటు వుంది . జపాన్లో వారు పండించే రైతులకు ప్రపంచ మార్కెట్లో బియ్యానికి వున్న రేటు మీద మూడు రెట్లు ఎక్కువగా ఇస్తున్నారు . జపాన్, కోరియా, ఇంకా చాలా దేశాల్లో బియ్యం మార్కెటింగుకు ఒప్పుకోలేదు . బలవంతంగా అంగీకరించారు . ఏమి చేశారంటె, వెయ్యి పర్సెంటు టారిఫ్ వేస్తామని నిర్ణయం తీసుకున్నారు . వెయ్యి పర్సెంటు వుంటె బయట నుంచి ఇంకా ఆ దేశంలోకి ఎలా వెళ్తుంది . కెనడాలో బట్టర్ 366 , చీజ్ 289, ఎగ్స్ 236 పర్సెంటు పెట్టారు . 1995లో అభివృద్ధి చెందిన దేశాలు ఒఇసిడి కంట్రీస్లో టారిఫ్ లెక్కవేస్తే, వీట్ మీద 214, ఫోర్మీద 176 , బార్లీ మీద 197, మేజ్మీద 154 పర్సెంటు విధించారు . మనదేశంలో నుంచి అక్కడికి వెళ్లాలంటె కష్టం . డెవలప్డ్ కంట్రీస్లో చూస్తే, వీట్ మీద 94, మేజ్ మీద 90 పర్సెంటు, రైసు మీద 89 పర్సెంటు వుంది . ఇదికాకుండా, మన భారతదేశం మొట్టమొదట ఓవర్ ఆల్గా ప్రైమరి గూడ్స్ వీట్ 100 పర్సెంటు, షుగర్ లాంటి ప్రాసెస్డ్ ఐటెమ్స్ 150 పర్సెంటు, ఎడిబుల్ ఆయిల్ మూడున్నర టారిఫ్ విధిస్తామని మనం చెప్పాము . అప్పటికే, ఎక్చ్యుయల్గా కొన్ని కొన్ని వస్తువులు మీద జీరో పర్సెంటు వుంది అధ్యక్షా . తరువాత మాట్లాడిన తరువాత జనవరి 2000 నుంచి అమలులోకి వచ్చేది మిల్కు , బట్టర్ మీదా జీరో పర్సెంటు వుంటె, దానిని 60 పర్సెంటుకు పెంచారు . పౌల్ట్రి , మీట్, చికెన్ లెగ్స్ పై 35 పర్సెంటు వుంటె, 100 పర్సెంటుకు పెంచారు . రైస్ మీద అంతకు ముందు జీరో పర్సెంటు వుంటె, 80 పర్సెంటు పెంచారు . జవారి మీద జీరో పర్సెంటు వుంటె, దానిని 50 పర్సెంటు చెశారు . ఆపిల్స్ మీద 35 పర్సెంటు వుంటె దానిని 50 పర్సెంటుకు పెంచారు . షుగర్ మీద 27 . 5 వుంటె దానిని 60 పర్సెంటుకు పెంచారు . వీట్ మీద జీరో పర్సెంటు వుంటె, దానిని 50 పర్సెంటుకు పెంచారు . ఈవిధంగా టుసమ్ ఎక్సుటెంటునకు మన టారిఫ్ ఇన్క్రీజ్ చేయడం జరిగింది . ఇంకా మనకు ఆశించినంత రీగితో పెంచలేదని మీకు మనవిచేస్తున్నాను . ముఖ్యంగా, ఈ మధ్యకాలంలో కొంతవరకు అంతకు ముందు వున్నదానికంటె కొంచెం పెంచారు .

క్రూ డ్ ఆయిల్ మీద 11 పర్సెంటు పెంచారు . టుసమ్ ఎక్సుటెంటు ఇంపోర్టు డ్యూటీస్ పెంచి కొంతవరకు ప్రొటెక్టు చేయడం జరిగింది . వారి వారి దేశాల్లో ఈ ఎక్సెస్‌ను దృష్టిలో పెట్టుకుని టారిఫ్ కోట్ చేశారు . కోట్ అంటె, వారి దేశాల్లోకి ఏ ఏ వస్తువులు , ఏమేరకు అనుమతించడం అనేది , ఫలానా వస్తువు ఇన్ని వెయ్యి టన్నులు, ఇన్ని లక్షల టన్నులు అంటారు ఆ విధంగా 36 దేశాలలో 1366 టారిఫ్ కోట్‌లను ప్రకటించారు . దీంట్లో ఎక్కువగా విజిటెబుల్స్ , ఫ్రూట్స్ వస్తాయి అని ప్రకటించారు . కాని, ఆవిధంగా వారు దిగుమతి చేసుకోవడం లేదు . అభివృద్ధి చెందిన దేశాలు, యు .ఎస్ . అట్లా దిగుమతి చేసుకోవడం లేదు . వర్ధమాన దేశాల నుంచి వారి దేశాలకు రానీయడం లేదు . 1986 – 88 లో 12 లక్షల టన్నులు పంచదార దిగుమతి చేసుకుంటె, 15 లక్షల టన్నులు పామోలిన్ అయిల్‌ను ఆ రోజుల్లో ఇంపోర్టు చేసుకోవడం జరిగింది . 1999 – 2000 సంత్సరంలో 8,428 టన్నులు, ఎడిబుల్ ఆయిల్ ఇండియా దిగుమతి చేసుకోవడం జరిగింది . ఈ సంవత్సరం 3,3676 టన్నులు ఎడిబుల్ ఆయిల్ ఇంపోర్టు చేసుకుంది . ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటె, 9 కోట్లు పండ్లు ఎగుమతి అయితే 150 కోట్ల పండ్లు మన దేశంలో దిగుమతి అయ్యాయి . ఈరోజు కూరగాయలు చైనా తరువాత రెండవ దేశం మనది . భారత దేశం పండ్ల ఉత్పత్తిలో నంబర్‌వన్‌గా వున్నాం . అయినా మన దేశంలోకి 150 కోట్ల పండ్లు దిగుమతి అయ్యాయి . ఈనాడు పండ్ల రసాలు చిన్న చిన్న మార్కెట్లో వచ్చే పరిస్థితి వుందని ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పుతున్నారు . మొట్టమొదట, ఆరోజు శ్రీ ప్రణబ్ ముఖర్జీ, ఇతర పెద్దలు అందరు కుడా మన భారతదేశంలాంటి ఆ దేశాలలో టారిఫ్ తగ్గడం ఎక్సెసు కావడం వల్ల వారు సబ్సిడీలు తగ్గడం వల్ల మన దేశం నుంచి ఇబ్బడిముబ్బడిగా వ్యవసాయ ఉత్పత్తులు వెళ్తున్నాయి అని చెప్పారు . కాని వాస్తవానికి జపాన్ దేశంలో డెవలప్‌మెంటు కంట్రిస్ నించి వెళ్లే ఎగుమతులు పద్నాల్గు న్నర నుంచి 11 శాతానికి తగ్గించింది . అట్లాగే వెస్టరన్ యూరోప్ లోకి , డెవలప్డ్ కంట్రిస్ ఎగ్రికల్చరు ప్రొడక్ట్సు పెరిగింది . ఎక్సుపోర్ట్సు ఇరవై ఎనిమిదిన్నర శాతం నుంచి ఇరవై ఎనిమిది శాతానికి తగ్గించిందని నమ్మబలికింది . ఆ విధంగా ఎక్సుపోర్ట్సు మన దేశం నుంచి ఆ దేశాలలోకి పెరుగలేదని ఖచ్చితంగా కనిపిస్తున్నది . డొమెస్టిక్ సపోర్టు లో కుడా మన దేశంలోని వ్యవసాయ ఉత్పత్తుల విలువలో అభివృద్ధి చెందిన దేశాల్లో అయితే 51 శాత కంటె మించి సబ్సిడీలు వుండకూడదు –– సపోర్టు వుండకూడదు . భారతదేశంలో 10 పర్సెంటు కంటె ఎక్కువ వుండకూడదు అని వారి ఆంక్ష వుంది . అయితే, అభివృద్ధి చెందిన దేశాలలో వారు ఏమి చేశారంటె అధ్యక్షా, వారు కొన్ని ఎగ్జంప్షన్స్ పెట్టుకున్నారు . గ్రీన్ బాక్సు అని పెట్టుకున్నారు . దానిలో మామూలుగా గవర్నమెంటు చేసే రీసెర్చిగాని, మార్కెటింగు గాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చరు – డెవలప్‌మెంటు గాని, వుండే సబ్సిడీ కాకుండా వారి దేశాల్లో నీవు పంట పండించకు, భూమి ఖాళీగా వుంచేస్తామని సెట్ ఎసైడ్ చేశారు . కొన్ని ఏరియాలు బ్యాకువార్డు ఎగ్రికల్చరు రీజియన్స్ మీద కూడా అట్లా ఇస్తూ వచ్చారు .

సా.5.30

అట్లాగే బ్లూ బాక్స్ అని పెట్టారు. ఆ దేశాల్లో దీనిని డీ–కపుల్డ్ ఇన్‌కమ్ అంటారు. ఈ విధంగా అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాల్లో వాళ్ల వ్యవసాయ ఉత్పత్తి విలువలో 26 శాతం, యురోపియన్ యూనియన్‌లో వాళ్ల వ్యవసాయ ఉత్పత్తిలో 36 శాతం , జపాన్‌లో 72 శాతం సపోర్టు ప్రైజ్ ఇస్తున్నారు. 1986–88 సం .ల్లో ఓఇసిడి దేశాల్లో 308 బిలియన్ డాలర్ల సపోర్టు ఇస్తే, అది 1999 వచ్చేసరికి తగ్గలేదు, 361 బిలియన్ డాలర్లు అయింది. అంటే అభివృద్ధి చెందిన దేశాలు, మిగతా దేశాల్ని మీరు సబ్సిడీలు 10 శాతం కంటె ఎక్కువ ఇవ్వకూడదు అని చెపుతూ, వాళ్ల దేశాల్లో ఎంగ్జంప్షన్ క్యాటగిరిలో ఇంకా పెంచుకొంటూ, పెంచుకొంటూ పోతున్నారు. దాని మూలంగా ఏమయిందంటే, ఆ దేశాల్లో వాళ్ల యొక్క ట్రేడ్‌ను ఎఫెక్ట్ కాకుండా చూసుకొని, ఇన్‌డైరక్ట్ వే లో రైతులకు సపోర్టు ఇవ్వడం, అట్లాగే కొన్ని దేశాల్లో అయితే They are corporate firms.అసలు ప్రపంచంలో దాదాపుగా గోధుములు కాని, ఫుడ్ గ్రేయిన్స్ లో కాని వ్యాపారం చేసేవి అయిదారు చాల పెద్ద సంస్థలున్నాయి. వాళ్లకే వెళ్లుతూ ఉన్నాయి. దాని వల్ల మనలాంటి దేశాల్లో సగానికి సగం ఈ రోజున వీట్ ప్రొడక్ట్సు కానివ్వండి, ఇతర ఫుడ్‌ను గాని ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఆ రోజుల్లో నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు, బహుశా రాజశేఖర్‌రెడ్డిగారు కూడ ఉన్నట్లున్నారు, ఆ రోజున కామర్స్ మినిస్టర్

ప్రణబ్ ముఖర్జీ గారు చెప్పారు– భారతదేశంలో మద్దతు ధరకు సంబంధించి ప్రొడక్టు స్పెసిఫిక్ (–)24,400 కోట్ల రూ.ల సబ్సిడీ, అంటే అంతర్జాతీయ ధరల కన్నా భారతదేశంలో ఉన్నటువంటి రైతులకు మినిమమ్ సపోర్ట్ ప్రైజ్ తక్కువగా ఉంది, So that the farmer is taxed and he is nnot subsidised.అట్లాగే కరెంట్ కానివ్వండి, నీటి తీరువ కానివ్వండి, లేకపోతే డిఫరన్షియల్ రేట్ ఆఫ్ ఇంటరెస్టుకు క్రెడిట్ కానివ్వండి ఈ నాన్–ప్రొడక్ట్సు స్పెసిఫిక్ మీద 5500 కోట్ల రూ.ల సబ్సిడీ ఉంది. ఓవరాల్‌గా (–)19,400 కోట్ల రూ.ల నెగిటివ్ సబ్సిడీ ఏర్పడుతున్నదని ఆ రోజున పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది. అప్పుడే కాదు, ఆ తరువాత 1995–96, 1997–98 సంవత్సరాల్లో చూసినప్పటికీ కూడ మన భారతదేశంలో వ్యవసాయదార్లకు నెగిటివ్ సబ్సిడీయే ఈ రోజుకు కూడ వెళ్లుతూ ఉంది. వాస్తవానికి లెక్క వేస్తే కనుక, ప్రధానమైన పంటలు, వరి గోధుమ, కోర్సల్ గ్రేయిన్స్, పల్సెస్, గ్రౌండ్‌నట్, సోయాబీన్, ఒక్క షుగర్ మినహాయించి , లెక్క వేస్తే, ఒక లక్ష నాలుగు వేల కోట్ల రూ.ల నెగిటివ్ సబ్సిడీ ఇస్తున్నది డాలర్స్‌ల్లో కనుక పరిశీలించి, లెక్క కట్టినట్లయితే. అదే విధంగా నాన్ ప్రొడక్ట్సు స్పెసిఫిక్ 1997–98 లో లెక్క కడితే, 29,674 కోట్ల రూ.లు అయితే, దాంట్లో స్మాల్ ఫార్మర్స్ , మార్జినల్ ఫార్మర్స్ యొక్క షేర్ 26,400 కోట్ల రూ.లను తీసేస్తే, కేవలం 3256 కోట్ల రూ.లు మాత్రమే మనకు నాన్ –ప్రొడక్ట్సు స్పెసిఫిక్ సపోర్ట్ ప్రైజ్ వస్తున్నది. ఓవరాల్‌గా చూస్తే, ఇప్పటికీ మైనస్‌లో ఉంది. అయితే పెరుగుతున్నటువంటి ఇన్‌ఫ్లేషన్‌ను దృష్టిలో పెట్టుకుంటే,నిరుడు, ఈ సంవత్సరం ధరల్ని కొన్ని చూసుకొంటే, ఇంటర్నేషనల్ మార్కెట్ రేట్లు తగ్గాయి. మన భారతదేశంలో మాత్రం సపోర్టు ప్రైజ్ అధికంగానే ఉన్నాయి. ఇప్పుడు పాజిబిలిటీ రావచ్చు. రూపాయాల్లో లెక్క వేస్తే, డాలర్లుల్లో కాకుండా దాపు దగ్గరకు వెళ్లతాం . ఇప్పుడు అయితే 10 శాతం మినిమమ్‌గానే ఉంది. 1999 లో ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ ఒక లెక్క వేసింది. దాని ప్రకారం అంతర్జాతీయ మార్కెట్‌లో ప్యాడీ ధరలు 23 శాతం, వీట్ 7.7 శాతం, షుగర్ 25 శాతం, కాటన్ 15 శాతం, పామ్ ఆయిల్ 34 శాతం, గ్రౌండ్ నట్ 16 శాతం మేరకు ధరలు తగ్గాయి.

ఇక ఎక్స్‌పోర్టు సబ్సిడీ విషయానికి వస్తే, అభివృద్ధి చెందిన దేశాల్లో 36శాతం, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 24 శాతం ఎక్స్‌పోర్టు సబ్సిడీలు తగ్గించవలసిన బాధ్యత ఉంది. అట్లాగే సబ్సిడితో కూడినటువంటి ఎగుమతుల్లో, క్వాంటిటీ సైజ్ చూస్తే, అభివృద్ధి చెందిన దేశాల్లో 21 శాతం, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 14 శాతం మేరకు తగ్గించవలసిన అవసరం ఉంది. మన దేశంలాంటి దేశాల్లో అయితే మనమేమి ఎక్స్‌పోర్టు సబ్సిడీ ఇవ్వడం లేదు. ఎక్స్‌పోర్టు చేయడం వల్ల వచ్చే ఆదాయాన్ని ఇన్‌కమ్ ట్యాక్స్ నుండి మినహాయించాం . కొద్ది మేర పండ్లు, కాయగూరలు ఇతర దేశాలకు ఎక్స్‌పోర్టు చేస్తే, ఏయిర్ ఫ్రైట్ సబ్సిడీ చాల స్వల్పంగా ఇస్తున్నాం . అందువల్ల మన దేశంలో ఎక్స్‌పోర్టు సబ్సిడీ ఇవ్వడం లేదు. అయితే కొన్ని దేశాల్లో ఉన్నాయి. దాని మూలంగా వాళ్లు కొంచెం తక్కువగా పంపించుకోగలుగుతున్నారు. అందుకే ఈ రోజున గల్ఫ్ కంట్రీస్‌కు మన కోడిగుడ్లు కన్నా, యురోపియన్ కంట్రీస్ నుండి గల్ఫ్ కంట్రీస్‌కు కోడిగుడ్లు ఎక్స్‌పోర్టు అవతున్నాయి. అట్లాగే ఈ సానిటరీ, ఫైటో సానిటరీ మెజర్స్ యొక్క స్టాండర్డ్స్ తీసుకొంటే, ఆ దేశాల్లో అక్కడి ప్రజల యొక్క ఆరోగ్యం, ఎన్విరాన్‌మెంట్, ఎనిమల్స్ హెల్త్ మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొంటే, అంతకు ముందు ఆంక్షలు కొద్దిగా కఠినంగా ఉంటే, వాటిని ఇంకా కొంచెం కఠినంగా చేశారు. మనలాంటి దేశంలో అందులో చిన్న రైతులు, చదువులేని వాళ్లు, ఇప్పటికీ పురాతన వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ వ్యవసాయం చేస్తున్న రైతులు, అట్లాగే కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ ఇవన్నీ తగినంతగా అభివృద్ధి చెందలేదు. మన దేశంలో ఇప్పటికీ మన ప్రజలు Only 5% of our food processed. రూపంలో తీసుకొంటున్నారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో 16% of the food they take in the processed form.ఈ పరిస్థితుల్లో మన దేశంలాంటి దేశాల నుండి అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్‌ల్లోకి మనం పెనెట్రేట్ కావాలంటే , సానిటరీ, ఫైటో సానిటరీ మెజర్స్ చాల అడ్డు పడుతున్నాయి. దాని వల్ల మనం ఆశించిన విధంగా ఎగుమతులు జరగడం లేదు. అయితే ఈ రోజున మన దేశంలోకే దిగుమతులు ఎక్కువ అవుతున్నాయి. అట్లాగే అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గడం జరిగింది. గత సంవత్సరం కాకినాడ పోర్టు నుండి 5 మిలియన్ టన్నుల రైస్‌ను ఎక్స్‌పోర్టు చేశాం . అట్లాగే దాదాపు 20, 25 లక్షల టన్నుల బియ్యాన్ని మన ప్రక్క రాష్ట్రాలకు, ఇతర దేశాలకు పంపిస్తే, ఈ రోజున పంపించే పరిస్థితి కనబడటం లేదు.

ఈ సందర్భంగా ఒక సంతోషకరమైన వార్త ఏమిటంటే, For the first time Sri Nitish Kumar, Union Minister for Agriculture has convened a meeting a few months back.వివిధ రాష్ట్రాల వ్యవసాయ, ఆహారశాఖ మంత్రులను పిలిచి, ఈ నెగోషియేషన్స్‌లో ఏ స్టాండ్ తీసుకోవాలని చెప్పి, ఆయన వివరణాత్మకంగా ఒక నోట్ పంపిస్తే, దానిపైన డిస్కస్ చేశాం . మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రధానమంత్రిని కూడ కోరారు. గతంలో నేను ఎం.పి.గా ఉన్నప్పుడు ఈ సబ్జెక్టు గురించి చాల లోతుగా స్టడీ చేయాలనే ఉద్దేశ్యంతో చాల లిటరేచర్ గ్యాదర్ చేశాను. ఆ రోజుల్లో చాల మంది ఆర్థిక శాస్త్రవేత్తలు ఇతర దేశాల్లో సబ్సిడీలు తగ్గిపోతున్నాయి, దాని వల్ల మనలాంటి దేశాలకు బాగా అడ్వాంటేజ్ వస్తుంది, వాళ్ల దేశాల మార్కెట్ యాక్సెసెస్ మనకు వస్తుంది అని చెపుతూ వచ్చారు. అయితే ఒక భయాందోళకరమైన విషయం ఏమిటంటే, ఇంటలెక్చ్యువల్ ప్రాపర్టీస్ రైట్స్ ప్రకారం, ముఖ్యంగా సీడ్స్‌కు సంబంధించి ఇప్పటిదాకా రైతులు తన పంటలో నుండి కొంత సీడ్‌ను తనవ వద్దే ఉంచుకొని, మిగిలిన సీడ్‌ను తన ప్రక్కన ఉన్న రైతుకు అమ్ముకోవడానికి ఆటంకం కల్గుతుందేమోనన్న భయాన్ని వ్యక్తం చేశారు. దానిపైన జీన్ క్యాంపేన్‌ను అనే ఒక దానిని డా.సుమన్ సహాయ్ అనే ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తను పిలిచి, ఆయన ఆధ్వర్యంలో గుంటూరులో ఒక పైద్ద రైతు సదస్సు నిర్వహించి మాట్లాడించడం జరిగింది. ఆనాడు ఆ సదస్సుకు మా కీర్తిశేషులు నందమూరి తారకరామారావుగారు కూడ రావడం జరిగింది. ఆ సదస్సులో డంకెల్ ప్రతిపాదనల వల్ల కలిగే నష్టం గురించి వివరించడం జరిగింది. దీని గురించి అసెంబ్లీలో మనం తీర్మానం కూడ చేయడం జరిగింది. దాని తరువాత, Subsequent plant varieties protection and farmers' rights bill. అనే దానిని తీసుకుని వచ్చి ఆ ప్రమాదాన్ని కొంతవరకు నివారించుకోగలిగాం ఈనాడు. సరే ప్రభుత్వం రేపు జరపబోయే చర్చల వివరాల గురించి ఇప్పుడు చెప్పే సమయం కాదు ఇది. కాని ప్రాథమికంగా ఏమిటంటే అక్కడ ఆ బ్లూ బాక్స్ తీసివేయాలి, గ్రీన్ బాక్స్ సబ్సిడీల రూపంలో అక్కడి రైతులకు ఇస్తున్న బిలియన్ డాలర్ల మద్దతు తీసివేయాలి. అట్లాగే మనకు కలుగుతున్నటువంటి నష్టాలను నివారించుకొనేటట్లు చేసి, దాని కోసం మంచి విలువైన సూచనలు చేయడం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారి సూచన మేరకు ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేశాం . మన రాష్ట్రంలో ప్రఖ్యాతి చెందిన శాస్త్రవేత్తలను ఇందులో నియమించడం జరిగింది. ఆ విషయం కూడ బహుశా సభ్యులు పేపర్స్ ద్వారా తెలుసుకొనే ఉండి ఉంటారు. డబ్ల్యూ.టి.ఓ. అగ్రిమెంట్ వల్ల మన దేశానికి, ముఖ్యంగా మన రాష్ట్రంలో మనం పండించుకుంటన్న పంటల్లో ఇప్పుడు మన వ్యవసాయదార్లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకొని, ఎట్లా వాటిని ఓవర్‌కమ్ కావాలని చెప్పి దానికి చక్కని సూచనలు ఇచ్చే దానికి కమిటీని వేయడం జరిగింది. వారు ఇచ్చే సూచనలను అవసరమైన సమయంలో సభ ముందుకు తీసుకొనివస్తాం . దీనివల్ల ఒకవేళ మనకు నష్టం వస్తుందని చెప్పి, నిరుత్సాహపడి, ఢీలా పడిపోయి, మనం ఏమి చేయవలసింది లేదు , జరిగిపోయిన దానిని విమర్శించడమో, లేకపోతే ఇంకొకరి మీద నింద వేసి కూర్చొన్నట్లయితే, మన వ్యవసాయానికి చాల నష్టం జరుగుతుంది.

సా 5 . 40

కొంతమంది గౌరవసభ్యులు కూడా చెప్పారు . ఈరోజు కూడా చప్రాసీ ఉద్యోగం చేసేవారి దగ్గరకి పిల్లనివ్వడానికి వస్తున్నారు గానీ 10 ఎకరాలు ఉన్నరైతు కుమారుడికి బిడ్డను ఇవ్వడానికి ముందుకురావడంలేదని గౌరవసభ్యులు చెప్పారు . ఇది సత్యదూరం కాదు . అమెరికాలో 2 . 7 శాతం వ్యవసాయం మీద ఆధారపడిన వారున్నారు . యూరప్‌లో 4 . 5 శాతం, జపాన్‌లో 5 .7 శాతం వ్యవసాయం మీద ఆధారపడివారుండగా, మనకు నూటికి 70 మంది ఉన్నారు . సోదరులు రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లుగా టౌన్లలో వున్నా పల్లెటూర్లతో వారికి వుండే కనెక్షన్లు చూస్తే ఆ శాతం పెరుగుతూనే వుంది . డైవర్ట్ చేయడానికి కూడా అవకాశం లేదు . గత 20 సంవత్సరాలుగా వ్యవసాయరంగంలో వున్నా, ఇప్పుడుకూడా వ్యవసాయం ఒక జీవనవిధానంగా, గౌరవప్రదంగా బ్రతుకుతున్నారు .

కేంద్రప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి చెబుతాను . ఇందుకు ఒక ఉదాహరణగా పామ్ ఆయిల్ తోటల పెంపకం వలన చాలా ఎక్కువగా ప్రయోజనం కలిగే అవకాశం ఉందని, ఎందుకంటే మనదేశంలో ఎడిబుల్ ఆయిల్ కు చాలా షార్టేజ్ ఉంది . దానికి చాలా హయ్యస్ట్ ఈల్డింగ్ వస్తుందని పామాయల్‌ను ఎంకరేజ్ చేశారు . మన రాష్ట్రంలో రైతులు కూడా దానిని స్పోర్టివ్‌గా తీసుకుని 33 వేల హెక్టార్లలో వేయడం జరిగింది . ఆవిధంగా మనం పామాయల్ పెంపకంలో దేశంలోనే ప్రథమస్థానంలో వున్నాము . అది ప్రతి సంవత్సరం పెరుగుతూ వచ్చింది . పామాయిల్ విపరీతంగా దింపడం వలన ఇంతకుముందున్న ట్యారిఫ్ పడిపోవడం వలన రైతులు చాలా ఆందోళన పడ్డారు . అప్పుడు ముఖ్యమంత్రిగారు కేంద్ర వ్యవసాయ మంత్రి నితీష్ కుమార్ గారు, ప్రధానమంత్రిగారు, యశ్వంత్ సిన్హాలను కలిసినపుడు దాదాపు 30 మంది పార్లమెంటు సభ్యులు కలెక్టివ్‌గా వారి దగ్గరకు వెళ్లినపుడు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీము పెట్టారు . దానికి డబ్ల్యుటివో 23 వందలు ఇస్తే కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కలిసి 450 ఇచ్చి మెత్తం రు 2750 ఇచ్చి 96 వేల టన్నులు ప్రొక్యూర్ చేయడం జరిగింది . మన ప్రక్కన ఉన్న కర్ణాటక స్టేట్‌కు 11 వేల టన్నులు ఇస్తే అది చేయలేక 7 వేల టన్నులతో ఆపివేసిన పరిస్థితి ఉంది . మేము రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది . ఈ సంవత్సరం కూడా ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారికి రాశారు . ఆవిధంగా ప్రయత్నం చేసి రైతులను ఆదుకోడానికి కావలసిన చర్యలు తీసుకుంటున్నాము . తరువాత వ్యవసాయాధార విషయాలను గురించి సివిల్ సప్లయిస్‌లో చెబుతారు . ముఖ్యంగా, ఈనాడు ఈ పరిస్థితిలో మన వ్యవసాయ రంగాన్ని జాగ్రత్తగా నిలబెట్టుకోవడం కోసం, తక్కువఖర్చుతో ఉత్పాదకత పెంచి, ఉత్పత్తి పెంచడానికి కావలసిన కార్యక్రమాలు తీసుకుంటున్నాము . అన్నింటికంటే ముఖ్యమయినది సాయిల్ . దానికి జీవం లేదని అనుకుంటారు గానీ దానిలో కొన్ని కోట్ల మైక్రో ఆర్గాన్స్ ఉంటాయి .

డా . ఎం వి మైసూరా రెడ్డి : మంత్రిగారు సుదీర్ఘంగా చెబుతూ, ఇవన్నీ చెప్పిన తరువాత డ బ్ల్యు టి లో చేరకుండా ఉండే దానికి అవకాశం ఉందా ? చేరినదానికి లాభం ఏమిటి అనేది చెప్పాలి .

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు : వాస్తవానికి ఈ డబ్ల్యు . టి వో ప్రపంచంలోని దాదాపు 162 వందల దేశాలు వుంటే ప్రతిదేశానికి వేరే వేరే కుదుర్చుకోవడం కష్టం అందువలన పార్లమెంటరీ కమీషన్ అన్నిపార్టీలకు సంబంధించిన పెద్దలు ఇందులో వున్నారు . This is a multi-lateral trading organization. Otherwise, in the absence of WTO each country has to negotiate bilaterally with each other country. The Parliamentary Standing Committee on Commerce - They have examined at length. వీరు చాలా క్రిటికల్‌గా ఎనలైజ్ చేసి , ఇప్పుడు తమరి దృష్టిలో పెట్టిన విధంగా అనేక అంశాలు గురించి చర్చించి ఇందువలన ఎటువంటి నష్టం ఉండదని చెబుతున్నారు . At the end of the day we have no choice but to continue in the WTO. Otherwise, we will be at a great loss. మన భవిష్యత్తులో జరగబోయే నెగోషియేషన్స్ మనకు ఈరోజు నుండి ఇంటరెస్ట్ కలిగిస్తున్న అంశాల మీద తిరిగి వత్తిడితెచ్చి మనదేశం, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల సహకారంతో మొత్తం 130 దేశాలుండగా 104 అభివృద్ధి చెందుతున్న దేశాలు ఉన్నాయి . న్యూమరికల్‌గా మనమే ఎక్కువ ఉన్నాము . ఇందులో కలెక్టివ్‌గా మనకు అపకారం కలిగిస్తున్న అంశాల మీద సవరణ చేయడానికి ప్రయత్నం చేయాలని స్టాండింగ్ కమిటి సూచించిందని మనవిచేస్తున్నాను.

అందువలన చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వచ్చిన తరువాత చాలామంది రైతులకు దీనిని దృష్టిలో పెట్టుకుని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలలో శిక్షణ కార్యక్రమం పెద్దఎత్తున టేకప్ చేశాము . అంతేకాకుండా సాయిల్ ఎనలైజేషన్ తప్పకుండా చేయాలి . ఇందులో మేజర్ న్యూట్రియెంట్స్, మైక్రో న్యూట్రియెంట్స్ వున్న ప్పుడు వచ్చిన డెఫిసిట్‌ను ఓవర్‌కం చేయడానికి రైతులకు అవగాహన ఉండాలి . అక్కడ ఉన్న ఆల్‌కెలనిటీ, సెలినిటీ, ఫెర్టిలిటి దృష్టిలో పెట్టుకుని చేయాలి . పూర్ సాయిల్‌లో హైబ్రీడ్ కాటన్ వేస్తున్నారు . దానికి మాయిశ్చర్ డిటెన్షన్ తక్కువ ఉంటుంది .

మొక్క మొలిచినప్పుడు బాగానే వుంటుంది . తరువాత తరువాత మొక్క గ్రోత్ దెబ్బతిని పెట్టుబడికి తగిన ఫలితాలు రాకుండా రైతులు బాధపడే పరిస్థితి ఉంది . దానికి కూడా ప్రభుత్వం తరఫున కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది . సాయిల్ టెస్టింగ్ ల్యాబులు పెట్టాము . గత సంవత్సరం 3, 4 లక్షల సాంపుల్స్‌ను ఎనలైజ్ చేయగా, ఈ సంవత్సరం మూడున్నర లక్షల సాంపుల్స్‌ను ఎనలైజ్ చేయడం జరిగింది . ఇంకా 30 వేల శాంపుల్స్ ఎనలైజ్ చేయవలసి ఉంది . ఇక్కడ కూడా కొన్నిచోట్ల ఫంక్షనింగ్‌లో ఇబ్బంది ఉంది . ఏప్రిల్ మాసంలో వీటికి కూడా తీసుకుని తప్పనిసరిగా గ్రామాలలో రైతులకు తెలియజేసే విధంగా కార్యక్రమం తీసుకుంటాము . సాయిల్‌లో ఇటీవల గమనించినపుడు గత కొన్ని సంవత్సరాలుగా కెమికల్ ఫెర్టిలైజర్ వేస్తున్నాము, ఆర్గానిక్ మాన్యూర్ గాని గ్రీన్ మాన్యూర్‌గాని వేయడం మర్చిపోతున్నాము . ఫెయిల్ అయినప్పుడు పెద్ద క్యాంపయన్ చేస్తున్నాము . అట్లాగే ఫస్ట్ టైం గ్రీన్ మాన్యూర్‌ను పెద్దఎత్తున ఇవ్వడం జరిగింది . నాలుగువే ల క్వింటాలు ఇచ్చాము . దీనిని 15 వేల క్వింటాలకు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము . టాప్ సాయిల్ ఏర్పడడానికి కొని వేల సంవత్సరాలు అవుతుంది . అటువంటిది వరదల వలన ఎరోడ్ అవుతోంది . అందువలన ముఖ్యమంత్రిగారు అత్యధిక సంఖ్యలో వాటర్‌షెడ్ కార్యక్రమాలు తీసుకుని సాయిల్ కన్సర్వేషన్ మాయిశ్చర్ కన్సర్వేషన్ నీరు మీరు కార్యక్రమం తీసుకుని రెయన్‌వాటర్‌ను హార్వెస్ట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము . విత్తనాలు గత సంవత్సరం ఈ సంవత్సరం కూడా 12 . 67 లక్షల క్వింటాళ్లు పొసెషన్ చేశాము . ఫౌండేషన్ సీడ్ చిన్న చిన్న ప్యాక్‌లలో 29 . 41 వేల క్వింటాలు ప్యాడీ ఇచ్చాము . పల్సెస్ కూడా ఇస్తున్నాము . సెంట్రల్ గవర్నమెంట్‌ను కూడా సీడ్‌కు ఒక ఎమెండ్‌మెంట్ తేవాలని కోరాము . దీంట్లో మార్పు చేయవలసిన అవసరం ఉంది . సెంట్రల్ గవర్నమెంట్ చేయాలి . అది వచ్చే లోపల రైతుల ప్రయోజనాలు కాపాడడం కోసం To make the seed producer more accountable and responsible memorandum of understanding with seed companies ఇది కూడా ఆలోచన జరిగింది . వారితో చర్చలు చేశాము . లా డిపార్ట్‌మెంట్‌నుండి ఒపీనియన్ తీసుకున్నాము . త్వరలో ఎంఒయు తీసుకోబోతున్నాము . వారి దగ్గర నుండి సీడ్ కొన్న తరువాత జెర్మినేషన్‌లో తప్పు వచ్చినా, ప్రొడక్టివిటీలో తప్పు వచ్చినా చెయాల్సిన కల్టివేషన్ ప్రాక్టీసెస్ సక్రమంగా ఉన్నపుడు వారు ఇచ్చిన సమాచారానికి భిన్నంగా ఈల్డ్ రిడక్షన్ వుంటే అతనికి కాంపెన్సేషన్ వచ్చేవిధంగా చేశాము . ఇప్పుడు ఉన్న సీడ్ యాక్ట్ లో We cannot compel them to pay compensation. కేవలం కన్‌జ్యూమర్ ఫోరం ద్వారా వెళ్లి న్యాయం పొందాలి తప్ప నేరుగా అవకాశం లేదు . వారు వ్యాపారం చేస్తారు కాబట్టి మనం కొన్ని కొన్ని సందర్భాలలో ఏమీ చేయలేని పరిస్థితి వుంటుంది . ఇక్కడ ఉన్న జాయింట్ కమీషనర్, అగ్రికల్చర్, కొన్ని సందర్భాలలో వారిని పిలిపించిన సందర్భం ఉంది . వరంగల్ జిల్లాలో ఎస్ఎల్ 35 సీడ్ సరిగా రాలేదని రైతులు నష్టపోయిన పరిస్థితి వుంటే దానిపై ఎగ్జామినేషన్ చేయించి రు 2 కోట్ల 25 లక్షలు For the first time in the history of Independent India at no other place it is given. అంత పెద్దమొత్తంలో కాంపెన్సేషన్ ఎక్కడా ఇవ్వడం జరగలేదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ప్రస్తుతం ఉన్న సీడ యాక్ట్ ప్రకారం ప్రైవేటు సీడ్స్ కంపెనీ వారి సేల్స్ ఆపడానికి వీలులేదు . కాని ఇక్కడ వున్న కమీషనర్ ఒక పద్ధతిపెట్టి ప్రత్యేకించి యూనివర్సిటీలో పరీక్షించడానికి ఒక స్పెషల్ కమిటీని పెట్టి వారు అంగీకరించిన తరువాత అమ్మాలి, లేకపోతే లేదని నియంత్రణ చేయడం జరిగింది .

సా.5.50

అట్లాగే ఈ సంవత్సరం 10,529 శాంపుల్స్‌ను ఎనలైజ్ చేస్తే, 762 శాంపిల్స్ సబ్ స్టాండర్డ్‌గా వున్నాయని వచ్చింది. దానిపైన చర్యలు తీసుకుంటూ కొన్నిటిని మూసివేయాలని కూడా నిర్ణయించడం జరిగింది. అట్లాగే, కొన్ని కొన్ని సందర్భాలలో

లారీలలో ట్రాన్స్‌పోర్ట్ గురించి సమాచారం రాగానే ఇమ్మీడియట్‌గా అక్కడకు వెళ్లి, వాటిని బయటకు తీసి, పరిశీలన చేసి, ఆపివేయించడం జరిగింది. ఈ విధంగా రైతులకు సీడ్స్ అందించడానికి చర్యలు తీసుకున్నాము. అట్లాగే, 17.57 లక్షల టన్నుల ఫెర్టిలైజర్స్‌ను కూడా పొసెస్ చేయడం జరిగింది. అట్లాగే, 12054 ఫెర్టిలైజర్ శాంపుల్స్‌ను ఎనలైజ్ చేయడం జరిగింది. అలా చేస్తే, 60 మాత్రం నాన్ స్టాండర్డ్ అని వచ్చింది.

పెస్టిసైడ్స్ విషయంలో వీలైనంత వరకూ కెమికల్ పెస్టిసైడ్స్ వినియోగం తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నాము. 9026 శాంపుల్స్ ఎనలైజ్ చేస్తే 85 శాంపుల్స్‌లో నాన్ స్టాండర్డ్ అని రావడం జరిగింది. చంద్రబాబు నాయుడుగారు వచ్చిన తరువాత, రైతులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ పెట్టి, రైతులలో అవేర్‌నెస్ తీసుకొచ్చి, అధికంగా కెమికల్ పెస్టిసైడ్స్‌ను వాడడంవల్ల రెసిడ్యూస్ మిగిలిపోయి, ఆ క్వాలిటీ తక్కువగా వుండి, మనం అమ్ముకునేటపుడు ఇబ్బంది అవుతుందని చెబితే, కొద్దికొద్దిగా దానిని క్యాచ్ చేస్తున్నారు. ఇంతకు ముందు 17957 టన్నుల వినియోగం వుంటే, ఇప్పుడు అది 4000 టన్నులకు తగ్గిపోయింది. ఇంకా ఫర్దర్‌గా తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నాము.

మా కమీషనర్ ఆఫ్ అగ్రికల్చర్, వ్యవసాయ శాఖ తీసుకున్న చాలా అగ్రెసివ్ మెజర్స్ వల్ల ఈ పెస్టిసైడ్స్ తయారు చేసే కంపెనీల సంఖ్య కూడా 88 నుంచి 42కు తగ్గిపోవడం జరిగింది. అట్లాగే ఇంకా సమర్ధవంతమైన చర్యలను తీసుకుని, మార్కెట్‌లోకి రావడానికి వీలు లేనంతగా ప్రివెంట్ చేయడానికి హైదరాబాదులో కోడింగ్ సెంటర్స్‌ను ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. కంపెనీ తయారు చేసిన తరువాత అందులో శాంపిల్స్‌ను ఇందులో పెట్టి ఎగ్జామిన్ చేయడం జరుగుతుంది. లేకపోతే అక్కడకు వెళ్లిపోయిన తరువాత కొన్ని చోట్ల శాంపుల్ తీస్తారు, కొన్ని చోట్ల తీయకపోవచ్చు. తీయకపోతే అమ్ముడుపోతాయి, రైతు నష్టపోతాడు. అటువంటివి జరగకూడదనే ఉద్దేశ్యంతో కృషి చేస్తున్నాము.

14 జీవన యంత్ర ప్రయోగశాలల్లో మేము పెద్ద ఎత్తున ట్రైకో డెర్మా విర్డీ, ఎం.పి.వి. వైరస్‌ను రైతులకు అందజేస్తున్నాము. ఐ.పి.ఎం. ప్రాక్టీసెస్ గురించి విస్తృతంగా చెప్పడం కోసం, గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 335 ఫార్మర్స్ ఫీల్డ్ స్కూల్స్‌ను నిర్వహించాము. అది చాలా మంచిఫలితాలను ఇస్తోంది. క్రాప్ సీజన్‌లో 30 మంది రైతులను ఒక రోజు ఫీల్డ్‌లోకి తీసుకెళ్లి కూర్చోబెట్టి విడమరచి చెబుతూ వుంటే వారు చాలా చక్కగా అర్థం చేసుకుంటున్నారు. ఆ చుట్టుప్రక్కల ఊళ్లలో కూడా ఫలితం బాగా కనపడుతోంది. రబీ సీజన్‌లో కూడా 716 ఫీల్డ్ ఫార్మర్ స్కూల్స్‌ను ఆర్గనైజ్ చేసాము. వచ్చే ఖరీఫ్‌లో మండలానికి ఒకటి పెట్టుకోవాలనే నిర్ణయం తీసుకున్నాము. ఆ రకంగా చేస్తున్నాము.

అట్లాగే మొన్న అనంతపురం జిల్లాలో బడ్ నెక్రోసిస్ కనిపించినపుడు, మన హౌజ్‌లోనే ముఖ్యమంత్రిగారు చెప్పిన దరిమిలా 3.73 లక్షల లీటర్ల మోనోక్రోటాఫాస్ కూడా రైతులకు అందజేయడం జరిగింది. అట్లాగే, అంతకు ముందు సంవత్సరంలో అంటే, 1994-95లో కేవలం రు.2000 కోట్లు వ్యవసాయ రంగానికి రుణ పరపతి సౌకర్యం లభిస్తూ వుంటే, దానిని ఈ సంవత్సరం రు.6000 కోట్లకు పెంచాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పుడు ఖరీఫ్ నాటికి రు.3337 ఇవ్వడం జరిగింది. అట్లాగే, 3,08,000 మంది ఫార్మర్స్‌కు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పరిధిలో వుండే ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్స్‌లో జరిగే శిక్షణా కార్యక్రమాలలో 15000 ఆన్ ఫార్మింగ్ ఎక్స్‌టెన్షన్ డిమాన్‌స్ట్రేషన్స్‌ను 1999-2000 సంవత్సరంలో డిమాన్‌స్ట్రేట్ చేసాము. ఈ సంవతరం 11743 ఆర్గనైజ్ చేసాము. అట్లాగే, గ్రామాలలో 21124 బ్లాక్ బోర్డులను పెట్టాము. మాకు తక్కువ స్టాఫ్ వున్నారనే విషయం దాచవలసిన అవసరం లేదు. ఈనాడు మనకు అవసరమై, తక్కువ పడ్డ స్టాఫ్‌ను కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకుంటున్నాము. వున్న వారిని సమర్ధవంతంగా వినియోగించుకోవలసిన అవసరం వుంది.

అందుకని ప్రతి ఊరూ వెళ్లి అక్కడ బ్లాక్ బోర్డ్ మీద అప్పుడు వున్న క్రాప్, దానికి చేయవలసిన పనులు ఏమిటి, నెక్స్ట్ టైమ్ ఎప్పుడు వెళతారు అనేది అక్కడ వ్రాస్తే ముందుగానే రైతులకు ఫలానా ఎ.ఒ. కాని, ఎ.ఇ.ఒ. కాని అక్కడకు వస్తాడని తెలిసేలా చేసాము. ఆ కార్యక్రమం బాగా నడుస్తోంది. 24000 రైతు మిత్ర ఫార్మర్స్ క్లబ్స్‌ను ఆర్గనైజ్ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో క్రాపింగ్ ఇన్‌టెన్సిటీ కూడా పెంచవలసిన అవసరం వుంది. ఈ రోజు మన రాష్ట్రంలో 130 శాతం వుంది. పంజాబులో 180 శాతం, తమిళనాడులో 155 శాతం వున్నాయి. మనం కూడా ఆ మేరకు పెంచుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యంగా రెయిన్ ఫెడ్ ఫార్మింగ్‌కు కూడా చాలా ఇంపార్టెన్స్ ఇస్తున్నాము. మన ముఖ్యమంత్రిగారు కూడా లోగడ చెప్పారు. అనంతపురం జిల్లా చాలా పెద్ద జిల్లా. చాలా లోయస్ట్ రెయిన్ ఫాల్. నెక్స్ట్ టు జెయిసామీర్. కాని ఆ జిల్లాకు మనం వెళ్లి చూస్తే, గట్లు తీసివేసారు. వేరుశనగ మీద వుండే వ్యామోహంతో గట్ల క్రింద వుండే భూములలో కూడా పంట పండించుకోవాలనేది ఒకటయితే, గట్ల బారున చాలా ఎక్కువ దూరం, ట్రాక్టర్ వెళ్లాలనే ఉద్దేశ్యంతో గట్లు తీసేసారు.

అందువల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చినపుడు పైన వుండే టాప్ సాయిల్ ఎరోడ్ అయిపోతుంది. చాలా బలమైన సారం పోతుంది. అందుకని కంటూర్ బండింగ్ వేసుకోవాలి, కంటూర్ క్రాపింగ్ కూడా వేసుకోవాలని ముఖ్యమంత్రిగారు లోగడ చెప్పారు. దానిని పెద్దఎత్తున ప్రచారంలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలాగే డైవర్సిఫికేషన్ కూడా అవసరం. అనాదిగా వేసుకునే పంటలన్నీ మానెయ్యలేము కాని, టు సమ్ ఎక్స్‌టెంట్ డైవర్సిఫికేషన్ రావాలి. కాష్ క్రాప్స్ ఎక్కువ ఆదాయాన్నిచ్చే పంటలు. మెడిసినల్, ఏరోమాటిక్ పంటలను కూడా పెంచుకోవలసిన అవసరం వుంది. వాటికి ఈనాడు ప్రపంచంలో చాలా డిమాండ్ వుంది. ఎందుకంటే, ఇతర దేశాలలో చాలా మటుకు అలోపతి మెడిసిన్స్ నుంచి ఇతర మెడిసిన్స్ వైపు వెళుతున్నారు. వాటికి మంచి డిమాండ్ రాబోతోంది.

అలాగే మెకనైజేషన్‌ను ఎంకరేజ్ చేయవలసిన అవసరం వుందని ప్రభుత్వం అనుకుంటోంది. ఎందుకంటే చాలా మంది స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్. ఈ రోజు ప్రతి ఒక్క స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్ ఎద్దు, నాగలి పెట్టుకునే పరిస్థితులు లేవు. ట్రాక్టర్ కావాలి. కాబట్టి సకాలంలో రైతులకు పనులు వుండగానే విత్తనాలను నాటుకోవాలనుకున్నపుడు మెకనైజేషన్ ఈజ్ మస్ట్. అట్లాగే ఫిజికల్ డ్రెజరీ కూడా తగ్గించడానికి, అగ్రికల్చర్‌లో ఎఫిషియన్సీని ఇంప్రువ్ చేయడానికి మెకనైజేషన్ కొంతమేరకు జరగవలసిన అవసరం వుంది. అందుకని ఫస్ట్ టైమ్, రు.3.3 కోట్లు సబ్సిడీ ఇచ్చి, రు.11.50 కోట్ల విలువైన మెషినరీ కాని, ఇంప్లిమెంట్స్ కాని, టూల్స్ కాని రైతులకు అందించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

అట్లాగే రైతులకు నిలువ సౌకర్యం చాలా అవసరం. ఈ సంవత్సరం అడక్వేట్ స్టోరేజ్ లేకపోవడం వల్ల ఏరకమైన ఇబ్బందులను చూసామో సివిల్ సప్లయ్స్ మినిస్టర్‌గారు చెబుతారు. గోదాములలో ఖాళీలు లేక ఇబ్బంది అయిపోయింది. దానిని ఇంప్రూవ్ చేయాలని అనుకుంటున్నాము. మన ప్రభుత్వం వ్యవసాయదారులు పండించిన అనేకరకాలైన పంటలకు మార్కెటింగ్ కల్పించడంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాము. అది ఆ మినిస్టర్‌గారు చెబుతారు. ప్రపంచంలో అత్యధికంగా చిల్లీస్‌ను పండంచేది భారత దేశం. భారతదేశంలో అత్యధికంగా పండించేది ఆంధ్ర రాష్ట్రం. కాని మన దేశం నుంచి ఎగుమతి అయ్యేది చాలా తక్కువ. ఎందుకంటే, 20 సార్లు, 25 సార్లు కెమికల్ పెస్టిసైడ్స్ కొడుతున్నారు. అందువల్ల దాంట్లో రెసిడ్యూస్ మిగిలిపోయి, ఇతర దేశాలలో వాటిని యాక్సెప్ట్ చేయని పరిస్థితులు వస్తున్నాయి. అందువల్ల మేము దీనిని పెద్దఎత్తున తీసుకువెళ్లాలని అనుకుంటున్నాము. ఎందుకంటే, మన ప్రాడక్ట్ కేవలం మన కంట్రీలోనే కాకుండా బయటకు కూడా ఎక్స్‌పోర్ట్ చేయగలిగితేనే బెటర్ ప్రైసెస్ వస్తాయి.

అట్లాగే పోస్ట్ హార్వెస్ట్ లాసెస్‌ను కూడా మినిమైజ్ చేయాలని అనుకుంటున్నాము. కూరగాయలు, పళ్లు వంటి పెరిషబుల్ గూడ్స్ విషయానికి వస్తే, ఇందాక అరుణ గారు మాట్లాడుతూ, మదనపల్లి ఏరియాలో, టొమాటోలు 30 పైసలు, 40 పైసలకు ఒక

కె.జి. అమ్మాలి వస్తోందని అన్నారు. నిజమేనమ్మా. కొన్ని చోట్ల రు.2/-, రు.3/- కూడా వుంది. కాని విషయం ఏమిటంటే దీనికి ప్రాసెసింగ్ యూనిట్స్ పెద్దఎత్తున రావాల్సి వుంది. అందుకని మొన్ననే ఒక మీటింగ్ పెట్టుకున్నాము, 23వ తారీఖునాడు ఒక మీటింగ్ పెట్టుకుంటున్నాము. ఈ ప్రాసెసింగ్ యూనిట్స్ వారిని, రైతులను పిలిచి, ఆయా ప్రాంతాలలో బాక్‌వర్డ్ అండ్ ఫార్‌వర్డ్ లింకేజెస్‌ను టై అప్ పెడితే తప్ప రైతుకు రెమ్యూనరేటివ్ ప్రైసెస్ వచ్చే అవకాశం వుండదు.

ముఖ్యంగా పెరిషబుల్ గూడ్స్ విషయంలో అక్కడ పండించే రైతుకు, కొనుక్కునే వినియోగదారుడికి కూడా సరసమైన ధరలు వచ్చేందుకు 96 రైతు బజార్లను ఏర్పాటు చేస్తే, వారం, వారం కొన్ని లక్షల క్వింటాళ్ల వెజిటబుల్స్ అమ్ముడు పోతున్నాయి.

అధ్యక్షా,ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు రైతులను ఆదుకోవడానికి, తిరిగి అతను నెక్స్ట్ పంట వేసుకోవడానికి ఇన్‌పుట్ సబ్సిడీని మా ప్రభుత్వం ఇస్తున్నది. 1998-99లో రు.65.00 కోట్లను ఇవ్వడం జరిగింది. 1999-2000 లో రు.158 కోట్లను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇచ్చాము. అంతకు ముందు హెక్టారుకు రు.625 వుండేది, దానిని చంద్రబాబు నాయుడు గారు రు.1000 నుంచి రు.1250 లకు పెంచడం జరిగింది. ప్యాడీ, రెడ్‌గ్రామ్‌కు రు.1000, అట్లాగే గ్రౌండ్‌నట్‌కు, కాటన్‌కు రు.1250 ఇవ్వడం జరిగింది.

అట్లాగే పంటల బీమా పథకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తూ, 1996-97లో రు.82.00 కోట్లు పంటల బీమా పథకం క్రింద, ఇన్‌డెమ్నిటీ వచ్చే విధంగా చేసాము.
సా. 6.00

1997-98వ సంవత్సరములో రూ. 82 కోట్లు, 1998-99వ సంవత్సరములో రూ.29 కోట్లు, రెండువేల సంవత్సరంలో రూ. 102 కోట్లు రైతులకు ఇండెమినిటీ వచ్చేట్లు కృషి చేశాము. అలాగే ఈ ఖరీఫ్ సీజను నుండి 'నేషనల్ కృషీ భీమా యోజన' అనే క్రొత్త పథకం పెట్టారు. అది మన రాష్ట్రములో కూడా అమలౌతోంది. రాష్ట్రములో డిఫరెంట్ ఫార్మింగ్ సిట్యుయేషన్స్‌కి అనుకూలంగా అక్కడున్న భూమి, నీటి వనరులు, క్లైమెటిక్ కండీషన్స్‌ని దృష్టిలో పెట్టుకొని ఆయా ప్రాంతాలలో అక్కడ పండిస్తున్న పంటల్లో మాగ్జిమం పొటెన్షియల్ ఈల్డ్ ఎంతవరకు వస్తుందో చూసి, గ్యాప్ ఉంటే ఎట్లా భర్తీ చేయాలని మా శాఖ కాంక్రీట్‌గా ఒక యాక్షన్ ప్లాన్ పెట్టుకొని, రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేసుకొని ముందుకు తీసుకు వెళుతోంది. హార్టీ కల్చర్ విషయంలో చాలా అంశాలు చెప్పడం జరిగింది. హైదరాబాద్‌లో బయో టెక్నాలజీ సెంటర్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో, 1.4 మిలియన్‌ల టిస్యూ కల్చర్ ప్లాంట్స్‌ని తయారు చేయడం జరుగుతోంది. లీఫ్ ఎనాలిసిస్ ల్యాబ్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత ఆయన ప్రత్యేకించి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రజలలో హార్టికల్చర్ పట్ల ఆసక్తిని కలిగించాలని, హార్టీకల్చర్ షో అనీ, నర్సరీ మేళా అనీ కొన్ని కార్యక్రమాలు ఆర్గనైజ్ చేస్తుంటే వేలాది మంది వచ్చి చూసి మొక్కలను కొనుక్కొని వెళుతున్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణాల్లో వీటిని ఆర్గనైజ్ చేయడం జరిగింది. భవిష్యత్తులో తిరుపతి, వరంగల్ కర్నూలు జిల్లాలో కూడా పెట్టాలని ఆలోచిస్తున్నాము. మ్యాంగోస్, గ్రేప్స్, పూలు తదితరాల ఎక్స్‌పోర్టు లను పెంచాలని ప్రయత్నం చేస్తున్నాము. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ చైన్‌ని అభివృద్ధి చేయాలని అనుకొంటున్నాము. కొంత మంది సభ్యులు కాంట్రాక్ట్ ఫార్మింగ్, కార్పోరేట్ ఫార్మింగ్ గురించి చెప్పారు. మన రాష్ట్రములో దేశములో నూటికి 80 శాతం మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్నారు. వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. Adequate credit in time లభ్యం కావడం లేదు. చాలా హై రేటాఫ్ ఇంట్రస్ట్‌కి అప్పు తెచ్చుకొంటున్నాడు. ఈ పరిస్థితుల్లో అతను పండించిన పంటని కొనుగోలు చేసే వాడు ఉండాలి. ఒక ప్రాసెసింగ్ యూనిట్‌ని పెట్టి వాడికి ఫ్రూట్ తదితరాల ప్రొడక్టులు రావాలి. అగ్రికల్చరల్ ప్రొడక్ట్స్ అన్నీ వాటికి రావాలి. ఆ tie-up backward-forward linkage ఏర్పాటు చేయాలి. ఇదేమి క్రొత్త కాదు. షుగర్ కేన్ పరిశ్రమల్లోనూ, ఆయిల్ పామ్ పరిశ్రమల్లోనూ జరుగుతూ ఉంటుంది. ఏ.వి.థామస్ అనే సంస్థ అనంతపూర్ లో పండించిన బంతిపూలను కొంటోంది. అలాగే చిల్లీస్‌ని కూడా కొంటోంది. పంజాబులో పెప్సీ వారు టమాట యూనిట్ పెట్టారు. Concept is not wrong. Contract farming అనేది ఒక పెద్ద భూతం అని ఆలోచించడం కరెక్ట్ కాదు.

డబ్ల్యు.టి.ఓ. ఏర్పడిన పరిస్థితుల్లో మన హైదరాబాద్‌లో కానీ, చిన్న చిన్న పట్టణాల్లో కానీ, అమేరికా నుండి వచ్చిన ఫ్రూట్ జ్యూస్ వస్తే, ఇక్కడ ఫ్రూట్స్‌ని పండించే రైతుల పరిస్థితి ఏమౌతుంది. ఇప్పటికే రైతులు చాలా సఫరౌతున్నారు. పండించిన పంటకి ఇక్కడ కూడా ప్రాసెసింగ్ జరగాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్దేశ్యముతోనే డైరెక్ట్ ఫార్మింగ్‌కి వెళుతున్నాము. ఎవరైనా ముందుకు వస్తే మేము మధ్యలో ఉండి ఫెసిలిటేటరీ రోల్ ప్లే చేసి, వారికి వీరికి ఒక మీటింగ్ ఏర్పాటు చేసి వీరి నుండి టెక్నాలజీ ఇన్‌పుట్స్‌ని, ఆ పండించే రైతులకు అందజేసి input at a pre-determined price మీరు చెప్పిన కల్టివేషన్ ప్రాక్టీసు వారు చేసి అందించే కార్యక్రమమే తప్ప మరొకటి కాదు. కుప్పం ప్రాజెక్టు గురించి చెప్పారు. ఇది మూడు ఫేజేస్‌లో జరిగింది. ఫస్ట్ ఫేజ్‌లో 200 ఎకరాలు, సెకండ్ ఫేజ్‌లో 1600 ఎకరాలు, థర్డ్ ఫేజ్‌లో 10 వేల ఎకరాలు జరిగింది. ఇజ్రాయిల్ దేశంలో సారవంతమైన భూమి తక్కువ , నీటి శాతం తక్కువ. In spite of those drawbacks- వారు నీటిని ఎంతో ఎఫిషియంట్‌గా వాడుకొంటూ ఎడారుల్లో కూడా వారి ప్రజలకు కావాల్సిన ఉత్పత్తులను వారు ఉత్పత్తిచేసుకోవడమే కాకుండా, ఇతర దేశాలకు అందించడానికి అనేక వ్యవసాయోత్పత్తులు, హార్టీకల్చర్ ఉత్పత్తులు బ్రహ్మాండముగా పండిస్తున్నారు. That technology, that way to conserve water to use it very efficiently and to get higher income ఆ ప్లాస్టిక్ కల్చర్, తదితరాలు ఉపయోగించడం ద్వారా అక్కడ ప్రయత్నం చేయడం జరిగింది. మొదట కొన్ని గట్లు తీసేసి కలెక్ట్ చేయడం జరిగింది. ఇన్వెస్ట్‌మెంట్‌ని ఇక్విప్‌మెంట్ పై పెట్టడం జరిగింది. సోదరి మాట్లాడుతూ, మొత్తం ఒక్క సంవత్సరానికే లెక్క కట్టి 5 లక్షలు అయ్యిందని చెప్పడం సరైంది కాదు. ఆ మిషనరీని 20 సంవత్సరాలు వాడుకోవచ్చు. దీనిపై 20సంవత్సరాలు లెక్కకట్టి కాస్ట్ పర్ ఏకర్ మనం చేసుకోవాలి. ఆ తరువాత 16 వందల ఎకరాలకు ఎవరి గట్లు వారు ఉంచుకొని, రైతులకు ఉన్న బోర్సుని ప్రక్కన ఉన్న రైతలు ఉపయోగించే విధంగా 10 వేల ఎకరాలు కూడా వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించి సేవలు అందించే విధంగా చేసిన ఫలితంగా బ్యాంకులు కూడ దానిని ఎమోర్టైజేషన్ చేస్తున్నారు. మొదటి ఫేజ్‌లోనైతే 20వేల287 అయ్యింది. ఫస్ట్, సెకండ్ మరియు థర్డ్ ఫేజస్‌లో లెక్క వేస్తే 1260 రూపాయల చొప్పున పడింది. ఫస్ట్ ఫేజ్‌లో అమలు చేసింది తరువాత అన్నిటికి అమలు చేస్తున్నారనేది సరైనది కాదు. అక్కడ నీటిని అంతా ఒక చెరువులో తీసుకొని, పంపు చేశారు. ఇప్పుడు అట్లా కాకుండా వేరు వేరు చోట్ల ఉన్న వాటర్‌ని డైరెక్ట్ సోర్సుని వినియోగించుకొన్నట్లు చేసుకొని మొదట దీంట్లో ఉన్న అనుభవాన్ని వినియోగించడం జరిగింది. ఈ రోజు bankable project తక్కువ పెట్టుబడితో సత్ఫలితాలను, ఎక్కువ ఆదాయాన్ని పొందే విధంగా ఇక్కడ తీసుకోవడం జరిగింది. 1999-2000 సంవత్సరానికి మా అగ్రికల్చర్ యూనివర్శిటీకి అత్యున్నతమైన విద్యా ప్రమాణాలు నిర్వర్తన అవార్డు అందుకొంది. ఆ కార్యక్రమములో పాల్గొన్నందుకు నాకు సంతోషం కలిగింది. అగ్రీ బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సుని కూడా పెట్టడం జరిగింది. అధికదిగుబడినిచ్చే వంగడాలను రూపొందిస్తున్నాము. ఫౌండేషన్ సీడ్ సప్లయి చేస్తున్నాము. మంచినీటితో ముత్యాలు సాగు చేసే టెక్నాలజీని ఇవాల్యు చేశాము. రాష్ట్రములో ఇప్పటి వరకు ''అన్నదాత'' రైతు కార్యక్రమం ఈనాడు టెలివిజన్‌లో ప్రసారమౌతోంది. వారు కొన్ని కార్యక్రమాలు కావాలంటే కోఆర్డినేట్ చేసి ఇస్తున్నాము. రాబోయే కాలంలో అవసరమైన మేరకు కాంట్రాక్ట్ బెసిస్‌పై అగ్రికల్చర్ ఆఫీసర్లను, టెస్టింగ్ ల్యాబ్స్‌లో కావాల్సిన టెక్నీషియన్స్‌ని , గ్రాడ్యుయేట్స్ ఇన్ అగ్రికల్చర్ మరియు డిప్లమా హోల్డర్స్‌ని తీసుకోవాలని అనుకొంటున్నాము. 'సి' మరియు ' కె.యు' బ్యాండ్స్ ద్వారా వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలును తీసుకొంటున్నాము. దానికి కావాల్సిన సాఫ్ట్‌వేర్‌ని వారు తయారు చేస్తున్నారు. కిసాన్ మేళా లను రెవెన్యూ స్థాయిలో నిర్వహిస్తున్నారు. ప్రపంచములో హైబ్రీడ్ రైస్‌ని చైనా దేశం పండించగా, మన దేశములో మన వ్యవసాయ విశ్వ విద్యాలయము మొదట ప్రొడ్యూస్ చేసిందని తెలియజేస్తున్నాను. మార్కెటింగ్ శాఖలో 293 మార్కెటు కమిటీలు పనిచేస్తున్నాయి. 863 మార్కెటు యార్డులు ఉన్నాయి. రెండు వందల కోట్ల రూపాయల ఆదాయానికి సంబంధించిన 5.65 మెట్రిక్ టన్నుల సామర్ధ్యం ఉన్న 1226 గోడౌన్‌లు మన రాష్ట్రములో ఉన్నాయి. ఇంకా 48 క్రొత్తవి కడుతున్నారు. లింక్ రోడ్లను నిర్మాణం చేస్తున్నారు. కోల్డ్ స్టోరేజీలను కేంద్ర ప్రభుత్వం వారు కడతామని అన్నారు. కానీ, అక్కడ ఆర్థిక మంత్రి గారు ఎందుకు డిలే చేశారో తెలియడం లేదు. మన రాష్ట్రంలో డిలే కాకూడదని కోల్డ్ స్టోరేజీలను ఎంకరేజ్ చేయాలని 48 కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేశారు. అందులో 20 కి సబ్సిడీ రిలీజ్ చేశాము. మొత్తం మీద మన రాష్ట్రములో ఇంకా అదనముగా

91.700 మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజీ ఫెసిలిటీలు క్రియేట్ చేశాము. సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్, మార్కెటు కమిటీలు ఉన్నాయి. కంప్యూటర్ సౌకర్యాలు పెట్టాము.
సా.6.10

గత సంవత్సరం రూ. 34 కోట్లు రైతు బంధు పథకం క్రింద ఉపయోగిస్తున్నారు.
ఈ సంవత్సరం రూ. 100 కోట్లు కేటాయించారు. మొదటి మూడు నెలలకూ వడ్డీ లేనటువంటి అవకాశాన్ని ముఖ్యమంత్రిగారు రైతులకు కల్పించారు. అలాగే ప్రతి వారం లక్ష క్వింటాల్స్ కూరగాయలతో రైతు బజారులు వ్యాపారం చేస్తున్నాయి. 5,500 మంది రైతులు ప్రతిరోజూ సగటున అక్కడికి వస్తున్నారు. ఈ విధంగా మనం ఎన్నో కార్యక్రమాలను మన రాష్ట్రం లోని రైతులను ఆదుకొనడం కోసం వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుపోవడం కోసం in the adverse circumstances how best we can prepare our farmers అనే లైన్‌లో కృషిచేయడం జరుగుతోంది. దీనితోనే మొత్తం పని పూర్తి అయింది, యిక చేయవలసిన అవసరం లేదని నేను చెప్పడం లేదు. తప్పని సరిగా ముందుకు పోయే డైరెక్షన్‌లో చేస్తున్నాము. ముందు ముందు యింకా ఇతోధికమైన కార్యక్రమాలను తీసుకుని రైతులకు మెరుగైన సేవలను అందివ్వాలనీ, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులను, నాణ్యతగల ప్రొడక్ట్స్‌ని ఉత్పత్తి చేసి in this competitive world మనం సర్వైవ్ అవడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తూ, ఇటువంటి సందర్భాలలో మీ అందరియొక్క సహకారాన్ని అభ్యర్థిస్తూ, మా డిమాండును హృదయపూర్వకంగా బలపరచాలని కోరుతున్నాను. కట్ మోషన్స్‌కు సంబంధించి దీనిలో చాలా వరకు సమాచారాన్నివ్వడం జరిగింది. మీరు ప్రస్తావించిన కట్‌మోషన్స్‌ను కూడా నేను దృష్టిలో పెట్టుకున్నాను కనుక , గౌరవ సభ్యులు కట్‌మోషన్స్‌ను విత్ డ్రా చేసుకోవలసిందిగా హృదయపూర్వకంగా విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు :- అధ్యక్షా, అటవీ శాఖ డిమాండ్స్‌పై గౌరవ సభ్యులు రామకృష్ణారెడ్డి, నోముల నరసింహయ్య, ముత్యం రెడ్డి గారు అందరూ అనేక సూచనలు చేశారు. వాటితోబాటు విమర్శలూ చేశారు. వారిచ్చిన సూచనలలో చాలా భాగం మనం ఇప్పటికే అమలు చేస్తున్నాము. మిగిలిన వాటిని కూడా పరిశీలించి సమస్యలను పరిష్కరించి, అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మనకు పరిశ్రమలు, మనం నిర్వహిస్తున్న కార్యకలాపాలు అన్నీ కలసి ప్రకృతి వనరులపై కలిగే ఒత్తిడుల వల్ల అడవులు క్షీణిస్తున్నాయి . ఈ విషయం మన అందరికీ తెలుసు. అదే విధంగా ఉష్ణోగ్రత మూలంగాను, అతి వృష్టి, అనావృష్టి, నీటి కాలుష్యం, గాలిలో కాలుష్యం ఏర్పడుతున్నాయి. భూమి కోత, భూసారంలో కొరత యివన్నీ మానవ మనుగడకు ముప్పు తెచ్చిందని మనందరికీ తెలుసు. అందువల్ల అటవీ సంరక్షణకై ప్రాముఖ్యత ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ప్రణాళికలను తయారు చేసిన విషయం తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

అటవీ సంరక్షణ ప్రాముఖ్యతను గుర్తించిన మన ప్రియతమ నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రజల తోడ్పాటుతో అడవుల యాజమాన్య పద్ధతిలో వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేశారు. వన సంరక్షణ సమితులు పెద్ద ఎత్తున చేపట్టిన సంగతి మనందరికీ తెలుసు. అంతే కాకుండా మన రాష్ట్రంలో ఈ కార్యక్రమాల ద్వారా వచ్చే ఫలసాయం మొత్తం ఆ సభ్యులకు చెందే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది .

అంతేకాకుండా ఈ నేరాలు అరికట్టడంలో సహకరించే వన సంరక్షణ సమితి సభ్యులకు అపరాధ రుసుములో 50 శాతం వరకు వారికి యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని మనవి చేస్తున్నాను. అలాగే బీడీ ఆకుల సేకరణలో వచ్చే నిధులలో 50 శాతం వన సంరక్షణ సమితి సభ్యులకు యివ్వాలని ప్రభుతం నిర్ణయించింది. దేశంలోని భూభాగంలో కనీసం 33శాతం

అడవి వుండాలి. కానీ మన రాష్ట్రంలో 23 శాతం మాత్రమే వుంది. మిగిలిన ప్రాంతం అంతా కలసి బంజరు భూమి, చెట్లు లేకుండా వున్నాయి. చాలా వరకు పేద వారు వ్యవసాయం కొరకు అడవులను ఆక్రమించుకున్న సంగతి మనకు తెలుసు. వాటిని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిన సంగతి తమకు తెలియజేస్తున్నాను. ప్రజల సహకారంతో వారు ఆక్రమించుకున్న భూములలో చెట్లు పెంచడమనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

అటవీ ప్రాంతం 65 శాతం గిరిజన ప్రాంతంగా వుంది. అక్కడి గిరిజనుల అవసరాలను గుర్తించి , అటవీ ప్రాంతాలలో గిరిజనుల అవసరాలకై ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాము. మన రాష్ట్రంలో 6,706 వన సంరక్షణ సమితుల ద్వారా సుమారు 1600 లక్షల హెక్టార్ల అడవిని సంరక్షించే పద్ధతిని ప్రవేశపెట్టాము. గత సెప్టెంబరు వరకు వివిధ గ్రాంటుల ద్వారా రూ. 132. 74 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గత నవంబరు, డిసెంబరు నెలలలో 290 ప్రాంతాలలో వర్క్‌షాప్స్ నిర్వహించి సుమారు 35 వేల మంది ప్రజల అభిప్రాయాన్ని సేకరించి స్వర్ణాంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి ఒక పంచ వర్ష ప్రణాళికను తయారు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. దీనికోసం రూ.1,645. 95 కోట్ల ప్రణాళిక ఏర్పాటు చేశాము. ఇందులో 2000-01 సంవత్సరానికి రూ. 303.300 కోట్లు కేటాయించాలని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే ఈ స్కీములో 2000-01 లో ప్రజల భాగస్వామ్యంతో 1.50 లక్షల హెక్టార్లను అభివృద్ధి చేయడం కోసం నిర్ణయం తీసుకున్నాము. ఇందులో జంతు సంరక్షణ, వన సంరక్షణ, పరిశోధన, పచ్చదనం, పరిశుభ్రత, అటవీ సంరక్షణకు కూడా చోటు కల్పించడం జరిగింది. అంతేకాకుండా 2001-02 లో 1290 హెక్టార్లలో సుమారు రూ. 318 లక్షల అంచనాలతో తీర ప్రాంతాలలో మనం అభివృద్ధి చేస్తున్నాము. తుఫాను వచ్చినపుడు తీర ప్రాంతాలలో విపరీతమైన గాలులు రావడం , తీర ప్రాంతాల పంటలు , గ్రామాలు కొన్ని దెబ్బతినే పరిస్థితి వచ్చింది. అటువంటివి లేకుండా ఆ తీర ప్రాంతాలలో రుణాలు ఇవ్వాలని, తీర ప్రాంతాలలో వనాల అభివృద్ధి కోసం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది అమలు చేయడానికి కావలసిన చర్యలన్నీ తీసుకుంటున్నాము. అటవీ నిర్వహణ పథకం క్రింద అడవులను అభివృద్ధి పరచడానికి ప్రపంచ బ్యాంకు సహకారంతో అటవీ శాఖలో ఒక బృహత్తర అభివృద్ధి ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల ద్వారా తోటల పెంపకం, అటవీ పరిశోధన, జంతు పరిశోధన, శిక్షణ, వృక్ష వైద్యం అభివృద్ధి, శిక్షణ, గిరిజనాభివృద్ధి మొదలైనవి ముఖ్యంగా చేపట్టడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

1994 నుంచి గత సెప్టెంబరు నెలాఖరు వరకు అభివృద్ధి నిమిత్తం రూ. 364.90 కోట్ల ఈ ప్రాజెక్ట్‌కు ఖర్చు చేయడం జరిగింది. ఈ పథకం క్రింద ఎన్నో నూతన ప్రయత్నాలు చేయడం జరిగింది. దేశంలోనే కాదు ప్రప్రథమంగా మన రాష్ట్రంలో చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. అటవీ సంరక్షణ, అటవీ పంటలతోబాటు, అడవులను పెంచడానికి ప్రధాన బాధ్యత వహించవలసిన అవసరం వుంది.

ప్రభుత్వం అటవీ సంరక్షణకు ప్రాధాన్యం యిస్తుంది . అందుకోసం ప్రజలలో ఏర్పాటు చేసిన వన సంరక్షణ సమితులే కాకుండా అటవీ నిఘా విభాగాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ప్రత్యేక అటవీ సంస్థల ప్రధానాధికారే కాకుండా, ఒక అటవీ సంరక్షణాధికారి, 18 మంది ప్రత్యేక నిఘాధికారులు కూడా ఏర్పాటు చేశాము. అంతేకాకుండా జిల్లాలో ప్రతేకంగా 35 నిఘా దళాలను ఏర్పాటు చేయడం జరిగింది. వారికి కావలసిన వాహనాలు, వైర్‌లెస్ సెట్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అంతేగాక దొంగ కలపను పట్టించి యిచ్చిన వనసంరక్షణ సమితి సభ్యులకు వచ్చే అపరాధ రుసుములో 50 శాతం యివ్వాలని కూడా నిర్ణయించడం జరిగింది. అంతేకాకుండా స్మగ్లింగ్ చేస్తున్న వారిని గూర్చి , ఆ విషయాలను గూర్చి ప్రభుత్వానికి , డిపార్ట్‌మెంట్‌కు ఎవరైనా ఇన్ఫర్మేషను యిచ్చినట్లయితే వారికి ఇన్సెంటివ్ యివ్వడం కోసం సీక్రెట్ ఫండుగా రూ. 11 లక్షలను

ప్రభుత్వం కేటాయించడం జరిగింది. కలప దొంగ రవాణాను అరికట్టడం కోసం ఈ మధ్య జిల్లా అధికారుల ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అలాగే కలపను స్మగ్లింగ్ చేసే వారిపై వున్నటువంటి బెయిల్ వారెంట్‌ను, నాన్ బెయిలబుల్ వారెంట్ చేయాలనే ప్రయత్నాలు చేస్తున్నాము. అందుకు చట్టాలను త్వరగా తేవాలని ప్రయిత్నిస్తున్నాము. అదేవిధంగా జంతు సంరక్షణ కొరకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. మన రాష్ట్రంలో 15 శాతం అభయారణ్యాలుగా ఏర్పాటు చేయడం జరిగింది మనకు ఇప్పటి వరకు 21 అభయారణ్యాలు , 4 జాతీయ వనాలతోబాటు , 3 జంతు ప్రదర్శనశాలలు, 14 లేడి వనాలు ఏర్పాటు చేయడం జరిగింది. చిత్తూరు జిల్లాలో ఏనుగుల సంరక్షణ కోసం కౌండిన్య అనే అరణ్యాన్ని ఏర్పాటు చేశాము. అదే విధంగా హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నాలలో జూ లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి జూ కొరకు అడ్వయిజరీ క మిటీని ఏర్పాటు చేశాము. ఈ కమిటీలలో పత్రికా విలేఖరులతోబాటు మన శాసన సభ్యులను కూడా సభ్యులుగా వేయడం జరిగిందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

సా.6-20

అధ్యక్షా, నా ఆధ్వర్యంలో పర్యావరణాన్ని అధ్యయనం చేయడం కోసం ఒక కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అటవి ఉత్పత్తులు సేకరణకు ఒక పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గిరిజనులు ,ఇతర పేద ప్రజానీకం కోసం ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగింది. తెలంగాణా ప్రాంతంల్లో పేద ప్రజానీకం కోసం ముఖ్యంగా బీడి ఆకులసేకరణ పథకం చేపట్టడం జరిగింది. దీని కోసం సంవత్సరానికి 35 కోట్లరూపాయలు ఖర్చు చేయడం జరుగుతోంది. దీని ద్వారా కార్మికులకు వేసవి కాలంలో 50 రోజులు పని దొరుకుతుంది. అదే విధంగా బీడీలు కట్టడంలో సంవత్సరానికి 500 లక్షల పని దినాలు దొరుకుతున్నాయి. రాష్ట్రంలో గల వెదురు కార్మికులకు తక్కువ ధరకు వెదురు సరఫరా చేస్తున్నారు. మన రాష్ట్రంలో సుమారు 400 వెదురు సహకార సంఘాలు ఉన్నాయి వీరికి 1999-2000లో 36.36 లక్షల రూపాయల విలువ చేసే వెదురును సరఫరా చేయడం జరిగింది. 1998 నుంచి పచ్చదనం పరిశుభ్రం కార్యక్రమం ప్రవేశపెట్టిన సంగతి సభ్యులందరికి తెలుసు. ప్రతినెల మూడవ శనివారం ఈ కార్య క్రమం చేయాలని ప్రభుత్వం ప్రకటించిన సంగతి మీకు తెలుసు. గత సంవత్సరంలో అటవిశాఖ ద్వారా 15కోట్ల మొక్కలు పంపిణి చేశాము. ఈ సంవత్సరం 22 కోట్ల మొక్కలు పంపిణి చేయడం కోసం ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగింది. అడుగంటిపోతున్నటువంటి భూగర్భజలాలను పెంచడం కోసం ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో నీరు, మీరు కార్యక్రమం చేపట్టడం జరిగింది. అటవీ భూములలో నీటినిల్వలను పెంచడం కోసం 539 చెక్‌డ్యామ్ 69,200 హెక్టార్లో కాంటూర్ లైన్స్, 159 పర్కొలేషన్ ట్యాంక్‌లు, 54,340 రాక్‌ఫిల్ డ్యామ్‌లు నిర్మించామని మీద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను. ప్రభుత్వం జీవనవైవిద్యాన్ని సంరక్షించడానికి ప్రాధాన్యత ఇస్తున్నాము. పర్యావరణ పథకాల ద్వారా ఈ వైవిద్యాన్ని సంవరించడానికి వన్యప్రాణులను అభివృద్ధి చేయడానికి ఒక కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇప్పటివరకు 11 లక్షల అటవి భూముల్లో 35 వేల కుటుంబాలతో 251 ఎకో డెవలప్‌మెంట్ కమిటిలు ఏర్పాటు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో ఏన్నో రకాలైన ఔషధ మొక్కలు ఉన్నాయి ఈ మధ్యనే వాటిని సేకరించడం జరిగింది. ఔషధ మొక్కలను పెంపొందించాలనే ఉద్దేశ్యంతోటి వన సంరక్షణ సమితుల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

మన రాష్ట్రంలో అటవి భూముల్లో 12వేల హెక్టార్లలో ఈ మొక్కలను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మారుతున్నకాలంతోబాటు ఆఫీసర్సుకు పరిశోధన మరియు శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశ్యంతోటి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అటవి ఉమ్మడి యాజమాన్యాల పద్దతి లో శిక్షణ ఇచ్చే ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగింది. నారుమళ్ళు, తోటలపెంపకంలో కొత్త పద్దతులు, వృక్ష మరియు జంతువైవిద్యం ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ ఆధునిక అటవి శాస్త్రంలో కొత్త పద్దతులను ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రంలో తిరుపతి, వరంగల్, రాజమండ్రీలలో ఈ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అవేకాకుండా హైద్రాబాదులోను, ఖమ్మం జిల్లా ఇల్లందులోని ప్రత్యేక అటవి శిక్షణాసంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో అటవి సంరక్షణ , ఉత్పత్తి పెంచే ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకం చేపట్టం జరిగింది. రాష్ట్రంలో ఈ అడవులు , వాటి ఉత్పత్తులు తరిగిపోకుండా రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేయాలని తమరి ద్వారా గౌరవ సభ్యులకు

మనవిచేస్తున్నాను. అటవి సంపదను ఒక సంపద క్రింద కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఉపయోగించడం ఎంతో ముఖ్యమని మానవ మనుగడకు ఈ పర్యావరణ పరిరక్షణ ఆధారపడి ఉంది. ఈ బాధ్యతను ప్రజలందరూ స్వీకరించాలని ఈ సందర్భంలో తమరి ద్వారా మనవిచేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ప్రజలతోబాటు సభ్యులు అందరూ పాల్గొని అడవులను రక్షించడానికి అందరూ ఏకంకావలసిందిగా మీద్వారా కోరుతున్నాను. సభ్యులు అనేక సూచనలు ఇవ్వడం జరిగింది . వాళ్లు ఇచ్చిన సూచనల ప్రకారంగా వారికి సమాధానం చెప్పడం జరిగింది. ఈ అటవీ డిమాండును ఏకగ్రీవంగా ఆమోదిస్తూ వారు ఇచ్చిన కట్‌మోషన్సు విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, డా.చిన్నారెడ్డిగారు, రామకృష్ణారెడ్డిగారు, నోముల నరసింహయ్యగారు, గల్లా అరుణకుమారిగారు, ముత్యంరెడ్డిగారు, పాపారావుగారు ఈ సబ్జెక్టు గురించి మాట్లాడినందకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. దాదాపు 679 కోట్ల రూపాయలు ఈ నాడు మీతో పాస్ చేయిస్తునందున అన్నీ విషయాలు తెలియచెప్పవలసిన బాధ్యత నా మీద ఉన్నది. ఈ నాడు ఆహారం, పౌరసరఫరాలు, వినియోదారులు, తూనికలు కొలతలు శాఖ క్రింద ఈ క్రింది కార్యక్రమాలను మేము నిర్వహిస్తున్నాము. ఆహారధాన్యాల సేకరణ, ప్రజాపంపిణీ వ్యవస్థ క్రింద నిత్యావసర వస్తువుల పంపిణీ, నిత్యావసర వస్తువుల చట్టం నియంత్రణ, ఉత్తర్వులు అమలు, 1986 వినియోగదారులు ప్రభుత్వం చట్టం అమలు, తూనికలు కొలతలు మొదలైనవి చేస్తున్నాము. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాడు 55 లక్షల టన్నుల బియ్యం సేకరించాలని లక్ష్యం అనుకొంటే ఖరీఫ్‌లోనే దాదాపు 42 లక్షల 80 వేల టన్నుల బియ్యం సేకరించడం జరిగింది. అంతే కాకుండా 99 వేల టన్నుల ధాన్యాన్ని కూడా సేకరించడం జరిగింది. ఈ నాడు రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకోసం ఈ యొక్క ప్రభుత్వం గతంలో కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయని విధంగా ఎన్నో చర్యలు చేపట్టడం జరిగింది. ఈ రాష్ట్రంలో 99వేల 299 టన్నుల ధాన్యాన్ని నిన్నటివరకు కొనడం జరిగింది. 39,342 టన్నులు మేజ్ కొనడం జరిగింది. 24,425 టన్నుల వేరుశనగ కొనడం జరిగింది. బియ్యం కూడా గత సంవత్సరం ఈ సమయానికి రెండు లక్షల టన్నులు ప్రొక్యూర్ చేస్తే ఈ సంవత్సరం 42 లక్షల 80 వేల టన్నులు దాదాపు 10 లక్షల టన్నులు అదనంగా ప్రొక్యూర్ చేయడం జరిగింది. ఎంటియు 1001,స్వర్ణమసూరి కామన్ వెరైటి క్రింద ట్రీట్ చేస్తావుంటే వాటి మీద ముఖ్య మంత్రిగారు, ప్రధాన మంత్రితోటి, కేంద్ర ఆహారశాఖ మంత్రితో మాట్లాడి దానిని ఎ గ్రేడ్ క్రింద మార్చడం జరిగింది. అదే విధంగా తేమను 10 శాతం నుంచి 13 శాతానికి మార్చడం జరిగింది.

సా.6.30

అంతేకాకుండా రైస్‌కు మిల్లర్స్ కనీస మద్దతుధర ఇవ్వటంలేదనే ఉద్దేశ్యంతో వారు కోరిన విధంగా 11% నుండి 15% ఇచ్చి రాష్ట్రంలో ధాన్యానికి కనీస మద్దతుధర వచ్చేట్లు చర్యలు తీసుకోవటం జరిగింది. మన ముఖ్యమంత్రిగారు ఈనాడు మన ప్రభుత్వం తరపున ప్రయత్నంచేసి ఎక్సైజ్ డ్యూటి పెంచటంవల్ల గత వారం, పది రోజులనుండి గ్రౌండ్‌నట్‌కు ధర పెరుగుతోందనే విషయాన్ని మీ ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. గతంలో మేజ్‌కు, టొబాకోకు ధర తక్కువగా ఉండేది. మేజ్‌యొక్క ధర తక్కువగా ఉందని ఈనాడు కొన్ని ప్రాంతాల్లో ఆందోళన ఉంది. టోప్యాకో మీద 16% ఎక్సైజ్ డ్యూటిని కేంద్రప్రభుత్వం ఎగ్జంప్ట్ చేయటం జరిగింది. మేజ్‌కు మాత్రం ఎగ్జంప్షన్ లేదు. ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రితో మాట్లాడి దీనికి కూడా 16% ఎక్సైజ్ డ్యూటీ ఎగ్జంప్ట్ చేయటం జరిగింది. రాష్ట్రంనుండి 55 లక్షల టన్నులు మాత్రమే తీసుకుంటే సరిపోదని, రబీలో ఇబ్బందవుతుందని అదనంగా 15 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేయమని ఎఫ్.సి.ఐ.ను కోరటం జరిగింది. 50,00,000 నుండి 65,00,000లకు కేంద్రప్రభుత్వం ఈనాడు అంగీకరించింది. రైతులకు కనీస మద్ధతుధర ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈనాడు ఎఫ్.సి.ఐ., సివిల్ సప్లైస్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్‌ల ద్వారా రైస్, మేజ్, ఆయిల్, వేరుశెనగ ప్రొక్యూర్ చేయటం జరుగుతోంది. 20 లక్షల టన్నుల రైస్‌కు కూడా బయటి దేశాలకు ఎగుమతి చేసేందుకు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించటం జరిగింది.

రాష్ట్రంలో గోడౌన్ల స్పేస్ చాలా తక్కువ. రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ గోడౌన్స్ అన్నీ కూడా స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా సేకరించి రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యాన్ని మిల్లర్స్‌ద్వారా, ప్రభుత్వ సంస్థలచేత కొనుగోలుచేయటం జరిగింది. ఈ సంవత్సరం 15 లక్షల గోడౌన్ స్పేస్ క్రొత్తగా నిర్మించాలని నిర్ణయం తీసుకుని మేము ఇప్పటికే 7.5 లక్షల కెపాసిటి కలిగిన గోడౌన్స్‌కు టెండర్స్ యాక్సెప్ట్ చేయటం జరిగింది. మిగిలినవి కూడా త్వరలో పూర్తిచేస్తామని మనవిచేస్తున్నాను. కనీస మద్ధతు ధర కోసం వివిధ పార్టీల లీడర్స్‌తో మీటింగ్స్ పెట్టి, రాష్ట్రంలో ఉన్నటువంటి మార్కెట్ యార్డ్‌లు సందర్శించి, ఎప్పటికప్పుడు ధరలు సమీక్షించి ఎక్కడ తక్కువ ధర ఉందంటే అక్కడకు వెళ్లి మద్ధతు ధర వచ్చేందుకు ప్రయత్నం చేయటం జరిగింది. అంతేకాకుండా ఈనాడు ముఖ్యమంత్రిగారు కూడా ఎన్నో మార్కెట్స్ సందర్శించి రైతులకు సపోర్ట్‌గా మేము ఉన్నామని వారికి కనీస మద్ధతు ధర ఇప్పించేందుకు కృషి చేశారు. కేంద్ర మంత్రిగారిని కూడా ఈ రాష్ట్రానికి రప్పించి మార్కెట్ యార్డ్‌లకు వారిని పంపించి, అక్కడి పరిస్థితులను వారికి తెలియచేసి ఈ రాష్ట్రంలోని రైతులను ఆదుకునేందుకు ఎంతో కృషి చేయటం జరిగిందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇందుకొరకు ఒక కేబినెట్ సబ్ కమిటి కూడా ఏర్పాటుచేసి దాని ద్వారా కనీస మద్ధతు ధర రైతులకు లభించే విధంగా అన్ని చర్యలు చేపట్టటం జరిగింది.

మన రాష్ట్రంలోని పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ దేశం మొత్తంలో మిగిలిన రాష్ట్రాలకంటే చాలా చక్కగా పనిచేస్తుంది. 40,567 చౌకధరల దుకాణాల ద్వారా 22 లక్షల టన్నుల రైస్, కిరోసిన్, గోధుమలు, చెక్కర ఈ పి.డి.ఎస్. ద్వారా మనం డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. కేవలం రైస్‌కు మాత్రమే మన ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. ఈ సంవత్సరంలో 600 కోట్లు సబ్సిడి కోసం కేటాయించాలని నిర్ణయం తీసుకున్నాము. గోధుమలు, చెక్కర, కిరోసిన్‌లకు కేంద్రప్రభుత్వం ఏ ధర నిర్ణయిస్తే ఆ ధరను వసూలు చేయటం జరుగుతోంది. అందులో మన ప్రమేయం ఏమీలేదు. గ్యాస్ ధర కూడా కేంద్రం ఎప్పుడు ధర పెంచినా అదే ధర కన్‌జ్యూమర్‌నుండి వసూలు చేయటం జరుగుతోంది. మనం 431 స్టాకిస్ట్ కేంద్రాల ద్వారా పంపిణీ వ్యవస్థ నిర్వహించుకుంటున్నాము.

అంతేకాకుండా 'అన్నపూర్ణ పథకం', 'అంత్య అన్నయోజన పథకం'లు ఈ రాష్ట్రంలో అర్హులైన వ్యక్తులకు, పూర్తిగా పేదవారికి అందేట్లు ప్రభుతవం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఈరోజు రాష్ట్రంలో 'రామ్‌వాక్', రీసెర్చ్ అండ్ మానిటరింగ్ వింగ్ ఆఫ్ ఎసెన్షియల్ కమొడిటీస్ అనే ఒక ప్రత్యేకమైన సంస్థను ఏర్పాటుచేసి ప్రతిరోజు రాష్ట్రంలోని నిత్యావసర వస్తువులయొక్క ధరలను సమీక్షించటం జరుగుతోంది. 1998లో ఈ రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెరిగినప్పుడు, ఆనాడు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ద్వారా ఉల్లిపాయలు, మిర్చి, చింతపండు, పప్పుదినుసులు, బియ్యం మొదలైనవి ప్రొక్యూర్‌చేసి దాదాపు రూ.60 కోట్లు ప్రభుత్వ నష్టపోయినప్పటికీ ధరలు స్థిరీకరించటం జరిగింది.

దీపం పథకం అమలుచేస్తున్నాము. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పేదవారికి మన రాష్ట్రంలో దీపం పథకం అమలుచేయటం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు దాదాపు 10 లక్షల కనక్షన్లు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకుని ఇంతవరకు 7,36,373 కనక్షన్స్ పంపిణీ చేయటం జరిగింది. అర్బన్ ఏరియాస్‌లో 5 లక్షలకుగాను 2,44,906 కనక్షన్స్ విడుదలచేయటం జరిగింది. వన సం రక్షణ సమితులకు 50,000 కనక్షన్లు ఇవ్వాలని భావించి అందులో 19,975 కనక్షన్లు ఇప్పటివరకు విడుదలచేయటం జరిగింది. రాష్ట్రంలో రైస్, కిరోసిన్ దుర్వినియోగం కాకుండా ఉండాలని, అనర్హులకు అవి చెందకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో కూపన్ వ్యవస్థ ప్రవేశపెట్టి మిస్‌యూజ్‌ను, డైవర్షన్‌ను అరికట్టటం జరిగింది. ఈ రాష్ట్రంలో ఆహార సలహా సంఘాలు గ్రామ స్థాయినుండి రాష్ట్ర స్థాయివరకు నియమించి ఎప్పటికప్పుడు వారి సూచనలు తీసుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. నిఘా విభాగం కూడా ఉన్నది. దీని ద్వారా రాష్ట్రంలో బియ్యం కదలికలపై నిఘా ఉంచి నిలువల పరిమితిని తీసివేయటం జరిగింది. నిత్యావసర వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉండేట్లు చూడటమేకాకుండా పెట్రోల్ బంకుల్లో కల్తీని

కూడా నిరోధించటానికి ఈ నిఘా విభాగం పనిచేస్తోంది. తూనికలు, కొలతల విషయానికొస్తే సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మరియు విజిలెన్స్ డిపార్ట్‌లను సమన్వయపరచి, అందరు ఆఫీసర్స్‌ను ఒక టీమ్‌గా ఏర్పరచి రాష్ట్రంలో అడల్ట్రేషన్ కంట్రోల్ చేయటానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాము. ఈసారి గతంలో కంటే ఎక్కువ ధాన్యం పండింది. రబీలో కూడా ఏ రైతు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఆర్.బి.ఐ. ఇచ్చింది. మనకు ఫెసిలిటీ క్రియేట్ చేశారు. రూ.121 కోట్లు మనం డ్రా చేసుకోవచ్చు. ఇప్పటివరకు కేవలం రూ.40 కోట్లు డ్రా చేశాము. అందులో రూ.30 కోట్లు సివిల్ సప్లైస్ కార్పొరేషన్, రూ.10 కోట్లు మార్క్‌ఫెడ్ ద్వారా డబ్బు తీసుకుని ఇబ్బీబ్బీడప్రొక్యూర్ చేయటం జరిగింది. గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ 10 లక్షల టన్నుల బియ్యం 70:30 రేషియోలో ఎఫ్.సి.ఐ. చేత కొనుగోలు చేపించాలని అన్నారు. మా ధ్యేయం మినిమమ్ సపోర్ట్ ప్రైస్. మా ధ్యేయం నెరవేరటానికి మేము ప్రయత్నం చేశాము. అందులో సఫలీకృతులం అయ్యాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: షేమ్, షేమ్.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఏ మార్కెట్‌కైనా కావాలంటే వెళ్దాం రండి. మేము సఫలీకృతులం అయ్యాము. ప్రక్కన కర్ణాటక ఉన్నది. గద్వాల్ మార్కెట్‌కు కర్ణాటకనుండి ఇబ్బీబ్బీడ వస్తోంది. ఇది సఫలీకృతులం అయ్యామనే దానికి నిదర్శనం కాదా? మన రాష్ట్రంలో ధరలు ఎక్కువగా ఉన్నాయి.
సా 6.40

మన రాష్ట్రంలో ఎక్కువ ధరలు వున్నాయని అక్కడి నుంచి వచ్చి ఇక్కడ అమ్ముతున్నారు. మధ్యప్రదేశ్ నుంచి గోండ్యా నుంచి లారీలలో బియ్యం తీసుకొచ్చి ఖమ్మం లో అమ్ముతున్నారు, నాదగ్గర రికార్డ్స్ వున్నాయి. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులను ఆదుకోవడంలో, కనీస మద్దతు ధర ఇవ్వడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా పని చేసింది. ఈ విషయం గురించి ఏ గౌరవ సభ్యున్ని అడిగినా సమాధానం చెబుతారు. ఈనాడు చైనా నుంచి బియ్యం వస్తోందని చెబుతున్నారు. ఇంతవరకు అటువంటిది ఎక్కడ జరుగలేదు . చైనా నుంచి వస్తున్న బియ్యం గురించి ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడడం జరిగింది. దాని మీద మాగ్జిమమ్ ఎక్సైజ్ డ్యూటీ వేసి కొంతవరకు దాన్ని లిమిటేషన్ చేసే అవకాశం వుంది. బోగస్ కార్డుల ఏరివేత గురించి రామకృష్ణారెడ్డిగారు అడిగారు. నిన్ననే దాని గురించి చెప్పాం . ఎగ్జిస్టింగ్‌లో లేని ఫ్యామిలీస్‌కు కార్డులు వున్న విషయం మాదృష్టికి వచ్చింది. వాటిని కూపన్స్ ద్వారా కంట్రోల్ చేస్తున్నాం . అదేవిధంగా మినిమమ్ సపోర్ట్ ప్రైస్ గురించి చెప్పారు. దానికి సంబంధించి అన్ని చర్యలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా నర్సింహయ్య గారు మాట్లాడుతూ, రూ. 120 కోట్లు తీసుకున్నారన్నారు. ఈనాడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మనకు ఒక ఫెసిలిటీ ఇచ్చింది. ఎంతైతే మనం రైతుల నుంచి మార్కెట్‌లో ధాన్యం కొంటామో ఆ మేరకు మాత్రమే వాళ్లు రిలీజెస్ చేస్తారు. అంతేగాని మొత్తం రూ.120కోట్లు రిలీజ్ చేశారన్నది వాస్తవం కాదు. రైతాంగానికి గిట్టుబాటు ధర లభించడం లేదని అన్నారు. ఈ విషయానికి సంబంధించి ఒక అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సిపిఐ(ఎం) వాళ్లు కూడా వచ్చారు. చాలాసార్లు వాళ్ల ఫోన్లు కూడా చేశారు, ఎక్కడ నుంచి ఫోను చేసినా వెంటనే మేము రియాక్ట్ అయి ఆ ప్రాంతంలో రైతులను ఆదుకోవడం జరిగింది.

అదేవిధంగా గౌరవ సభ్యురాలు గల్లా అరుణ కుమారి గారు మాట్లాడుతూ, రైతులకు గిట్టుబాటు ధర గురించి చెప్పారు. అలాగే ముత్యం రెడ్డిగారు మేజ్ విషయం గురించి చెప్పారు. దాని రేటు రూ.300, రూ.350 వుంటే, మనం రూ.445 కు మార్క్‌ఫెడ్ ద్వారా, ఎఫ్‌సిఐ ద్వారా కొనిపించడం జరిగింది. వెస్ట్‌గోదావరి, వరంగల్, మెదక్ ప్రాంతాలకు సంబంధించిన విషయాలు మాదృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చాయి . ఆయన కూడా మళ్లీ కొనుగోలు చేయమని మార్క్‌ఫెడ్‌ను ఆదేశించడం జరిగింది. ఏదేమైనా ఖచ్చితంగా రైతులను ఆదుకోవడం జరుగుతుంది. ఈరోజు కిలో రూ.5.20 పైసల చొప్పున

దాదాపు 96 లక్షల కుటుంబాలకు మనం బియ్యం ఇస్తున్నాం . పేద ప్రజలకోసం ఏర్పాటు చేసిన ఒక మంచి స్కీము ఇది. దీనికి రూ. 600కోట్లు కేటాయించడం జరిగింది. ఈనాడు కొంతమంది గౌరవ సభ్యులు ఈ డిమాండ్‌కు సంబంధించి కట్ మోషన్స్ ఇచ్చారు, దయచేసి వాటిని విత్‌డ్రా చేసుకుని మా డిమాండ్‌ను పాస్ చేయవలసిందిగా మీద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావుః అధ్యక్షా, ఈ డిమాండుపై గౌరవ సభ్యులు చిన్నారెడ్డిగారు, రామకృష్ణారెడ్డి గారు, నర్సింహయ్యగారు, గల్లా అరుణ కుమారి గారు, ముత్యంరెడ్డిగారు, పాపారావు గారు మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా, ఎన్నో కుటుంబాలకు ఆర్థిక ప్రగతిలో బాటలు వేస్తూ ఈ సహకార రంగం ముందుకు పోతోంది. అనేక అభివృద్ధి రంగాలో ఈ సహకార వ్యవస్థను విస్తరింపజేయడం జరిగింది. అందులో వ్యవసాయం ముఖ్యమైన పాత్ర వహిస్తోంది. వ్యవసాయేతర రంగాల్లో కూడా ఇది విస్తరించింది. ముఖ్యంగా పేద, సన్నకారు, చిన్నకారు రైతుల కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ఈ సహకార రంగం ఎంతో తోడ్పడుతోంది. మన రాష్ట్రంలో మొత్తం 57097 సహకార సంఘాలున్నాయి. అందులో రిజిస్ట్రార్‌గారి పరిధిలో 27566 సంఘాలు, ఫంక్షనల్ రిజిస్ట్రార్ గారి పరిధిలో 29533 సంఘాలున్నాయి. 1964 యాక్ట్ ప్రకారం ఈ సహకార సంఘాలను ఏర్పాటు చేసుకున్నాం . వీటి ద్వారా అనేక రకాలైన సేవా కార్యక్రమాలను ప్రధానంగా అందిస్తున్నాం . 1987 వ సంవత్సరంలో కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారు సింగిల్ విండో సిస్టం ను తీసుకరావడం జరిగింది. మంచి సర్వీసు అందించాలని, సహకార ఉద్యమాన్ని పటిష్టపరచడానికి, ఎస్.టి. లోన్లు, ఎల్ .టి .లోన్లు వేరువేరుగా కాకుండా ఒకే గూటిలో వుండే విధంగా సింగిల్ విండో విధానాన్ని పెట్టడంతో దానివల్ల సహకార రంగానికి ఒక ఊపు వచ్చింది. 1995 సంవత్సరంలో మనం MACS(Mutually Aided Cooperative Societies Act) యాక్ట్‌ను చేయడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటి సారిగా మనం దీన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ యాక్ట్‌ను అన్ని రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మ్యాక్స్ యాక్ట్ వల్ల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, స్వయంసంపత్తిగలవిగా, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా ఈ సహకార సంఘాలుంటాయి. 3149 సంఘాలు ఇప్పటివరకు ఈ మ్యాక్స్ యాక్ట్ క్రింద రిజిస్టర్ అయ్యాయి.

ఈ సహకార రంగంలో PACS(Primary Agricultural Cooperative Societies) చాలా ముఖ్యమైన, ప్రధానమైన పాత్ర వహిస్తున్నాయి. మన రాష్ట్రంలో మొత్తం 4610 ప్యాక్స్ వున్నాయి. 22 డిస్ట్రిక్ట్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్స్ వున్నాయి. రాష్ట్రంలో ఒక ఆప్కాబ్ వుంది. దీనికి 577 బ్రాంచీలున్నాయి. రూ.56585కోట్ల వ్యాపారాన్ని రాష్ట్రంలో వున్న ప్యాక్స్ ఈనాడు చేసున్నాయి. డిసిసిబి లైతే రూ. 5118కోట్ల వ్యాపారం చేస్తున్నాయి. అప్కాబ్ అయితే రూ.4150కోట్ల వరకు అప్పులు ఇవ్వడం జరిగింది. ఈనాడు నాబార్డు నుంచి రూ. 3541 కోట్లు మనం తెచ్చుకున్నాం. రూ .2300కోట్లకు సంబంధించి నాబార్డుకు మన గవర్నమెంట్ గ్యారంటీ ఇచ్చింది. మొత్తం 4610 ప్యాక్స్‌లో రూ.1 లక్ష నుంచి రూ.30 లక్షల వరకు టర్నోవర్ వున్నవి 729 , రూ. 30లక్షల నుంచి రూ.60లక్షల లోపు టర్నోవర్ వున్నవి 1596, రూ.60 లక్షల నుంచి 90 లక్షల లోపు టర్నోవర్ వున్నవి 1149, ఒక కోటి రూపాయలకు పైగా టర్నోవర్ వున్నవి 1088 సంఘాలున్నాయి. ఈవిధంగా ప్యాక్స్ యొక్క పని తీరు వుంది. ఈ సంవత్సరం అంటే 2001-2002లో ఆప్కాబ్ ద్వారా ఎస్.టి, ఎల్.టి . లోన్లకు సంబంధించి రూ.2250కోట్ల వరకు లోన్లు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకోవడం జరిగింది. ఇందులో ఎస్‌టి లోన్ల క్రింద రూ.1775కోట్లు, ఎల్.టి. లోన్ల క్రింద రూ. 450కోట్లు ఇవ్వాలని టార్గెట్ నిర్ణయించడం జరిగింది. మన రాష్ట్రంలో కమర్షియల్ బ్యాంకులు, ఇతర వాటి ద్వారా ఇస్తున్న లోన్లు రూ.10వేల కోట్ల వరకు వుంటుంది. అయితే రాష్ట్రంలో కేవలం ఒక్క సహకార సంఘాల ద్వారా రమారమి రూ. 4వేల కోట్లు లోన్ల క్రింద మనం ఇస్తున్నాం . కమర్షియల్ బ్యాంకులు, ఇతర బ్యాంకులతో పోల్చుకున్నపుడు మనం దాదాపు 40 శాతం వరకు రాష్ట్ర రైతాంగానికి లోన్లు ఇస్తున్నాం . సహకార సంఘాలను పటిష్టపరచడానికి, వాటిల్లో నష్టాలు నివారించడానికి మేము అనేక రకాలైన చర్యలు తీసుకుంటున్నాం . గతంలో సెక్షన్-11 క్రింద 11 సహకార సంఘాలుంటే ఈ సంవత్సరం వాటి సంఖ్యను 8 కు తగ్గించాం . సహకార సంఘాల్లో వసూల్లు ముమ్మరం చేయడం ద్వారా, దుబారా ఖర్చులు తగ్గించడం ద్వారా, చట్టపరమైన

చర్యలు తీసుకోవడం వల్ల 1998-99 లో 1104 బ్యాంకులు లాభాల్లో వుంటే, 99-2000 లో 1594 బ్యాంకులు లాభాల్లోకి వచ్చాయి. 1964 యాక్ట్‌ను మరింత పటిష్టపరచడానికి అనేక మార్పులు చేర్పులు తీసుకొస్తున్నాము, దీనికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఒక కేబినెట్ సబ్‌కమిటీ వేయడం జరిగింది. సబ్‌కమిటీ వారు రిపోర్టు కూడా ఇచ్చారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే అది చర్చకు కూడా వస్తుంది. ఆ యాక్ట్‌లో అనేక మార్పులు చేయబోతున్నాం . మెంబర్స్‌కు బెటర్ సర్వీసెస్ ఇవ్వడానికి ఏ రకంగా సహకార సంఘాలను పటిష్టపరచాలి, మేనేజింగ్ కమిటీలు ఏవిధంగా బాధ్యత వహించాలి, జనరల్ బాడీ మీటింగులు ఏవిధంగా జరగాలి, ఈ వ్యవస్థలో కరప్షన్ ను ఏవిధంగా నివారించాలి, ఎంప్లాయిస్ యొక్క పెర్‌ఫార్మెన్స్‌ను పెంచి వారిని ఏవిధంగా బాధ్యులను చేయాలనే తదితర అంశాలను ఈ యాక్ట్‌లో పొందుపరస్తున్నాం . ఒక ప్రత్యేక యాక్ట్‌ను ఈ సమావేశంలో ప్రవేశపెట్టబోతున్నాం . ఎక్కడా కూడా ఏవిధమైన లోపాలు లేకుండా చర్యలు తీసుకోబోతున్నాం .
సా. 6.50

డిసిఎంస్ లను చూసినట్లయితే, వాటిల్లో కొన్ని నష్టాల్లో వున్నాయి. ఏలూరు, రంగారెడ్డి లో వున్న ఈ రెండు డిసిఎంస్ లు మాత్రం లాభాల్లో వున్నాయి. మిగతా అన్నీ కూడా ఇంచుమించు నష్టాల్లో వున్నాయి. ఖమ్మం, మహబూబ్‌నగర్‌లలో వుండే రెండూ కూడా పని చేయకుండా మూతపడ్డాయి. డిసిఎంస్ ల ద్వారా గత సంవత్సరం రూ. 34 కోట్ల వ్యాపారం చేస్తే, 2001-2002 సంవత్సరంలో రూ.58కోట్ల వ్యాపారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం . అదే విధంగా మన రాష్ట్రంలో కిసాస్ క్రెడిట్ కార్డులు ఇస్తున్నాం . దేశం మొత్తం మీద 1.10లక్షల కిసాస్ క్రెడిట్ కార్డులు ఇస్తే, కేవలం మన ఒక్క రాష్ట్రంలోనే 25.34 లక్షల కిసాస్ క్రెడిట్ కార్డులను ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో దేశంలోనే మనం ప్రథమ స్థానంలో వున్నాం . దేశంలో నాలుగవ వంతు కిసాన్ క్రెడిట్ కార్డులను మన రాష్ట్రంలో ఇచ్చాం . బోగస్ సభ్యులను, బినామి లోన్లను నివారించడానికి ఈ కిసాన్ క్రెడిస్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయి. మన రాష్ట్రంలో 38,11,491 మంది రైతులుంటే అందులో 25.34 లక్షల మందికి మనం కిసాన్ క్రెడిట్ కార్డులను ఇచ్చాం . త్వరలో మిగతా వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది. ఫోటో ఐడెంటిటీ కార్డులుంటాయి కాబట్టి బోగస్ కార్డులు, బినామి లోన్లను అరికట్టవచ్చు . ఈ వ్యవస్థలో అవినీతిని అరికట్టడానికి అన్ని విధాలా చర్యలు తీసుకోవడానికి పరిశీలన చేస్తున్నాం . రైతులు తాము తీసుకున్న రుణాలను కట్టిన వెంటనే, వారికి మళ్లీ ఒకటి రెండు రోజులలో తిరిగి లోన్లను ఇవ్వాలనే విధానాన్ని పెట్టుకున్నాం . నోడల్ ఆఫీసర్లను పెట్టి పర్యవేక్షణ చేసి, మొత్తం అంతా ఇన్‌స్పెక్షన్ చేసి ఎక్కడైనా లోపాలుంటే వెంటవెంటనే వాటిని సరిచేసుకోవడం జరుగుతోంది. ఎస్‌టి, ఎల్‌టి లోన్ల విషయంలో పని తీరును మెరుగుపరచడం కోసం, ఆవిషయానికి సంబంధించి ఎక్కడై నా కాంప్లెయింట్ వస్తే ఇమ్మీడియేట్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది. ఇక్కడ మేము కూడా వెంటనే యాక్షన్ తీసుకుంటాం . ఒకవేళ బోగస్ మెంబర్స్‌కు రుణాలు ఇచ్చినా, బినామి లోన్లు ఇచ్చినా సివిల్ యాక్షన్‌తోబాటు క్రిమినల్ కేసు కూడా పెట్టడం జరుగుతుంది. అవినీతిని అరికట్టడానికి వచ్చే కేబినెట్ కమిటీ మీటింగులో ప్రత్యేకమైన సెక్షన్ పెట్టబోతున్నాం . ఈ రకంగా అనేక చర్యలు తీసుకుంటున్నాం . రైతాంగానికి సహకార సంఘాలు సరైన న్యాయం చేయడానికి, సకాలంలో లోన్లు ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోబోతున్నాం .

ఈనాడు సహకార రంగంలో అర్బన్ బ్యాంకులున్నాయి. 155 అర్బన్ బ్యాంకులు మనకు వున్నాయి. వాటికి 175 బ్రాంచీలున్నాయి. మొత్తం 14,59,159 మంది ఈ బ్యాంకుల్లో మెంబర్స్‌గా వున్నారు. సభ్యుల వాటా ధనం రూ. 103.24కోట్లు, సేకరించిన డిపాజిట్లు రూ.3376 కోట్ల 44లక్షలు, ఎడ్వాన్స్‌ల క్రింద ఇచ్చిన మొత్తం రూ.2103కోట్ల 6లక్షలున్నాయి. అదేవిధంగా వర్కింగ్ కేపిటల్ రూ.3569కోట్లు వుంది. ఈ అర్బన్ బ్యాంకులకు సంబంధించి ''ఎ'' క్లాస్ బ్యాంకులు 93, మహిళా బ్యాంకులు 9, బలహీన పడిన బ్యాంకులు 32, అదేవిధంగా 9 బ్యాంకులు లిక్విడేషన్‌లో వున్నాయి.

అంతేగాకుండా సహకార రంగంలో గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు 9 వున్నాయి. అనకాపల్లి, చీపురుపల్లి, ఆత్మకూరు, జోగిపేట, కదిరి(ఈస్ట్), కదిరి(వెస్ట్), కుప్పం, రాయచోటి, సిరిసిల్ల లలో మొత్తం 9 రెస్కో లున్నాయి. వీటి క్రింద

మొత్తం 56 మండలాలు కవర్ అవుతాయి. నీటి క్రింద కవర్ అయిన గ్రామాలు 1165, అదేవిధంగా 3208 హ్యామ్‌లెట్స్ వున్నాయి. మొత్తం 5,36,026 కనెక్షన్స్ వున్నాయి. వ్యవసాయ కనెక్షన్స్ 1,17,727, వ్యవసాయేతర కనెక్షన్స్ 62,341, డొమెస్టిక్ కనెక్షన్స్ 3,32,754, ఇండస్ట్రియల్ కనెక్షన్స్ 8481, కమర్షియల్ కనెక్షన్స్ 15723 వున్నాయి. ప్రజానీకం తమ కుటీర పరిశ్రమలు బాగు చేసుకోవడానికి, రైతాంగం కోసం ఈ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈరకంగా సహకార సంఘంలో అనేక విధానపరమైన చర్యలు తీసుకుంటున్నాం . సహకార రంగంలో ప్రతి విషయాన్ని కూడా పరిశీలించి చర్యలు తీసుకోబోతున్నామని తెలియజేస్తూ, గౌరవ సభ్యులు తాము ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకుని ఈ డిమాండును పాస్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నిమ్మల కిష్టప్పః అధ్యక్షా, గ్రామీణ ప్రాంతంలో నివసించే రైతాంగం వారి జీవన స్థితిగతులను మెరుగుపరుచుకోవడానికి ఈ పశుసంవర్ధక శాఖ(డెయిరీ డెవలప్‌మెంట్ ) ఎంతో ఉపయోగపడుతోందని తెలియజేస్తున్నాను. ఈనాడు పశుసంవర్ధక శాఖ తరఫున ఇచ్చిన టార్గెట్స్‌ను ఫుల్‌ఫిల్ చేయడం జరిగింది. ఏప్రిల్-2000 నుంచి జనవరి 2001 వరకు 347.14 లక్షల కేసులను ట్రీట్ చేయాలని టార్గెట్ పెట్టుకుంటే 404.96 లక్షల కేసులను ట్రీట్ చేసి 117శాతం వరకు మనం అఛీవ్ చేయగలిగాం . క్యాస్ట్రేషన్ కు సంబంధించి 7.32 లక్షల కేసులను లక్ష్యంగా నిర్ణయించి, 9.04 లక్షల కేసులను చేసి 123శాతం వరకు మనం అఛీవ్ చేయగలిగాం . అదేవిధంగా వ్యాక్సినేషన్ చూస్తే, 375.99 లక్షలకు టార్గెట్ పెట్టుకుంటే, 452.97 లక్షల వరకు చేసి 120 శాతాన్ని అధిగమించడం జరిగింది. ఎ .ఐ. అంటే కృత్రిమ గర్భధారణ కు సంబంధించి 17.22 లక్షలను టార్గెట్‌గా పెట్టుకుని 20.49 లక్షల వరకు చేయడం జరిగింది. దూడల పుట్టుక కు సంబంధించి 5.77 లక్షల టార్గెట్ వుంటే, 6.25 లక్షల వరకు మనం సాధించడం జరిగింది. అదేవిధంగా ఫాడర్ క్రాప్ క్రింద తెచ్చే ఏరియాను 2.76 లక్షల ఎకరాలుగా టార్గెట్ పెట్టుకుంటే, ఇప్పటివరకు 4.7లక్షల ఎకరాల ఏరియాను తీసుకొచ్చి 148 శాతాన్ని అధిగమించడం జరిగింది. పాల ఉత్పత్తికి సంబంధించి దేశంలో మనం ఏడవ స్థానంలో వున్నామనే విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

రా. 7.00

పాల ఉత్పత్తి ఏవిధంగా చేయాలి . మొదట ముడా ప్రణాళికలను తీసుకురావాలని ఉద్దేశ్యంతో ఈ రాష్ట్రంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగింది . గోపాల మిత్ర కార్యక్రమం ద్వారా ...

డా. జి . చిన్నారెడ్డి (వనపర్తి ) : మంత్రిగారు హెరిటేజ్ గురించి చెపుతున్నారా లేక ఎపిడిడిసి గురించి చెపుతున్నారా?

శ్రీ నిమ్మల కిష్టప్ప : రెండూ చెప్పుతున్నాను . అది చేస్తేనే కదా ఇది వచ్చేది . అది లేకుండా ఇది వస్తుందా? ఈరోజు రాష్ట్రంలో మనకున్న 97 లక్షల పశువులకు కృత్రిమ గర్బ ధారణ నిర్వహించి, మూడు సంవత్సరాలలో పాల ఉత్పత్తిని అధికం గా సాధించాలనే ఉద్దేశ్యంతో, 2003 సంవత్సరానికి రెండున్నర రెట్లు పాలను అధికంగా సాధించాలనే వుద్దేశ్యంతో ముందుకు పోతున్నాము . ఎపిఎల్‌డిఎసి ద్వారా అన్ని జిల్లాలలో కుడా కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం రెండు కలిసి ఈరోజు 70 కోట్లు వారు మంజారు చేస్తే వీటితో మేము 7 సంవత్సరాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వున్నాం . జాప్యం చేయడానికి వీలు లేదు . మూడు సంవత్సరాల లోపల యీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అందుకు 130 కోట్లు కావాలని ఒక అంచనా తయారు చేసి భారత ప్రభుత్వానికి పంపించడం జరిగింది . భారత ప్రభుత్వం అభిప్రాయం మేరకు 3 సంవత్సరాలలో పూర్తిచేయాలి అభిప్రాయంతో రాష్ట్రప్రభుత్వం అయినా భరించి పూర్తి చేయాలని ముందుకు పోతున్నాము . 2001 సంవత్సరంలో 39 . 36 కోట్లు ఖర్చు చేయాలని, 2002 సంవత్సరంలో 53 .81 కోట్లు ఖర్చు చేయాలని, 2003 సంవత్సరంలో 37 కోట్లు ఖర్చుచేయాలని మొత్తం రు . 130 కోట్లు ఖర్చు చేసి అన్ని

కేంద్రాల ద్వారా ఈ కృత్రిమ గర్భధారణలు నిర్వహించాలని ముందుకు పోతున్నాము. ఈ సంవత్సరం 2001లో 644 గోపాల మిత్ర కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. 2002 లో వెయ్యి , 2003లో 378 -- మొత్తము 1937 కేంద్రాలను ఏర్పాటు చేసి, అన్ని పశువులకు ఏర్పాటు చేయాలని ముందుకు పోతున్నాము. ఇప్పటికే నోముల నర్సయ్యగారు ఆన్సర్ ఇచ్చేటప్పుడు వినే పరిస్థితి లేదు. దయచేసి వినాలని కోరుచున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : గోపాల మిత్ర గురించి మాకు నవ్వు వస్తున్నది.

శ్రీ నిమ్మల కిష్టప్ప : గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తే ఉపయోగకరంగా వుంటుంది. నవ్వు వస్తున్నది అంటున్నారు. ఇది నేర్చుకొని ప్రజలకు తెలియచేస్తామనే ఆలోచన లేకుండా నవ్వే కార్యక్రమం పెట్టుకుంటున్నారు. చెప్పేది వినండి? ప్రజలకు చెప్పితే బాగుంటుంది. 6.97 కోట్లు మంజూరు చేస్తే, రాష్ట్రప్రభుత్వం 5.15 కోట్లు విడుదల చేయడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య : గోపాల మిత్ర గురించి చెప్పుతున్నారు. దాన్ని కాదు అనడం లేదు. వినివిని చెవులు తూట్లు పడుతున్నాయి. గోపాల మిత్రి ఏదో ఒక చోట లేదు. కేంద్రం అనేది లేదు. అది నా బాధ. అన్ని మండల హెడ్క్వార్టర్సులో, నియోజకవర్గాల్లో ఒక మంచి డాక్టర్లు వున్నారు. గోపాల రెడ్డిగారు ఏదో ప్రయత్నం చేశారు. వారు ప్రజల కంట్రిబ్యూషన్‌తో చేస్తున్నారు. అయినా ఎక్కడ కూడా దీనికి సంబంధించింది కనిపించలేదు. గోపాల మిత్ర - దానికి ఎట్లా చేయలేదు. ఎక్క డ కనిపిస్తున్నది అంటె, జన్మభూమిలో చూస్తున్నాము.

శ్రీ నిమ్మల కిష్టప్ప : ప్రతి జన్మభూమిలో విని విని చెవులు తూట్లు పడ్డాయి అంటె, ఏమి చెప్పినా వినిపించడం లేదు. కాబట్టి, ఇప్పటికైనా ఈ రాష్ట్రంలో 644 గొపాల మిత్ర ఎంపిక చేయడం జరిగింది. శ్రీ మైసూరా రెడ్డిగారు గోపాల మిత్ర గురించి ఏమన్నారంటె, అధ్యక్షా, మనం రైతు ముంగిటికి పోయి కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని నిర్వహించాలనే వుద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులను ఎంపిక చేసి, ట్రయినింగు ఇచ్చి వారి ద్వారా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. ఈ విధంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతూ, అధిక పాల ఉత్పత్తి సాధించడానికి ముందుకు పోతున్నాము అని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో డేరీ కార్యక్రమాన్ని విస్తృతంగా చేయాలనే ఉద్దేశ్యంతో రైతులకు మార్కెటింగు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎన్‌డిపి ద్వారా లోను తీసుకోవడానికి కమిటి సూచన చేయడం జరిగింది. ఏవిధంగా లోను తీసుకోవాలని, ఏఏ ప్రాంతంలో అభివృద్ధి చేయాలి, ఎన్ని కేంద్రాలు అవసరం అవుతాయి అనే అంచనాతో ఆ కమిటి పరిశీలన చేయడం జరుగుతా వుంది అని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఈరోజు బడ్జెట్‌లో దాదాపు 4 సభ్యులు మాట్లాడారు. గౌరవనీయులైన శ్రీ రామకృష్ణారెడ్డి, నోముల నర్సింహయ్య, శ్రీ పాపారావుగారు మాట్లాడారు. శ్రీ రామకృష్ణారెడ్డి గారు దాదాపు ఆరు అంశాల గురించి చెప్పడం జరిగింది. డాక్టర్లు త క్కువగా వున్నారని చెప్పారు. తరువాత కాంపౌండర్సు తక్కువగా వున్నారన్నారు. వెటరినరి పాలిటెక్నిక్ కళాశాలను ప్రతి జిల్లాలో కట్టాలని అన్నారు. పౌల్ట్రీ ఫీడ్‌మీద వున్న టాక్సును తీసివేరిలని చెప్పారు. గత 7 – 8 సంవత్సరాల నుంచి పశువుల ఆసుపత్రులు మంజూరు కాలేదని సమస్యను లేవనెత్తడం జరిగింది. డాక్టర్ల కొరత కొంతవరకు వున్న మాట మీకు తెలియచేసుకుంటున్నాను. ఎందుకంటె, మనకు వెటర్నరి కాలేజీలు గతంలో 2 పనిచేస్తున్నాయి. 1998లో శ్రీ ఎన్. చంద్రబాబుగారు వచ్చిన తరువాత మూడవ కాలేజి గన్నవరంలో శాంక్షన్ ఇచ్చారు. ఈ కాలేజీలో అవసరం అయిన మేరకు పెంచుకోలేకపోయాము. కావున క్వాలిఫైడ్ అయిన డాక్టర్లు రాలేకపోయారు. ఆ సందర్భంలో అవసరం అయిన మేరకు డాక్టర్లను నియమించలేకపోయామని తెలియచేసుకుంటున్నాను. వెటర్నరి అసిస్టెంటు సర్జన్సు 2011 పోస్టులు ఖాళీగా వున్నాయి. 294 పోస్టుల్లో రిటైర్ అయిన వారికి కాంట్రక్టు పద్ధతి మీద

తీసుకోవడం జరిగింది. ఆ విధంగా 280 మంది డాక్టర్లను నియమించడం జరిగింది. 2002 సంవత్సరానికి గన్నవరం కాలేజీని ఏర్పాటు చేసి ఆ కాలేజీ నుంచి వచ్చిన క్వాలిఫైడ్ డాక్టర్సును తొందరగా నియమించడం జరుగుతుంది. అదే విధంగా కాంపౌండర్లు తక్కువగా వున్నారని చెప్పారు.

సా.7.10

అదేవిధంగా కాంపౌండర్స్ కొరత ఉన్న విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 2742 కాంపౌండర్స్ శాంక్షన్ ఉండగా అందులో 590 ఖాళీలు ఉన్నాయి. ఈమధ్యనే 563 ఖాళీలు కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీచేసుకోమని జి.ఓ. ఇచ్చాము. వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్ ఒకటి చిత్తూరులో ఏర్పాటుచేసుకున్నాము. ఈ వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్‌లు రాబోయే రోజుల్లో ప్రతి జిల్లాలో ఏర్పాటుచేసుకోవాలనే ఆలోచనతో ముందుకుపోతున్నాము. ఆవిధంగా తప్పకుండా ప్రతి జిల్లాలో ఒక వెటర్నరీ కాలేజ్ ఏర్పాటుచేయటానికి ప్రయత్నంచేస్తాము. పౌల్ట్రీ ఫీడ్ మీద టాక్స్ తీసివేయమని అడిగారు. తొందరలోనే ఆ పద్దుపైన కూడా చర్చించే అవకాశం వస్తుంది. సంబంధిత మినిష్టర్‌గారిని దీని విషయమై కోరమని సభాముఖంగా తెలియచేసుకుంటున్నాను. గత 7, 8 సంవత్సరాలనుండి ఒక్క పశువుల ఆసుపత్రి కూడా మంజూరు చేయలేదని గౌరవసభ్యులు మాట్లాడారు. 1998వ సంవత్సరంలో 498 పశువైద్యశాలలు ఏర్పాటుచేసుకున్న విషయాన్ని గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. నోముల నరసింహయ్యగారు మాట్లాడుతూ మందిచ్చే దిక్కేలేరని అంటున్నారు. ఆయనకా, లేక పశువులకా నాకు తెలియటంలేదు. ఎందుకంటే ఆయనకు చెవులు తూట్లు పడ్డాయి, ఇంకా ఏవేవే ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి దేనివి మందు ఇవ్వాలో అర్థంకావటంలేదు. ఏదేమైనప్పటికీ మన టార్గెట్ 347.14 లక్షలు కాగా కేవలం 10 నెలల్లో 404.96 లక్షలన కేసెస్‌ను మనం పూర్తిచేసుకున్న విషయాన్ని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఈరోజు జన్మభూమిలో భాగంగా vaccinisation, dewarming మొదలైన అన్ని కార్యక్రమాలు కూడా గ్రామగ్రామానికి వెళ్లి చేస్తున్న సేవలను ఈసందర్భంగా గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. 11 రౌండ్ల జన్మభూమిలో దాదాపు రూ.35 కోట్లు ఖర్చుపెట్టి అన్ని కేంద్రాలకు ఈ సౌకర్యాలను ఏర్పాటుచేసిన విషయాన్ని గౌరవసభ్యులు గమనించాలి. గతంలో గొర్రెలకు సపరేట్‌గా, పశువులకు సపరేట్‌గా మందిచ్చే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని అంటున్నారు. గొర్రెలకు, పశువులకు సపరేట్‌గా ఇచ్చినప్పుడు ఎంత బడ్జెట్ కేటాయించారో ఇప్పుడూ అదే బడ్జెట్ ఇస్తున్న విషయాన్ని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

డబ్ల్యు.టి.ఓ. గురించి నర్సింహయ్యగారు మాట్లాడారు. బయటనుండి పాలు అయిదు రూపాయలకే వస్తాయన్న విషయాన్ని తెలియచేశారు. దీనిగురించి ఇప్పట్లో తాపత్రయం పడాల్సిన అవసరం లేదు. ఈరోజు బయటనుండి వచ్చే పాల రేటు అధికంగా ఉన్నది. ఈమధ్యనే ఇ.హెచ్.టి. మిల్క్ మద్రాస్‌కు వస్తే లీటర్ దాదాపు రూ.70 అమ్మింది. అదే పాలు మన రాష్ట్రంలో రూ.24కు అమ్ముతున్నారు. ఈ రోజు ఎస్.ఎమ్.పి. (స్కిమ్ మిల్క్ పౌడర్) మన దేశంలో కిలో రూ.75కు లభ్యమౌతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ ధర కిలో రెండు డాలర్లుగా ఉన్నది. ఆవిధంగా ఆలోచిస్తే డబ్ల్యు.టి.ఓ. డెయిరీ మీద పెద్దగా ప్రభావం చూపబోదని తెలియచేస్తున్నాను. లీటర్ పాలు రూ.8 అయితే నీరు రూ.12 అని చెప్పారు. వాస్తవమే, కాదని అనటంలేదు. పాలు నిరుపేదనుండి ఆగర్భ శ్రీమంతుని వరకు కొంటారు. కాని మినరల్ వాటర్ మాత్రం ఏ కొద్దిమంది శ్రీమంతులకో ఉపయోగపడుతుందన్న విషయాన్ని గౌరవసభ్యులు గుర్తించాలి. ఆయన శాసనసభకు వచ్చిన తరువాత మినరల్ వాటర్ గుర్తుకు వస్తుంది. ఆయన మినరల్ వాటర్ త్రాగటం ఇప్పుడిప్పుడే అలవాటుపడ్డారు. మామూలు నీరు త్రాగటం మర్చిపోయి మినరల్ వాటర్ తెచ్చుకునే పరిస్థితికి వచ్చారు. మినరల్ వాటర్ గుర్తుకు తెచ్చుకోవద్దని, మామూలు నీరు తెచ్చుకోమని, దానికి దీనికి బేరీజు వేసుకోమని తెలియచేస్తున్నాను.

గల్లా అరుణగారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని ఒకప్పుడు నెలకు 3 లక్షల లీటర్ల పాలు సేకరించే డెయిరీ ఇప్పుడు 3,000 లీటర్లకు పడిపోయిందని చెప్పారు, వాస్తవమే. ఎందుకు ఆవిధంగా పడిపోయిందనేది ఒకసారి ఆలోచించాలి.

1992-93లో అత్యధికంగా 2.73 లక్షల లీటర్ల పాల ప్రొక్యూర్‌మెంట్ చిత్తూరు జిల్లాలో జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు గుర్తుచేస్తున్నాను. ఆరోజు అత్యధికంగా 2.73 లక్షల లీటర్ల పాల ప్రొక్యూర్‌మెంట్ జరిగితే, నెయ్యి మరియు నూనె వంటి ఉత్పత్తులు కూడా అత్యధికంగా ఉత్పత్తి చేయటంవల్ల బయట అమ్ముకోలేని పరిస్థితుల్లో ఎంతకుపడితే అంతకు వాటిని అమ్మివేసి దాదాపు రూ.6 కోట్లు నష్టం రావటం జరిగింది. ఆ నష్టం ఈరోజు వరకు పూడ్చుకోలేకపోతున్నాము. ఆ రోజున కేవలం ఎ.పి. డెయిరీ ద్వారానే పాలు కొనే పరిస్థితి ఉండేది. కాని రాష్ట్రంలో ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలవల్ల ప్రైవేట్ డెయిరీలకు కూడా లైసెన్స్ ఇచ్చినందువల్ల, ప్రైవేట్ డెయిరీలకు కూడా పాలు అమ్మటంవలన మన ప్రొక్యూర్‌మెంట్ తగ్గిపోయిన విషయాన్ని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: చిత్తూరు జిల్లాలోని ప్రైవేట్ డెయిరీ ఎవరిది?

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: ఇచ్చింది ఎవరు? ఆ రోజున కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వారికి లైసెన్స్‌లు మంజూరుచేసిన విషయాన్ని గుర్తించాలని మనవిచేస్తున్నాను. ఒకసారి ప్రభుత్వం ప్రైవేటువారికి లైసెన్స్ ఇచ్చే సిస్టమ్ మొదలుపెట్టిన తరువాత ఎవరైనా ముందుకురావచ్చు. మీరు రావచ్చు, నేను రావచ్చు, ఎవరైనా రావచ్చు. బిజినెస్‌లో ఎవరైనా ముందుకురావచ్చు. అటువంటి లైసెన్స్ సిస్టమ్ పెట్టింది ఎవరనే విషయం గమనించాలని కోరుతున్నాను. పాపారావుగారు మాట్లాడుతూ హెచ్.ఎఫ్., ముర్రా వంటి అధిక పాలను ఇచ్చే బ్రీడ్‌ను డెవలప్ చేయమని చెప్పారు. తప్పకుండా చేస్తాము. ఎ.పి.ఎల్.డి.సి., గోపాలమిత్ర పథకాలు అందుకొరకే పెట్టాము. వచ్చే మూడు సంవత్సరాల్లో పాలను అధికంగా ఉత్పత్తి చేయటం కోసం హెచ్.ఎఫ్., ముర్రా, జెర్సీ వంటి బ్రీడ్‌లను తీసుకురావటం కోసం మేము ప్రయత్నాలు చేస్తున్నాము. 2000-01 వరకు డిపార్ట్‌మెంట్ స్టేషనరీ యూనిట్స్ ద్వారా దాదాపు రూ.21,71,664 పశువులకు ఎ.ఐ. చేయగా 6,80,992 పశువులకు దూడలు పుట్టడం జరిగింది. డిపార్ట్‌మెంట్ మొబైల్ సెంటర్స్ ద్వారా 25 లక్షల పశువులకు ఎ.ఐ. చేయగా 1,243 దూడలు పుట్టడం జరిగింది. జె.కె. ట్రస్ట్ 150 సెంటర్స్‌లో 38,212 పశువులకు ఎ.ఐ. చేయటం జరిగిందనే విషయాన్ని గౌరవసభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. 'బేఫ్' అనే నాన్‌గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ 27,000 పశువులకు ఎ.ఐ. చేయటం జరిగింది. ఈవిధంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే రైతాంగం జీవనస్థితి మెరుగుపరుస్తూ వారి తలసరి ఆదాయం పెంచేందుకు మా శాఖ తరఫున ప్రయత్నం చేస్తూ ముందుకుపోతున్నాము. అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకుని ముందుకుపోతున్న ఈ సందర్భంలో గౌరవసభ్యులు విధించిన కోత తీర్మానాలు ఉపసంహరించాలని, ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఆమోదించాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.
సా.7.20

శ్రీ ఎన్. నరసింహారావు: అధ్యక్షా, ఈరోజు మత్స్యశాఖ డిమాండ్స్‌పైన గౌరవసభ్యులు ప్రస్తావించటం జరిగింది. మన రాష్ట్రం మత్స్య పరిశ్రమ అభివృద్ధి చేయటంలో, సముద్ర సంపద ఉత్పత్తులను పెంచటంలో భారతదేశంలో 7వ స్థానంలో ఉన్నది. మంచినీటి చేపల ఉత్పత్తిలో రెండవ స్థానంలో, రొయ్యల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్నది. రాబోయే రోజుల్లో ఈ మత్స్య పరిశ్రమను ప్రథమ స్థానానికి తీసుకెళ్లాలనే ధ్యేయంతో ప్రభుత్వం పనిచేస్తోంది. గౌరవసభ్యులు రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ వ్యవసాయ రైతులను కూడా మత్స్య పరిశ్రమవైపు మళ్లించటానికి తగినటువంటి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పటం జరిగింది. స్కాంపీ రొయ్యలు పెంచటాన్ని ప్రోత్సహిస్తున్నాము. తీర ప్రాంతాల్లో, తెలంగాణా ప్రాంతంలో ఈ సంవత్సరం ఇప్పటికి 13,300 హెక్టార్లలో ఈ స్కాంపీ బ్రీడ్‌ను అభివృద్ధి చేయటం జరుగుతోంది. రాబోయే కాలంలో కూడా ఎక్కడైనా మంచినీటి రొయ్యలను ఉత్పత్తిచేసేందుకు, పెంచేందుకు ఎవరైనా ముందుకువస్తే డిపార్ట్‌మెంట్ తరఫున తగిన సూచనలు, ఎంఫెడా తరఫున సబ్సిడీ ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఉప్పునీటి రొయ్యలకు వచ్చే వ్యాధులను నివారించేందుకు రైతులకు సదస్సులను ఏర్పాటుచేసి వ్యాధులను ఎలా అరికట్టాలనే విషయంలో తర్ఫీదు ఇవ్వటం జరుగుతోంది. ఆక్వా కల్చర్‌లో నాణ్యమైన సీడ్‌ను

తీసుకునేందుకు ఒక యాక్ట్‌ను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నాము. నోముల నరసింహయ్యగారు మాట్లాడుతూ ఫిష్ సీడ్ కేంద్రాన్ని హుస్సేన్‌సాగర్ వద్దనుండి ఎత్తివేస్తున్నామని చెప్పటం జరిగింది. దానికి బదులు వేరే స్థలాన్ని ప్రభుత్వం కేటాయించటం జరుగుతుంది. తెలంగాణా ప్రాంత మత్స్యకారులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను. పాపారావుగారు మాట్లాడుతూ మంచినీటి రొయ్యలకు అంతర్జాతీయ మార్కెట్ ఉంది కాబట్టి శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి జలాశయాల్లో వీటిని అభివృద్ధి చేయటానికి ప్రయత్నించాలని చెప్పారు. మంచినీటి రొయ్యల పెంపకం నెల్లూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలు, మెదక్‌లోని రెండు చెరువుల్లో చేపట్టటం జరిగింది. ఇంకా ఎవరైనా రైతులు ముందుకు వస్తే మంచినీటి రొయ్యలు పెంచటానికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలియచేస్తున్నాను.

ప్రతిపక్ష సభ్యులు రాజశేఖరరెడ్డిగారు, వరదరాజులురెడ్డిగారు, అసదుద్దీన్ ఓవైసీగారు, సయ్యద్ సజ్జాద్‌గారు తగినన్ని శీతల గిడ్డంగులు సమకూర్చలేదంటూ ఫిషరీస్ డిమాండ్‌పైన ఒక కోత తీర్మానం ఇచ్చారు. ఇతర దేశాలకు ఎగుమతి చేసే రొయ్యలకే శీతల గిడ్డంగులు కావాలి. మన రాష్ట్రంలో దూర ప్రదేశాలకు మరియు ఇతర రాష్ట్రాలకు వెళ్లే చేపలను ఐస్ ప్యాకింగ్‌చేసి ట్రాన్స్‌పోర్ట్‌చేస్తే సరిపోతుంది. శీతల గిడ్డంగులు రెండు నుండి అయిదు శాతం రొయ్యలు, చేపలకు మాత్రమే ఉపయోగించుకోవటం జరుగుతోంది. 525 టన్నుల కెపాసిటీకి సరిపోయే 44 శీతల గిడ్డంగులు మనకు ఉన్నాయి. ఇవి మకు సరిపోతాయి, కనుక మనం ఎటువంటి ఇబ్బందులూ పడటంలేదని తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులు పి. లక్ష్మయ్య, డి. గోపాల్‌గారు, జె. కృష్ణారావుగారు, అసదుద్దీన్ ఓవైసీగారు, సయ్యద్ సజ్జాద్‌గారు మరొక కట్ మోషన్ ఇచ్చారు. మత్స్యకారుల సహకార సంఘాల్లో బోగస్ సొసైటీలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో 4,237 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో బోగస్ సభ్యులు, బోగస్ సొసైటీలను తొలగించాలనే ఉద్దేశ్యంతో జిల్లా, ప్రాంతీయ మరియు రాష్ట్ర స్థాయిల్లో సమావేశాలు జరపటం జరిగింది. జిల్లా కలెక్టర్లకు కూడా గైడ్‌లైన్స్ ఇచ్చి బోగస్ సభ్యులు, సొసైటీలు ఏమైనా ఉంటే తొలగించాలని చెప్పటం జరిగింది. ఆ కార్యక్రమం జరుగుతోంది. అందులో భాగంగానే కేబినెట్ సబ్‌కమిటి కూడా దీనిపై చర్చించిందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. శంకరరావుగారు, ధర్మాన ప్రసాదరావుగారు, ఎమ్. వెంకట రమణగారు, అసదుద్దీన్ ఓవైసీగారు, సయ్యాద్ సజ్జాద్‌గారు ఆక్వా కల్చర్ అభివృద్ధికి చర్యలు తీసుకోవటంలేదని చెబుతూ మరొక కట్ మోషన్ ఇచ్చారు. మంచినీటి చేపల పెంపకంలో, రొయ్యల పెంపకంలో మంచి అభివృద్ధి సాధించాము. దేశవ్యాప్తంగా రూ.5,000 కోట్ల ఫారిన్ ఎక్స్చేంజ్ వస్తుంటే కేవలం మన రాష్ట్రంనుండి రూ.2,000 కోట్ల ఫారిన్ ఎక్స్చేంజ్ సంపాదించటం జరుగుతోంది. మంచినీటి రొయ్యల పెంపకంను ఆక్వా కల్చర్ అథారిటివారికి అనుమతితో క్రమబద్ధీకరించటంతోపాటు రైతులకు అవగాహనా సదస్సులు, ఆక్వా క్లబ్‌లు ఏర్పాటుచేయటం జరుగుతోంది. ఆరోగ్యవంతమైన రొయ్య పిల్లల సరఫరాగురించి సీడ్ యాక్ట్ కూడా త్వరలో తీసుకురావాలనే ఒక ప్రతిపాదన కూడా ఉన్నది. రోగ నిర్ధారణ కేంద్రాలను కూడా నెలకొల్పటం జరుగుతోంది. జక్కంపూడి రామ్మోహనరావుగారు, జి.ఎస్. రావుగారు, అసదుద్దీన్ ఓవైసీగారు, సయ్యద్ సజ్జాద్‌గారు, నోముల నరసింహయ్యగారు, సున్నం రాజయ్యగారు మత్స్యకారులకు వసతి గృహాలు ఏర్పాటుచేయటంలేదని ఒక కట్ మోషన్ ఇచ్చారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 8,72,000 మంది మత్స్యకారుల సంక్షేమం గురించి మత్స్యశాఖ మరియు వెనుకబడిన సంక్షేమశాఖ కృషిచేస్తోంది. మత్స్యకారులకు పక్కా గృహాల నిర్మాణం పెద్దయెత్తున చేపట్టటం జరిగింది. మత్స్యకారులకు జీవితభీమా సదుపాయమే కాకుండా గతంలో చనిపోయిన వారికి ఇచ్చే రూ.30,000 మొత్తాన్ని ఈనాడు రూ.50,000కు పెంచటం జరిగింది. వేట లేని కాలంలో మత్స్యకారులకు ఆర్థిక సహాయం అందించేందుకు రిలీఫ్ కమ్ సేవింగ్స్ పథకాన్ని ఒకదాన్ని ప్రవేశపెట్టటం జరిగింది. దానిద్వారా వేట లేని సమయాల్లో వారిని ఆదుకోవటం జరుగుతోంది. మత్స్యకారుల పిల్లల కోసం 17 ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటుచేశాము.

గౌరవనీయులు శ్రీ కె. హరిబాబుగారు విశాఖపట్టణం-1 నియోజకవర్గంలో మత్స్యకారుల గృహాల మంజూరుకు సంబంధించి కట్ మోషన్ ఒకటి ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 5 సంవత్సరాల్లో మత్స్య కార్మికుల కోసం 37,267 గృహాలు మంజూరుచేశాము. అందులో విశాఖపట్టణం జిల్లాకు 4,190 గృహాలు మంజూరుచేయగా అందులో విశాఖపట్టణం-1 నియోజకవర్గంలో 24 గృహాలు మంజూరుచేయటమైనది. కాని గృహాల నిర్మాణం యాజమాన్యం చేపట్టకపోవటంవల్ల జిల్లా కలెక్టర్ వాటిని భీమిలిలోని అగ్ని బాధితులకు ట్రాన్స్‌ఫర్ చేయటం జరిగింది. గౌరవనీయులు శ్రీ నోముల నరసింహయ్యగారు నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం జానపరెడ్డిగూడెంలో క్రొత్తగా మత్స్య పారిశ్రామిక సహకారసంఘాన్ని స్థాపించటానికి అనుమతి ఇవ్వటంలేదని కట్ మోషన్ ఇచ్చారు. క్రొత్తగా మత్స్య పారిశ్రామిక సహకారసంఘాలలో సభ్యులు కాదలచినవారికి వృత్తి పరీక్ష నిర్వహించబడింది. కాని నేటివిటీ సర్టిఫికెట్స్ ఇవ్వటంలో ఆలస్యం జరిగింది. తదనంతరం బోగస్ సొసైటీలలో సభ్యులను తొలగించే కార్యక్రమం ఉండటంవల్ల క్రొత్త సొసైటీలను నిలిపివేయటం జరిగింది. అందువల్ల అది ఆగిపోయిందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులు పేర్కొన్న విషయాలన్నింటిలోనూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది కాబట్టి గౌరవసభ్యులు ప్రతిపాదించిన కోత తీర్మానాలు వాపసు తీసుకుని డిమాండ్ నంబర్.41ని ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: సెరికల్చర్ అగ్రికల్చర్‌లోనే డిస్కస్ చేయటం జరిగింది. కట్ మోషన్స్ ఎవరూ ఇవ్వలేదు. ఇద్దరు సభ్యులు దీని గురించి మాట్లాడారు. వారు అడిగినదానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాపైన ఉన్నది. సెరికల్చర్‌ను అందరూ మర్చిపోతున్నారు. అది గుర్తుచేద్దామనే ఉద్దేశ్యంతోనే మాట్లాడటానికి ప్రయత్నం చేస్తున్నాను. ఎన్నో సంవత్సరాలనుండి చైనా ఈ సెరికల్చర్ వ్యాపారం చేస్తోంది. ప్రపంచం మొత్తం ఈనాడు చేస్తున్న 80,520 మెట్రిక్ టన్స్ సెరికల్చర్ ఉత్పత్తిలో ఒక్క చైనా దేశమే 57,235 మెట్రిక్ టన్స్ ఉత్పత్తి చేస్తోంది. అంటే 71% చైనా దేశం నుండి వస్తోందన్న మాట. మన భారతదేశం కేవలం 12,954 మెట్రిక్ టన్స్ ఉత్పత్తి చేస్తోంది. భారతదేశంలో మన ఆంధ్ర రాష్ట్రం రెండవ స్థానంలో ఉన్నది. గల్లా అరుణగారు మట్లాడుతూ పట్టుగూళ్ల కిలో గతంలో రూ.400 ఉండేదని, వాటి ధర ప్రస్తుతం రూ. 130కు పడిపోయిందని చెప్పారు. పట్టుగూళ్ల ధర కిలో రూ.400 ఎప్పుడూ లేదు. వీటి ధర రూ.100 నుండి రూ.200 మధ్యన ఉంటుంది. కిలో రూ.130 ఉన్నప్పటికీ రైతులకు మంచి ఆదాయం వస్తుంది. ఎందుకంటే గతంలో 100 గూళ్లకు 40 కిలోల పట్టు ఉత్పత్తికాగా నేడు అది 60 నుండి 65 కిలోలకు పెరిగింది. సిల్క్ ధర రూ.1300 నుండి రూ.900కు పడిపోయిందని చెప్పటం జరిగింది. సిల్క్ ధర పడిపోతే చేనేత కార్మికులకు లాభం జరుగుతుందిగాని నష్టం జరగదు. దీనివల్ల రైతులకు ఎటువంటి నష్టం ఉండదు. రైతులు పాత వ్యవసాయ పద్ధతిలు పాటిస్తున్నారని చెప్పటం జరిగింది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించేందుకే 'రైతుమిత్ర' ద్వారా వారికి ట్రైనింగ్ ఇప్పిస్తున్నాము. సెరికల్చర్ మార్కెట్ యార్డ్‌లలో స్త్రీలకు మరుగుదొడ్లు లేవని చెప్పటం జరిగింది. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. త్వరలోనే వాటిని అక్కడ ఏర్పాటుచేస్తాము. బైరెడ్డి రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ భవిష్యత్తులో డబ్ల్యు.టి.ఓ.వల్ల సెరికల్చర్ పరిశ్రమకు వచ్చే సవాళ్లను ఏవిధంగా ఎదుర్కొనబోతున్నారని అడిగారు. డ బ్ల్యు.టి.ఓ.ను దృష్టిలో ఉంచుకుని హిందూపూర్‌లో రీసెర్చ్ సెంటర్‌లో క్రొత్తరకం రేసెస్‌ను కనుగొనటం జరిగింది.

రా.7.30

దానికి స్వర్ణాంధ్రా అని పేరు కూడ పెట్టుకోవడం జరిగింది. కల్పతరువు అనే పేరు కూడ పెట్టుకోవడం జరిగింది. ఈ పట్టుగుళ్లను టు-ఎ, త్రీ-ఎ గ్రేడుల స్థాయి నుండి వాణిజ్య స్థాయిలో అమ్ముకోవడానికి గాను పట్టుగుళ్ల నాణ్యతను పెంపొందించుకున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అయితే ఈ స్వర్ణాంధ్రా పట్టుగుళ్లను ఎక్స్‌పోర్టు చేయడానికి పర్మిషన్ లేదు. ఇప్పటి వరకు ఉత్పత్తి చేసిన గుళ్లను అనంతపురం, చిత్తూరు జిల్లాలకే ఎక్కువగా ఇవ్వడం జరిగింది. వ్యవసాయ పద్దులో భాగమైన ఈ సెరీకల్చర్ డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా కోరుకొంటూ, సెలవు తీసుకొంటున్నాను.

డా.ఎం.వి. మైసూరారెడ్డి : స్పీకర్ సార్, అగ్రికల్చర్ డిమాండ్ మీద మాట్లాడుతున్నప్పుడు మా పార్టీ మీద డబ్ల్యూ.టి.ఓ. అగ్రిమెంట్ విషయమై మా పార్టీ మీద కొన్ని అలిగేషన్స్ వచ్చాయి. కాబట్టి కొంచెం వాటిని ఎక్స్‌ప్లేయిన్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఆనాడు డంకెల్ ప్రతిపాదనల మీద, డబ్ల్యూ.టి.ఓ. అగ్రిమెంట్ మీద మేము ఏదో గుడ్డిగా సంతకాలు పెట్టామని చెప్పారు. కాబట్టి ఒకసారి డంకెల్ ప్రతిపాదనలు ఏమిటి అనేది చూస్తే తెలుస్తుంది. దానిని నేను చదివి వినిపిస్తాను. All domestic support in favour of agricultural producers will be exceptional of certain measures which have been exempted. Export subsidy which are in nature of direct subsidy shall be subjected to commitment for reduction of Budgetary outlay and quantities by 36% and 24% respectively from the year 1993 and 1999. There shall be comprehensive tariffication and ordinary customs duty including from the resulting from tariffication shall be reduced from 1993 to the year 1999 on a simple average basis of 36% with a minimum rate of reduction of 15% for each tariff line. The proposal for developed countries envisages the following special treatment:

Countries which have aggregatge support levels up to 10% for individual agricultural products shall not be required to make reduction.

Investment subsidies which are generally available to agricultural input subsidies provided to low income resources poor farmers have been exampted from the purview of reduction commitment. In addition to the above developing countries which have balances of payment restriction such as India have been exempted from the purview of tariffication of non-tariff.. Further they have been given the facility of offering ceiling binding on tariffs.

సరే, మంత్రిగారు చాల వివరాలిచ్చారు. మన దేశంలోనే సబ్సిడీలు చాల తక్కువగా ఉన్నాయి, పెంచుకోవాలన్నారు. ఆనాడు జాయింట్ పార్లమెంటరీ కమిటీలో అన్ని పార్టీల వాళ్లు కూర్చొని విధాయకాలు చర్చించిన తరువాతనే అప్పటికి మేలు చేకూర్చే అంశాల్ని మాత్రమే పరిగణనలోకి తీసుకొని, నష్టాలను నెక్స్ట్ రౌండ్స్ ఆఫ్ టాక్ లో సరిదిద్దుకోవచ్చు అని అనుకొన్నారని మంత్రిగారు వివరణ ఇచ్చారు. కాబట్టి నాకు శ్రమ తగ్గించారు. 1995 జూలైలో డబ్ల్యూ.టి.ఓ. ఎస్టాబ్లిష్ అయింది. 1996 సంవత్సరంలో జరిగిన రౌండ్‌లో డబ్ల్యూ.టి.ఓ. అగ్రిమెంట్ మీద ఆనాటి యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో కామర్స్ మినిస్టర్‌గా ఉన్న బోళ్ల బుల్లిరామయ్యగారు సంతకం పెట్టారు. అప్పుడు అగ్రికల్చర్‌కు సంబంధించిన సబ్జెక్టులు వచ్చాయి. నేనేమి వారిని తప్పు పట్టడం లేదు. ఎందుకంటే ఆనాడు ఉన్న రాజకీయ అస్థిరత వల్ల అధికార యంత్రాంగానిదే పై చేయి అయి, అధికారంలో ఉన్న చాల మంది డబ్ల్యూ.టి.ఓ.లోకి వెళ్లాలన్న తపనతో సంతకాలు పెట్టినందువల్ల ఇది జరిగింది. ఆ తరువాత 13 రోజుల ప్రభుత్వ హయాంలో రామకృష్ణ హెగ్డేగారు 894 ఐటెమ్స్ కు సంతకాలు చేశారు. వీటి వల్ల మనకు పేటెంట్ రైట్స్ విషయంలో మనకు ఇబ్బందులు వచ్చిన మాట వాస్తవం . ఈ సంతకాల వల్ల కల్గిన నష్టాన్ని రెక్టిఫై చేయాలంటే చాల ఇబ్బంది అన్న మాట వాస్తవమేనా, కాదా మంత్రిగాయి తెలియచేయాలి. అలాగే, 1999లో మురసోలి మారన్ 1429 ఐటెమ్స్‌కు సంతకాలు చేశారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వారు పామ్‌ప్లెట్ అనను కాని ఒక ముసాయిదా తీర్మానాన్ని ప్రపోజ్ చేశారు. డంకెల్ ప్రతిపాదనల వల్ల కలిగే నష్టాల గురించి చెప్పినందువల్ల ఇక ఆ పామ్‌ప్లెట్ గురించి నేను పెద్దగా విశదీకరించనక్కర్లేదు. తెలుగుదేశం పార్టీ సదస్సులోనే పెట్టారు కాబట్టి . కాకపోతే, ఈనాడు సబ్సిడీల విధానం గురించి వచ్చేసరికి డెవలప్డ్ కంట్రీస్‌ల్లో ఎక్కువగా ఉన్నాయి, కాబట్టి ఇండియాలో కూడ పెంచవలసిన అవసరం ఉందన్నారు. కాబట్టి, నేను మంత్రిగారిని అడుగుతున్నాను, మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం . అనేక వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. సన్నకారు రైతులు ఎక్కువగా ఉన్నారు. కాబట్టి రైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తే ఏమైన ఇబ్బందులేమైన ఉన్నాయా? ప్రపంచ బ్యాంక్ కు తలొగ్గకుండా ఇచ్చే దానికి ప్రయత్నం చేస్తారా?

తరువాత అధ్యక్షా, ప్రతిపక్షంలో బి.జె..పి. ఉన్నప్పుడు వాళ్లు చెప్పిన మాటలనే చెపుతాను. నా స్వంతంగా చెపుతున్నవి కాదు. The B.J.P. urges the Government to seek renegotiation of the Dunkel proposal specially to ensure that in agriculturre decision making power remains vested in respect of the respective countries

as at present- అని చెప్పారు. సజేషన్స్ ఇచ్చారు. కాబట్టి ఇప్పటి ఇండియన్ గవర్నమెంట్‌లో మీరు మిత్రపక్షంగా ఉన్నారు కాబట్టి వీళ్లు కూడ ఈ ప్రతిపాదనకు అంత పెద్దగా వ్యతిరేకించకపోవచ్చు . కాబట్టి మంత్రిగారు ఈ శాసనసభలో రిజల్యూషన్ పాస్ చేసి పంపిస్తే బాగుంటుంది . మా పార్టీ నుండి కూడ పెద్దగా అవరోధం ఉండదు. ఆ రిజల్యూషన్‌ను చదివి వినిపిస్తాను. The essence of Dunkel Agreement on agriculture is being diluted.

ఛైర్మన్ : అదంతా చదవవలసిన అవసరం లేదండీ

శ్రీ డి.ప్రసాదరావు (నరసన్నపేట) : ఇందులో స్పెసిఫిక్‌గా మా మీద కామెంట్ వచ్చింది కాబట్టి క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది అధ్యక్షా .

డా.ఎం.వి.మైసూరారెడ్డి : సార్, రెండు నిమిషాలు ఇవ్వండి. రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మేము చాలసేపటి నుండి కూర్చొని ఉన్నాం ...

ఛైర్మన్ : మీరు రిజల్యూషన్ మూవ్ చేస్తామంటున్నారు. That will not be considered now.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : నేను సజేషన్ మాత్రమే ఇస్తున్నాను. నేను మూవ్ చేయడం లేదు. నేను ఎవర్నిండీ మూవ్ చేయడానికి? నేను ప్రతిపక్షంలో ఉన్నాను. వారు మూవ్ చేస్తే మేము సహకరిస్తామంటున్నాం . I am not moving. I am giving an advice to the Minister. "The essence of Dunkel agreement on agriculture is being diluted at the behest of the advanced countries in W.T.O. which will adversely affect the developing countries like India. Hence, India should formulate an independent policy on trade and agriculture in relation to developing and under-developed countries in the world accordingly."

ఆయనకు ఇష్టం అయి, సంతోష పడితేనే మళ్లీ డిస్‌కస్ చేసి, రిజల్యూషన్ మూవ్ చేయవచ్చు. నాకేమి అభ్యంతరం లేదు. మనకు మేలు జరగాలనే చెపుతున్నాను. ఎందుకంటే నెక్స్ట్ రౌండ్ ఆఫ్ టాక్స్‌లో అగ్రికల్చర్ ఇష్యూస్ వస్తున్నాయి కాబట్టి, ఇప్పటి నుండే మనం సమాయత్తం అయి, వ్యవసాయ రంగంలో ఇప్పటి వరకు మనం ఎదుర్కొన్న నష్టాల గురించి వివరించి, వాటిని నివారించుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రతి ఎకనామిస్ట్ కూడ ఈ రోజు చెపుతున్నారు .మంత్రిగారు కూడ చెప్పారు కాబట్టి నెక్స్ట్ సియోల్‌లో జరిగే రౌండ్‌లో చర్చించేదానికి నేను ఈ రిజల్యూషన్ ఉపకరిస్తుందని చెపుతున్నాను. నేను మూవ్ చేయడం లేదు. వారు మూవ్ చేయడానికి సంసిద్ధులై, వారు ఇష్టపడితే మూవ్ చేయవచ్చు.

తరువాత అధ్యక్షా, మన రాష్ట్రంలో చాల వెనుకబడిన ప్రాంతాలున్నాయి. ఇటు తెలంగాణాలో కాని, అటు రాయలసీమ ప్రాంతంలో కాని మెట్ట వ్యవసాయం ఉంది, సన్నకారు రైతులు ఉన్నారు కాబట్టి మనం సబ్సిడీలు పెంచుకొనే దానికి ఇబ్బంది లేదు కాబట్టి, డబ్ల్యూ.టి.ఓ. అగ్రిమెంట్ ప్రకారం ఇబ్బందికర పరిస్థితులు లేవన్నారు కాబట్టి, వారు విధించిన సీలింగ్ కంటే తక్కువుగా ఉన్నాం కాబట్టి, ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను, రైతుల పట్ల వారికి సదాభిప్రాయం ఉంటే, నేను ఒకే ఒక కోరిక కోరుతున్నాను.
రా . 7 . 40

మేము పెట్టుకున్న భూమి మీద పంట పండించుకుంటే పన్నులు ఎందుకు అని నా ప్రశ్న . వారికి కూడా సమ్మతమౌతుందని అనుకుంటున్నాను . వ్యవసాయ ఉత్పత్తుల మీద మార్కెటింగ్ ఫీజు, రూరల్ డెవలప్‌మెంట్ సెస్ అని వేస్తున్నారు . ఇది రైతులకు ఉపయోగపడడంలేదు . ప్రభుత్వ ఖజానాకు తరలించబడి ఇతర కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారు కాబట్టి , వ్యవసాయదారులకు మేలుచేసే కార్యక్రమాలు చేయడంలేదు కాబట్టి రూరల్

డెవలప్‌మెంట్ సెస్, మార్కెటింగ్ ఫీజు రద్దు చేస్తారా అని అడుగుతున్నాను . ఇన్‌పుట్స్ మీద విత్తనాల మీద ఎరువుల మీద, మందుల మీద వ్యవసాయ ఉత్పత్తుల మీద వేస్తున్న సేల్స్‌ట్యాక్స్ ఎత్తివేస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .

అధ్యక్షా, ఇది కోపరేటివ్ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న . వాణిజ్యబ్యాంకులు వన్‌టైం సెటిల్‌మెంట్ అని బ్యాంకులలో వడ్డీలు మాఫీచేసి, అసలు తీసుకుని వన్ టైం సెటిల్‌మెంట్ చేస్తున్నారు . అందువలన కోపరేటివ్ సెంట్రల్‌బ్యాంకులలో రుణాలమీద ఉన్న పీనల్ ఇంటరెస్ట్‌ను తగ్గించి వన్‌టైం సెటిల్‌మెంట్ తీసుకోవడంలో మంత్రిగారి అభిప్రాయం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు) ః అధ్యక్షా, ఇంతకుమునుపే మన వ్యవసాయ శాఖ మంత్రిగారు సమాధానం చెప్పారు . ఆ సమాధానం విన్న తరువాత మన రైతాంగాన్ని , మన వ్యవసాయరంగాన్ని ఎలా కాపాడుకుంటారో చాలా డౌటుగా ఉంది . దానికి సరైన రూపకల్పన ఏమిటి ? సమాధానంలో రాలేదని నేను భావిస్తున్నాను . ఏప్రిల్ 1 నుండి వ్యవసాయ ఆహార పదార్థాలు మొత్తం 715 వస్తువులను బయటనుండి దిగుమతి చేసుకోడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది . ఇవన్నీ కూడా మన రాష్ట్రానికి కూడా దిగుమతి అయ్యే ఒప్పందం ఉందని తెలిసింది . ఈ ఒప్పందం వలన మన రైతాంగానికి, వారి వ్యవసాయ ఉత్పత్తులకు దెబ్బ తగులుతుంది . దానికి మంత్రిగారు సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను . ధాన్యం కొనుగోలుకు సంబంధించిన విషయానికి వస్తే , మొన్న కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో చాలా దగా జరిగిందన్నది మనకు తెలిసిన విషయమే . బాగాలేదనే పేరుతో వచ్చినవాటిని రిజెక్ట్ చేస్తే మళ్లీ దళారుల దగ్గరకు వెళ్లి తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోయిన పరిస్థితి మనకు తెలిసిందే . ఎఫ్‌సి ఐ ద్వారా ధాన్యాలు కొనుగోలు చేయవద్దని నిర్ణయాలు జరిగాయి. అలాగే ప్రజా పంపిణీ విధానం రద్దు చేయడానికి కూడా నిర్ణయాలు తీసుకున్నారు . మనవద్ద తెల్ల కార్డులు వున్న రైతాంగం నుండి మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు . దీనికి సమాధానం చెప్పించాలని కోరుతున్నాను . మంత్రిగారు చెబుతూ వ్యవసాయం డెవలప్ చేయాలంటే మెషినరీ కొనాలని చెప్పారు . కొద్దిపాటి భూమి వున్న వారు వ్యవసాయం చేసుకోడానికి పెట్టుబడులకే స్థోమత లేక నష్టపోతున్నారు కనుక వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే మెషినరి కొనుగోలుకు ప్రభుత్వం ఎంత కేటాయిస్తున్నది . కొన్న తరువాత వాటిని చిన్న వ్యవసాయదారులకు ఇస్తారా ? లేకపోతే కొని పెద్దవారికి ఇచ్చి చిన్నవారి భూమిని వారికి అప్పజెపుతారా ? అన్నదానికి సమాధానం కావాలి .
ప్రైవేటీకరణ చేయబోతున్నారు అనే డౌట్ ఉంది. మేము ప్రైవేటీకరణ జరగవద్దని కోరుకుంటున్నాము . వ్యవసాయాన్ని ముందుకు నడిపించడానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ జి రామకృష్ణా రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు అనేక విషయాలతో చాలా చక్కగా సమాధానం చెప్పారు . కానీ కొన్ని విషయాలు మాత్రం దాటవేసి సమాధానం చెప్పడానికి వెనుకంజ వేశారు . వ్యవసాయ మంత్రిగారు ఈ కల్తీ విత్తనాల వలన నష్టపోయిన రైతాంగానికి ప్రధానంగా రు 2 కోట్ల 25 లక్షలు కాంపెన్సేషన్ ఇప్పించామని చెబుతున్నారు . పొందిన విషయం వాస్తవం అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాము . వరంగల్ జిల్లాలోనే కాదు. కరీంనగర్ జిల్లాలో కూడా 3 వేల 600 ఎకరాలలో సాయిరాం సీడ్స్, వరంగల్ ఏజెన్సీ నుండి పత్తి విత్తనాలు కొనుగోలు చేయడం జరిగింది . కరీంనగర్ జిల్లాలో 3,600 ఎకరాలలో ఈ విత్తనాలు పెట్టారు . అక్కడ ఉన్న రైతాంగం నష్టపోయిన కారణంగా పరిహారం ఇప్పించాలని ప్రజాప్రతినిధుల మీద వత్తిడి తేవడం జరిగింది . డిడిఆర్‌సి మీటింగ్‌లో తీర్మానం చేయడం, గౌరవ మంత్రిగారిని కలవడమే కాక, అసెంబ్లీలో చర్చకు వచ్చిన విషయానికి మంత్రిగారు సమాధానం చెప్పాలి . నష్టపోయిన రైతాంగానికి నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతున్నారు .

రెండవది మార్కెటింగ్ యార్డులలో 3 లక్షల 80 వే ల మందికి శిక్షణ ఇచ్చామని అంటున్నారు . వీటి వలన రైతులకు ఏ మేరకు లాభం జరుగుతుందో ఆలోచించాలి . అధికారుకు శిక్షణ ఇప్పించి గ్రామ గ్రామాన రైతులకు వారిద్వారా ఇప్పించాలి . ముందు మనం వ్యవసాయ విస్తరణ అధికారులకు సరైన పద్ధతిలో శిక్షణ ఇప్పించగలిగితే గ్రామాలలో వున్న రైతాంగం చైతన్యవంతం కావడానికి అవకాశం ఉంది . దీనిపట్ల సరైన చర్య తీసుకోవలసిన అవసరం ఉంది .

అరోమాటిక్ మెడిసిన్ ప్లాంట్స్ వేసినందువలన ప్రపంచం మొత్తం మీద డిమాండ్ వుంటుందని చెబుతున్నారు . వీటిని వ్యవసాయదారులకు ఏ పద్ధతిలో అందజేస్తారు ? వీటిని సాగు చేసేందుకు గాను వ్యవసాయదారులకు ఏ రకమైన శిక్షణ ఇస్తున్నారో మంత్రిగారు చెప్పలేకపోయారు . మిర్చిపంట ప్రపంచంలో మనమే ఎక్కువగా పండిస్తున్నామని అంటున్నారు . ఎగుమతులు చూస్తే 0 . 2 మాత్రమే చేయగలుగుతున్నాము . ఇందులో రసాయనాల వాడకం ఎక్కువగా ఉంది . దానికి ఏ విధమయిన పద్ధతిలో రసాయనాల వాడకం తగ్గిస్తారు ? సహజ ఎరువులను తయారుచేయడానికి ముందుకు పోతున్నామనే కంటే వెనుకంజ వేస్తున్నాము . ఇన్‌పుట్స్‌కు సబ్సిడీ ఇచ్చారు . కరీంనగర్ జిల్లాలోని కొన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన తరువాత డివిజన్ కేంద్రాలకు వచ్చిన వారికి 25, 15 కిలోలు యూరియా, మందులు సరఫరా చేశారు . అవి రైతులు డివిజన్ కేంద్రానికి తిరగడానికి బస్సు కిరాయిలకు సరిపోలేదు . కాబట్టి ఎక్కడికక్కడ మండల కేంద్రాలలో ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నాను .

అధ్యక్షా, గత సంవత్సరం పవర్ టిల్లర్స్ వంటి ఆధునిక పనిముట్లతో వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అన్నారు . ట్రాక్టర్లు ఇంకా ఇతర ఆధునిక పనిముట్ల కొనుగోలుకు సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించాలి . ఈ విషయంగా రైతులు హె డ్‌క్వార్టర్స్‌లో పవర్‌టిల్లర్లు, నాగళ్ళు, స్ప్రేయర్స్ వంటి పనిముట్ల కావాలని అప్లికేషన్లు పెట్టుకున్నారు . మంత్రిగారు ఆ పనిముట్లు రైతులకు అందజేసేందుకు చర్యలు తీసుకుని, ఆ విధంగా వ్యవసాయ రంగాని ముందుకు తీసుకుని పోవాలని కోరుతున్నాను .

రా.7.50

అట్లాగే డ్రిప్ ఇరిగేషన్ మీద 90% సబ్సిడీ వుండేది. కాని గత 2 సంవత్సరాల నుంచి ఆ సబ్సిడీని తీసేసారు. మరి కరువు ప్రాంతాలలో హార్టికల్చర్ వంటి వాటిని ఏ విధంగా డవలప్ చేస్తారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. మా వ్యవసాయ శాఖా మంత్రి గారికి రైతాంగం మీద చాలా ప్రేమ వున్నది, వారిని అభివృద్ధి చేయాలనే ఆలోచన వుంది. మంత్రిగారు తమ ఆలోచనలను అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఎఫ్.సి.ఐ.లు రైతుల దగ్గర సేకరించిన బియ్యాన్ని రైస్ మిల్లర్లు కొంటున్నారు. వారు కొనుక్కొని, దానికి పాలిష్ చేసి, మళ్ళీ ఎఫ్.సి.ఐ.కే అమ్ముతున్నారు. అటువంటి పరిస్థితులలో రైతాంగం తాము పండించిన పంటను అమ్ముకోలేని పరిస్థితులు వున్నాయి. ఈ విషయంపై సరియైన పద్ధతులలో చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది.

మంత్రిగారు రేషన్ కార్డుల గురించి చెప్పారు. చిన్న విషయాలలో చిన్న చిన్న క్లారిఫికేషన్స్ రావలసి వుంది. రేషన్ కార్డుల విషయంలో, గ్రామాలలో వుండే సగానికి సగం మంది డీలర్లు డి.డి.లు కట్టడంలేదు. అది పెద్ద సమస్య అయిపోయింది. ఆ సమస్యను ఎట్లా పరిష్కరిస్తారో మంత్రిగారు చెప్పాలి. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి కాని, పి.డి.ఎస్. నుంచి కాని అధికారులు వెళ్లి దానికి ఆల్టర్‌నేటివ్ ప్రయత్నాలు చేస్తారా అనేది చెప్పాలి. రేషన్ కార్డుల ఏరివేత గురించి చెప్పారు. రేషన్ కార్డులు సరియైన

పద్ధతిలో లేవు. అనేక వేల మందికి రేషన్ కార్డులను ఇవ్వవలసిన అవసరం వుంది. వారికి ఎప్పుడు ఇస్తారు? బోగస్ రేషన్ కార్డులను ఎప్పుడు ఏరివేస్తారు?

(ఈ దశలో మైక్ కనక్షన్ తొలగించబడింది)

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి : అధ్యక్షా, అక్వా కల్చర్ గురించి గౌరవ ఫిషరీస్ మినిస్టర్ గారు చెప్పారు. 5000 కోట్లు అక్వా కల్చర్ ద్వారా ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ మన దేశానికి వస్తుంది, అందులో రు.2000 కోట్లు మన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వస్తుందని చెప్పారు, సంతోషం. కాని ఇప్పటివరకూ అక్వా కల్చర్ రైతుల కష్ట సుఖాల గురించి, వారి సమస్యల పరిష్కారం గురించి కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. అటువంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం వారి గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. వారు తెచ్చుకున్న రొయ్య విత్తనాలకు సర్వైవల్ ప్రాబ్లమ్ వస్తోంది. కొన్ని హాచరీలలో 20% సర్వైవల్ కూడా లేదు. ఒక రొయ్య పిల్లను రు.1/-, రు.1.35 కు కూడా అమ్ముతున్నారు. కాని సర్వైవల్ లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు.

ఇటీవల మంత్రిగారు ఒక చట్టాన్ని తీసుకువస్తున్నామని చెప్పారు. సీడ్ సర్టిఫికెట్ గవర్నమెంట్ ఇస్తుంది, దానికి ఒక కమిటీ వుంటుందని అన్నారు. మీరు చట్టాన్ని తెచ్చేటపుడు రొయ్యల రైతుల అసోసియేషన్ మెంబర్స్‌ను సభ్యులుగా చేయవలసిన అవసరం వుంది. ఇంకొక ప్రాబ్లమ్ ఏమిటంటే, ఫ్రెష్ వాటర్ ప్రాన్ 20 కౌంట్ కె.జి. రు.690 వుంది. ఈ రోజుకు అది కె.జి. రు.500/- లకు పడిపోయింది. అంటే, ఒకేసారి రు.190 రేటు పడిపోయింది. ఈ పరిస్థితులలో అక్వా కల్చర్ రైతులు అయోమయ పరిస్థితులలో వున్నారు. ఎక్స్‌పోర్టర్స్ అందరూ సిండికేట్ అవుతున్నారు. వారు అనుకున్నపుడు రేటు తగ్గించేస్తున్నారు, తరువాత కావాలంటే, రేటు పెంచుతున్నారు. అటువంటి అవకాశం లేకుండా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, రేటు ఫ్లక్చువేషన్ లేకుండా చూడవలసిన అవసరం వుంది.

అదే విధంగా అక్వాకల్చర్ చేసే చోట ఎకరానికి రు.2700 శిస్తు కట్టమని కొంతమంది రెవిన్యూ అధికారులు వత్తిడి చేస్తున్నారు. సి.ఎం.గారు అంతకు ముందు రు.500 కలెక్ట్ చేయడానికి కన్‌సిడర్ చేస్తామని చెప్పారు. అనేక జిల్లాలలో ఎకరానికి రు.500 శిస్తు వసూలు చేస్తున్నారు కాని ఇంకా కొన్ని చోట్ల అధికారులు 2700 కట్టాలని అంటున్నారు. వి.ఎ.ఒ.లు రు.500 కట్టించుకుని, ఎక్స్‌ట్రా మనీ రైతుల దగ్గర డిమాండ్ చేసే పరిస్థితి వుంది. అలా కాకుండా క్లియర్‌గా రు.500 పెర్ యాకర్ శిస్తు అనే ఆర్డర్ ఇవ్వాలి.

అలాగే ఎఫ్.సి.ఐ.లో ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్ల దగ్గర రు.100 బాండ్ పేపర్ మీద మేము నెల రోజుల తరువాత డబ్బులు ఇస్తాము, ఎప్పుడు ఇస్తే అప్పుడు డబ్బులు తీసుకుంటామని ఎఫ్.సి.ఐ. వారు మిల్లర్ల దగ్గర వ్రాయించుకున్నారు. ఇన్ టర్న్, మిల్లర్లు రైతుల దగ్గర, నెల రోజుల అప్పు, రెండు నెలల అప్పు అయితేనే తీసుకుంటామని చెప్పే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా బాండ్ వ్రాయించుకునే పరిస్థితి లేకుండా, ఎప్పటికప్పుడు క్యాష్ కట్టే పరిస్థితి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ కె.కోటేశ్వర రావు (మధిర) : అధ్యక్షా, సహకార శాఖా మంత్రిగారు సహకార శాఖ పటిష్టత కొరకు చాలా సంస్కరణలు తీసుకొస్తున్నామని అన్నారు, చాలా సంతోషం. రైతులను ఆదుకోడానికి ముందుకు వచ్చే వాణిజ్య బాంకులున్నప్పటికీ, వాటితో మనకు ఎదురయ్యే అనుభవాలను చూస్తుంటే, సహకార బ్యాంకులే ఎప్పుడూ రైతులకు అందుబాటులో వుండి, కావలసిన పరపతి సౌకర్యాలను కల్పించడంలో ఒక విశిష్టమైన పాత్రను పోషిస్తున్న సంగతి మనకు తెలుసు. సహకార వ్యవస్థలో, పై అంతస్థులో, ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయిలో వుండే ఆప్కాబ్ వంటివి ఆర్థికంగా పటిష్టంగా వున్నా, కేంద్ర

సహకార బ్యాంకులు కొంతమేరకు పటిష్ఠంగా లేకపోయినా, మంత్రిగారు చెప్పిన సెక్షన్ 11 లో దాదాపు 13 బ్యాంకులు వుంటే, ఈ సంవత్సరం 8 బాంకులు ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాల నేపద్యంలో సెక్షన్ 11 పరిధిలోనుంచి బయటకు రావడం జరిగింది.

అన్నిటికంటె, సహకార వ్యవస్థలో, క్రింది స్థాయిలో వుండే ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలు పటిష్ఠంగా లేకపోతే సహకార వ్యవస్థ మనుగడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు వున్నాయని మనం ఈ సందర్భంగా చెప్పుకోక తప్పదని ఈ సభలో నేను ఒకసారి గుర్తు చేస్తున్నాను. అన్నిటికంటె ప్రధానమైన ఇష్యూ పెయిడ్ సెక్రటరీస్ ఇష్యూ. గత 10 సంవత్సరాలుగా మనం ఆ ఇష్యూను స్ట్రీమ్‌లైన్ చేసిన పరిస్థితులు కనపడడం లేదు. ఏ సహకార సంఘం చూసినా, ఆర్థికంగా ఎట్లా వున్నాయి, లాభాలలో వున్నాయా, నష్టాలలో వున్నాయా అనేది ఆడిట్ పత్రాలకు అనుగుణంగా చూసినట్లయితే, కొంత పెయిడ్ సెక్రటరీస్‌కు సంబంధించి, వారు డ్రా చేసే సేలరీస్‌ను చూసినా, సర్వీస్ రూల్స్ ఏమీ లేకపోవడంవల్ల ఎప్పటికప్పుడు సహకార సంఘాలు దెబ్బతినే పరిస్థితులు కనపడుతున్నాయి.

అందుకని, క్రింది స్థాయిలో వుండే సహకార సంఘాల పటిష్టత కొరకు పెయిడ్ సెక్రటరీల వ్యవస్థను సరి చేయడానికి తీసుకోవలసిన కార్యక్రమాలు, ప్రభుత్వ పరంగా చేపట్టవలసిన చర్యలను చేపడుతున్నామా, ఎట్లా ఆలోచన చేస్తున్నామో దయచేసి సహకార శాఖా మంత్రిగారు ఒకసారి వివరణను ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి (నందికొట్కూరు) ః అధ్యక్షా, డబ్ల్యు.టి.ఒ.లో, గౌరవ సభ్యులు మైసూరా రెడ్డిగారు, గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా, సంతకం చేయడం, అగ్రికల్చర్‌ను దీంట్లో ఇన్‌క్లూడ్ చేయడం, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఇంటర్నేషనల్ కాంపిటీషన్‌లో దించడం జరిగింది. రైతాంగాన్ని సమాయత్తం చేయకుండా, అసలు రైతాంగానికి ఫిట్‌నెస్ వుందా లేదా, అసలు ఫిట్ టు బి ఇన్ ది ఇంటర్నేషనల్ మార్కెట్ అన్నదానిపై ఒక అవగాహన లేకుండా వ్యవసాయ రంగాన్ని తీసుకువెళ్లి డబ్ల్యు.టి.ఒ.లో చేర్చడం జరిగింది. ముఖ్యంగా నేను అడిగేది ఏమిటంటే, తరువాత తరువాత జరిగిన నెగోషియేషన్స్ కాని, జరగబోయే నెగోషియేషన్స్‌లో కాని, మనం తీసుకోవలసిన స్టాండ్ ఏమిటనేదానిపైన ఒక డిబేట్ జరగవలసిన అవసరం ఖచ్చితంగా వుంది.

రా. 8.00

ఖచ్చితంగా ఒక స్టాండ్ అనేది తీసుకోవాలి. యూనియన్ గవర్నమెంట్ అయితేనేమి, స్టేట్ గవర్నమెంట్ అయితేనేమి ఒక నిర్ణయానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బియ్యం, గోధుమలు మార్కెటు నియంత్రణ డిమాండ్ అండ్ సప్లయిపై జరగడం లేదు. ముఖ్యముగా, ప్రొక్యూర్‌మెంట్ కానీ, మినిమం సపోర్ట్ ప్రైస్ కానీ దృష్టిలో పెట్టుకొని, ప్రొక్యూర్‌మెంట్ పై ఆధారపడి బఫర్ స్టాక్స్ అన్నింటినీ ఎఫ్.సి.ఐ. గోడౌన్స్‌లో పెట్టుకొని మనం మార్కెటు ప్రైస్‌ని నియంత్రిస్తున్నాము. ఈ డబ్ల్యు.టి.ఒ. అంతర్జాతీయ పోటీలో ఇంపోర్టు అవుతున్నవి, ఎక్స్‌పోర్టు అవుతున్నవి గవర్నమెంట్ చేయాలా ? లేక రైతులే చేయాలా ? అన్న క్లారిటీ లేదు. అంతా అయోమయంగా ఉంది. డబ్ల్యు.టి.ఒ. వల్ల ఇంపోర్ట్స్ మరియు ఎక్స్‌పోర్టుల వల్ల బాగుపడేది రైతు కాదు మిడిల్‌మెన్, ట్రేడర్స్, ఎక్స్‌పోర్టు హౌజ్, బ్యూరోక్రాట్స్ అని తెలియజేస్తున్నాను. ఇది రైతులకు ఉపయోగపడదు. దీనిపై ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాల్సిన అనవసరం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఆర్. శోభ :- అధ్యక్షా, మన రైతులు ఇనార్గానిక్ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వాడకం చాలా ఇన్‌డిస్క్రిమినేట్‌గా ఉంది. ఇంటర్నేషనల్ మార్కెటులో క్వాలిటీ ప్యారామీటర్ బేసెస్ పై అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ అంతా చాలావరకు రిజక్ట్ అవడం జరుగుతోంది. అందువల్ల, మన రాష్ట్ర ప్రభుత్వం ఇనార్గానిక్ పెస్టిసైడ్స్‌ని కర్బ్ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకొంటోందా ?

ఫెర్టిలైజర్ మరియ పెస్టిసైడ్ కంపెనీలపై ఏమైనా ఆంక్షలు విధిస్తోందా ? వాటి అడ్వర్టైజ్‌మెంట్ తగ్గించడానికి ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా ? గ్రీన్ మెన్యూర్, ఫార్మ్‌యార్డ్ మెన్యూర్, వర్మీకల్చర్ ప్రొడక్ట్స్ , బయో ఫెర్టిలైజర్స్ వాడకాలు ప్రమోట్ చేయడంలో ప్రభుత్వమేమైనా చర్యలు తేసుకొంటోందా ? మార్కెట్‌లో అగ్రికల్చర్ ప్రొడ్యూస్‌ని కంబ్యాట్ చేయడానికి మన ప్రభుత్వం ఏమైనా ఇన్‌సెంటీవ్ ఇస్తున్నదా ? ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కానీ, ఆరోమెటిక్, మెడిసినల్ ప్లాంట్స్ అయిన దవణం, లైమ్‌గ్రాస్, సెన్న తదితరాలను ప్రమోట్ చేయడానికి ఏమైనా చర్యలు మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటోందా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, డబ్ల్యు.టి.ఓ. గురించి వ్యవసాయ మంత్రి గారు బాగా విశ్లేషించి నచ్చ చెప్పాలని మాత్రం ప్రయత్నం చేశారు. దీని వల్ల అనర్థాలు వచ్చాయి, మనం ఆశించినంతగా సాధించలేదని మీరు అన్నారు. చైనా మాత్రం డబ్ల్యు.టి.ఓలో చేరలేదని అయినప్పటికీ 37 వేల మిలియన్ డాలర్లు లబ్ది పొందగల్గుతోందని చెప్పారు. దీంట్లో చేరాలా ? వద్దా ? చేరకపోవడం వల్ల చాలా దేశాల్లో నష్టాలు ఉన్నాయని మైసూరారెడ్డి గారడిగిన ప్రశ్నకు సమాధానంగా మీరు చెప్పారు. మరి చైనా వారికి ఎందుకు నష్టాలు రాలేదు. మనం చేరకపోతే వచ్చే నష్టం ఏమిటి ? ఈ విషయమై మళ్లీ చెపితే బాగుంటుంది. గుడ్లని బయట దేశాల్లో చాలా తక్కువకి ఇస్తున్నారని, వారికి ఎంతో సబ్సిడీ ఇస్తున్నదని చెప్పారు. మనం ఏమైనా సబ్సిడీ ఇచ్చి రైతుని ఆదుకొంటామా? కల్తీ విత్తనాలకు సంబంధించి కన్స్యూమర్ ఫోరమే శరణ్యం అని అంటున్నాము. బాగానే ఉంది. మరి లైసెన్సింగ్ అథారిటీ, ఇన్‌స్పెక్షన్ అథారిటీ కూడా మనమే కదా. అంతా శాఖాహారులైతే మరి ఆ కోళ్లను ఎవరు తింటున్నారు? కల్తీ విత్తనాలు ఎక్కడ నుండి వస్తున్నాయో కూడా ఆలోచించాలని కోరుతున్నాను. రాష్ట్రం యొక్క అప్పులు పెరుగుతున్నట్లు రైతుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్నాయి. దీనికి కారణం వారి మానసిక స్థితి బాగాలేకా ? లేకపోత మన విధానాలు బాగాలేకా ? ఎందుకు చనిపోతున్నారో కారణాలు చెప్పాలి. మీరు ఒక రైతుగా, వ్యవసాయ శాఖ మంత్రిగా వీటి విషయమై ఏమైనా విశ్లేషించారా ? దీనికేమైనా నివరణోపాయం ఆలోచిస్తారా ? భారత ప్రభుత్వం పంటల భీమా పథకం కి సంబంధించి 80 శాతం మనకు ఇస్తోంది. 20 శాతం మనం ఇవ్వాల్సినది ఇవ్వకపోవడం వల్ల క్లెయిమ్స్ కాలేదని అంటున్నారు. ఇది నిజమా ? కాదా? చెప్పాలి. మనం డబ్ల్యు.టి.ఓ.లో చేరాము. మన వ్యవసాయ శాఖ మంత్రి కొంత మంది అమెరికా అధికారులు వచ్చినప్పుడు మీరు సబ్సిడీని రైతులకు ఇస్తారు, మమ్మల్ని ఇవ్వదంటున్నారని నిలదీసి అడిగారని తెలిసింది. ఆ విషయాలు పేపర్‌లో వచ్చాయి. ఇది ఉల్లిపాయ శాస్త్రముగా ఉంది. మీరు కూడా రైతులకు సబ్సిడీ ఇవ్వడానికి ప్రతిపాదన పెడుతున్నారా ? లేదా ?

అధ్యక్షా, ఈ ప్రశ్న ఆనిమల్ హస్బెండరీ శాఖ మంత్రిగార్కి సంబంధించింది. వారంటే నాకు ఎనలేని గౌరవం ఉంది. వారన్నీ స్కీన్‌పై చెప్పినట్లు చెపుతున్నారు. నేను ప్రొద్దున లేచినప్పటి నుండి గ్రామాలలోనే ఉంటాను. హైదరాబాద్‌లో ఉండడం చాల తక్కువ. మీరు గడప గడపకు సెమన్ పంపించి కృత్రిమ గర్భోత్పత్తి చేస్తే నేను హర్షిస్తాను. కానీ, నా నియోజకవర్గంలో అధికంగా మిల్క్ ప్రొడ్యూస్ చేసే ఓగోడు గ్రామం ఉంది. దానికి సెమన్ క్యారియర్ కాదు, సెమన్ స్టోరేజీ చేసుకొనే యూనిట్‌ని ఇవ్వమని రెండేళ్ల నుండి అడుగుతున్నా మీరు ఇవ్వడం లేదు. ఇంత కంటే ఇంకేమి దాఖలాలు చెప్పాలి. భీమారంలో ఎప్పుడూ తాళం వేసి ఉంటుంది. అక్కడ ఎవరూ ఉండరు. మీరు మందులెక్కడ ఇస్తున్నారు ? పత్రికలను చూడకుండా కొండలు నున్నగా ఉన్నాయని అనుకొంటు, ఎండమావులను చూసి మీరు అనవసరంగా కలలు కనకండి. మందులు లేక రైతులు నష్టపోతున్నారు. దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మేకల్ని లేకుండా చేస్తామని అన్నారు. నేను మేకల్ని ఉంచమని అంటున్నాను. నేనంటే కిష్టప్ప గార్కి కోపం ఉండవచ్చు. తప్పులేదు. గోపాలమిత్రకు సంబంధించిన విషయాన్ని మీరు ఆలోచించండి.

పౌరసరఫరాల శాఖ మంత్రి గార్కి సంబంధించిన విషయం చెపుతాను. రూ. 125కోట్లు రిజర్వుబ్యాంకు ఎప్పుడు ఎంత ఖర్చు చేస్తే అంత ఇస్తామని చెప్పిందని అన్నారు. మంచిదె. రూ. 125 కోట్ల ప్రొవిజన్ ఉన్న తరువాత 10 లక్షల టన్నులు కొంటున్నాము, కొంటున్నాము అని చెప్పి మమ్మల్ని కూడా తీసుకువెళ్లి తిప్పి చూపించారు. ఇప్పటి వరకు లక్ష కూడా దాటలేదు ఎందుకని ప్రశ్నిస్తున్నాను. మీరు కొన్న సరుకు 10 లక్షలంటే అది 99 వేల వరకే ఎందుకు వచ్చింది. అప్పుడు మాట్లాడింది, అప్పుడు, ఇప్పుడు మాట్లాడింది ఇప్పుడు అని ఎప్పటికప్పుడు పరదాలు మారిస్తే ఎట్లా ?
రా.8.10

నేను అనేది ఒకే ఒకటి. దయచేసి విషయాన్ని అర్థం చేసుకుని, ఆలోచించండి. లేకపోతే నష్టం జరుగుతుంది. నేను పౌర సరఫరాల శాఖ మంత్రి గారిని అడుగుతున్నాను. మీరు యిస్తున్నటువంటి బియ్యానికి సుమారుగా రూ. 875 కోట్లు సబ్సిడీ యిస్తున్నారు. ఇప్పుడు మంత్రి గారు 27 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాము అన్నారు. మంచిదే. మనం అక్కడ పదకొండు రూపాయల చిల్లరకు ఖరీదు చేస్తున్నాము. మనకు కేంద్ర ప్రభుత్వం యిస్తుంది. అందువల్ల ఆ యిచ్చే ధర ఆరు రూపాయలు చిల్లర యిచ్చి మనమే తీసుకుని రూ. 875 కోట్లు సబ్సిడీ యిస్తే, మనమే పేదవారిని రూ. 3.00 లకు యిచ్చి ఆదుకునే అవకాశం వుంది కదా అని అడుగుతున్నాము. మీరు రామారావు గారి వారసులు కనుక ఈ విషయాన్ని ఆలోచిస్తారో లేదో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఇక పోతే అటవీ శాఖ మంత్రి గారు, పాపం ఆయన దేవుడు. వారి లెక్క ప్రకారం 62 లక్షల హెక్టార్ల అడవులున్నాయన్నారు. మొత్తం సేద్యం భూమి 10 లక్షల హెక్టార్లు. 62 లక్షల హెక్టార్లలో 10 లక్షల ఎకరాలు ఎక్కడ చూద్దామన్నా అగుపడవు. మిగిలినదంతా పోయింది. రెండు తలల పులులు మొదళ్లు తినేశాయి. అమాయకమైన మేకలు తిన్నాయని, వాటిని కోసేద్దామని , లేక పోతే పర్యావరణం పాడైపోతుందని అంటున్నారు. తమ ద్వారా కోరేదేమంటే, మీరు వన సంరక్షణ చేశారు. దీని వల్ల ఎన్ని వేల ఎకరాలకు లాభం వచ్చింది? హైదరాబాద్‌లో మొన్న 'సాకీ ' అనే పేరు గల పెద్ద పులిని చంపితే మనం అందరం బాధ పడ్డాము. పేపర్లలో చూశాము కదా. టిడిపి వారు ఈ విషయాలపై ఆందోళన పడి, తెలుగు వారి గౌరవం పోతుందన్న ఆరాటంతో అందుకు కారణం ఎవరో, ఏమిటో తెలుసుకోవాలని పార్లమెంటులో ప్రశ్నలు వేశారు. కానీ తీరా ఆ ప్రశ్నకు సమాధానం వచ్చేవరకు సభలో లేకుండా పోయారు. అంటే అసలు దానికి కారకులు ఎవరో, ఏమిటో అన్న విషయం , వాస్తవాలు తెలుసుకోవాల్సిన అవసరం లేదా? అసలు ఆ వాస్తవాలను తెలుసుకోకుండా ఎందుకు ఊరుకున్నారు? ఇందులో ఎవరు వున్నారో ఆ వివరాలు చెప్పాలి.

సహకార రంగానికి సంబంధించిన మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. వాణిజ్య పంటలకు సంబంధించి 1997లో వున్నటువంటి ఇంట్రెస్ట్ మొత్తం తీసి వేస్తే దానిని ఎవరు భరిస్తున్నారు? దానిలో పెద్ద పెద్ద వాళ్లు వున్నారు. మన బ్యాంకుల్లో రైతాంగం ఎక్కువ. అందుకని ఈ సౌకర్యాన్ని కోపరేటివ్ బ్యాంకులకు ఎందుకు వర్తించ కూడదు? అందుకోసం మీరు ప్రయత్నిస్తారా, లేదా? వన్ టైమ్ సెటిల్‌మెంట్ కొరకు ఈ విషయమై గతంలో ఒకసారి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. మరి అందుకు అవకాశం వుందో, లేదో తెలియజేయాలి.

మత్స్య శాఖ మంత్రి గారు ఒక విషయం చెప్పారు. హుస్సేన్ సాగర్ చుట్టూ నెక్లెస్ రోడ్ వేశారు. మంచిదే కాదనను. ఎందుకంటే మెడ చుట్టూ బంగారు గొలుసులా, హుస్సేన్ సాగర్ చుట్టూ రోడ్ వేశారు. బాగుంది. అక్కడ వున్న చేపల ఫార్మ్ వల్ల లక్షలాది కుటుంబాల వారు బ్రతుకు తున్నారు. పర్యాటక రంగాన్ని మీరు ఇంప్రూవ్ చేయండి, వద్దనను. కానీ పెద్దలను తీసుకు వచ్చి యిక్కడ కూర్చో పెడితే, నాకు అభ్యంతరం లేదు గానీ, ఆ పెద్దలకు కౌసు వాసన వస్తుందనీ, కనుక వేరేఎక్కడో వీరికి ఏర్పాటు చేస్తామని అంటే మాత్రం యిప్పుడు యిక్కడున్న వారు ఎక్కడికి పోతారు? నీళ్లు ఎక్కడా లేవు. మీ కోసం యిక్కడున్న వారిని ఊడబీకుతారా? ఉన్నవాడి కోసం లేని వాడిని అక్కడ నుంచి ఊడబీకుతారా? గౌరవ మంత్రి గారిని కోరేది,

వారికి ఎక్కడ, ఎలా, ఎప్పుడు యిస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి :- అధ్యక్షా, ముఖ్యంగా మార్కెటింగ్ శాఖా మంత్రి గారికి , అదే విధంగా, సహకార శాఖామాత్యులకు , తమరి ద్వారా రెండు విషయాలను వారి దృష్టికి తెస్తున్నాను. ఈ నాడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలు వున్నాయి. వాటికి వున్నటువంటి నిధులు మార్కెట్ పరిధిలోని ప్రాంతాలలో వున్నటువంటి రైతులకు ఉపయోగ పడే విధంగా ఖర్చు చేయాలి . లింకు రోడ్సుకి, ఇతర డెవలప్‌మెంట్సుకి, మార్కెట్ యార్డ్సు డెవలప్‌మెంట్స్‌కు, ఖర్చు చేయాలని, ఖచ్చితంగా నిర్దేశించిన చట్టం వుంది. కానీ ఈనాడు ఈ మార్కెట్ కమిటీల నిధులను ఎందుకు దారి మళ్లిస్తున్నారు? గత సంవత్సరంలో దాదాపు రూ. 40 కోట్లు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నిధులను దారి మళ్లించడానికి ప్రభుత్వమే కారణం. ఇతర కార్యక్రమాలకు దీనిని మార్చడం వల్ల మార్కెట్ కమిటీలలో కల్పించ వలసిన వసతులు కల్పించబడటం లేదు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ గోడౌన్సులో రైతు లెవరైనా ధాన్యం పెట్టుకుంటే, దానికి 70 శాతం, 80 శాతం మేము డబ్బు ఇస్తున్నాము, అవసరం ఉన్నపుడు ధాన్యానికి ధర పెరిగినపుడు అమ్ముకోవచ్చునని అన్నారు. ప్రకటనలు చేశారు. కాని మార్కెట్ కమిటీలలో డబ్బు లేవీ? మీ రిచ్చిన ఆదేశాల వల్ల మార్కెట్ యార్డుల నుంచి కమిటీ డబ్బంతా ఇతర కార్యక్రమాలకు మళ్లించారు. కాబట్టి ఆ మళ్లించిన రూ.40 కోట్లను తిరిగి, మార్కెట్ కమిటీలకు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి తిరిగి తెప్పించడానికి ఏర్పాటు చేయడం జరుగుతుందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

ఇదే సందర్భంలో మార్కెట్ కమిటీల గురించి ఇంతకు ముందే చెప్పాను. ముఖ్యంగా నా నియోజకవర్గం రాపూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో లక్షలాది రూపాయల కుంభకోణం జరిగింది. అందులో చాలా మంది పెద్దల యొక్క అవినీతి ఉంది. దీనిని ఎంక్వయిరీ చేయించమని అడిగితే, అధికారుల చేత తప్పనిసరిగా ఎంక్వయిరీ చేయిస్తామని అన్నారు. కాని ఇంతవరకు ఎటువంటి ఆర్డర్సు వేయలేదు. ఇప్పటికైనా మంత్రి గారు ముందుకు వచ్చి, రాపూరు మార్కెట్ కమిటీ మీద ఎంక్వయిరీ ఆర్డర్సు వేసి, నిధుల దుర్వినియోగం అరికట్టాలని కోరుతున్నాను.

మెట్ట ప్రాంతాలైన మా ప్రాంతంలో నిమ్మ పంట మీద రైతాంగం ఎక్కువ గా ఆధారపడి ఉంది. ఈనాడు ఆ పంటకు సరైన మార్కెట్ సౌకర్యం లేదు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే వేలాది ఎకరాలలో ఈ నిమ్మపంట పండిస్తున్నారు. దానికి మార్కెట్ సౌకర్యం లేదు. కోల్డు స్టోరేజి ప్లాంట్సు లేవు. నిలవ చేయడానికి వీలు లేని పరిస్థితి అది. అందువల్ల వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరేది, నిమ్మ పంటను స్టోరు చేయడానికి కోల్డు స్టోరేజీ సిస్టంను లేటెస్ట్ టెక్నాలజీ ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అలోచిస్తుందా? ప్రభుత్వరంగంలో దీనిని పెట్టడానికి ఇబ్బంది ఉన్నట్లయితే ప్రైవేటు రంగ సంస్థలు ముందుకు వస్తున్నాయి, వారికి సబ్సిడీ ఇచ్చి, ఏర్పాటు చేయమని మనవి చేస్తున్నాను. ఎఫ్‌సిఐ గోడౌన్సు పెట్టి కలెక్షన్సు చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. రైతులు పండించిన ధాన్యాలు ఎఫ్‌సిఐ ద్వారా, సివిల్ సప్లయి సెంటర్సు ద్వారా కొనుగోలు చేయించే విషయం చంద్రమోహనరెడ్డి గారు మీ దృష్టికి తెచ్చారు. ఎఫ్‌సిఐ గోడౌన్సులో రూ.100 బాండు తీసుకుని, మేము ఎప్పుడు డబ్బు ఇస్తే అప్పుడు తీసుకునేటట్లయితే మేము ధాన్యం తీసుకుంటామని, లేకపోతే మీ ధాన్యాన్ని తీసుకోము అని ఎఫ్‌సిఐ అధికారులు నిక్కచ్చిగా, నిష్కర్షగా చెప్పారు. వంద రూపాయల బాండ్సు రైతుల నుంచి, రైస్ మిల్లర్ల నుంచి తీసుకుని, మీరు ఎప్పుడిస్తే అప్పుడు ధాన్యం తీసుకోడానికి మీ దయా దాక్షిణ్యాల మీద వారు ఆధారపడే విధంగా ఈనాడు ప్రవర్తిస్తున్నారు. కాబట్టి దాని పైన వెంటనే చర్యలు తీసుకుని, ఎఫ్‌సిఐ నిధులు విడుదల చేసి, ఎఫ్‌సిఐ ద్వారా ధాన్యం కొనుగోలు చేయించ వలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చివరగా, కోఆపరేటివ్ బ్యాంకులు రైతాంగానికి ఇచ్చిన అప్పులు పరిష్కారం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అప్పులు విపరీతంగా పెరిగిపోయి, దాదాపు రెండు మూడు సంవత్సరాల నుంచి, కరువు ప్రాంతాలుగా ఈ

రాష్ట్రంలో మిగిలిపోయాయి. గతంలో 850 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. ఈ సంవత్సరం ఇప్పటికే 142 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. ఇంకా రాబోయే రోజులలో కరువు మండలాలు పెరిగే పరిస్థితి ఉంది. రైతులు రుణాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి కమర్షియల్ బ్యాంకులు ముందుకు వచ్చి, 31 మార్చి తేదీలోపు వారు తీసుకున్న బకాయిలను చెల్లించడానికి 'వన్‌టైమ్ సెటిల్‌మెంటు' చెల్లించండని చెప్పాలి. మీరు రాయితీలు ఇస్తున్నారు. కమర్షియల్ బ్యాంకులు అందుకు గాను ముందుకు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉన్నటువంటి కోఆపరేటివ్ బ్యాంక్సు ముందుకు వచ్చి రైతాంగం అప్పులను వన్‌టైమ్ సెటిల్‌మెంటుతో రాయితీల ద్వారా చెల్లించుకునే విధానం గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది.

రా.8-20

ఈ రాయితీ ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. కేంద్ర సహకార బ్యాంక్ నుంచి కూడా ఈ రాయితీలను అందించే దానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది తెలియచెప్పాలి తమద్వారా కోరుతున్నాను.

ఒక గౌరవ సభ్యులు: అధ్యక్షా, వ్యవసాయ శాఖా మాత్యులు విజన్ 2020లో భాగంగా వ్యవసాయ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. అందులో నేను కూడా పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా కమాండ్ ఏరియాలో ఉన్నటువంటి రైతులు 200, 300 రూపాయలు నీటితీరువా చెల్లించి వ్యవసాయం చేసుకొంటున్నారు. నాన్ కమాండ్ ఏరియాలో ఉన్నటువంటి రైతులు ఒక బావి త్రవ్వుకోవాలంటె లక్ష రూపాయలు నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టి నష్టపోతున్నారు. మెట్ట ప్రాంతాలలో ఉన్నటువంటి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉందని చెప్పి ఆ సమావేశంలో చెప్పాము. నూతన వ్యవసాయ విధానంలో తప్పనిసరిగా పరిశీలిస్తామని మెట్ట ప్రాంత రైతులకు న్యాయం చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రిగారు చెప్పారు. కాని నూతన వ్యవసాయ విధానంలో దాని గురించి ప్రస్తావనే లేదు. ఒక కార్యాచరణ ప్రణాళికను తీసుకొని మెట్టప్రాంత రైతులను ఆదుకొనేందుకు ఏమైనా ఆలోచన చేస్తారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. డబ్ల్యు.టి.ఒ. ఒప్పందం గురించి చెప్పారు. యూరోపియన్ యూనియన్ దేశాలు, రెండవ ప్రపంచ యుద్ధంలో నష్టపోయిన దేశాలు మీద పెట్టుబడి దారి దేశాలు ప్రపంచ బ్యాంక్‌మీద ఒత్తిడి తీసుకొని వస్తున్నారు. వాళ్ల దేశాలలో రైతులకు 46 శాతం సబ్సిడీ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకొంటూన్నారు. వర్ధమాన దేశాలైన టువంటి మన దేశం మీద ఒత్తిడి తీసుకొనివచ్చి రైతులకు ఇచ్చేటటువంటి సబ్సిడిలను తక్కువ చేసే ప్రయత్నం చేస్తావున్నారు. అందులో భాగంగానే డీజిల్, ఎరువుల మీద సబ్సీడీలు తగ్గించారు. కిరోసిన్ మీద సబ్సిడీ ఎత్తివేశారు. దాని గురించి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? రైతాంగాన్ని ఆదుకొనేందుకు సబ్సీడీ పెంచే ప్రయత్నం చేస్తుందా అని చెప్పి మీ ద్వారా అడుగుతున్నాను. 2000లో సమగ్ర గొర్రెల పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 3 సంవత్సరాల యాక్షన్ ప్లాన్ క్రింద మొదటి సంవత్సరానికి మా జిల్లాలో 480 యూనిట్లను ఎంపిక చేశారు. మండల పరిషత్తు ఆఫీసుల్లో గొర్రెల కాపురలను ఇంటర్వ్యూ చేసి అందులో నుంచి 100 యూనిట్లకు మాత్రమే డబ్బులు చెల్లించారు. మిగతా 380 మంది లబ్దిదారులు మండల ఆఫీస్ చుట్టూ తిరిగి, తిరిగి చస్తావున్నారు. విజన్ 2020లో 3 సంవత్సరాల యాక్షన్ ప్లాన్ అని చెప్పారు. మొదటి సంవత్సరమే లక్ష్యంలో 25 శాతం కూడా సాధించలేని ప్రభుత్వం విజన్ 2020 ఏ విధంగా సాధిస్తారని ప్రశ్నిస్తున్నాను.

డా.ఎం .తిప్పేస్వామి (పలమనేరు) :అధ్యక్షా, వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజిని ప్రప్రథంగా సాధించామని చెప్పారు. అది చిత్తూరు జిల్లాలో పలమనేరులో ఏర్పాటు చేశారు. అది కూడ దేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. అంతకు ముందు అక్కడ గొర్రెలు ఉండేవి. వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు చాలా సంతోషం . ఆ కాలేజి వచ్చి సంవత్సరం కూడా అయిపోయింది. రెండవ సంవత్సరం అడ్మిషన్సు జరుగుతున్నాయి. ఇప్పటిదాకా ఫర్నీచర్ లేదు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, ఇతర సామగ్రి కూడా ఏమి లేదు. ఆ కాలేజీ అభివృద్ధికి ఏరకమైన ఫండ్సు ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఈ సంవత్సరమైనా ఆ కాలేజికి నిధులు కేటాయిస్తారా, బిల్డింగ్స్ కడతారా? ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ

ఉన్నారు కాబట్టి ఈ వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజిని వేరేచోటకు మారుస్తారని ఈ మధ్యనే ఒక వదంతి వచ్చింది అది నిజమేనా ? దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఆ కాలేజిని అక్కడేనే ఉంచమని ప్రభుత్వం దాని అభివృద్ధికి పాటుపడమని చెప్పి మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి జి. అరుణకుమారి: అధ్యక్షా, లక్ష మంది పాడిరైతులు చిత్తూరు జిల్లా డైయిరీ మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. ఈ ప్రభుత్వం రాకముందు చిత్తూరు జిల్లా డైయిరీ దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నది. అంతకు ముందు 3 లక్షల లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తే ఇప్పుడు మూడు వేల లీటర్లకు పడిపోయింది. దాని మీద చర్యలు తీసుకోమని మేము చెప్పితే కాంగ్రెస్‌పైన నెట్టివేశారు. ఇది చాలా దారుణం . వెనుకటికి మాగ్రామంలో ఒక సామెత ఉండేది. ' ఏం ముసలమ్మా పడిపోయావు అంటే అది కూడా ఒక లఘువే మనమడా ' అని చెప్పినదట. ఈ రోజు డయిరీ నాశనం అయిపోయింది అని మేము గగ్గోలు పెడతావుంటే కాంగ్రెస్ లైసన్సు ఇచ్చిన డయిరీ ఆ విధంగా అనడం చాలా శోచనీయం . గత మూడు నెలలుగా ఉద్యోగస్థులకు , పాలరైతులకు డబ్బులు కూడా చెల్లించడం లేదు. కాబట్టి దీని గురించి జోకుగా తీసుకోవలసిన అవసరం లేదు. దీనిని సీరియస్‌గా తీసుకొని తప్పనిసరిగా చర్యలు తీసుకొనే దానికి ఆలోచించాలని చెప్పి మీ ద్వారా మనవిచేస్తున్నాను. నీరు 11 రూపాయలకు అమ్ముతున్నారు, పాలు 6 రూపాయలకు అమ్ముతున్నారు అంటే దానికి పెద్ద, పెద్ద వాళ్లు అందరూ మినరల్ వాటర్ త్రాగుతున్నారు, మిగతా వాళ్ల పాలు త్రాగుతున్నారు అని చెప్పారు. దాని గురించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది . గోపాలమిత్ర ఏమిటో మాకు ఏమి తెలియదు (అధికార పక్ష సభ్యుల నుంచి నవ్వులు) . చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి డైయిరీ సంబంధించిన ఉద్యోగస్థులకు , పాల రైతులకు బకాయిలు చెల్లించి మళ్లా పూర్వపు అభివృద్ధి సాధించాలని కోరుతున్నాను. సహకార బ్యాంకులలో రైతులు లోను తీసుకొని సకాలంలో లోను చెల్లిస్తే 6 1/2 శాతం వడ్డీ కాకుండా రిబేట్ ఇచ్చేవారు. గత 5 సంవత్సరాల నుంచి ఆ రిబేటు ఇవ్వడం లేదు. దానిని కొనసాగిస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో చాలావరకు నాసిరకం విత్తనాలు సరఫరా చేయడంవలన చాలామంది రైతులు నష్టపోతున్నారు. వారికి నష్టపరిహారం చెల్లిస్తామని చెబుతున్నారు. గతంలో స్థానికంగా ఉన్న వ్యవసాయాధికారులు స్థానింగా భూమిని కౌలుకు తీసుకొని విత్తనాలను పండించి రైతులకు ఆ విత్తనాన్ని సరఫరా చేసే వారు. ఈ మధ్య కాలంలో సీడ్ కార్పొరేషన్‌ను ఒక దానిని ఏర్పాటు చేశారు. కోట్లాది రూపాయలు సీడ్ కార్పొరేషన్ ఉద్యోగస్థులు తినివేస్తున్నారు. గతంలో మాదిరిగా రాజేంద్రనగర్‌లో కాని ఇంకా ఎక్కడైనా ఫార్మస్‌లో కాని వ్యవసాయ అధికారులు మంచి వరి విత్తనాన్ని పండించి స్థానికంగా ఉన్న రైతులకు సరఫరా చేసినట్లయితే రైతులకు మంచి విత్తనం దొరికే అవకాశం ఉంటుంది. గత 10,15 సంవత్సరాల క్రితం అదే మాదిరిగా ఆ విత్తనం సరఫరా చేసిన దానివలన రైతులకు ఉపయోగకరంగా ఉండేది. ఉద్యోగస్థుల కోసం దీనిని సెంట్రలైజ్ చేశారు. ఉదోగస్థులకు డబ్బులు ఇస్తే నిజామాబాద్ నుంచి కడపకు తరిలిస్తారు, విజయవాడ నుంచి కడపకు తరిలిస్తారు. ఆ మాదిరిగా బాధ్యతారహితంగా విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు పంపిణి చేస్తున్నారు. మీరు రైతులు, మీకు తెలుసు రైతు అనే వాడు సంవత్సరానికి ఒకసారే విత్తనం పెడతాడు. దేవుడ్ని పూజ చేసుకొని అక్కడ విత్తనం పోస్తే ఆ విత్తనం మొలవకుండా పోతే రైతుకు ఎంత దారుణమైన పరిస్థితి ఉంటుందో ఒకసారి ఆలోచించాలి. స్థానికంగా విత్తనాన్ని పండించి రైతులకు ఆ విత్తనాన్ని సరఫరా చేస్తే బాగుంటుందని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

రా. 8 . 30

మీరు వ్యవసాయ పనిముట్లకు ఇచ్చే సబ్సిడీలను పూర్తిగా ఎగ్రికల్చరు జాయింటు డైరెక్టరుగారు కడపలో రెండు సంవత్సరాల నుంచి డబ్బులు తింటున్నారు . దాని గురించి రిప్రజెంటేషన్స్ కూడా ఇచ్చాము . సంవత్సర కాలం అయినా ఇంతవరకు ఎంక్వయిరి చేయలేదు . వెంటనే అసెంబ్లి సమావేశాలు ముగిసే లోపలే ఎంక్వయిరి చేయించి చెప్పండి? శ్రీ ఎన్ . జనార్ధన్‌రెడ్డిగారు సివిల్ సప్లయి మినిష్టరుగారు వడ్లు కొంటున్నామంటున్నారు . స్వంతంగా నా

దగ్గర వున్న వడ్లను కొనమని అంటె, ఎఫ్‌సిఐ గాని, ఇతర సంస్థలుగాని ఎవరూ కొనలేదు. కడప జిల్లాలో ఎక్కడా కొనలేదు. మంత్రిగారు విచారించాలి. ఇవన్ని మంత్రిగారు బోగస్‌గా అసెంబ్లికి చెప్పి ప్రజలను మోసం చేయడం మంచిది కాదు. నా స్వంత వడ్లను కొనమంటె గ్రేడింగు చేయమంటారు, బస్తాలు లేవు తెమ్మంరారు – ఇది ఎంతవరకు సాధ్యం అవుతుంది. ఈ విధానాన్ని సడలించి గ్రామాలలో వున్న వడ్లను కొనే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఆర్. పాపారావు (సిరిసిల్ల) : వ్యవసాయ మంత్రిగారు సుదీర్ఘంగా మాట్లాడారు. డిమాండుపై మాట్లాడిన విషయాలపై కొన్ని వివరంగా చెప్పలేకపోయారు. కాబట్ట, దయచేసి నోటు చేసుకోవాలని కోరుతూ, మళ్ళీ వాటికి సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను. సీడ్స్ కార్పొరేషన్ వారు రైతులకు సీడ్స్ సప్లయి చేయలేకపోతున్నారు. కాబట్టి, మండలాల్లో – ఎగ్రికల్చరుమార్కెటింగు యార్డులో ఫండ్సు ఉన్నాయి. ప్రతి మండలంలో సీడ్సును ఎఎంసి ఫండ్సు వున్నాయి. వాటి ద్వారా పెడితే బాగా వుంటుంది. వాటర్ షెడ్సుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. చాలావరకు తెగిపోయిన చెరువులకు గండ్లు పూడ్చని పరిస్థితి వుంది. వాటిని కూడా పూడ్చే ప్రొవిజన్ పెట్టాలి. మంత్రిగారు బడ్జెట్ గురించి కూడా ఏమీ చెప్పలేదు. బడ్జెట్‌లో వ్యవసాయానికి ఎక్కువ కేటాయించాలని కోరుతున్నాను. ఫారెస్టు కు సంబంధించిన మినిష్టరుగారికి తెలియచేస్తున్నాను. ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషన్ వారు వాటర్ షెడ్ ప్రొగ్రామ్‌పై కాంసెంట్రేషన్ చేస్తున్నారు. అందులో నిధులు దుర్వినియోగం జరుగుతున్నది. చెరువులను బాగుచేస్తే మంచిది. చెరువులను పూడ్చడానికి ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు కాబట్టి, ప్రైవేటు వారికి అయినా అప్పచెప్పితే బాగుంటుంది. బయటి దేశాల నుంచి శ్రీరామసాగర్ మరియు నాగార్జునసాగర్ లాంటి ప్రదేశాలను డెవలప్‌చేయడానికి వారిని ఆహ్వానిస్తే బాగుంటుందని సూచన. కోపరేటివ్ మినిష్టరుగారిని మీద్వారా అడుగుతున్నాను. నాబార్డు ద్వారా ఇచ్చే అప్పులు ఏవి అయితే వున్నాయో, వాటిని 6 పర్సెంటు వడ్డీపై ఇస్తుంటె, రైతులకు మీరు 18 పర్సెంటు వడీపై ఇస్తున్నారు. ఆప్కాబ్, సెంట్రల్ గవర్నమెంటు ద్వారా రైతులకు తక్కువ ఇంటరెస్టు కు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. డయిరీ డెవలప్‌మెంటు కొరకు చిల్లింగ్ సెంటర్స్‌ను కొత్తగా ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. పశువులకు వాక్సిన్ సమృద్ధిగా అందేవిధంగా చూడాలి. సివిల్ సప్లయికి సంబంధించి కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ధర్మారావు : అధ్యక్షా, రాష్ట్రంలోని వ్యవసాయాన్ని మూడు విభాగాలుగా గుర్తించి, వీటిని మీరు విజన్ 2020 లో గుర్తించి ఆయకట్టు, నాన్ ఆయకట్టు, బ్యాకువార్డు ఏరియాస్ అని గుర్తించారు. ఈ బ్యాకువారు ఏరియాస్ గురించి ప్రధానంగా అడుగుతున్నాను. బ్యాకువార్డు ఏరియాస్‌లో బోరు బావులు వేసుకుంటున్నారు. ఒక్క బోరు ఖర్చుగాని, విద్యుత్ మోటారు కొనుగోలు అన్ని కలిపితే సుమారు రు. 60 వేల నుంచి లక్ష రూపాయలు అవుతుంది. వీటి గురించి మీరు ఏమైనా రైతులకు రాయితీ ఇవ్వాలి. ఇది ప్రధానమైన అంశంగా బడ్జెట్ ప్రతిపాదనలో మీరు ఏమైనా పెట్టారా? మార్కెట్ కమిటిస్ పేరతో కోట్లాది రూపాయలు గవర్నమెంటు ట్రెజరికి మార్చడం ద్వారా డబ్బు మొత్తం ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతున్నది. రైతులకు నేరుగా ఏ రకమైన సదుపాయాలు అందకపోవడం ప్రత్యక్షంగా చూశాము. రోడ్ల మీద పడే పరిస్థితి వుంది. రైతులు ఏది అయితే న్యాయంగా చెల్లించిన కోట్లాది రూపాయలు మార్కెట్ ఫండును రైతుల సంక్షేమం కోసం గొడౌన్ల నిర్మాణం కొరకు ఖర్చు చేయాలని కోరుతున్నాను. పౌల్ట్రి మరియు ఎనిమిల్ హస్బాండరి మంత్రిగారితో కోరుతున్నది ఏమనగా వరంగల్ జిల్లాలో వికాస్ తరంగిణి అనే స్వచ్చంద సంస్థ చేస్తున్న సేవలను అభినంధిస్తున్నాను. పౌల్ట్రీ రంగం మొత్తం కూడా నూటికి నూరు శాతం ప్రైవేటు పరంగా వుంది. ఈరోజు మొనొపలైజ్ అయిన పౌల్ట్రీ రాష్ట్ర ప్రభుత్వం సహాయం లేకుండా, స్వచ్ఛంధంగా అభివృద్ధి చెందుతున్నది. కనుక పౌల్ట్రీ రైతులకు న్యాయపరంగా చెల్లించాల్సిన అనేక రాయితీలు ఇవ్వడం లేదు. పౌల్ట్రీ రైతులు నిర్లక్ష్యానికి గురి అవుతున్నారు. కోట్లాదిరూపాయలు ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులకు చిన్న చిన్న ఫారమ్స్ పెట్టుకోవడానికి రాయితీలు కల్పించాలి. ఈరోజు సుమారు రాష్ట్రంలో 35 వేల మంది రైతులు నష్టాల్లో వున్నారు.

వారికి ఏ రకమైన ప్రభుత్వ సహాయం దీనికి ఒక రెగ్యులేటరి ఇ బాడీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను . ఈ రెగ్యిలేటరి బాడీ లేకపోవడం వల్లన రాయితీలు గాలిలో వదిలివేయడం జరిగింది . మొనొపలిని గుర్తించాలి . రెగ్యిలేటరి బాడీని ఏర్పాటు చేస్తారా లేదాయని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య ః నేను రెండు అంశాలు అడుగుతున్నాను . రాష్ట్రంలో వున్నటువంటి రైతాంగం – మిర్చి రైతాంగం విత్తనాలు కొనుగోలు చేశారు మా భద్రాచలం నియోజకవర్గంలోని దమ్ముగూడెం, చెర్యాల, వెంకటాపురం, భద్రాచలం మండలాలు అదనంగా 500 ఎకరాలు మిర్చి వేశారు . ఒక్కొక్క ఎకరానికి రు . 25 వేలు పెటుబడి పెట్టారు . అటువంటి విత్తనాలు సరఫరా చేసి డీలర్స్ మీద విత్తన సంస్థ చర్యలు తీసుకుంటుందాయని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . రెండవది – వెటరినరి డాక్టర్సు పోస్టులను రాష్ట్రంలో ఎప్పటిలోగా భర్తీ చేశారు . భద్రాచలం నియోజకవర్గంలో 12 వెటరినరి హాస్పిటల్ వుంటె, కేవలం ఇద్దరే ఇద్దరు డాక్టర్సు ఉన్నారు . మొత్తం 300 ఖాళీలు వున్నాయి . డాక్టర్సు లేకపోవడం వల్ల చాలా ఇబ్బంధి వుంది .కనీసం కాంపౌండర్సు కూడా లేని పరిస్థితులున్నాయి . ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

ఒక గౌరవ సభ్యులుః అధ్యక్షా, ఒక సూచన . రాష్ట్ర వ్యాప్తంగా జన్మభూమి స్పూర్తితో ప్రతి నియోజకవర్గంలో 4 – 5 హాస్పిటల్స్‌ను కట్టడం జరిగింది . గ్రామంలో కంట్రిబ్యూషన్ చేస్తే లక్షన్నర తో చక్కగా నియోజకవర్గాలన్నిటిలో పశువుల ఆసుపత్రులను కట్టడం జరిగింది . చాలా హాస్పిటల్స్‌లో కనీసం కాంపౌండర్సు కూడా లేరు . అవి ఉపయోగకరంగా లేవు . మంత్రిగారికి కోరేది ఏమిటంటె, కాంపౌండర్సు విషయంలో 55 సంవత్సరాల తరువాత రిటైరు అయిన వారిని ఇంకా కొన్ని సంవత్సరాలు ఉపయోగించుకొనే అవికాశం వుంది . ప్రతి నియోజకవర్గంలో నలుగురు, అయిదుగురిని వేసి వారికి రు . 2000 కన్‌సాలిడేటెడ్ పే ఇచ్చి వేస్తి మొత్తం 3 కోట్ల 60 లక్షలు అవుతుంది .
రా 8.40

నెలకు మూడు వేలు కన్సాలిడేటెట్ పే గా ఇస్తూ, నాలుగు హాస్పిటల్స్‌ను పెట్టుకుంటే సుమారు రూ.4కోట్లు అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగాలు ఇవ్వలేము గాని ఈవిధంగా చేస్తే పశువులు మేపుకొని బ్రతికే వారికి ఆధారం చూపించినట్లవుతుంది. ఇది మంత్రిగారిని నా సూచన. రోజల్లా పని చేయనవసరం లేదు, పొద్దున పూట రెండు,మూడు గంటలు పని చేస్తే చాలు, నెలకు రెండువేల రూపాయలు కన్సాలిడేటెడ్ పే ఇచ్చి నియోజకవర్గంలో అయిదు మందిని పెట్టుకుంటే సుమారు మూడు కోట్ల రూపాయలు అవుతుంది. కావున మంత్రిగారు ఈ సూచన ప్రకారం చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ పి .రాములు (అచ్చంపేట) ః అధ్యక్షా, శాస్త్రజ్ఞులు వ్యవసాయ రంగంలో కొత్తకొత్త వంగడాలను కనిపెట్టి సస్య విప్లవాన్ని సాధించి ఈ దేశంలో ఆహార పదార్థాల స్వయంసమృద్ధి సాధించిన ఈ తరుణంలో, ముఖ్యంగా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందినా వ్యక్తిగతంగా రైతు మాత్రం సంతృప్తికరంగా లేని విషయాన్ని మనమందరమూ ఒప్పుకోవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ఈ సన్నకారు, చిన్నకారు, ఎస్‌టి, ఎస్‌సి రైతులు ఎవరైతే వున్నారో వారు పెద్ద రైతులతో మార్కెట్‌లో పోటీ ఎదుర్కోలేక, తమకున్న చిన్నచిన్న కమతాల్లో కావలసిన వ్యవసాయం చేసుకోక, ఇటు భూములు వదులుకోలేక, అటు కూలీ లేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఈనాడు వుంది. ఈసందర్భంగా మంత్రిగారికి ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ సన్నకారు, చిన్నకారు, ఎస్‌సి, ఎస్‌టి రైతులను వాణిజ్య పంటల వైపు మళ్లించి, డ్రిప్ ఇరిగేషన్ ద్వారాగాని, స్ప్రింక్లర్స్ ద్వారా గాని వారికి వున్న చిన్న చిన్న కమతాల్లో వాణిజ్య పంటలు పండించడానికి ప్రభుత్వం ఏవైనా ప్రోత్సాహకాలు కల్పిస్తుందా? దానికి సంబంధించి ఈబడ్జెట్‌లో ఏమేరకు కేటాయింపులు చేశారు? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. సాగునీటికి నోచుకోని

మహబూబ్‌నగర్ జిల్లాలోని మెట్ట ప్రాంతాల రైతాంగానికి కావలసిన సబ్సిడీని ఒక ప్యాకేజీ రూపంలో ఇచ్చి వారికి ప్రభుత్వం తరపున సహాయసహకారాలు అందించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి . దుర్గాప్రసాద రావుః అధ్యక్షా, ఈరాష్ట్రంలో నకిలీ పురుగుమందులు, నకిలీ విత్తనాలు తయారుచేసే సంస్థల మీద ఎన్ని కేసులు బుక్ చేశారు? వాళ్ల మీద తీసుకున్న చర్యలేమిటి? మా నెల్లూరు జిల్లాలో అక్కడి జాయింట్ డైరెక్టర్(అగ్రికల్చర్) ఇచ్చిన నివేదిక కారణంగా పోయిన సంవత్సరం, అటుపోయిన సంవత్సరం కరువు మండలాలు ప్రకటించినా ఎలాంటి రాయితీలు ఒనగూడలేదు. జాయింట్ డైరెక్టర్(అగ్రికల్చర్) గారు వ్రాసిన లేఖ మీద అపెక్స్ బ్యాంకు వాళ్లు మాట్లాడుతూ, మీ జాయింట్ డైరెక్టర్ రిపోర్టు ఇచ్చారు కాబట్టి మీకు కరువు మండలాలను డిక్లేర్ చేసినా అప్పుల వసూలు ఆపుజేసే పరిస్థితి లేదు అని చెప్పి అక్కడ తీవ్రంగా రుణాలు వసూలు చేశారు. కొన్ని మెట్ట ప్రాంతాల్లో, డెల్టా ప్రాంతాల్లో కరువు మండలాలు డిక్లేర్ కాలేదు. సాంకేతిక కారణాల వల్ల అయితేగాని, అగ్రికల్చర్ డిపార్టుమెంటు పంపిన నివేదిక కారణంగా ఏమి చేయలేమని జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అథారిటీ వాళ్లు చెబుతున్నారు. ఇచ్చినటువంటి రిపోర్టు సరిగా వున్నదా లేదా అనే విషయాన్ని మరొకసారి నిర్ధారణ చేసుకోవలసిన అవసరం వుంది. ఈ రోజు కోపరేటివ్ సొసైటీల దాడులు ఎక్కువ అయ్యాయి. రిపోర్టు విషయంలో ఒక కన్‌క్లూజన్‌కు వచ్చే వరకు తాత్కాలికంగా రుణాల వసూలు ఆపుజేయాలి. ప్రధానంగా మెట్టప్రాంతాల్లో 16 మండలాల్లో రుణాల వసూలు నిలుపుదల చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, మొదటి ప్రశ్న వ్యవసాయ శాఖామాత్యులకు సంబంధించినది. అదేమంటే అనంతపురం జిల్లాలో నీటి కొరత చాలా తీవ్రంగా వుంది. కాబట్టి 90 శాతం సబ్సిడీ ఇచ్చి డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించి ఆ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. రెండవ ప్రశ్న సహకార శాఖామాత్యులకు సంబంధించినది. కదిరి ఈస్ట్, కదిరి వెస్ట్ ఈ రెండు రెస్కోలు దాదాపు రూ.7కోట్ల మేరకు నష్టాల్లో కూరుకుపోయి వున్నాయి. ఇది మూడు లక్షల మందికి సంబంధించిన సమస్య . ప్రభుత్వం ప్రత్యేకమైన విచారణ చేయించి, ఆడిటింగ్ చేయించి మూడు లక్షల మంది ప్రజలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణః అధ్యక్షా, రైతులు చాలా అమాయకులు. భూసార పరీక్షలు చేసుకోవడం వారికి కష్టమైన పని. కావున ప్రభుత్వమే ఆ భూసార పరీక్షలను చేసి అందించాలని కోరుతున్నాను. అటవీ శాఖామాత్యులను అడుగుతున్నాను, వివిఎస్‌లు ఎన్ని వున్నాయి? ఎంత విస్తీర్ణంలో వున్నాయి, వీటికి ఎంత ఖర్చు పెడుతున్నారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. విశాఖపట్నం జిల్లాలో వెటర్నరీ కాలేజీని పెట్టాలని గతంలో 1986లో నేను మంత్రిగా వున్నప్పుడే ప్రతిపాదన చేయడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు అది కాలేదు, దాన్ని ఈ మంత్రిగారైనా పూర్తి చేస్తారని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

ఇకపోతే మత్స్య శాఖా మంత్రిగారికి సంబంధించి అడుగుతున్నాను, ఈ బ్రాకిష్ వాటర్ ల్యాండ్ ఏమేరకు వుంది, దానికి సంబంధించి విషయాలను కోఆపరేటివ్ సొసైటీలకు ఇస్తున్నామా? ఈవిషయంలో ఏమైనా ప్రత్యేక చర్యలు తీసుకోబోతున్నారా? మంత్రిగారు చెప్పాలి. సహకార శాఖా మంత్రిగారిని అడిగేదేమంటే, ఈ వ్యవస్థలో కొంతమంది ఉద్యోగులు లక్షల రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారు. వారి మీద తగిన చర్యలు తీసుకోలేదు. ఉదాహరణకు చెబుతున్నాను, నా నియోజకవర్గంలో గల వ్యాసమనే గ్రామంలో ఒక ఉద్యోగి రూ.60లక్షలు తింటే, నాలుగు సంవత్సరాలైనా అతని మీద ఎటువంటి యాక్షన్ తీసుకోలేని పరిస్థితిలో వున్నాం . అక్కడే కాకుండా, రాష్ట్రం మొత్తం మీద ఆవిధంగా చేసిన ఉద్యోగులను వెంటనే బదిలీ చేసి యాక్షన్ తీసుకోలేదు. కావున ఈవిషయంలో మంత్రిగారు చర్యలు తీసుకోవాలని సవినయంగా కోరుతున్నాను.

శ్రీ డి.వి. బాలవర్ధన్‌రావు (గన్నవరం) : అధ్యక్షా, రాష్ట్రంలో పశు సంతతిని అభివృద్ధి చేయడం కోసం స్టేట్ లెవెల్‌లో ఆంధ్రప్రదేశ్ క్యాటిల్ డెవలప్‌మెంట్ ఏజన్సీను ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు అనుగుణంగా ప్రతి జిల్లాలో కూడా క్యాటిల్ డెవలప్‌మెంట్ ఏజన్సీలను ఏర్పాటు చేశారు. గోపాల మిత్ర సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం, గోపాల మిత్ర క్యాండిడేట్స్‌ను సెలెక్ట్ చేయడం, ఇతర విషయాలను మానిటరింగ్ చేయవలసిన బాధ్యత ఈ ఏజన్సీల మీద వుంది. మిల్క్ కమీషనర్ ప్రైవేట్ డెయిరీస్ నుంచి, ప్రభుత్వ డెయిరీస్ నుంచి లీటర్‌కు మూడు పైసలు వసూలు చేసి కన్సర్న్డ్ ఏజన్సీకి ఇవ్వవలసిన పరిస్థితి వుంది. 15 జిల్లాలో ఈ క్యాటిల్ డెవలప్‌మెంట్ ఏజన్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఇవి పని చేయడం లేదు. సిఇఓ గారు జాయింట్ డైరెక్టర్‌కు ఎమౌంట్ పంపించడం జరిగింది. నేను మనవి చేసేదేమంటే, ఈ క్యాటిల్ డెవలప్‌మెంట్ ఏజన్సీలన్నింటినీ యాక్టివేట్ చేయవలసిన అవసరం వుంది. వాటిని యాక్టివేట్ చేసి, వాటి ద్వారా గోపాల మిత్ర సెంటర్ల ఏర్పాటు, గోపాల మిత్ర క్యాండిడేట్స్‌ను సెలెక్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి .కిష్టారెడ్డి: అధ్యక్షా, చెరకు గురించి ఏమీ ప్రస్తావించలేదు. మాప్రాంతంలో చాలా మంది ఈ చెరకు పంటపై ఆధారపడి బ్రతుకుతున్నారు. బయటి రాష్ట్రాలో రూ.1300 లు 8.5 శాతం రికవరీ మీద చెల్లిస్తున్నారు, ఆవిధంగా 8.5శాతం రికవరీ మీద చెరకుకు రూ.1300 ప్రభుత్వం ఇచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా? అదేవిధంగా డబ్ల్యుటిఓ ద్వారా జరిగే నష్టాన్ని ఈ ప్రభుత్వం ఏవిధంగా అరికడుతుంది? మన వస్తువులు ఎక్స్‌పోర్టు అయినపుడు, ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ఏధరైతే వస్తుందో, అదే ధర ఇక్కడ కూడా ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

రాష్ట్రంలో ఎక్కువ మంది రైతుల బోర్ల మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. ప్రభుత్వం అయితే అగ్రికల్చరిస్టుకు సహాయం చేస్తున్నా మని చెప్పుకుంటోంది. అటువంటపుడు బోర్లమీద ఆధారపడి బ్రతికే వారికి ఫ్రీ కరెంటు ఇచ్చే ఏర్పాటు చేస్తారా? ఫారెన్ కంట్రీస్‌లో ఏవిధంగానైతే రైతులకు ఎరువుల మీద, పెస్టిసైడ్స్ మీద, విత్తనాల మీద సబ్సిడీ ఇస్తున్నారో, మన రాష్ట్రంలో కూడా అదేవిధంగా చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? గత బడ్జెట్ సెషన్‌లో కూడా మంత్రిగారు చెప్పారు.

రా. 8.50

ఎగ్రోబేస్డు ఇండస్ట్రీస్‌ను చేపట్ట దానిద్వారా రైతులకు రెమ్యునరేటివ్ ప్రైసెస్ ఇచ్చి ఆదుకొంటామని చెప్పారు . ఈరోజు ఈ పరిశ్రమలను అమ్ముకుంటూ వున్నారు . నిజాం షుగర్ ఫ్యాక్టరీ వుంది – కోట్లాదిరూపాయలు ఆస్థులున్నాయి . ఎగ్రోబేస్డు ఇండస్ట్రీస్‌ను మళ్లీ చేపట్టి రైతులకు రెమ్యునరేటివ్ ప్రైసెస్ ఇవ్వడానికి ఏదైనా ఆలోచన వుందా?

శ్రీ డి . ఎస్ . రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ వ్యవసాయశాఖామాత్యులు వారికి అడుగుతున్నాను . ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు పండ్ల మొక్కలు ఇస్తున్నామన్నారు . వారికి ఓవర్ ఆల్‌గా సబ్సిడీలు ఇవ్వడం లేదు . గత సంవత్సరం జీరో బేస్డు బడ్జెటు కారణంగా ఎవరికి ఇవ్వలేదు . ఎలాగూ డబ్బు లేదు కాబట్టి ఇవ్వలేదు . పండ్ల మొక్కలు నర్సరి దగ్గర కొన్నాంకు . చిన్న, సన్నకారు రైతులకు ఇన్‌పుట్స్ సబ్సిడిని మళ్లీ ఈ సంవత్సరం ఇస్తారా ? గత సంవత్సరం ఎందుకు ఇవ్వలేదు . చిన్న, సన్నకారు రైతులు – ఎస్‌సి, ఎస్‌టి రైతులకు, అన్ని తరగతులవారికి డ్రిప్ ఇరిగేషన్‌లో 90 పర్సెంట్ సబ్సిడీ ఇస్తుండేవారు . ఈ సంవత్సరం ఎందుకు తగ్గించారు . దయచేసి, అది కొనసాగించాలని కోరుతున్నాను

. మూడవది – మార్కెట్‌లో చైనా బియ్యం రాబోతున్నదని పేపర్‌లో చూస్తున్నాము . ఆ బియ్యం వస్తే ఇక్కడి రైతుల సంగతి ఏమిటి? రైతులను కాపాడడానికి ఏమి చర్య తీసుకుంటారు? రైతులకు సబ్సిడీ ఇస్తారా? ధాన్యానికి గిట్టుబాటు ధర ఏవిధంగా ఇస్తారు? దయచేసి చెప్పాలి ? మర్చి, పత్తి, ధాన్యంపై వున్న సేల్సు టాక్సును ఎత్తివేస్తారా? తద్వారా వీరికి గిట్టుబాటు ధరలు రావడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె . రత్నాకరరావు (బుగ్గారం) : అధ్యక్షా, నేను చిన్నప్పటి నుండి వ్యవసాయం చేస్తున్నాను . 2020 విజన్ ప్రకటించాక, రెండు సంవత్సరాలలో నేను దివాళా తీశాను . నాకు వుండె భూమి, పశువులు, పరికరాలు వ్యవసాయానికి సంబంధించినవి అమ్ము దల్చుకున్నాను . మంత్రిగారిని సరసమైని ధర ఇప్పించవలసిందిగా కోరుతున్నాను . సివిల్ సప్లయిస్ మంత్రిగారితో కోరేది ఏమిటంటె, మక్కలు వేశాము . అవి అమ్ముదామంటె, కొనేవారు లేరు . ఖరీఫ్‌లో వచ్చిన పంట అట్లాగే వుంది . రబీలో నైనా కొనిపించే ఏర్పాటు చేస్తారా? ఫిషరిస్ మినిష్టరుగారు ఇళ్లు కట్టే కార్యక్రమం తీసుకున్నారు . జిల్లా కలక్టరు మత్స్యకారులకు ఇళ్లు ఇవ్వడం లేదు . ఎనిమల్ హాస్‌బాండరి మినిష్టరుగారికి కలక్టరుగారు ఇళ్లు ఇస్తున్నారు . వారి మీద మీరు తగిన చర్య తీసుకుంటారా?

డా. ఎస్ .పిచ్చిరెడ్డి (దర్శి) : అధ్యక్షా, సివిల్ సప్లయి మినిష్టరుగారు లాస్టు ఇయర్ రబీ సీజన్‌లో కామన్ వెరైటికి గ్రేడ్ వన్ వెరైటిగా స్వర్ణమాసూరిని తీసుకుని రేటు తగ్గించారు . ఒవర్‌ఆల్‌గా 80 పర్సెంటు మిల్లింగు అయిన తరువాత గ్రేడ్ ఎ . వెరైటిగా చేస్తారని చెప్పారు . 20 పర్సెంటు కు మాత్రమే ఉపయోగపడుతుంది . రేపు ఖరీఫ్‌లో ఇచ్చిన ఆర్డరును, రబీలో మార్చి 31 వరకు మాత్రమే వుంది . 10 రోజుల్లో రబీ పంట వస్తుంది . దీనికి సంబంధించి మీరు గ్రేడ్ ఎ . వెరైటిగా చేసి ఖరీఫ్‌లో తెప్పించిన ఆర్డరును అదే రేటుకు గ్రేడ్ ఎ . వెరైటిగా తీసుకుని, ఇవ్వడానికి కృషిచేస్తారా? దాని మీద ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? వారం రోజులో రబీ ధాన్యం రాబోతోంది . రెండవది – ఎఫ్‌సిఐ వారికి మిల్లర్లు 100 రూపాయల స్టాంపు పేపరు మీద ఎగ్రిమెంటు వ్రాసి ఇస్తున్నారు . మీరు డబ్బు ఇవ్వకపోయినా మా ధాన్యాన్ని తీసుకోవాలని వ్రాసి ఇవ్వడం జరిగింది . అంటే ఎఫ్‌సిఐ దివాళ తీసే పరిస్థితి వచ్చి డబ్బు లేక వ్రాయించుకోవడం జరుగుతున్నది . రేపు రాబోయే రబి సీజన్‌లో రైతులు ఇబ్బంధి పెట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి . కృష్ణా జిల్లాలో వున్న యావత్ రైతాంగం వె నుకాడుతున్నారు . రేపు రాబోయే సీజన్‌లో గవర్నమెంటు కనీసం ప్రొక్యూర్‌మెంటు చేస్తుందా లేదా? గవర్నమెంటు చెప్పిన 10 లక్షల టన్నులు పూర్తిగా కొనలేదు . రేపు రాబోయే రబీ సీజన్‌లో ఎంతవరకు ప్రొక్యూర్ చేస్తుంది . రైతులు చాల ఆశగా ఎదురు చూస్తున్నారు . మంత్రిగారు ప్రత్యేకంగా స్టేటుమెంటు ఇచ్చి రైతులను సంతృప్తి పరచేవిధంగా చేయాలని కోరుతున్నాను . తరువాత, మత్స్య పరిశ్రమ బాగా అభివృద్ధి చెందిన ఏరియా ఇది . దీనికి సంబంధించి మోటారు కనేక్షన్స్ కమ్మర్షియల్ ఛార్జెస్ వసూలు చేస్తున్నారు . కమ్మర్షియల్‌గా కాకుండా ఎగ్రికల్చరు కనెక్షన్‌గా తీసుకుని ఏర్పాటుచేయాలి – అందుకు కృషిచేయాలి . వాటర్ సెస్సు కూడా మామూలుగా ఎగ్రికల్చరు సెస్సుకంటె 100 పర్సెంటు ఎక్కువగా తీసుకుంటున్నారు . అలా కాకుండా ఎగ్రికల్చరు లాండుకు ఏ సిస్తు వసూలు చేస్తున్నారో ఆ సెస్సును వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తారా? మార్కెటంగు మంత్రిగారికి చిన్న మనవి . సెస్సు 1 పర్సెంటు వసూలు చేస్తున్నారు . మార్కెటింగు యార్డులో అమ్ముకునే ధాన్యం వల్ల వచ్చే రెవిన్యూ రైతులకు ఉపయోగించాలి . రోడ్లు వేయడం లేదు . 17 సంవత్సరాల నుంచి మార్కెట్ డిపార్టుమెంటు సెస్సు వసూలు చేస్తున్నా రైతులకు – రోడ్లకు ఒక్క నయాపైస ఉపయోగపడడం లేదు . కనీసం ఆ సెస్సును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను . చివరకు పశుసంవర్ధకశాఖమంత్రిగారికి చిన్ని మనవి – భారతదేశంలో ఇంతకు ముందు వున్న పాడి పరిశ్రమకు గుడ్లవల్లేరు గ్రామం 1970లో ఉత్తమ పంచాయతిగా ఎన్నుకోవడం జరిగింది . భారతదేశంలో అత్యాధునిక పౌల్ట్రీ , పాడిపరిశ్రమ గాని, గుడ్లవల్లేరు గ్రామంలో వెటరినరి కాలేజీని ఏర్పాటు చేయడానికి మీరు ఏమైనా ప్రయత్నం చేస్తారా? దీనికి సంబంధించి మీరు ఏమైనా ప్రయత్నాలు చేస్తే కనుక అక్కడ సంబంధించి మీకు

సైట్ ఏర్పాటుగాని, డబ్బు ఏర్పాటుగాని మేమందరం కూడా కృషిచేస్తాము . తప్పకుండా ఆ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను . చివరకు, మా జిల్లా మంత్రిగారు అయిన వ్యవసాయశాఖమాత్యులకు మనవి చేస్తున్నాను . ఆయన మెషినరి ఉపయోగించుకొని వ్యవసాయం చేస్తే బాగా వుంటుందని చెప్పా రు . మొన్న బిజెపి . గవర్నమెంటు కేంద్రంలో బడ్జెట్‌ను పెట్టినప్పుడు కార్లకు రేటు తగ్గించి ట్రాక్టర్లకు పెంచడం జరిగింది . ఆ పెంచిన రేటుకు మీ గవర్నమెంటు ద్వారా – మిత్రపక్షంగా మీరు వున్నప్పుడు ఆ గవర్నమెంటులో ట్రాక్టరుకు పెంచిన రేట్లను తగ్గించాలని మనవిచేస్తున్నాను . కోపరేటివ్ మినిష్టరుగారికి సంబంధించి – మా ప్రాంతంలో కౌకుల సొసైటీ వుంది . ఆ సొసైటీలో దాదాపు 6 0 లక్షలు, 80 లక్షలు గోల్‌మాల్ జరిగింది . మార్కెట్‌యార్డుకు సంబంధించి ఎంక్వయిరి చేసి రిపోర్టు కూడా ఇచ్చారు . పేపర్లో వచ్చిది . కాని దీని మీది ఏమి చర్య తీసుకోలేదు . మార్కెట్ యార్డుకు సంబంధించిన 87 లక్షల రూపాయలను డ్రా చేశారు . దానిని రికవరి చేసి రైతు సభ్యులను అందరిని ఆదుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ బి . గోవర్ధన్ (ఆర్మూరు) ః అధ్యక్షా, మా నిజామాబాదు జిల్లాలో ప్రధానమైన పంట వరి, పసుపు – అదేవిధంగా మొక్కజొన్న . వరి ధాన్యం అయితే రైతులు నష్టపోయినా అమ్మడం జరిగింది . మిగిలినిది పసుపు పంట . దాదాపు మా జిల్లాలో 70 వేల ఎకరాలలో పండుతుంది . మా జిల్లాలో ముఖ్యంగా ఆర్మూరు, బాలకొండ ప్రాంతంలో దాదాపు 31600 ఎకరాలు ఈ పసుపు పంట పండిస్తారు . దాదాపు 5 లక్షల క్వింటాళ్లు పసుపు వస్తుంది . గతంలో ఈ పంట ధర రు . 2,500 ఒక క్వింటాలుకు వుండేది . ఈ సంవత్సరం కేవలం రు . 800 నుంచి 1200 మాత్రమే పలుకుతున్నది . 50 పర్సెంటు తక్కువగా వుంది . ఇప్పుడు ధరలు లేకపోయినా అమ్ముకోవడం వల్ల వారికి పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు . దాదాపు 4 లక్షల క్వింటాల్లు పసుపు నిల్వలున్నాయి .

రా. 9.00

దయచేసి ఈ జాతీయ సుగంధ ద్రవ్యాల సంస్థ ద్వారా 4 లక్షల క్వింటాళ్ల పసుపును కొనిపించడానికి చర్యలు తీసుకుంటారా?

డా. జి. చిన్నా రెడ్డిః అధ్యక్షా, వ్యవసాయ విశ్వవిద్యాలయం మొదలు పెట్టిన తరువాత వ్యవసాయం మీద మంచి ప్రసంగం వినే అవకాశం మంత్రిగారి వల్ల లభించింది. మంత్రిగారి ఉపన్యాసం బాగుంది కానీ మేము అడిగిన ఏ సమస్యకూ సూటిగా సమాధానం చెప్పలేదు. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డైడ్ అన్నట్లుగా ఉంది. వ్యవసాయ శాఖకు పోయిన సంవత్సరం కంటే రు. 25 కోట్లు బడ్జెట్ ఎందుకు తగ్గింది అంటే సమాధానం రాలేదు. దాని తరువాత మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే బడ్జెట్ కేటాయింపులు చాలా తక్కువగా ఉంది. ఆంధ్ర ప్రదేశ్ అన్నిటిలోను ముందు ఉంది అంటున్నారు కానీ బడ్జెట్ కేటాయింపులలో ఎందుకు వెనక్కి పోయింది? వ్యవసాయ శాఖలో 800 వరకూ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఎప్పుడు ఫిలప్ చేస్తారు? రైతాంగానికి ఉపయోగించే వ్యవసాయ అధికారుల పోస్టులను ఎప్పుడు భర్తీ చేస్తారని అంటే మంత్రిగారు సమాధానం చెప్పలేదు. సాయిల్ టెస్ట్ ల్యాబ్స్ 77 ఉన్నా, వాటిలో ఎన్ని పనిచేస్తున్నాయంటే మంత్రిగారు సమాధానం చెప్పలేదు. సీడ్ ఫార్మ్స్ 41 ఉన్నాయి. ప్రతి సంవత్సరం వాటిలో 3 లేదా 4 ప్రయివేట్‌పరం చేస్తున్నారు. కమర్షియల్ ఆర్గనైజేషన్స్‌కు ఇస్తున్నారు. ఈ నాడు సీడ్ ప్రొడక్షన్ సమస్యగ మారింది. కల్తీ విత్తనాల వల్ల రైతాంగం బాధ పడుతున్నది. కనుక డిపార్ట్‌మెంట్ తరఫున విత్తనాలను ప్రొడ్యూస్ చేసి, రైతులకు ఇచ్చే అవకాశం ఉందా అంటే మంత్రిగారు చెప్పలేదు. మెకనైజేషన్ క్రింద రు. 3 కోట్ల వరకూ సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. గ్రీన్ మెన్యూర్‌నుఈ దేశంలో ఈ ఒక్క రాష్ట్రంలోనే సీడ్ సప్లయ్ చేయగలిగేదని అన్నారు. ఇవన్నీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కీములని మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కీములకు 75 శాతం ఇస్తుంది, మన రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం ఖర్చు భరించాలి. అయితే ఇవ్వవలసిన ఆ కంట్రిబ్యూషన్ కూడా ఇవ్వకపోవడం వల్ల చాలా స్కీములు ఈ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నాయి. ఆ రకంగా ఎన్ని స్కీములు పెండింగ్‌లో ఉన్నాయి?

హార్టీకల్చర్ విషయానికి వస్తే, చాలా మంది సభ్యులు ఆవేదన చెందారు. డ్రిప్ ఇర్రిగేషన్‌ను ఇంకా ప్రోత్సహించాల్సినది పోయి సబ్సిడీలను తగ్గిస్తున్నాము. గతంలో డ్రిప్ వేసుకున్న రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా రు. 23 కోట్ల బకాయిలు ఇవ్వాలి. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే రు. 2.50 కోట్లు ఇవ్వాలి. ఎప్పుడు ఇస్తారు?

ఈ సంవత్సరం మామిడి పంట బాగా వచ్చింది. ఎక్స్‌పోర్ట్ చెయ్యకపోతే మార్కెట్ ధర పడిపోతుంది. 'నాఫెడ్' ద్వారా మామిడి పంటను ఎక్స్‌పోర్ట్ చెయ్యడానికి చర్యలుతీసుకుంటారా?

క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ ఈ రాష్ట్రంలో అంత సక్రమంగా అమలు కావడం లేదు. బాగా జరిగేలా చర్యలు తీసుకోవాలి. అన్ని పంటలకూ దీనిని వర్తింపచెయ్యాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో 1999 ఖరీఫ్‌లో పండించిన వేరుశెనగకు, రైతులకు క్రాప్ ఇన్స్యూరెన్స్‌కు ఎలిజిబిలిటీ ఉన్నా, రాని విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

సివిల్ సప్లయిస్ శాఖకు వస్తే, పోయిన ఖరీఫ్‌లో 82 లక్షల టన్నుల వరి పండింది. రాబోయే రబీ పంట 10,15 రోజులలో మార్కెట్‌కు వస్తుంది. 60 లక్షల టన్నుల ధాన్యం వస్తుంది. ఖరీఫ్‌కే మద్దతు ధర రైతులకు అందలేదు. చాలా వరకూ తక్కువ రేటుకు అమ్ముకుని రైతులు బాధపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ కొంటామని చెప్పినా, ఆ కమిట్‌మెంట్ పూర్తి చెయ్యలేకపోయారు. రబీలో రాబోయే 60 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అనేది చెప్పాలి.

కోఆపరేటివ్ శాఖ ఉంది. దీనిలో అవినీతిని అరికడతామని మంత్రిగారు అన్నారు. నిజంగా అరికట్టగలిగితే సహకార శాఖ మంత్రిగారిని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసినా తప్పు లేదు. ఒక రైతు రు. 2 వేలు అప్పు తీసుకోవాలంటే రు. 600 ఖర్చు చేస్తే కానీ ఆ అప్పు దొరకదు.  వడ్డీ కూడా చాలా ఎక్కువే. ఒక ట్రాక్టర్ కొనాలంట దానికి చేసిన అప్పు తీరేసరికి, దాంతో 3 ట్రాక్టర్లు కొనుక్కోవచ్చు. వడ్డీ రేటును తగ్గించాలి. అప్పులకు వన్‌టైం సెటిల్‌మెంట్ చెయ్యాలి. సహకార రంగంలో ఎన్నికలు ఎప్పుడు పెడతారు?

యానిమల్ హజ్బెండరీకి వస్తే, రాష్ట్రంలో ఎన్ని వెటర్నరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? ఎప్పుడు ఫిలప్ చేస్తారనేది చెప్పాలి. వెటర్నరీ డాక్టర్స్ మాత్రమే కాదు, కాంపౌడర్స్ కాదు కనీసం అటెండర్స్ కూడా లేని వెటర్నరీ హాస్పటల్స్ చాలా ఉన్నాయి. ముంబై పోర్ట్‌కి అమెరికా చికెన్ కాళ్లు వస్తున్నాయంటే మన పౌల్ట్రీ పూర్తిగా షేక్ అవుతోంది. క్రష్ అవుతోంది. ఆ లెగ్స్ వచ్చినా కూడా మన పౌల్ట్రీ మార్కెట్‌ను నిలదొక్కుకోగలమా? నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.జి. శివరామ రెడ్డి (ఉరవకొండ) : అధ్యక్షా, రైతులు సంవత్సరం అంతా కష్టపడి పండించిన పంట అనుకోని పరిస్థితులలో కాలిపోతే కనీసం ప్రభుత్వం నుంచి సహాయం రావడం లేదు. దానికి ఇన్స్యూరెన్స్ కానీ, ఏదయినా ప్రత్యేక చట్టం కానీ తీసుకువచ్చి, రైతులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అట్లాగే గత సంవత్సరంలో అనంతపూర్ జిల్లా విపరీతంగా కరువు కాటకాలతో అల్లాడితే, ఇన్స్యూరెన్స్ సరిగ్గా ఇవ్వని మండలాలు చాలా ఉన్నాయి. వాటికి ఇన్స్యూరెన్స్ ఇప్పించడానికి మంత్రిగారు వారి పూర్తి సహాయ సహకారాలను అందించాలని కోరుతున్నాను.

వెటర్నరీ శాఖకు సంబంధించి నిమ్మల కిష్టప్పగారు మా జిల్లాలో శ్రద్ధ తీసుకోవాలి. మా జిల్లాలో చాలా పశువులు గాలికుంట వ్యాధితో చనిపోతున్నాయి. మందులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రత్యేకమైన దృష్టితో వెంటనే వ్యాక్సిన్ చెయ్యాలని కోరుతున్నాను.

మిల్క్ సెంటర్స్‌ను బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌లో ఏర్పాటు చేసి, ఆ పాలను కొనేలా చేసి రైతులు జీవించేలా చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, చాలా ముఖ్యమైన డిమాండ్స్ మీద డిస్కషన్ జరుగుతోంది. 70 శాతం ప్రజలకు సంబంధించిన శాఖ ఇది. చాలా బాధతో చెబుతున్న మాట. అధికార పక్షానికి చెందిన సభ్యులు కేవలం 8 మంది మాత్రమే ఉన్నారు. మేము సంఖ్యలో తక్కువ ఉన్నా, 21 మందిమి ఉన్నాము. చాలా బాధతో చెబుతున్నాను.

(అంతరాయం)

వారంతా ఉంటే, ఇంకొక నాలుగు విషయాలు చెబుతారు. గవర్నమెంట్‌కు ప్రెషర్ పెరుగుతుంది. బాగా పని చేస్తారు అనే ఉద్దేశం తప్ప వేరే ఏం లేదు.
రా. 9 .10

శ్రీ పి .అశోకగజపతిరాజు ః అధ్యక్షా, స్పీచెస్ అయిపోయాయి, – ఇప్పుడు క్లారిఫికేషన్‌కు వచ్చారు . క్లారిఫికేషన్స్‌లో నిందలు వస్తున్నాయి . ఇలాంటి అప్రస్తుత ప్రసంగాలు చూస్తే, అందరు ఇక్కడి నుంచి పారిపోవడానికి కుట్ర జరుగుతా వుంది . పార్లమెంటరి ప్రాక్టీసు నిర్వీర్యం చేయడానికి ఇది ఉదావహరణ .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి ః ప్రజలు చూస్తున్నారు . 8 మంది అక్కడ వున్నారు . 21 మంది మేము వున్నాం . మా జిల్లా మంత్రిగారి నుంచి స్టార్టు చేస్తున్నాను . వెటర్నరి గురించి ప్రతిపాదన ఏమైంది . అనంతపూర్ జిల్లాలోనే నేను మంత్రిగా వున్నప్పుడు మిల్కు చిల్లింగు సెంటరు ఒక గుది బండలాగా వుంది . అది ఏమి అయింది . మంత్రిగారి సామర్థ్యం ఆ విధంగా వుంది . మంత్రిగారు ఏమి అనుకోకుండా వుంటె, ఎపిడిడిసిఎఫ్ రోజురోజుకు తగ్గిపోతున్నది . కాని, హెరిటేజ్ పెరుగుతున్నది . మంత్రిగారికి హెచ్చరిక – డయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు సంబంధించి వివరణ ఇవ్వాలి . షీప్ డెవలప్‌మెంటు కోసం రు . 82 కోట్లు కేటాయించి, వారితో ఓట్లు దండుకొన్న తరువాత, బడ్జెట్‌లో ఒక్క నయాపైస కూడా ఇవ్వలేదు . అది వాస్తవం కాదా? తరువాత – సెరికల్చరు మంత్రిగారు వున్నారు . స్వర్ణాంధ్ర ను అమలు పరిచారు . మంచి వెరైటీ వుంది . అది రైతులందరికి కూడా లభ్యము అయి ఉత్పత్తి ఎంతలోపల – 2020 వరకు చేయమంటారా? నిర్దిష్టంగా ఒక కార్యాచరణ ప్రణాళిక వుందా? వ్యవసాయశాఖ మంత్రిగారిని చివరకు అడుగుతున్నాను . గ్రౌండునట్‌కు ఈరోజు చాలా డిసీజెస్ వస్తున్నాయి . కాబట్టి, ప్రత్యామ్నాయ పంటలను పెట్టుకోవాలని ఉచిత సలహా ఇచ్చారు . దయచేసి, రైతులను మీరు కన్‌ఫ్యూజన్‌లో పెట్టవద్దు . ఆ ప్రత్యామ్నాయ పంటలు ఏమిటి? మాకు వున్న విస్తీర్ణం అనంతపురం, మహబూబ్‌నగర్ చాలా ఆధారపడిన వారము . అవి మెట్ట ప్రాంతాలు . దయచేసి, రెక్వెస్టు చేస్తున్నాను . పంట వేయడానికి టైమ్ చాలా దగ్గంలో వుంది . రెండు,మూడు నెలలు మాత్రమే వుంది . ఏమి పంట పెట్టుకోవాలో దయచేసి ఇ మీరు సమాధానం ఇస్తే చాలా సంతోషం . లేకుంటె, బీడు పెట్టుకోవాలి . వేరుశనగ వేయవద్దు అన్నారు . ప్రత్యామ్నాయ పంటలు చెప్పరు . పెట్టుబడులు తగ్గించుకోండని రైతులకు చాలా ఉపన్యాసాలు దంచిపడేస్తారు . ఈరోజు నోడల్ అధికారులు ఎంత మంచి స్పీకర్సుగా తయారు అయ్యారంటె మీరు బాగా మంచి వారిని సెలెక్టు చేశారు

. రాజకీయ నాయకులుగా వారు బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు. మండల్ ఎలక్షన్స్ వస్తే వారిని ఈజీగా ఐడెంటిఫై చేయవచ్చు. పెట్టుబడులు తగ్గించుకోండి, తగ్గించుకోండి అంటున్నారు. వ్యవసాయ మంత్రిగారిని అడుగుతున్నాను. గవర్నమెంటు కంట్రోలులో వున్న ఫెర్టిలైజరు ను విపరీత ంగా పెంచారు. సీడ్స్ రేటు పెంచారు. పెస్టిసైడ్స్ రేటు పెంచారు. ఎలక్ట్రిసిటి రేటు అయితే అది 50 రూపాయల నుంచి 600 కు పెంచారు. వాటర్‌సెస్సు పెంపచారు. డీజిల్ పెంచారు. ఇవన్నీ గవర్నమెంటు చేతిలో వుంది. ఇవన్నీ పెంచుతారు – పెట్టుబడులు తగ్గించుకోండి అంటె అట్లా సాధ్యం? అని అడుగుతున్నాను. మంత్రం ఏదో మరి తెలియచేస్తే పెట్టుబడులు ఆ విధంగా తగ్గించుదాము. అది సెలవివ్వాలి. లాస్టుగా ఈరోజు ఇంటర్‌నేషనల్ లెవెల్‌లో ఎక్కడ చూసినా కూడా రైతులకు సబ్సిడీ విపరీతంగా ఇస్తున్నారు. అమెరికా, జపాన్, ఈరోప్, మిగిలిన దేశాలలో ఎక్కువగా ఇస్తున్నారు. రోజురోజుకు మందు ధరలు పెరుగుతున్నాయి. ఇతర దేశాల నుంచి ధాన్యం మనకు వచ్చి పడుతున్నది. రైతు మూతి మునిగి పోయింది – ముక్కు మాత్రం వుంది. దాంట్లో కూడా ఒక్క డ్రాప్ వస్తే రైతు మునిగిపోయే పరిస్థితి వచ్చింది. దయచేసి, సబ్సిడీలు రైతులకు పెంచే ఆలోచన వుందా? గత సంవత్సరంలో ధాన్యం పై 300 కోట్లు కూడా ఖర్చు చేయలేదు మీరు. ఈసారి కేటాయింపులు తక్కువగా వున్నాయి. మీరు సబ్సిడీలు ఎక్కువగా చేయండి? ఫ్రీ ఎలక్ట్రిసిటి ఇవ్వాలి. ఇంతకు ముందు శ్రీ ధర్మారావుగారు చెప్పారు బోరు వేసుకోవడానికి – మోటరు ఫిక్సుచేసుకోవడానికి మొత్తం లక్షరూపాయలు అవుతుంది. మోటార్లు కాలిపోతున్నాయి. దానికి రు. 4 వేలు అవుతుంది. రోజుకు రెండు,మూడు సార్లు కరెంటు పోతుంది. దాని వల్ల మోటార్లు కాలిపోతున్నాయి. ఏమి గిట్టుబాటు అవుతుంది? ఫ్రీపవర్ ఇవ్వాలి. ఫెర్టిలైజర్ రేటు తగ్గిరిచాలి. శ్రీ రఘునాథరెడ్డిగారు సబ్సిడీతో డ్రిప్‌గాని, స్ప్రింక్లర్స్‌గాని ఇవ్వాలన్నారు. అవి ఇస్తారా అని అడుగుతున్నాను. మీకు రైతుల గురించి ఏమాత్రం ఆసక్తి లేదు – శ్రద్ధ లేదు అని చాలా స్పష్టంగా అర్థం అవుతున్నది. కేవలం 8 మంది ఎంఎల్‌ఏలు మాత్రమే వారికి మిగిలి వున్నారు. మాకు ఆసక్తి వుంది కాబట్టి మేము ఇంత మంది వున్నాం. వీటికి సమాధానాలు రావాలి. రాత్రి 12 అయినా, తెల్లవారు జామువరకు అయినా కూర్చుని వుంటాను. వీటికి సమాధానాలు చెప్పడానికి, రైతులకు న్యాయం జరగడానికి మంత్రిగారు చర్యలు తీసుకోవాలి. నాఫెడ్ వారు 25 వేల టన్నులు కొనడానికి అనుమతి ఇచ్చారు. గవర్నమెంటు గ్యారంటి ఇవ్వలేదు. కేవలం 20 వేల టన్నులు మాత్రమే ప్రొక్యూర్ చేశారు. 55 వేల టన్నులు కొనాలని చెప్పినా కూడా కొనడం లే దు. 18 కోట్ల రూపాయలు ఇంకా అప్పులుగా వున్నవి కూడా ఇవ్వలేదు. అంత ప్రొక్యూర్ చేశామని చెప్పుతున్నారు. వీటిని పరష్కరించాలి. అంతవరకు మేము ఇక్కడే కూర్చుంటాము సార్ .....

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా క్లారిఫికేషన్స్ అడిగారు. మీరు అడిగిన వాటిలో కొన్ని రిపీట్ కూడా అయ్యాయి. కాబట్టి, చెప్పేటప్పుడు వీలైనింతవరకు అన్ని రేజ్ చేసిన వాటికి చెప్పుతాను. శ్రీ మైసూరారెడ్డిగారు ప్రధానంగా డెవలప్‌మెంటు కంట్రిస్‌లో ఇస్తున్న సబ్సిడిస్ గురించి అడిగారు. నేను ఇందాక చెప్పాను. 1986 కంటె ముందు నెగోషియేషన్స్ జరిగాయి. బేస్ పిరియడ్ 1986 – 88. 1993 డిసెంబరు 15వ తారీఖున ఫైనల్ రౌండ్ ఆఫ్ నెగోషియేషన్ కంక్లూడ్ అయ్యాయి. ఏప్రిల్ 1994 లాస్టులో సంతకం పెట్టారు. 1995 జనవరి నుంచి అమలులోకి వచ్చింది. అడిగారు కాబట్టి, చెప్పాలి. ఆనాడు వున్న కేంద్రప్రభుత్వం అప్పటికే ఫిగర్సు వున్నాయి. వాటిని సరిగా, సంపూర్ణంగా తెలుసుకుని ఎనాలిసిస్ చేసి వీటి ఇంప్లికేషన్సును చాలా జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఆఅనాడు వున్న ప్రభుత్వం మీద వుంది. అధ్యక్షా, అమెరికాలో 20 పర్సెంటు, యురప్‌లో 30 పర్సెంటు ఫార్మల్ సబ్సిడిస్ తగ్గించాల్సిన డిమాండు వున్న సబ్సిడిస్‌అలు కాకుండా ఎగ్జంప్షన్స్ వున్నాయి గ్రీను బాక్సులో. బ్లూ బాక్సులో బిల్లియన్స్ ఆఫ్ బిల్లియన్స్ డాలర్సు ఎగ్జంప్షన్స్ వున్నాయి. ఆ ఎగ్జంప్షన్స్ టోటల్‌గా చేయడానికి వీలు లేదు. తగ్గించడానికి అప్పుడున్న వాటికి 20 పర్సెంటు తగ్గుతుంది. 80 పర్సెంటు స్టిల్ రిమేయిన్. అది పరిస్థితి వుంటె, ఆరోజున వచ్చిన వాటిని ప్రజలకు చెప్పకుండా ఆ దేశంలో తగ్గిపోతున్నాయి. మన దేశం నుంచి బహ్మాండంగా ఎగుమతి చేయవచ్చు నని నమ్మిబలికారు ఆ రోజు పాలకులు అని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. చాలా దురదృష్టకరం – 1995లో

యు .ఎస్‌లో గ్రీన్ బబాక్సు కింద అంటె ఎగ్జంప్షన్స్ క్యాటగిరి – 46 బిల్లియన్ డాలర్సు పెట్టారు . బ్లూ బాక్సులో కోటి బిల్లియన్ డాలర్సు వున్నాయి . ఫ్యాక్షనెబుల్ డొమెస్టిక్ సపోర్టు దాంట్లో, 60 బిల్లియన్ డాలర్సు వున్నాయి . ఈ రకంగా వుంది . 1995లో కూడా వుంది . అట్లాగే, ఇ . సి . లో 2 వేల బిల్లియన్ డాలర్లు గ్రీన్ బాక్సులో వున్నాయి . 26 82 బిల్లియన్ డాలర్లు బ్లూ బాక్సులో వున్నాయి . 116 బిల్లియన్ డాలర్సు డొమెస్టిక్ సపోర్టులో వుంది . తగ్గించవలసిన క్యాటగిరిలో వుంది . ఆరోజు శ్రీ ప్రణబ్ ముఖర్జీగారు పార్లమెంటులో ఆ ప్రొడక్ట్సు మైనస్ 24400 గా ఆనాడు పెరిగి స్పెసిఫిక్ సపోర్టు 5,400 టోటల్‌గా 19 వేల కోట్లు మన దేశంలో ఇవ్వకూడదు సబ్సిడీ ఆ దేశంలో అక్కడ వున్న 2 .7 పర్సెంటు ఫార్మర్స్‌కు అమెరికాలో భారతదేశంలో వ్యవసాయ రంగంలో ఉత్పత్తి ఏద అయితే వుందో ఈక్వల్ ఎమౌంటు దె ఆర్ గివింగ్ ఇన్ యుఎస్ఏ . ఆరోజు సంతకం పెట్టి ప్రజలకు తెలియచేయకుండా – చర్చ జరుగకుండా మోసం అని తెలియకుండా సంతకాలు పెట్టి ఇవాళ ఏ రకమైన విమర్శ చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు . ఈరోజు పరిస్థితి ఏమిటంటె, అధ్యక్షా, అందులో కొన్ని ప్రొవిజన్స్‌ను మొత్తం మెంబరు కంట్రీస్ అన్ని కూడా యునానిమస్‌గా ఒప్పుకుంటేనే మారుతాయి కొన్ని ప్రొవిజన్స్ నాలుగింట్లో మూడు వంతులు మనం అంగీకరిస్తేనే మారతాయి .

రా. 9.20

ఆరోజు పెట్టడం అయితే పెట్టారు . కాని అధ్యక్షా, ఆ రోజు చేయవలసింది ఏమిటంటె, మన దేశంతోపాటు ఇతర వెనుకబడిన దేశాలు , అభివృద్ధి చెందుతూ వున్న దేశాలతో 8 సంవత్సరాల పీరియడ్‌కు చక్కగా లాబీ ఏర్పడి కన్విన్సు చేసి ఇన్‌ఫర్‌మేషన్ అంతా ముందు పెట్టి, అంతా సమిష్టిగా ప్రయత్నం చేసి మార్చుకోకపోతే భవిష్యత్తులో మనం దెబ్బతింటాం. It is commercial farming, whereas in India and in other developed countries t is our life-style. జీవన విధానం దెబ్బ తింటుంది . అరికట్టాల్సిన ప్రయత్నం చేయలేదని బాధతో చెప్పుతున్నాను . ఆ రోజుల్లో the domstic support in selected developed countries in European Union in phased period-- యూరోపియన్ యూనియన్‌లో యు .ఎస్ . డాలర్సులో చూస్తే, 92 బిల్లియన్ డాలర్సు 1996 – 88 బేస్ పీరియడ్‌లో వుంది . అప్పటికే జిడిపిలో పర్సెంటు చూస్తే 63 పర్సెంటు వుంది . ఫైనల్లో 2000కు 77 బిలియన్ డాలర్సు వుంది . ఇది డొమెస్టిక్ సపోర్టు . ఇది డొమెస్టిక్ సపోర్టు తగ్గించవలసిన బాధ్యత వుంది . దాంట్లో 20 పర్సెంటు మాత్రం తగ్గుతుంది . మిగిలిని వాటికి ఆల్‌రెడి ఎగ్జంప్షన్స్ వున్నాయి . జపాన్‌లో బేస్ పీరియడ్ 36 బిలియన్ డాలర్సు వుంది . ఫైనల్‌గా 28 బిలియన్ డాలర్లు వుంది . అమెరికాలో 24 బిల్లియన్ డాలర్సు వుంది . బేస్‌పిరియడ్‌లో 19 బిల్లియన్ డాలర్సు – ఈ విధంగా అత్యధిక స్థాయిలో ఆ రోజు వున్న ఎగ్జిక్యూషన్‌లో మనకు అంతా తగ్గిపోతాయి – మనకు అడ్వాంటేజ్ వస్తుందని చెప్పారు . ఎక్సుపోర్టు సబ్సిడీస్ చూస్తే, 1998లో యు .ఎస్‌లో 146 మిల్లియన్ డాలర్సు, యూరొపియన్ కమ్యూనిటిలో 884 3 మిల్లియన్ డాలర్సు వుంది . స్విజర్లాండులో 292 బిలియన్ డాలర్సు వుంది . మన దేశంలో చెప్పాను . జరిగినది, ఆపియడ్‌లో , ఆనాడు వున్న కేంద్ర ప్రభుత్వం వల్ల జరిగింది . It is a fact. అంత స్పష్టంగా వుంది కాబట్టే జరిగింది . మేము అనేది ఏమిటంటె, జరిగింది ఇది . జరుగకుండా చేయాలని ఇప్పుడు కొంత ప్రయత్నం జరుగుతా వుంది . ఇప్పుడు మనం తీర్మానం చేయాల్సిన అవసరం లేదు . Already it is a part of the docment. ఫలానా అప్పుడు నెగొషియేషన్స్ మొదలు అవుతాయి . అన్ని కంట్రీస్ కూర్చుంటాయి . మీటింగు జరుగుతుంది . దాని ప్రకారం జరుగుతుంది . అందువల్ల ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారిని ముఖ్యమంత్రుల సమావేశాన్ని పిలువాలని కోరడం జరిగింది . ఈనాడు అందుకు ప్రధాన మంత్రి ఒప్పుకున్నాడు . పార్లమెంటులో కూడా ప్రకటించారు . Let us hope for the best. గతంలో జరిగిన నిష్టాన్ని మళ్లీ సవరించడానికి ప్రయత్నం జరుగుతుందని మనం ఆశిద్దాం . వాటికి ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం హింట్స్ ఇస్తున్నది . ఆ దేశాల్లో వున్న బ్లూబాక్సులో ఎగ్జంప్షన్స్ సబ్సిడీస్ అన్ని కంపల్‌సరిగా కంపిట్‌గా తీసివేయాలి . గ్రీన్ బాక్సులో వున్న ఎగ్జంప్షన్స్‌ను సెట్ ఎసైడ్ ను తిగ్గించాలి . దానిని అడగడం జరుగుతా వుంది . క్లారిఫికేషన్‌లో ఇంతకు ముందు చెప్పాను . రిపీట్ చేయను . వాటిలో 36 పర్సెంటు మాత్రం తగ్గుతుంది .

64 per cent of those high level of tariffs will still continue. నిజంగా ప్రపంచంలో వారు బాగా పెరగాలి . బలహీనంగా వున్న , అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వాణిజ్యం సక్రమంగా జరగాలంటె If you are realy interested and committed for that 50% tariff- ఇప్పుడే ఈ సంవత్సరంలో తగ్గించాలని అడుగలేము అని అంటున్నారు . ఇప్పటికే చాలా పొద్దుపోయింది . వాటిలోకి వెళ్లను . మీరు అడిగిన వాటికి క్లారిఫికేషన్ ఇచ్చేటప్పటికి ఇంకో గంట పడుతుంది . ప్రయత్నాలు జరుగుతున్నాయి . గవర్నమెంటు ఎక్కుపర్టు కమిటి కాడా వేసింది . ఆ కమిటి సమావేశం నిన్న జరిగింది . అతి త్వరలో మన రాష్ట్ర ప్రభుత్వం the country in general with particular reference to the State of Andhra Pradesh మన పంటలు, మన వాతలావరణ ఏమిటి? ఏమి అడ్వాంటేజెస్ వుంటాయని, మన దేశంలో , ఆంధ్ర ప్రదేశ్‌లోగాని, కొన్ని ప్రదేశాలలో బాధ్యతలున్నాయి . ఆ విధంగా చేస్తుంది . We will try to protect the interests of our farmers అని సవినయంగా మనవిచేస్తున్నాను . బిజెపి రిగెనొషియేషన్స్ కావాలని డిమాండు చేసింది . నా సమాధానంలో వుంది . ఆ విధంగా నెగొషియేషన్స్ మొదలు అయ్యాయి . తరువాత, పంటల మీద మార్కెట్ సెస్సు, డయిరీ డెవలప్‌మెంటు సెస్సు రద్దు చేస్తారా అని అడిగారు . మార్కెట్ సెస్స కలెక్టు చేయవలసిన అ వసరం వుంది . రైతుల సంక్షేమం కోసం – లింకు రోడ్లు, గొడౌన్లు, ఎగ్రికల్చరు మార్కెట్ యార్డులు , ట్రయినింగు లాంటి అనేక విధాలైన కార్యక్రమాలు చేయవచ్చు . ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇరియాకు ప్రొక్యూర్‌మెంటు చేయడానికి బియ్యం మాత్రం ఆల్‌రెడి జనరల్ సెస్సు పడుతుంది . దీనికి స్టేట్ లోకల్ కన్‌సంప్షన్ దాని మీద సెస్సు లేదు . అట్లాగే, శ్రీ గుమ్మడి నర్సయ్యగారు అడిగిన దానికి ఇందాక చెప్పాను . కొన్ని విషయాలు, టారిఫ్ లైన్స్ 1996 – 2000లలో తీసెయ్యడం జరిగింది . 1996 – 97లో 488, 1998 – 99 లో 399, 1999 – 2000లో 894 వుంది . మార్చి 31 2000 నాటికి మరొక 714 వున్నవి . టారిఫ్ లైన్సు ఫ్రీ గా ఇంపోర్టు చేయడం జరిగింది . ఇంకా జరుగుతున్నది అని మీద్వారా గౌరవ సభ్యులకు చెప్పుతున్నాని . ఈ విధంగా అమెరికా మనకు బ్యాలెన్సు ఆఫ్ పేమెంట్సు ప్రకారం లేదని మన మీద ఫైల్ చేసి డిస్‌పోజల్ సెటిల్‌మెంటు పానెల్ చేసి సక్సెస్ అయింది . అదే అమెరికా మల్టి ఫైబర్ ఎగ్రిమెంటు , టెక్సుటైల్ ఎగ్రిమెంటు వ్యాపారంలో ముందు వుంది . దానిని 2005 సంవత్సరానికి కూడా అదే కొనసాగేటట్లు అందులో పెట్టారు . తతిమ్మావి అన్ని 2000గాని, 2004 సంవత్సరంలో ఇంప్లిమెంటేషన్ పీరియడ్ అవుతుంది . వారికి వున్న బలంతో, 2005 వరకు పెట్టుకున్నారు . ఏమి చేస్తారు – మనకు ఎవరికి తెలియదు . ఈవిధంగా నెగ్లెక్టు చేసి ంది ఆనాడు వున్న కేంద్ర ప్రభుత్వం . ఆ ప్రొవిజన్స్‌ను అంగీకరించడం వల్ల ఎంతో పొరపాటు జరిగింది . రైతులకు అపకారం జరిగింది . ఈ భారతదేశంలో రైతాంగానికి నష్టం చేసింది అంటే, ఆనాడు కేంద్రంలో వున్న కాంగ్రెసు గవర్నమెంటు కారణమని స్పష్టంగా మనవి చేస్తున్నాను .

రా.9.30

డా.ఎం. వి. మైసూరారెడ్డి: సార్, మంత్రిగారు సమాధానం చెపుతూ, జాయింట్ పార్లమెంటరీ కమిటీలో అన్ని పార్టీల వాళ్లు ఉన్నారని ఒత్తి ఒత్తి పలికిన తరువాత నేను కూడ పలకాలి. జాయింట్ పార్లమెంటరీ కమిటీలో అన్ని పార్టీలున్నాయి . అన్ని పార్టీల వాళ్లు కూలంకషంగా చర్చించిన తరువాతనే విధాయకం లేకనే ఆనాడు సంతకాలు పెట్టవలసి వచ్చింది. సరే, జరిగిపోయిన నష్టం జరిగిపోయింది. ఒక పార్టీ అని అనడం లేదు. యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో బోళ్ల బుల్లిరామయ్యగారు మినిస్టర్‌గా ఉన్నప్పుడు........

SRI V.SHOBANADREESHWARA RAO: After the signing was over, after the implementation period started..

(Interruptions)

The Standing Committee of the Parliament then held deliberations.

డా.ఎం.వి. మైసూరారెడ్డి: ఉండండి సార్, మీరు క్లారిఫికేషన్స్ కొరకు 15 నిమిషాలు మాట్లాడారు. నన్ను రెండు నిమిషాలైనా మాట్లాడనీయండి..చాల పద్దతులున్నాయిలేండి తరువాత సవరించుకోవడానికి. 1996 లో ఏర్పడిన రాజకీయ అస్థిరత వల్ల,అధికార యంత్రాంగానిదే పైచేయి అయి, డబ్ల్యూ.టి.ఓ.కి పోవాలని అధికారులు వాళ్ల మెహర్బానీకి పోయి చేసిన పని ఇది. ఆ తరువాత 13 రోజుల ప్రభుత్వ హయాంలో కూడ పేటెంట్ రైట్స్‌కు జరిగిన నష్టం గురించి ఇందాకే చెప్పాను. ఒక ప్రక్క ప్రపంచ బ్యాంక్, గ్యాట్, ఐ.ఎం .ఎఫ్ .లు అయితేనేమి సబ్సిడీలు తగ్గించమని చెప్పారు. సబ్సిడీలు మన దేశంలో 10 శాతం లోపలే ఉంటే ఎందుకు తగ్గించారు? అది చెప్పకుండా, బ్లూ బాక్స్‌లు, గ్రీన్ బాక్స్‌లు అని చెపుతున్నారు. వాటి గురించి డిస్‌కషన్‌కు పెడతామంటే, పెట్టండి తప్పు ఎవరిదో తెలుస్తుంది. ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారు, వాళ్లు ముసాయిదా పేపర్ ఇచ్చారు, ఆ తరువాత జె.పి.సి. కూర్చొని అన్ని పార్టీలు చర్చించిన తరువాతనే విధాయకం లేకనే డంకెల్ ప్రతిపాదనల మీద సంతకాలు పెట్టవలసి వచ్చిందని మంత్రిగారు చెప్పినందువల్ల, నాకు శ్రమ తగ్గించారని కూడ నేను ఇందాక చెప్పాను. అధ్యక్షా, మా పార్టీ మీద అలిగేషన్స్ చేశారు కాబట్టి నేను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. తెలుగుదేశం పార్టీ వాళ్లు తమ పార్టీ సమావేశంలో డబ్ల్యూటిఓ ఒప్పందం గురించి ఒక పామ్‌ఫ్లేట్ విడుదల చేశారు . దానిని నేను చదివి వినిపిస్తాను. ' డబ్ల్యూ.టి.ఓ.లో సభ్యత్వం విషయానికి వస్తే, దేశ ఆర్థిక పరిస్థితిని సరైన మార్గంలో పెట్టి, ఎగుమతి, దిగుమతుల్లో సమతుల్యాన్ని సాధించడానికి గాను రాజీలేని వైఖరి అవలంభించకతప్పదు. ఒక రకంగా చెప్పాలంటే, ఈ విషయంలో మనకు వేరే ఛాయిస్ కూడ లేదు. ఇందు కోసం డబ్ల్యూటిఓ లో భాగస్వామ్యం వహిస్తే తప్ప మన దేశం నుండి ఉత్పత్తులు ఎగుమతి చేసుకోవడానికి అవకాశం ఉండదు......

ఛైర్మన్ : మైసూరారెడ్డిగారూ, we are not considering the policies of the Government. We are only considering the demands for grants.

డా.ఎం.వి.మైసూరా రెడ్డి: రెండు నిమిషాల్లో అయిపోతుంది సార్....' మన దేశంతో పోలిస్తే, ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయ వస్తువుల ధరలు చాల ఎక్కువుగా ఉన్నాయి. ఇందుకు ఉదాహరణలు కోకొల్లలు. మన దేశంలోని వ్యవసాయ వస్తువుల ధరలు, అమెరికాలోని వస్తువుల ధరలతో పోల్చిచూడటానికి ఈ పట్టికను గమనించండి.... ఉదాహరణకు చెపుతున్నాను అధ్యక్షా .... అమెరికాలో కిలో టమోట, ఇండియన్ కరెన్సీ ప్రకారం 290 రూ.లు, ఇండియాలో 10 రూ.ల నుండి 40 రూ.లుగా ఉంది. అధ్యక్షా . ఇండియాలో కిలో టమోటలు 10 రూ.లకు అమ్మగా చూశాను కాని,ఈ 40 రూ.లు ఎప్పుడు అమ్మారో నాకు తెలియదు. ప్రపంచమే ఇప్పుడు ఒక గ్లోబల్ విలేజ్. గ్లోబల్ విలేజ్ అయిన తరుణంలో మన దేశం నాకు నేనుగా నా సరిహద్దులకే పరిమితం అవుతాను అని గిరి గీసుకొని కూర్చోవడానికి ఏ మాత్రం వీల్లేని పరిస్థితి. ముందుచూపు, క్రమబద్ధమైన ప్రణాళికకు పెట్టింది పేరైన తెలుగుదేశం పార్టీ ఆర్థిక సంస్కరణల్ని మొదటి నుండి ఆహ్వానిస్తున్నదీ, ప్రోత్సహిస్తున్నది....'అని ఇవన్నీ చెప్పి, ఇప్పుడు మంత్రిగారు మరో రకంగా చెప్పడం భావ్యంగా లేదు అధ్యక్షా. నెక్స్ట్ రౌండ్ ఆఫ్ టాక్‌లో ఏమి జరిగిందో చెప్పమన్నాను. 1996 లో 527 ఐటెమ్స్‌కు సంతకాలు చేశారు. రాజకీయ అస్థిరత్వం వల్ల, అధికారులు తప్పుదోవ పట్టించడం వల్ల జరిగింది అని అన్నానే గాని, మంత్రిగారిని కూడ నేను తప్ప పట్టడం లేదు. అదే విధంగా 13 రోజుల ప్రభుత్వ హయాంలో 2014 ఐటెమ్స్ మీద , 1999లో 1429 ఐటెమ్స్ మీద సంతకాలు పెట్టారు. వాటన్నింటిని సరిదిద్దుకోవాలి కదా సార్. ఇక్కడ మనం అన్ని రకాలుగా ట్యాక్స్‌లు వేసేసి, సబ్సిడీలు అన్నీ తీసేసి, మిగతా దేశాలతో పోటీ పడమంటే ఎట్లా? మీ చేతిలోనే అధికారం ఉన్న సేల్స్ ట్యాక్స్, మార్కెట్ సెస్, రూరల్ డెవలప్‌మెంట్ సెస్‌ను రద్దు చేస్తారా? వాటికి సమాధానం చెప్పండి. ఎక్కడో డబ్ల్యూటిఓ, గాట్ లను వదిలివేసి చెప్పండి. వ్యవసాయ ఉత్పత్తుల మీద, ఇన్‌పుట్స్ మీద ఉన్న సేల్స్ ట్యాక్స్ మీరు ఎత్తివేయండి. ఉట్టికి ఎగరలేనిదమ్మ, స్వర్గానికి ఎగిరినట్లుగా మాట్లాడితే ఎట్లా? ....

CHAIRMAN: We are not considering the policies of the Government. We are only considering our demands for grants.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, వారు ప్రస్తావించారు కాబట్టి నేను చెప్తాను. అధ్యక్షా, సేల్స్ ట్యాక్స్, మార్కెట్ సెస్ రద్దు చేస్తారా అని అడిగారు. చాల సంవత్సరాలు వాళ్లు ఇక్కడా, అక్కడ కేంద్రంలో అధికారంలో ఉన్నారు. మరి పన్నుల్ని ఎంతవరకు ఎత్తివేశారో వారికే తెలియాలి.

గుమ్మడి నర్సయ్యగారు మాట్లాడుతూ, ఈ పరిస్థితుల్ని ఏ రకంగా అధిగమించబోతున్నారు అని అడిగారు. నేను ఇంతకు ముందే చెప్పాను-- ఈ ప్రభుత్వం ఏ విధంగా కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తే, ఏ విధంగా ఆ కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తగ్గుతుంది, ఏ విధంగా ప్రొడక్టివిటీ పెంచడానికి ప్రయత్నం చేస్తున్నది చెప్పాను. ఉదాహరణకు ఈవేళ వరి విషయంలో చూసుకొంటే ప్రపంచలోనే భూవిస్తీర్ణంలో రెండవ స్థానాన్ని ఆక్రమిస్తున్న మన భారతదేశంలో వరి ఉత్పత్తిలో 54వ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. కాబట్టి ప్రొడక్టివిటీని పెంచుకోవలసిన అవసరం ఉంది. రెండవది, కాస్ట్ ఆఫ్ కల్టివేషన్‌ను ఎట్లా తగ్గిస్తారని గౌరవసభ్యులు ఒకరు అడిగారు. ఆల్‌రెడీ ఫార్మర్స్ ఫీల్డ్ స్కూల్‌లో ఇట్ ఈజ్ ఎస్టాబ్లిష్డ్ బియాండ్ డౌట్. ఉదాహరణకు, కాటన్ విషయానికి వస్తే, కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ ఒక ఎకరానికి 5 వేల రూ.లు తగ్గింది. అట్లాగే, ప్యాడీ విషయంలో ఎకరానికి వేయి రూ.లు తగ్గింది . ఆ విధంగా మన ప్రొడక్టివిటీ పెంచుకొంటూ, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పర్ యూనిట్ తగ్గించుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మనం కాంపీట్ చేయవలసిన అవసరం ఉంది.

రా . 9 . 40

రెండవది ఏఎంసి లలో కస్టం హైరింగ్ ఇంప్లిమెంట్ చేయాలని అనుకున్నాము . ఇందాకే చెప్పాను . మీరు పెద్ద పెద్ద మెషినరీకి ఇస్తునారా అన్నారు . దీనికి రు . 33 కోట్ల సబ్సిడీతో ఎక్కువభాగం పవర్‌టిల్లర్స్, చిన్నచిన్న పరికరాలు, యూరియా సీప్ స్ప్రేయర్లు ఇటువంటి వాటికి వెళుతుంది . ఈ మెషినరీ ఎక్కువగా సన్న కారు, చిన్నకారు రైతులకు వెళ్లేట్లుగా చేస్తున్నాము . భవిష్యత్తులో కొన్ని కస్టం హైరింగ్ సెంటర్లు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలలో కొంతమంది నిరుద్యోగులు గ్రూపుగా వుంటే సిఎం ఇవై యూనిట్లుగా గాని ఇంకొకరకంగా గాని వారు ఇంప్లిమెంట్స్ పెట్టుకుని వారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గానూ, రెండవది సన్నకారు చిన్న రైతులకు మెషినరి ఉపయోగించుకునే అవకాశం కలిగించాలని అనుకున్నాము . ఏ పరిస్థితిలో కూడా రైతుల భూములను కంపెనీలకు ఇవ్వాల్సిన అవసరం లేదు . ఆ విధంగా చేయడం ప్రభుత్వం ఆలోచన కాదు . అలాగే రామకృష్ణా రెడ్డిగారు కరీంనగర్ జిల్లాలో సీడ్స్ విషయం ఎక్స్ ఎల్ 35 గురించి అడిగారు . వాస్తవంగా వరంగల్ జిల్లాలో చాలా ఎడ్వాన్స్‌డ్‌గా రైతులు కంప్లయంట్ పెట్టారు . దానికి సిస్టమ్యాటిక్‌గా పరిశీలన చేసి ఏ ఏ సర్వే నెంబర్లలో ఏ విధంగా తగ్గందని ఒక లెక్కవేసి ఆ కంపెనీవారిని కూర్చోబెట్టినప్పుడు వారు కాదనలేకపోయారు .

కరీంనగర్ జిల్లాలో ఆవిధంగా ఇన్‌టైంలో రాలేదు . ఒక రైతు యూనియన్ నుండి వరంగల్ జిల్లాలో హైకోర్టుకు వేసిన దావా ఉంది . అది తేలేవరకు ఏమీ చేయలేము . ఆ తరువాత పరిశీలించబడుతుంది . అదేవిధంగా రైతులకు ఏఎంసి లలో ట్రైనింగ్ ఎంత యూజ్‌ఫుల్‌గా వుందని అన్నారు . ఇది బహుశా కంప్లీట్‌గా కరక్టు అనడానికి లేదు, వాస్తవం కాదనడానికి వీలులేదు . ఆపర్చ్యునిటీ ఇస్తున్నాము . దానిని సరిగా ఉపయోగించుకోవాలి . కాని కొంతవరకు ఫలితం కనిపించింది . పెస్టిసైడ్స్ ఉపయోగించడం కొంతవరకు తగ్గిందని చెప్పారు .

అరోమాటిక్ ప్లాంట్లు ఖచ్చితంగా అభివృద్ధి చేయాలి . ఎందుకంటే, ఈరోజు వాటికి ఉన్న క్రూట్ డిస్‌ప్లేషన్ యూనిట్లు కూడా దగ్గరలోకి వస్తే తప్ప పూర్తిగా అల్టిమేట్ మెడిసిన్ ప్లాంట్లు , అరోమాటిక్ ప్లాంట్లు అభివృద్ధి జరగదు . అందుకు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక విధానంలో దానికి కావలసిన కొన్ని సౌకర్యాలు కల్పించాలని

నిర్ణయించడం జరిగింది . వాటిని ఉపయోగించుకుని ఆ విధంగా డెవలప్ చేయవలసి ఉంది . చిల్లీస్ విషయం ఇంతకుముందే చెప్పాను కాబట్టి మళ్లీ రిపీట్ చేయను . ఇన్‌పుట్ సబ్సిడీ మండల్ హెడ్‌క్వార్టరులో ఇవ్వాలని గౌరవసభ్యులు చెప్పారు . ఆ సూచనను తప్పకుండా ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను . ఇంప్లిమెంట్స్‌కు సంబంధించి రైతుజన్మభూమిలో ఆరోజే ఎనౌన్స్ చేయడం జరిగింది . చాలామంది అప్పటికప్పుడే అప్లికేషన్లు పెట్టుకున్నారు . ఇప్పటికే ఎలాట్ చేసిన వాటిని తరువాతయినా రైతులు అప్లికేషన్ పెట్టుకుని పొందేదానికి అవకాశం ఉంది . చాలామంది సభ్యులు డ్రిప్ ఇరిగేషన్ గురించి అడిగారు . ఇది కూడా గత సంవత్సరం వరకు 90 శాతం స్మాల్, మార్జినల్ ఫార్మర్స్‌కు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వుమెన్ ఫార్మర్లకు సంబంధించి 90 శాతం, ఇతరత్రా 70 శాతం ఉండేది . భారతప్రభుత్వం దానిని రెడ్యూస్ చేసి అందరికీ 50 శాతంగా గైడ్‌లైన్స్‌లో మార్పు చేశారు . The Government of India reduced it to 50%, subject to a ceiling of Rs.22500-00, 30% subject to a maximum of Rs.16000-00. ఆవిధంగా చాలా ఎక్కువమంది రైతులకు అవకాశం కలిగించాలని వారి ఉద్దేశ్యం కావచ్చు . ఆ విధంగా చేశారు .

బైరెడ్డి రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ పరిస్థితిలో ఎవరు ఎక్స్‌పోర్టు చేయాలని అడిగారు . రైతులుగా కోపరేటివ్ లైన్‌లో కొంతమంది సంఘటితపడి , ప్రొడక్షన్ విడివిడిగా చేసుకున్నా కలెక్టివ్‌గా మార్కెటింగ్ చేసుకునే ప్రయత్నం చేయాలి . లేక కంట్రాక్ట్ ఫాం పద్ధతిలో రైతులు ఇనిస్టిట్యూషన్స్‌కు, ఎంటర్‌ప్రైజెస్‌కు క్వాలిటి ప్రొడక్షన్ ఇస్తే వారు ఎక్స్‌పోర్ట్ చేసేదానికి అవకాశం ఉంది . ఎందుకంటే ఎక్స్‌పోర్ట్ ఒకరు చేయగలిగేది కాదు . అభివృద్ధి చెందిన దేశాలలో ఆర్గానిక్ కెమికల్ ఫుడ్ ప్రోడక్ట్స్‌కు ప్రీమియం రేటు ఉంది . పీక్ కూడా బ్రహ్మాండంగా ఉంది . ఆ రకంగా ఆర్గానిక్ ఫాం ద్వారా అగ్రికల్చర్ ప్రాడక్ట్స్‌కు మంచిరేటు వచ్చే అవకాశం ఉంది . అలాగే శోభగారు కూడా ఒక విషయం చెప్పారు . గ్రీన్ మాన్యూ ను చాలామంది ఉపయోగించడం జరుగుతోందని అన్నారు .

తరువాత నోముల నరసింహయ్యగారు చైనా దేశం బయటనుండే చాలా అభివృద్ధిని సాధించడం జరిగిందని అన్నారు . ఈరోజు భారతదేశంలోకి నాలుగు బిలియన్ డాలర్ల ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ వస్తుంటే, చైనాకు 40 బిలియన్ డాలర్లు వస్తున్నది . అక్కడ ఉన్న లేబర్ లా వేరు . అక్కడ వున్న రాజకీయ వ్యవస్థ వేరు . అక్కడ తక్కువ కాస్ట్‌లో మంచి పద్ధతులను ఉపయోగించుకుంటున్నారు . చాలా తక్కువ కష్టపడి మంచి ఫలితాలు రాబడుతున్నారు . ఇక్కడ చెబితే చాలామంది నవ్వుతారు . మనం కేవలం గోబర్ గ్యాసులలో యానిమల్ కంపోస్టును వాడగా, వారు హ్యూమన్ కంపోస్టును కూడా వదిలిపెట్టకుండా పొలాల్లో వినియోగించుతున్నారు . కెమికల్ ఫెర్టిలైజర్స్‌కు తోడు ఆర్గానిక్ మాన్యుయల్ కూడా సబ్‌స్టాన్షియల్‌గా వాడబట్టే మంచి ఫలితాలు సాధించుతున్నారు . ఇప్పుడు చైనా కూడా జాయిన్ కాబోతున్నది . మొన్నమొన్నటి వరకు అభివృద్ధి చెందినదేశాలు ఆపాయి . ఇప్పుడు సుముఖంగా ఉంది . వారుకూడా చేరబోతున్నారు .

ఆత్మహత్యలకు కారణాలు ఏమిటి అన్నారు . అధ్యక్షా, లోగడ ఒకసారి జరిగిందంటే డ్రౌట్ సిట్యుయేషన్‌లో 97-98 లో జరిగింది . తరువాత అక్కడక్కడా కొన్ని రిపోర్టులు పేపర్లద్వారాగాని, పోలీసుల ద్వారా గాని బయటకు వచ్చాయి . ప్రధానకారణం ఏమిటంటే డెబ్ట్ బర్డెన్‌తో ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఉంది . కొన్ని చాలా ఆశ్చర్యం ఏమిటంటే వాతావరణం చాలాబాగుండి , క్రాప్‌కండిషన్ బాగున్న పరిస్థితిలో కూడా ఆత్మహత్యలు చేసుకున్నారు . ఇప్పుడు డిక్లెయినింగ్ ట్రెండ్ ఉంది . గ్రూప్ ఇన్స్యూరెన్స్ విషయంలో ఈ ప్రభుత్వం మ్యాగ్జిమం ఖర్చుచేసి అందరకీ ఇండిమినిటీ ఇప్పించడానికి ప్రయత్నం చేస్తుంది . కొన్ని చోట్ల ఫిగర్స్ ఏదయితే పంపారో అది ట్యాలీ కాలేదు . వాటిని రీకన్సీలియేషన్ చేసి ఇవ్వడం జరిగింది . చిట్టచివరలో ఒక మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంకా రు 4 కోట్లు రావలసి ఉంది . అది లేట్ కావడానికి కారణం ఏమిటంటే నార్మల్ క్రాప్డ్ ఏరియాలలో ఆ సంవత్సరం ఇంకా ఎక్కువ ఏరియా ఎఫెక్ట్

అయింది . దానిని గురించి సెంట్రల్ గవర్నమెంట్ కు మనకు మధ్య కొంత కన్ఫ్యూజన్ వుండి క్లారిఫికేషన్ అడగడం జరిగింది .

రామనారాయణ రెడ్డిగారు మార్కెటింగ్ ఫండ్స్ గురించి అడిగారు . దాంట్లో స్పెషల్‌గా రాపూరు మార్కెటింగ్ యార్డులో ఫ్రాడ్ జరిగిందని చెప్పారు . నేను చెకప్ చేయిస్తే స్పెసిఫిక్‌గా, కాంక్రీట్‌గా ఎటువంటి కంప్లయింట్ లేదని నాకున్న సమాచారం . వారి దగ్గర ఉన్న సమాచారం దయచేసి పాసాన్ చేస్తే తప్పనిసరిగా ఎంక్వయిరీ చేస్తాము, దీంట్లో ఏమాత్రం వెనుకాడము .

కోల్డ్ స్టోరేజి గురించి కూడా సభ్యులు అడిగారు . ఇందులో అనేక రకాలైన హార్టీకల్చర్ ప్రొడక్ట్స్‌ను పెట్టుకోవచ్చు . దీనికి భారతప్రభుత్వం స్కీము ఉంది . కోల్డ్ స్టోరేజి పెట్టుకుంటే 25% of the cost of investment, subject to a ceiling of Rs.50-00 lakhs ఇస్తారు . ఆ రకంగా పెట్టుకుంటే రాష్ట్రప్రభుత్వం వైపునుండి మేము ఇవ్వాల్సిన సహాయం ఇస్తాము . దీనికిగాను ప్రైవేటురంగం నుండి వీలయినంతమంది రావాలి . కోల్డ్ చైన్స్ రావాలి . కోల్డ్ రిఫ్రిజిరేటరు వ్యాన్లు కూడా రావలసిన అవసరం ఉంది . వీటిని కూడా ఎంకరేజ్ చేస్తామని మనవిచేస్తున్నాను .

అదేవిధంగా మరొక ప్రధానమయిన విషయాన్ని మూడు నాలుగుమంది సభ్యులు ప్రస్తావించారు . వెనుకబడిన ప్రాంతాలలో స్వంతఖర్చుతో బోర్‌వెల్ వేసుకుంటే దానికి కరంటుచార్జీలు ఎందుకు మినహాయించకూడదు అన్నారు . ప్రశ్న సమంజసంగానే ఉంది గాని ఇంతవరకు భారతదేశంలో ఈ విధంగా ప్రత్యేకమయిన సదుపాయాలు కలిగించిన పరిస్థితి లేదు .

ఈనాడు మన రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్తుకు ఇస్తున్నారు . ఆ విషయం తీసుకుంటే చాలా సమయం పడుతుంది . క్రిందటిసారి చాలా వివరంగా చర్చించాము . దాదాపు చాలా రీజనబుల్ ట్యారిఫ్ ఉందని మనవిచేస్తున్నాను.

అలాగే పలమనేరులో వెటర్నరీ పాలిటెక్నిక్ గురించి గౌరవ శాసనసభ్యులు అడిగారు . కొద్దిగా ఆలస్యం అయినా, నిధులు రాగానే దానికి కావలసిన చర్యలు చేపట్టడం జరుగుతుంది .
రా.9.50

తరువాత, రెడ్డి సత్యనారాయణగారు సాయిల్ టెస్టింగ్ గురించి చెప్పారు. నేను ఇంతకు ముందే చెప్పాను. కొన్ని మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో పెట్టాము. ఈవాళ సాయిల్ టెస్టింగ్ లాబొరేటరీలలో 3 -- నారాయణ ఖేడ్, రామచంద్రాపురం లలో ఒక్కొక్కటి, నెల్లూరు జిల్లాలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడంవల్ల ఒకటి పనిచేయడం లేదు. చిన్నారెడ్డిగారు అడిగారు, సాయిల్ టెస్టింగ్ లాబొరేటరీలు సరిగా పనిచేయడం లేదని. మహబూబ్‌నగర్ జిల్లాలో చూసుకుంటే, 21291 శాంపుల్స్ కలెక్ట్ చేయడం జరిగింది. 20,510 శాంపుల్స్‌ను ఎనలైజ్ చేసి పంపించడం జరిగింది. 781 శాంపుల్స్‌ను మాత్రమే ఇంకా పంపించవలసి వుంది. స్టేట్ మొత్తం మీద డిపార్ట్‌మెంటల్ ఎస్.టి.ఎల్స్ క్రింద 3,38,000 శాంపుల్స్ కలెక్ట్ చేసాము. స్టేట్‌లో 2,73,183 ఎ.ఎం.సి. లెవెల్‌లో వున్న ఎస్.టి.ఎల్స్ క్రింద 1,24,623 శాంపుల్స్ కలెక్ట్ చేయడం జరిగింది. వీటిలో ఎనలైజ్ చేసింది, 2,58567 డిపార్ట్‌మెంటల్ ఎస్.టి.ఎల్స్, 1,05,100 ఎ.ఎం.సి. లెవెల్‌లో చేయడం జరిగింది. ఈ విధంగా సిన్సియర్‌గా మేము ట్రై చేస్తున్నాము. వరదరాజుల రెడ్డిగారు సబ్‌స్టాండర్డ్ సీడ్స్ గురించి చెప్పారు. నేను ఇందాక ఆ ఫిగర్స్ గురించి చెప్పడం జరిగింది. వారు మంచి సీడ్స్ అందించాలని అన్నారు.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః మేజర్ థింగ్స్ అయిపోయినట్లున్నాయి కాని, రైతుల బాధ గురించి అర్థమవుతోంది, రైతుల బాధ చూస్తే, తప్పనిసరిగా ఫ్రీ పవర్ ఇవ్వాల్సి వుంది కాని వీలు కాదని మంత్రిగారు అంటున్నారు, సరే. ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ విషయంలో వీట్‌కు, రైస్‌కు ఇంతకు ముందు, 4 సంవత్సరాల క్రితం రు.10/– తేడా వుండేది. వీట్ లాబీ బాగా గట్టిగా కృషి చేసి ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ పెంచుకోవడం జరిగింది. వీట్‌కు, రైస్‌కు తేడా రు.80 పెర్ క్వింటాల్ వుంది. అంతకు ముందు రు.10 తేడా వుంటే, ఇప్పుడు అది క్వింటాల్‌కు రు.80 వుంది. ఈ రు.80 తేడా వచ్చినందువల్ల, ఆంధ్ర రాష్ట్రంలో వరి పండించే రైతాంగం కనీసం సంవత్సరానికి రు.900.00 కోట్లు నష్టపోతున్నారు. దానిగురించి మేము ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారిని అడిగితే, ముఖ్యమంత్రిగారు కేంద్రానికి ఉత్తరం వ్రాసామని అన్నారు. కేంద్రానికి ఉత్తరం వ్రాస్తే సరిపోదు మంత్రిగారు. ఈవాళ కేంద్రం నిలబడుతున్నది, కేవలం తెలుగుదేశం పార్టీ దయాదాక్షిణ్యాల వల్ల. ఈ ఒక్కటైనా చేయండి రాష్ట్రంలో వరి పండించే రైతాంగానికి.

తరువాత, 1997 సంవత్సరం వరకు రైతులు తీసుకున్న అప్పులపై ప్రిన్సిపాల్ అమౌంట్ ఇచ్చెయ్యండి, అపరాధ వడ్డీలు మాఫీ చేస్తామని కమర్షియల్ బ్యాంకులు రైతులకు మేలు చేస్తుంటే, అదే మేలు కోపరేటివ్ బాంకుల ద్వారా కూడా వర్తింపజేసే ఏర్పాటు ఏమైనా చేస్తారా? ఈ రెండైనా చెప్పండి. కోపరేటివ్ మినిస్టర్‌గారు అది చెప్పాలి. వీట్‌కు వున్న మద్దతు ధర రైస్‌కు వచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు ః అధ్యక్షా, రాజశేఖర రెడ్డిగారికి తెలియనటువంటిది కాదు. గోధుమలకు కాని, ధాన్యానికి కాని, ఇతర పంటలకు కాని, ధరలు నిర్ణయించేది సి.ఎ.సి.డి. ఎన్నో సంవత్సరాలుగా వారు మినిమమ్ సపోర్ట్ ప్రైసెస్ ఇస్తున్నారు. తరువాత గోధుమలకు సంబంధించి, అది ఓవర్ ఎ పీరియడ్ ఆఫ్ టైమ్ జరిగింది, ఒక్క సంవత్సరంలో జరిగింది కాదు.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః ఐ.కె.గుజ్రాల్‌గారు ప్రధాన మంత్రిగా వున్నపుడు బోనస్ అని ఒకేసారి రు.80 ఇచ్చారు. ఆ రు.80 ఎక్సెస్ రేటు కంటిన్యూ అవుతోంది. పంజాబు రాష్ట్రంలోని జలంధర్ నుంచి పోటీ చేయడానికి, అక్కడ గోధుమలు పండించే రైతులకు ఆయన బోనస్ ఇచ్చారు. అది ఇప్పటికీ కంటిన్యూ అవుతోంది. ఈ ప్రభుత్వం దయాదాక్షిణ్యాల వల్ల, చంద్రబాబు నాయుడి గారి దయాదాక్షిణ్యాల వల్ల, కేంద్ర ప్రభుత్వం బ్రతుకుతోంది. ఈ రాష్ట్రంలో వరి పండించే రైతాంగానికి మీరు మేలు చేసి ఆదుకోండి. గడచిన సంవత్సరంగా రైతులు పడుతున్న ఇబ్బందులు నేను నా 50 సంవత్సరాల జీవితంలో ఎప్పుడూ చూడలేదు. ఆ ఒక్క సంవత్సరంలో వారు చాలా చాలా ఇబ్బందులు పడ్డారు, పడుతున్నారు. ఆ ఇబ్బందులను తొలగించడానికి మీకు వున్న అధికారం, కేంద్రంలో మీకు వున్న అధికారం చాలా ఉపయోగపడుతుంది. దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు ః ఈ సంవత్సరం ఇబ్బందులు ఎదురైన మాట వాస్తవమే. కాని ఇందాక మా సివిల్ సప్లయ్స్ మినిస్టర్‌గారు చెప్పినట్లుగా, మన గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన విశేషమైన కృషివల్ల ఈ పరిస్థితి వచ్చింది కాని, లేకపోతే ఇంకా అధ్వాన్నంగా వుండేది. ఇందాక వారు ప్రక్క రాష్ట్రాలలో వుండే పరిస్థితి గురించి చెప్పారు. ఈ ప్రభుత్వం రైతులకు న్యాయమైన ధర తెప్పించడానికి ప్రయత్నం చేస్తోంది. ముఖ్యమంత్రిగారు 4 రోజుల క్రితం కూడా అనేక మైన విషయాల గురించి ప్రధాన మంత్రిగారికి వ్రాయడం జరిగింది. ప్రధాన మంత్రిగారు కూడా నిన్న పార్లమెంట్‌లో సమాధానం చెప్పేటపుడు ఆ అంశాన్ని ప్రస్థావించడం జరిగింది. ఈ రాష్ట్రంలో రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి పూర్తిగా కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

డా.ఎన్.జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, గుమ్మడి నరసయ్య గారు మాట్లాడుతూ ప్రజా పంపిణీ విధానం రద్దు చేయడం గురించి లేవనెత్తారు. అది జరగని పని, ఖచ్చితంగా పి.డి.ఎస్. కంటిన్యూ అవుతుంది, బియ్యం స్కీమ్ కూడా కంటిన్యూ అవుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు, ఈ రాష్ట్ర ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను. అదే విధంగా రామకృష్ణా రెడ్డిగారు మాట్లాడుతూ

ఎఫ్.సి.ఐ. బియ్యం వేలం వేసింది, దానిని తిరిగి తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఎక్కడా వేలం వేయలేదు, ఆ పరిస్థితి లేదు. రామకృష్ణా రెడ్డిగారు, చంద్రమోహన్ రెడ్డిగారు, రామనారాయణ రెడ్డిగారూ మాట్లాడుతూ, ఎఫ్.సి.ఐ. ప్రొక్యూర్ చేసిన బియ్యానికి సంబంధించి, అండర్‌టేకింగ్ తీసుకుంటున్నారని చెప్పారు. ఈనాడు ఎఫ్.సి.ఐ. రు.22,000 కోట్లు గత సంవత్సరంలో ప్రొక్యూర్‌మెంట్ కోసం ఇస్తే, ఆ డబ్బు అయిపోయింది, మార్చి లాస్ట్ వరకు సమకూరుస్తామని చెప్పారు. అది రెండు మూడు వారాలకు సర్దుబాటు తప్ప మరొకటి కాదు. ఎఫ్.సి.ఐ. పేమెంట్ చేసిన తరువాత, రైతులకు ఒకవేళ డ్యూస్ పెట్టి వుంటే, మేము వెంటనే జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చి, రైతులకు డబ్బు ఇప్పించే ఏర్పాటు చేస్తాము.

అదే విధంగా ఈనాడు రైస్ ఎక్స్‌పోర్ట్ గురించి బైరెడ్డి రాజశేఖర రెడ్డిగారు మాట్లాడారు. ఎక్స్‌పోర్ట్ ఆఫ్ రైస్ గవర్నమెంట్ చేస్తోంది, రైతులు చేస్తున్నారని అన్నారు. ఎక్స్‌పోర్ట్ ఆఫ్ రైస్ మీద కొంత సబ్సిడీ ఇస్తోంది. మనం టెండర్లు వేస్తే, రు.650 క్వింటాల్ రైస్ ఎక్స్‌పోర్ట్ కోసమని లోయస్ట్ కొటేషన్ వచ్చింది, దానిని మేము పర్స్యూట్ చేస్తున్నాము.

తరువాత నర్సింహయ్య గారు ఎప్పుడూ ఒకటే మాట్లాడతారు. ఆయనకు నెగిటివ్ థింకింగ్ తప్ప పాజిటివ్ థింకింగ్ లేదు. రైతులను ఆదుకోవడంలో వారి జిల్లాకు ఎన్నో సార్లు వెళ్లి వారి సహకారాన్ని కోరాను. 100% మినిమమ్ సపోర్ట్ ప్రైస్ వచ్చేలా చేసామని అనడం లేదు కాని, రాష్ట్రంలో అత్యధికంగా మినిమమ్ సపోర్ట్ ప్రైస్ వచ్చే విధంగా, ఫెయిర్, యావరేజ్ క్వాలిటీ వున్న ధాన్యానికి ప్రైస్ వచ్చే విధంగా చేయడానికి వారందరి సహకారాన్నీ కోరాను.

రేపు రబీ సీజన్‌లో కూడా రైతులు తమ ధాన్యాన్ని క్లీన్ చేసుకుని, కొద్దిగా ఆరబెట్టి ఎఫ్.సి.ఐ.కు తీసుకుని వస్తే ఖచ్చితంగా వారికి ధర వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టి, రైతులను ఆదుకొంటుందని మీద్వారా మనవి చేస్తున్నాను.

రా. 10.00

గోడౌన్స్‌ని అధికంగా కట్టించి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలియజేస్తున్నాను. రేషన్ కార్డుల విషయం నిన్ననే నేను చెప్పాను. వరదరాజులు రెడ్డి గారు మాట్లాడుతూ ఆయన సొంత వడ్లను తీసుకొలేదని చెప్పారు. ఆయన వడ్లని కొనని పరిస్థితి కడప జిల్లాలో ఉండదని మనందరకు తెలుసు. ఫేర్ ఆవరేజ్ క్వాలిటీ (ఎఫ్.ఎ.క్యు) ఉన్నట్లయితే పేద రైతుల వడ్లు తీసుకువచ్చినా, వరదరాజులురెడ్డి గారివి తీసుకువచ్చినా కొనడానికి మేము సిద్ధంగా ఉన్నాము. క్రొత్త రెషన్ కార్డుల గురించి పాపారావు గారు చెప్పారు. మల్టీ పర్పస్ హౌస్‌హోల్డ్ సర్వే (ఎమ్.పి.హెచ్.ఎస్.) అయిన తరువాత రెవెన్యూ రికార్డుల ప్రకారంగా, మా దగ్గర ఉన్న కీ రిజిస్టర్స్ ఆధారంగా అనకతవకలకు తావు లేకుండా కార్డులు ఇచ్చే ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను. వారం రోజుల్లో ధాన్యం వస్తుందని చెప్పారు. ఆ ప్రయత్నములోనె ఉన్నాము. ఎమ్.టి.యు. గురించి వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ, ఇది రేపు గ్రేడ్ ఎ క్రింద వస్తుందా ? రాదా ? అని అడిగారు. మన ముఖ్యమంత్రి గారు ఈ విషయమై ప్రధాన మంత్రి గారితో మాట్లాడారు.

(అంతరాయం)

మాది ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాబట్టే ముఖ్యమంత్రి గారు ప్రధానికి ఉత్తరాలు వ్రాసినా తప్పులేదు. మేము ఏది చేసినా రైతుల గురించే చేస్తున్నాము. మళ్లీ సాంపిల్స్ పంపిస్తున్నాము. 10, 13 శాతం కుడా అడ్మిట్ చేయమని రిక్వెస్ట్ చేశాము. ఈ ఎమ్.టి.యు. 1001 గ్రేడ్ ఎ క్రింద స్వర్ణ మసూరిని కుడా అదే విధంగా కొనడానికి ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా కొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (తుంగతుర్తి) :- వారం రోజుల్లో రబీ పంట ప్రారంభమౌతుంది. ఈ వారం రోజుల్లో మీరు స్టేట్‌మెంట్ ఇస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. మీరు ఖరీఫ్ సీజనులో చేస్తే అది మిల్లర్లకు ఉపయోగకరంగా ఉంటుంది కానీ రైతులకు ఉపయోగపడదు.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- 31 మార్చివరకు గత ఆర్డర్ ఉంది. 31 మార్చి వరకు ఖచ్చితంగా తెప్పిస్తామని అన్నాను. చిన్నారెడ్డి గారు అగ్రికల్చర్ సబ్జెక్టులో డాక్టరేట్ పొందారు. గత ఖరీఫ్ సీజనులో 82 లక్షల టన్నులు వచ్చింది. వాస్తవం. రేపు 30 లక్షల టన్నులకు మించి రాదు. అవసరమైతే అదనముగా కేంద్రప్రభుత్వంపై వత్తిడి తెచ్చి తీసుకొంటాము. నేనూ అనేకసార్లు చిన్నారెడ్డి గారి నియోజకవర్గంకి వెళ్లి రైతులను ఆదుకోవడం జరిగింది. మా సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ చే ఎఫ్.ఎ.క్యు ఉన్నా లేకపోయినా దౌర్జన్యం చేసి ఆయన కొనిపించడం జరిగింది. రైతులెవరూ తక్కువ ధరకి అమ్ముకోలేదని మనవి చేస్తున్నాను.

రఘువీరారెడ్డి గారు మాట్లాడుతూ వేరుశెనగ విషయం చెప్పారు. అనంతపూరు మార్కెటుకి రావడం లేదు. ఇప్పటి వరకు 27 వేల టన్నులు మాత్రమే రావడం జరిగింది. దానిని కొనడానికి సిద్ధంగా ఉన్నాము. మార్కెటులో రేటు వస్తుంది. రఘువీరారెడ్డి గారు సహకరించాలి. రైతులకోసం మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాము. రైతులు సంయమనం పాటించి వారు తీసుకు వచ్చే? ధాన్యాన్ని క్లీన్ చేసి, ఎండబెట్టి, ఎఫ్.ఎ.క్యు.కి తీసుకువ చ్చి సరైన ధర పొందాలని కోరుతున్నాను. ఎఫ్.ఎ.క్యూ.ఉన్నప్పటికీ మిల్లర్లు సరైన ధర యివ్వకపోతే వారిపైన చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. ఈ కట్ మోషన్స్‌ని వెనక్కి తీసుకొని మా డిమాండ్స్‌ని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు :- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు రాజశేఖరరెడ్డి గారు, మైసూరారెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు, రామనారాయణరెడ్డి గారు మాట్లాడుతూ వన్ టైమ్ సెటిల్ మెంట్ గురించి అడిగారు. సహకార రంగంలో 40 శాతం ఋణాలు కమర్షియల్ బ్యాంకుల ద్వారా రైతులకివ్వడం జరుగుతోంది. అయితే గతంలో పేరుకుపోయిన ఋణాలను భారత ప్రభుత్వం ఎల్.టి. లోన్స్ క్రింద రూపాయలు 20 వేల443 కోట్లను కమర్షియల్ బ్యాంకులకు వన్‌టైమ్ క్రింద ఇచ్చారు. సహకార రంగానికి ఏ రకమైన సహాయం కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ, ఆర్.బి.ఐ నుండి కానీ ఇంతవరకు రాలేదు. దానికి మేమేమీ చేయలేము. సుమారుగా వెయ్యి కోట్ల రూపాయల బాకీలు పేరుకుపోయి ఉన్నాయి. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయడానికితగిన నిధులు లే వు కాబట్టి, మేము సిద్ధంగా లేమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- గౌరవ సభ్యులు శ్రీ పాపారావు గారు నీరు మీరు కార్యక్రమంలో జరుగుతున్న అవినీతి గురించి చెప్పారు. దానిని చెక్ చేయడానికి విజిలెన్స్ పార్టీ ఉంది అయినా, అటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. రెడ్డి సత్యనారాయణ గారు, నోముల నర్సింహయ్య గారు వి.ఎస్.ఎస్. లు ఎన్ని ఉన్నాయని దీని ద్వారా ఎన్ని హెక్టేర్లు డవలప్‌చేశారో తెలియజేయమని అన్నారు. రాష్ట్రములో ఇప్పటి వరకు 6,647 వి.ఎస్.ఎస్.లు ఉన్నాయి. వాటిలో 13 లక్షల మంది సభ్యులుగా ఉన్నారు. సుమారు 16.74 హెక్టార్ల అటవీ భూమి ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. 'సాకీ' హత్య విషయం గురించి సభ్యులు నర్శింహయ్య గారు మాట్లాడడం జరిగింది. ఇది చాలా బాధాకరమైన విషయం. ప్రభుత్వం వెంటనే ఈ విషయమై స్పందించి సి.బి.సి.ఐ.డికి అప్పగించడం జరిగింది. దీనిపై ఇన్‌వెస్టిగేషన్ జరుగుతోంది. ఇంత వరకు ఎటువంటి క్లూ లు దొరక లేదు. రాబోయే రోజుల్లో ఇటువంటి సంఘటనలు జరుగకుండా ఉండడానికి గాను రూ. 2 కోట్ల 60 లక్షలతో సెక్యూరిటీని పెంచడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నామని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం జంతువులను దత్తత తీసుకొనే స్కీమ్ ప్రవేశ పెట్టింది. నర్సింహయ్య గారు ఏనుగునో, పులినో దత్తత తీసుకొంటే బాగుంటుందని ఈ సందర్భముగా కోరుతున్నాను.

రా.10.10

శ్రీ నిమ్మల కిష్టప్ప :- అధ్యక్షా,

నోముల నర్సింహయ్య గారి నియోజక వర్గంలో హాస్పటల్ మూతపండిందన్నారు. తప్పకుండా దానిని ఎంక్వయిరీ చేసి ఓపెన్ చేయిస్తాము. గల్లా అరుణ గారు అడిగిన దానికి, చిత్తూరు జిల్లాలో రెండు నెలలుగా డెయిరీ ఇంప్రూవ్‌మెంట్ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఈ రోజు నెల్లూరు జిల్లా నుంచి గానీ, హిందూపురం నుంచి గానీ పాలసేకరణ చేసి అక్కడకు పంపించి, పాల ఉత్పత్తులను చేసే సిబ్బందిని మనం ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఆ విధంగా చిత్తూరు జిల్లాలో డయిరీ మూత పడకుండా చూస్తున్నాము . అలాగే చాలా మంది చిల్లింగ్ సెంటర్స్ బల్క్ కూలర్స్ కావాలన్నారు. పాల ఉత్పత్తి ఎక్కువగా వున్నచోట్ల బల్క్‌గా చిల్లింగ్ సెంటర్స్‌ను తప్పకుండా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ధర్మవరం శాసన సభ్యులు మాట్లాడుతూ 'వికాస్' అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా తమ జిల్లాలోని కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని, పశు వైద్య సేవలు చేయడం జరుగుతోందని చెప్పారు. వరంగల్ జిల్లాలోను, అనంతపురం జిల్లాలోనూ సత్యసాయి ట్రస్ట్ వారు ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అలాంటి వారికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ అమెరికా నుంచి చికెన్ లెగ్స్ వస్తున్నాయని వాటి వల్ల యిబ్బంది వుందని చెప్పారు. ఈరోజు అమెరికా నుంచి వచ్చిన చికెన్ లెగ్స్‌పై దిగుమతి సుంకాన్ని 35 నుంచి 100 శాతానికి పెంచారు. డొమెస్టిక్ ప్రొడక్షనును ప్రొటెక్ట్ చేయడానికి ఈ చర్య తోడ్పడుతుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా రెడ్డి సత్యనారాయణ గారు, పిన్నమనేని వెంకటేశ్వర రావు గారు మాట్లాడుతూ, వెటర్నరీ కాలేజీలు కావాలని అడిగారు. తప్పకుండా వచ్చే సంవత్సరంలో వాటిని పెట్టేందుకుగాను ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా రఘువీరా రెడ్డి గారు మాట్లాడుతూ వెటర్నరీ యూనివర్సిటీ గురించి అడిగారు. దీని గురించి గతంలో ప్రతిపాదన పెట్టారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా దానిని గురించి ప్రయత్నం చేస్తాము. సభ్యులు మరొక విషయం చెప్పారు. ఎ.పి.డి.డి.సి.ఎఫ్ ల ప్రొడక్షన్ తగ్గిపోయిందనీ, హెరిటేజ్ పెరిగిపోయిందనీ అంటున్నారు. 'పచ్చ కామెర్ల వాడికి, లోకమంతా పచ్చగా కనపడినట్లు'గా వారికి అనిపిస్తోంది తప్ప, అలాంటి దేమీ జరగలేదు. ఎపిడిడిసిఎఫ్ తరిగిపోలేదు. పెరుగుతూనే వుంది. ఈసంవత్సరం అది లాభాలలో కూడా వుందనీ తెలియజేస్తున్నాను. ప్రాఫిట్‌లో ఉంది.

అనంతపురం జిల్లాలో డెయిరీల గురించి అడిగారు. తప్పకుండా అన్ని ప్రాంతాలలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేస్తున్నాను. కనుక కట్‌మోషన్స్‌ను ఉపసంహరించుకుని, బడ్జెట్ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహా రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చంద్ర మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ, రొయ్య విత్తనాల గురించి, అక్వా రైతులు యిబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. రైతులను కూడా కన్సిడర్ చేసి, వాళ్ల సూచనలను తీసుకుని హ్యాచరీస్ నుంచి వచ్చే విత్తనాలను కలెక్టు చేయడానికి ప్రయత్నం చేస్తాము. అలాగే అమెరికా నుంచి వచ్చే విత్తనాలలో వ్యత్యాసం వుంటుంది. విషయం ఏమిటంటే, రొయ్యలకు విదేశాలలో ఉన్న డిమాండు మన దేశంలో లేదు. విదేశాలలో కొన్ని సమయాలలో మాత్రమే రొయ్యలకు ఎక్కువగా డిమాండు వుంటుంది. అది కూడా డిసెంబర్, జనవరి నెలలో ఎక్కువగా వుంటుంది. అప్పుడే రేట్ల విషయంలో వ్యత్యాసం ఏర్పడుతుంది . అలాగే షిప్‌మెంట్ చేసేప్పుడు కంటైనర్‌లో ఖాళీ వున్నప్పుడు

ఎక్కువ రేటు పెట్టి కొని షిప్‌మెంట్ చేయడానికి అవకాశం వుంటుంది. ఈ విషయమై ఎంపెడా వాళ్లతో మాట్లాడి, రేట్ విషయంలో వ్యత్యాసం వున్నట్లయితే అలా రేట్ వ్యత్యాసం లేకుండా చూస్తాము. ఇక రెవిన్యూ విషయంలో శిస్తు వసూలు లో కూడా వ్యత్యాసం వుందంటున్నారు. ఈ విషయమై రెవిన్యూ వారితో మాట్లాడి వ్యత్యాసం లేకుండా చూస్తాను.

ఇక నర్సింహయ్య గారు హుస్సేన్ సాగర్ వద్ద గల సీడ్ ట్యాంకును తరలించడం గురించి అడిగారు. దానిని యిక్కడికి దగ్గరలో వున్న రాజేంద్రనగర్‌లో 16 ఎకరాల స్థలాన్ని తీసుకోవడం జరుగుతోంది. అక్కడ 6 ఎకరాల స్థలంలో మంచి నీళ్ల చెరువు ఉంది. అందుచేత అక్కడ సీడ్ బాగా పెరగడానికి అవకాశం వుంటుంది. బోర్‌లో మంచి నీరు పడుతోంది. అందువల్ల అక్కడికి షిఫ్ట్ చేయాలని చూస్తున్నాము. మిగిలిన కట్ మోషన్స్ గురించి నిన్న సమాధానంలో చెప్పాను. కనుక గౌరవ సభ్యులు వాటిని విత్ డ్రా చేసుకుని డిమాండ్స్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

అలాగే పిన్నమనేని వెంకటేశ్వర రావు ఒక విషయమడిగారు. చేపల చెరువులకు కరెంటు రేటును, అగ్రికల్చర్ రేట్ యిచ్చేలా చూడమన్నారు. ఇక్కడో చిన్న విషయం కృష్ణా జిల్లాలోనే కాదు, ఇంచుమించు ఆంధ్రప్రదేశ్‌లో ముదినేపల్లి చాలా కాస్ట్లీ నియోజకవర్గం. ఇక్కడో చిన్న విషయం తమకు తెలుపవలసి వుంది. అక్కడ చేపల చెరువులున్న రైతులందరూ చాలా డబ్బు కలవారు. చేపల ఎగుమతి చేసుకోవడం కోసం వారు తామే సొంత హెలికాప్టర్స్‌ని, ఫ్లైట్స్‌ను కొనాలన్న ప్రయత్నం చేసిన వారున్నారు. అది కమర్షియల్ క్రాప్ గనుక, ఇప్పటికే యిబ్బందిగా వున్న ఈ కరెంటు మీద భారం మోపడం ధర్మం కాదు. కనుక దీనిని విత్ డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే వాటర్ టాక్స్ గురించి అడిగారు. వ్యత్యాసం వున్న దానిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ బి. గోవర్ధన్ :-అధ్యక్షా, ఇంతకు ముందు నేను అడిగాను. మా ఆర్మూరు , బాల్కొండ ప్రాంతాలలో 5 లక్షల క్వింటాల్సు పసుపు నిలువ వుంది. దానిని కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేస్తారా? అలాచేయక పోయినట్లయితే రైతులు రూ. 5 కోట్లు నష్టపోవలసి వస్తుంది.

డా . ఎన్.జనార్ధన్ రెడ్డి :- అధక్షా, లక్షల క్వింటాళ్ల పసుపు వుందంటే రైతులు చాలా ఆందోళనగా వుంటారు. అది సత్యమే. సంబంధిత శాఖాధికారులతో మాట్లాడి, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి We will try to help. ఆర్మూరు, బాలకొండ We will try with the Government of India to get reasonable price for the farmer. మీరు రేపు రండి మాట్లాడుదాము.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, నేను సివిల్ సప్లైస్ మినిస్టరు గారిని ఒక విషయం అడుగుతున్నాను. వచ్చే నెల నుంచి పింక్ కార్డుల వారికి చక్కెర రాదంటున్నారు. ప్రజలు చాలా ఆందోళన పడుతున్నారు. అది జరుగుతుందా? జరగదా? అర్హులయిన వారికి తెల్ల కార్డులు కొత్తవి యిస్తారా తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఇక పశుగణాభివృద్ధి కొరకు రూ. 83 కోట్లు గొర్రెల అభివృద్ధి కోసం యిస్తామన్నారు. ఇప్పుడు అది బడ్జెటులో పెట్టలేదు. దయచేసి చెప్పాలి. సప్లిమెంటరీలో లేదు. అసలు ఉందా లేదా? ఈ రెండు విషయాలూ దయచేసి చెప్పండి. మంత్రి గారిని ఏదడిగినా మరో రకంగా అంటున్నారు. వారు 'కతలున్నామె వ్యతలు చెపుతూ వుంటే , వ్యతలున్నామె కతలు చెపుతోంది ' అన్నట్లుగా వుంది. ఈ రెండు విషయాలు వారు చెప్పాలి.

డా. ఎన్. జనార్దన్ రెడ్డి :- ఆధ్యక్షా, నర్సింహయ్య కత్తెప్పుడూ మెరుస్తూ వుంటుంది. అలా మెరుస్తున్నప్పుడు గానీ ఆయనకు ఆలోచనలు సరిగా రావు. వారు ఏదైతే పింక్ కార్డుల గురించి మాట్లాడుతూ, షుగర్ గురించి అడిగారు. కేంద్ర

ప్రభుత్వం మనకు 9 వేల టన్నుల షుగర్ మాత్రమే ఎలకేట్ చేస్తున్నది. అందువల్ల మనం వైట్ కార్డుల వారికి ఒక కె.జి షుగర్ యివ్వాలని నిర్ణయం తీసుకున్నాము. కేంద్ర ప్రభుత్వాన్ని యింకా 19 వేల టన్నులు కావాలని కోరాము. వారు యిచ్చినట్లయితే పింక్ కార్డుల వారికి కూడా యిస్తాము. షుగర్ రేట్ చూసినట్లయితే ఓపెన్ మార్కెటుకు, యిక్కడకు ఒక రూపాయి మాత్రమే వ్యత్యాసం వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. రేషన్ కార్డుల గురించి గతంలోనే చెప్పాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- అధ్యక్షా, స్వర్ణాంధ్ర కొత్త రకం పట్టు గుడ్లు సెంట్రల్ సిల్క్ బోర్డ్ నుండి పూర్తి స్థాయిలో రైతులకు కమర్షియల్‌గా యిచ్చేందుకు పర్మిషను యివ్వాలి. ఒక సంవత్సరంలో రైతులందరికీ పూర్తి స్థాయిలో వాటిని యిచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము.

రా. 10.20

CHAIRMAN: The question is:

"That the Government be granted a sum not exceeding Rs.375,62,96,000/- under Demand No.XXXVIII - Agriculure."

" That the Government be granted a sum not exceeding Rs. 70,56,11,000/- under Demand No.XXXIX - Horticulture."

" That the Government be granted a sum not exceeding Rs.246,84,47,000/- under Demand No.XLII - Forests."

" That the Government be granted a sum not exceeding Rs.679,87,83,000/- under Demand No.LIV - Civil Supplies Administration."

" That the Government be granted a sum not exceeding Rs.92,23,68,000/- under Demand No.XLIII - Co-operation."

" That the Government be granted a sum not exceeding Rs.160,69,51,000/- under Demand No.XL - Animal Husbandry and Dairy Development."

" That the Government be granted a sum not exceeding Rs.21,70,46,000/- under Demand No.XLI - Fisheries."

(Pause)

The motion was adopted and the Demands were granted.

CHAIRMAN: Now, the House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 10.21 P.M to meet again at 8.30 A.M on Friday, the 16th March, 2001.)